దేవిదేవతలు

కన్యకా పరమేశ్వరి పురాణము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

శ్రీ వాసవాంబాయైనమః

శ్రీ
కన్యకాపరమేశ్వరీపురాణము

రచయిత:

ములుకుట్ల పున్నయ్యశాస్త్రి భాగవతార్



ప్రకాశకులు:

కొండాశంకరయ్య

పుస్తకములవ్యాపారము

సికిందాబాద్, హైదాబాద్ & వరంగల్.

1956

కాపీరైటు రిజిష్టర్డు] [వెల రు. 2-0-0



శ్రీ కన్యకాపరమేశ్వరీ

సికింద్రాబాద్.

శ్రీ కన్యకాపరమేశ్వరి

జనగామ

శ్రీ ర స్తు.

శ్రీ కన్యకా పరమేశ్వరీ పురాణము

క॥ శ్రీమంతంబై భారత
భూమింగలయట్టి సర్వ । పుణ్యక్షేత్ర శి
రోమాణికమై వెలసెను
నైమిశనామంబుగల మ । హారణ్యమిలన్.

ఆ మహారణ్యము నిఖిల ఫలవృక్ష సముదాయంబై స్వ
చ్ఛాంబుపూరితంబైన కాసారయుతంబై, శుకపికాది పతంగమిథున
సరససల్లాప సంగీతప్రసంగ మంగళాయతసంబై. గండభేరుండ
ఖడ్గ కంఠీరవ శరభ శార్దూల వరాహ మర్కట సారంగాది నిఖిల
మృగ సంకులంబై, నేత్రానందకరంబై అలరారుచుండెను.

ఆ వనాంతరమున "గోమతి"యను మహానది ప్రవహించు
చుండెను. ఆ దివ్యనదీతీరంబున వేలాది వత్సరంబులనుండి
మహర్షికుటుంబములెన్నియో పర్ణశాలల నిర్మించుకొని తపంబొన
రించుచుండిరి. వేదవేదాంగ సిద్ధులైన ఆ మునిబృందములలో
కణ్వ, జమదగ్ని, జాబాలి, సుతీక్ష్ణ, శౌనక, మతంగ, గాలవ,
మందపాలాది దివ్యఋషులు ఒకానొకకాలంబున యజ్ఞమొన
రింప సంకల్పించి అందునకుండగు పరికరంబులనెల్ల సమకూ
ర్చుకొని శుభముహూర్తంబున యజ్ఞేశ్వరు నాహ్వానించి క్రతు
ప్రారంభమొనర్చిరి. వేదమంత్రధ్వనులు దిశల వినబడుచు
చుండెను. యజ్ఞధూమంబు ఆకసంబెల్ల నాక్రమించెను. అట్టి

ప్రశాంతమైన మౌనియజ్ఞశాల కొకనాడొక మునిచుడ్కైన సూత మహర్షి యేగుదెంచెను. లలితజటాజినవల్కలధరుండై, భూతిమయ దేహుండై, దండకమండలధారియై, అపరశిపుడోయన చనుదెంచిన యాముని శిఖామణింగాంచి యజ్ఞశాలయండున్న మునిబృంద మెల్ల యెదురేగి అర్ఘ్యపాద్యాద్యుపచారంబులొసర్చి మఖవేదికకు దోడ్కొని వచ్చి యుచితాసనంబొసంగి కుశలప్రశ్నంబులడిగి చేతులుమొగిడ్చి యిట్లు ప్రార్థించిరి.

మునికులసార్వభౌమా! తమరాకచే మేమెంతయు ధన్యుల మైతిమి. మాయజ్ఞంబు కడుంగడుపవిత్రంబయ్యె. సకలపురాణేతిహాసంబులెల్ల మీపఠనమున్నువిని చుతార్థులమైతిమి. లోకంబున నీవంటి సర్వజ్ఞుని గనబాలమిం. నీవు నిక్కముగా భగవదవతార మూర్తివి. లోకంబులకు సమస్త ధర్మంబులు విశదీకరించి తరింపజేయ జన్మించిన దివ్యరూపుడవు. మామనంబులయం దెన్ని దినంబులనుండియో శ్రీ కన్యకా పరమేశ్వరీ దివ్యచరిత్రంబు ఆమూలాగ్రముగా విన కుతూహలంబుగలదు. భూలోకంబున వైశ్యసంతతి యెట్లుద్భవించినది, అవంశమున జగన్మాతయైన భవాని యవతరించుటకుగల కారణమేమి విపులముగా కథాక్రమం బెరింగింపుడని యనేక విధమ్ముల ప్రార్థించిరి.

మహామునుల ప్రార్థనమునిని సూతముని మందస్మిత పద్మారవిందుడై ఆర్యులారా! మీకోర్కె కడుంగడు పవిత్రమై మానవ జీవితములకు మహోత్కృష్టమైన మోక్షమొసంగునదియై యున్నది. తనకు తెలిసిన ధర్మము నితరులు తెలుపగోరిన నెవ్వండు తృప్తికరించునో వాడు మహానరకము నొందును గాన నాకు తెలిసినంత వచించెద సావధానచిత్తులై యాకర్ణింపుడు.

నదీమతల్లియై, సకలమానవ కలుషాపహారిణియై, పుణ్య ఫలదాత్రియై వెలయు గోదావరీనదీతీరంబున నొక్క మున్యాశ్ర మంబు గలదు. అందు ఆజన్మ బ్రహ్మచర్యవ్రత దీక్షాపరుం డును అణిమాద్యష్టసిద్ధి ప్రభావవిలసితుండును, త్రికాలవేదియు నగు "సాలంకాయన" ముని నివసించుచు నిరంతర తపస్స మాధి నిమగ్నుండైయుండు. ఆ మహాముని సర్వశాలయందు హరి హరిణంబులు సైతము పరమ మైత్రిమెలంగునన వింతకాదు. అదియెల్ల ఆ తపసిమిన్నతపోమహిమా విశేషమేగాని వేఱుగాదు.

ఇట్లుండ కైలాసమునుండి మణిగుప్తాది వైశ్యమహర్షులు తీర్థయాత్రకుతూహలులై సమస్త తీర్థముల క్రుంకులిడుచు సకలపుణ్య స్థలంబుల సంచరించుచు, ఆయా క్షేత్రంబులంగల దైవంబుల నారాధించుచు కొన్నిదినంబులకు గోదావరీ పావన జలంబుల క్రుంకులిడవచ్చి కృతస్నానులై ఆ నదీతీరముననున్న సాలంకాయన మహర్షిని దర్శించిరి.

తీర్థయాత్రాపరులై చనుదెంచిన మణిగుప్తాదులం గాంచి సాలంకాయనముని సంతసించి వారల కుచితమర్యాదలొనర్చి ఫలహారంబులిడి అతిథిసేవాభాగ్యము నొందెను. వైశ్య ఋషులా మునియొసంగిన అతిథి సత్కారంబునకు ఆనందమొంది, అనేక విధముల మెచ్చి సాలంకాయనునితో యిట్లనిరి. మౌనిచంద్రమా! కాశీసేతు మధ్యభాగంబునంగల పుణ్యస్థలంబులన్నియు దర్శించి తిమి. శ్రీశైలాది దివ్యక్షేత్రముల యందలి పరమేశ్వరారాధనము లొనర్చితిమి. పావనమైన గంగా యమునాది దివ్యజలంబుల మునుకాడితిమి పవిత్రమైన గోదావరీనదిం స్నానమాడవచ్చితిమి. పరమేశ్వరస్వరూపులైన మిమ్ము దర్శించి కృతార్థుల మైతిమి.

మామనంబుల నొక్కవాంఛితంబుగలదు. త్రికాలజ్ఞులగు తామా కోర్కె దీర్చుప్రార్థన. అడియెద్దియన కలియుగంబున వైశ్యవంశం బెట్లు వృద్ధియయ్యెను? ఒక్క కన్యమూలమున కొన్ని వంశం బులు అగ్నిదగ్ధంబగుటకు కారణమేమి? ఆ వైశ్య వంశంబుల కొందఱుమాత్రమే అగ్నింబడుటకును మఱికొందఱు కులబహి ష్కారమొందుటకును హేతువేమి? ఈ మొడలగు సంపూర్ణ చరిత్రము కర్ణానందంబుగా వినుపింప వేడుచున్నాము. అని వేయివిధముల ప్రార్థింప సాలంకాయనముని సంతసించి, అన్న లారా! మీవంటి పుణ్యమూర్తులు నాకుటీరమునకు వచ్చుటయే పరమభాగ్యము. అట్టిచో మీరు నన్నొక పెద్దజేసి జగదీశ్వరి చరి త్రము చెప్పమనుట పరమానందము. నాకు తెలిసినంత వచిం చెద వినుడు.

కృతయుగంబున శుంభ నిశుంభులను రాక్షసాధముల వధించుటకై యేతల్లి జన్మించెనో, త్రేతాయుగంబున క్షత్రియ కులంబెల్ల నిరువదియొక్కమారు హతంబొనర్చి తద్రక్తంబున పితృతర్పణమొనర్చి ధన్యుడైన పరశురాముని తల్లియై యేతల్లి యుద్భవించెనో, ద్వాపరయుగంబున యదువంశంబున శ్రీహరి కృష్ణావతారమున జన్మింపబోవుచుండ ఆ మహాత్ముని వాక్యాను సారము సహాయముగా యశోదాగర్భమున యోగమాయారూపిణి యై యేతల్లి యవతరించెనో! ఆ జగన్మాత పార్వతియే కలియు గంబున పవిత్రమైన వైశ్యవంశంబున కన్యయై జన్మించినది. ఆ కన్యకా పరమేశ్వరిని కొలుచువారికి కొంగుబంగారమై, చేబూపి ప్రార్థించువారికి చేతిచింతామణియై, భక్తజనకల్ప భూరుహంబై వెలసెను. నిర్మలమనంబున ఆ పరమేశ్వరినింగొల్చిన భక్తజనం

బులకు పునర్జన్మంబులేదు. ఆలోకమాతచరిత్రంబును పూర్వము రసాతలాధిపతియైన ఆదిశేషుడు "ధర్మనందను" డను వైశ్య బాలునకు విన్పించెను. ఆద్దానిని మీకు నేను దెల్పెదనన వైశ్య ఋషులిట్లనిరి. మహాత్మా! ధర్మనందనుడను వైశ్యబాలుడెవడు? ఆబాలుడు ఆదిశేషునివలన యీ దివ్యచరిత్రము విను నవకాశ మెట్లు గలిగెను ముందుసెలవిండన సాలంకాయనమని వైశ్య ఋషులకు ధర్మనందనుని చరిత్ర చెప్పదొడంగెను.

పరమపవిత్రమైన భారతదేశంబున ప్రతిష్టాన పురమను నొక నగరంబుగలదు. ఆ పురంబు పాడిపంటలచే విరాజిల్లుచు నిఖిల ఫలవృక్ష సముదాయంబులు తోటలచే చెలువొందుచు మహా లక్ష్మీ విలసిత వైకుంఠముపలె మంగళప్రదమై యలరారుచుం డెను. ఆ పట్టణమున పవిత్రమైన వైశ్యాశ్వయమున "ధర్మువు" అను నొక వైశ్యరత్నంబుగలడు. అతనికి దైవచింతనము, సత్య వాక్యనియతి, ధర్మప్రవర్తనము, ప్రహ్లాదునకువలె జన్మతో కలి గెను. పూర్వార్జితంబైన మహదైశ్వర్యము కలిగియు నిగర్వియై, సాధుసేవాపరాయణుడై, భక్తశిఖామణియని సన్నుతులగాంచెను. ఆ ధర్ముని యిల్లాలిపేరు "సుగుణ" నిజముగా ఆ యింతికాపేరు సార్థకమయ్యెను. నిరంతర పతిసేవాపరాయణియై పేదలపాలిటి పెన్నిధియై సద్వ్రతాచరణ దీక్షాకంకణము ధరించిన సతీమణి. పరమేష్ఠి సద్గుణ సంఘంబులనెల్ల ముద్దగావించి ఆ యిల్లాలిని సృజించెనని జనులు వేనోళ్ల కొనియాడుచుందురు అన్నపూర్ణా దేవియో యన యెల్లప్పుడు అన్నదానంబులతో ఆకాంతామణి కాలము గడుపుచుండును. అర్థులు కోరుటయే ఆలస్యముగాని ఆ పుణ్యదంపతులు వారు కోరినకోర్కెలిచ్చుటకు తడవులేదు.

ఆ వైశ్యదంపతులు మహదైశ్వర్య సంపన్నులై, భక్తశిరోమణులై, శాంతశమదమాది సద్గుణ సంపన్నులై మితిలేనిభోగములనుభవించు చుండిరేకాని బహుకాలమునుండి వారి హృదయంబులలో నొక్కబాధమాత్రము పీడించుచునే యున్నది. అదియే సంతానహీనత. ఆహోరాత్రములు ధర్మపు హృదయముతో తన సంతానహీనమైన ఆలోచనలు సముద్రతరంగములవలె దొర్లుచుండును. హృదయమునిట్లు కృశించును. దైవమా! కొత్తవారెవరైన నీకెండ్లు బిడ్డలనిచ్చి పుత్రవతులనై తలవంచియుండవలయుగదా! పుత్రపుత్రికా సంతానము గల్గిన సాలంకృత కన్యాదానాది ఫలంబులనుభవించి పితృకులము తరింపజెసి యుందునుగదా! నా యీమహదైశ్వర్యమెల్ల నాయనంతరము అనుభవించు దిక్కులేకుండనే? పున్నామ నరకంబు తప్పించుకొను మార్గము లేకుండెగదా! నాతో యీవంశము సమాప్తమైపోవునుగదా! అని యెన్నెన్నో విచారములచే రేయింబవళ్లు తపించుచుండెను. ఒకనాడు ఆ ధర్మునిల్లాలు సుగుణ తన పతికడజేరి తనమనంబునగల యారాటంబు నిట్లు విన్నవించె. ప్రాణేశ్వరా! తనయులులేని మనజీవితము నిరర్థకము. మనభాగ్య మడవిగాయు వెన్నెల. ఆనందమయమైన పుత్రభాగ్యములేని యీడుది అడవిలో క్రూరులై జనించిన మేలుముమా! ఎన్ని వ్రతంబులాచరించితిని, ఎన్ని నోములునోచితిని, ఎన్నిదైవముల గొల్చితిని, ఆన్నియు నిష్ఫలంబయ్యెగదా! సర్వేశ్వరుని సద్భక్తితోగొల్చి సంతానప్రాప్తిపెడ, నకలైశ్వర్యములిచ్చియు సంతానమొసంగకున్నాడు. ఎంత నిర్దయుడు అని కన్నీరు గార్చెను. ధర్మపు చిరునవ్వునవ్వి దర్మపత్నితో శాంతవచనంబుల నిట్లనియెను. ప్రాణేశ్వరీ! ఎఱు

అమాయకురాలవు సుమా మన పూర్వార్జిత కర్మమునకు భగవంతుడు బాధ్యుడా ? ఆ మహాత్మునినిందింప ధర్మమా? ప్రారబ్ధము ననుభవింపక యెంతవారికైనను తప్పునా ? మన తొలినోము ఫలము యిట్లున్నది. విచారము మానుమన సుగుణ వెక్కి వెక్కి యేడ్చుచు యిట్లనె. నాధా ! మీరు పురుషులు గావున హృదయమున నెంతవిచారమున్నను ధైర్యమవలంబింతురు కాని అబల నగు నామనోవేదనము ఎంతనిదెల్పుదును. పొరుగింటి యిల్లాలు పురిటివేసముచూచి నాహృద్యమెంత పొక్కిపోవుచున్నదో, ప్రక్కవారి యింటిలో జరుగు బారసాల మహోత్సవముగాంచి నాయాత్మయెంత పట్టరాని యావేదన నొందుచున్నదో, ఎదురింటి వారి పెండ్లిసందడిగాంచి నాగర్భమెంత అంతపుకోతబడుచున్నదో మీకేమిచెలియును. నిద్రాహారములకుదూరమై, సంసారానందము సమసిపోయి, రేయింబవళ్లు పుత్రులో పుత్రులోయని యేడ్చు నాలోనిబాధ తమకెట్లు విశదమగును. హృదయేశ్వరా ! ఎన్నాళ్ళీ ఘోరదుఃఖమునుభవించుచానను మనగృహస్థాశ్రమ ఫలమునకు మార్గములేదా ? అని పరిపరి విధముల నాపొగ్గుచున్నయిల్లాలి గోడువిని ధర్మువు యిట్లనె. ప్రేయసీ ! విచారింపకుము నేనును నీకంటె వేయివిధంబుల తలపోయుచుంటిని గాని నాకొకతలంపు గల్గుచున్నది యేమన పూర్వము మహామహులెందఱో తమ తపశ్శక్తిచే దైవమునుమెప్పించి సంతానభాగ్యమునందిరని శాస్త్రముల వినుచున్నాము గాన మనమును మహారణ్యమునకేగి భగవానుని గూర్చి తపంబొనర్చిన ఫలము లభించునను యాశగల్గుచున్నది యేమందువను నా యిల్లాలు నమ్మితించెను. అంత నా పుణ్య దంపతులు యిట్లనదలి కాషాయాంబరములు ధరించి యొక్క

మహారణ్యమున నడచుచు పోవుచుండిరి. వారట్లు పయనించు చుండ నావిపినంబున నొకయేటిదరి భూమింజయుడను నొక ముని యాశ్రమము గన్పించెను. ఆదంపతులా పర్ణశాలంబ్రవే శించి యందు తపస్సమాధి నున్న మునిని దర్శించి ప్రణామంబు లాచరించి నిలుచుండిరి. కొంత తడవుకా మునిచంద్రుడు కన్నులు దెఱచిచూచి వారలనాశీర్వదించి రాకకు కారణమేమన ధర్మువు యిట్లనె.

సంయమీంద్రా ! నేను ప్రతిష్ఠాన పురవాసుడను. నాపేరు ధర్మువు. ఈమె నాయిల్లాలు సుగుణ. దైవదత్తమైన భోగభాగ్య ములు తనివిదీర గల్గియు సంతానహీనుండనై చింతతో యిటు వచ్చితిని. దయామయులు తపస్సంపన్నులైరితాము నాకుసంతాన ఫలమబ్బు మార్గముదెల్పి పున్నెము గట్టుకొనుడు. అని యనేక విధంబుల బ్రార్థింప భూమింజయమునిని కరుణించి కొంతతడవు దివ్యదృష్టినిజూచి వానితో యిట్లనె. భక్తశిఖామణీ ! విచారింప కుమీ. మీకు సంతానభాగ్యము కలదని తోచుచున్నది. అందుల కొక మార్గమెఱిగింతు వినుడు శ్రీమహావిష్ణువుంగూర్చి ద్వాదశ మాస వ్రతమొనరింతువేని తప్పక తనయుడు గల్గును అనెను. ధర్మువు సంతసించి తనయిల్లాలితో మునినిసేవించి ఆమహాత్ముని వలన వ్రతాచరణ విధానము నెఱింగి శ్రద్ధతో ఆయరణ్యంబుననే పర్ణశాల నిర్మించుకొని వ్రతమొనరింప జూనెను. వ్రతమును అత్యంత భక్తియుక్తముగా హరిప్రీతిగా నొనరించిరి. వ్రతాంతము నందొకనాటిరేయి భగవానుడు వారల స్వప్నమున సాక్షాత్కరించి వారలదీవించి యంతర్ధానుడయ్యెను. అంత నా పుణ్యదంపతులు సంతసించి భగవద్దీవెనను పరమపావని కెఱింగించి ఆమహాత్ముని

యాబ్ధగొని నిజనగరంబుజేరి అనేక దానంబులొనర్చి బీదసాదలకు అన్నత్రుప్తిగావించి గృహస్థాశ్రమ ధర్మయుక్తులై యుండిరి. ఇట్లుండ కొన్నిదినంబులకాయిల్లాలు దైవానుగ్రహంబున గర్భము ధరించెను. ధర్మువు సంతోషమునకు మేరలేదు. క్రమక్రమముగా ఆమె నవమాసముల గర్భమునుమోసి యొక శుభదినంబున సకలగ్రహంబులు శుభస్థితిలోనున్న దివ్యముహూర్తమున నొక చక్కని బాలుని ప్రసవించెను. అ వార్త విన్నంతనే ఆ వైశ్యశిఖామణి పట్టరాని యానందంబున అనేక వేడుకలు గావించి సకల దానంబులొనర్చెను. సుగుణుకు పురుడు తీరెను. పదునొకండు దినంబున భూసురోత్తముల రావించి బాలునకు జాతకర్మాది సంస్కారంబులు గావించి "ధర్మనందనుడు"అను నామకరణ మొనర్చిరి. ఆ బాలుడు దినదిన ప్రవర్ధమానుడై శుక్లపక్ష షోపాకరునివలె వెలుగొందుచుండెను. ఆ బాలునిగని తల్లి దండ్రుల యానందము వర్ణింప నలవిగాకుండెను. క్రమముగా నాబుడుత డైదేండ్ల యీడువాడయ్యెను. ధర్మువు తన కొమారుని విద్యాభ్యాసము చేయింపనెంచి శుభముహూర్తమున గురుదేవులరావించి విద్యాభ్యాసమొనర్పజేసెను. ధర్మనందనుడు తనతోటి బాలురప్రతిదినమును పాఠశాలకేతెంచి పిద్దెల బలించుచు గురుభక్తి తత్పరుడై యుండెను. సర్వభూత సమచిత్తత్వంబును, పెద్దలయందు వినయవిధేయతయు, సత్యధర్మాచరణంబును, దీనజన ప్రేమయు, దైవభక్తియు ఆ బాలునకు చెన్నుమీరెట్టుల విద్యలయ్యెను. ధర్మనందనుడు పరమప్రసాదిగాపుర యుక్తవయస్సుకే వేదవిద్యలెల్ల చదివెను. ధర్మువు తన కొమారునకు వేదవిహితముగా నుపనయనమొసర్చెను. తల్లిదండ్రులు ధర్మనందనునకు

వయస్సువచ్చుటగాంచి మంచి కన్యనుదెచ్చి పరిణయమొనర్ప నాలోచించుచుండ నొకనాడు ధర్మసంపన్నుడు తలిదండ్రులతో నిట్లనెను. పూజ్యులారా! మీరు నన్నుగురించి యోచించు నాలోచన యేనెఱుంగనిది గాని మీయాజ్ఞను దిరస్కరించితిననుకొనకుడు నాకేలనో తపంబొనర్ప ప్రేమజనించినది అందులకై తమయాజ్ఞ ముఖ్యము. నాయందు పుత్రవాత్సల్యముంచి నెలవొసంగుడని తలిదండ్రులకావాక్యములు పిడుగుమోడినట్లై ధర్మవుకొమారుని తో యిట్లనియె. నాయనా! సంతానహీనులమై చెట్టు చెట్టునకు, గుట్ట గుట్టకు మ్రొక్కి యెనలేని వ్రతంబులొనర్చి తుదకు భగవానుని కరుణవలన నిన్నుగని యానందించుచుంటిమి. నిన్నొక గృహస్థునొనర్చి పితృఋణముదీర్చి వంశాభివృద్ధి గావించి ముద్దు ముచ్చటలనుభవింప జూచుచుండ నీవిట్లుపల్కుట భావ్యమా? సంసారసౌఖ్యములనుభవించి యనంతరము తపస్సూధిబూనుట ధర్మముగాని బాల్యముననె బహుప్రయాసకోర్చి తపంబొసరించుబూనెదవా? నిన్ను విడచి మేమొక్క క్షణమైన జీవింపగలమా? కన్నతల్లిదండ్రుల దుఃఖపెట్టుట పుత్రధర్మమా? నీవికోర్కెమాని తగినకన్యను వివాహమాడి మమ్మానందింపజేయుము నాయనా! అని యనేక విధముల బోధించెను. ధర్మసంపన్నుడు తండ్రి యుపన్యాసంబంతయు సావధానముగావిని చిరునవ్వునవ్వి యిట్లనియె. పూజ్యులారా! మీరెరుగని ధర్మంబులెందును లేవు. అస్థిరంబైన సంసారసౌఖ్యంబులాసించి అఖండసచ్చిదానంద పరబ్రహ్మమును మఱచి, ఆలుబిడ్డల మోహాంధకారమున నలమటించి కృశించి నశింపుమనుట న్యాయమా? నాకోర్కె మన్నించి యనుజ్ఞయిండు. నన్నీ మాయామోహాంధకారకూపమునం బడ

డొయ్యకుడు. మీరుధర్మమూర్తులు. తపంబునకన్న మిన్నదగు ధర్మంబు వేఱొండులేదు. కామాద్యరిషడ్వర్గ శృంఖలాబద్ధుండనై దేహధారుల ధర్మంబుమఱచి మమతలలోజిక్కి మరణానంతరము నరకయాతనలనంది మఱల మఱల చచ్చుచు పుట్టుచు బహుజన్మ కర్మంబు లనుభవించుటకన్న పరమోత్కృష్టమైన తపంబొనరించి భగవానుని మెప్పించి జన్మరాహిత్యమైన పరమపదము నొందుటయేకదా విజ్ఞానుల కర్తవ్యము నావాక్యముల కన్యాదాత్వము లేమి దయయుంచి సెలవొసంగుడు.

ధర్మనందనునిధర్మోపన్యాసము విని తలిదండ్రులు తమోవిముక్తులై సంతసించి సమ్మతించిరి. అంత ధర్మపుత్రుడు తపోచితవేషంబు ధరించి తలిదండ్రుల సెలవొంది దుర్గమాటవులలో పయనించుచు కొన్నిదినంబులకు మహాతపస్వియైన చ్యవన మహాముని యాశ్రమంబుచేరెను. ఆశ్రమంబున ప్రవేశించినంతనే మునిచంద్రునకు అభివాదమొనర్చి నిలువంబడియున్న ధర్మనందనుని చ్యవనమహర్షిగాంచి యాతని దివ్యతేజంబున కచ్చెరువొంది మార్గాయాసమున డస్సియున్న యాతనికి సేదదీరునట్లు కండమూలాది ఫలహారంబులొసంగి దగ్గిర గూరుచుండజేసి బుజ్జగవాక్యంబుల నిట్లనియె. నాయనా! నీవెవ్వడవు? తలిదండ్రులెవ్వరు? ఇమ్మహారణ్యమార్గంబున కేతెంచుటకు కారణంబేమి? యనిన ధర్మనందనుడు మృదుమధుర వాక్యంబుల మునిచంద్రునితో నిట్లనియె.

మహాత్మా! నేను ప్రతిష్ఠానపుర నివాసిని. ధర్మనందనుడను నాపేరు ధర్మపుత్రుడు. తలిదండ్రుల యాజ్ఞగొని తపమొనరింప వచ్చితిని తపసమిన్నలగు మిమ్ము దర్శించితిని దయ

యుంచి నన్ను మీ శిష్యునిగా స్వీకరించి తరించుమార్గముపదేశిం పుడనెను ధర్మనందనుని వాక్యములకు తాపసి మిగులసంతసించి నాయనా! నీవిత్రిశాశ్వతంబుగకెంతయు సంతసించితి ఆప్లేనాకడ నుండుము. అనాటినుండి ధర్మపుత్రుడు ఆశ్రమమున వసిం చుచు తపోవిద్యాభ్యాసమొనర్చుచు గురు భక్తి తత్పరుడై యుండెను.

ఒకనాడు ధర్మపుత్రుడు సమిధలకై యాశ్రమమువదలి దూరముగా బోయెను. సమిధలు సంగ్రహించుకొని మరలి వచ్చునపుడు ఆతనిచెవులకొక రోదన ధ్వని యీ విధముగా వినిపించెను. "అయ్యో! దైవమా! ఈ క్రూరరాక్షసునిచేత హతముగావింపబోవుచున్నాను. దయామయులు నన్ను రక్షింపరా" అని వినుపించెను. ధర్మపుత్రునకా వాక్యములు హృదయము కదలించెను. వెంటనే యాతడాధ్వని వచ్చుమార్గముననే నడచి యా రాక్షసుని చేరెను. ఆ క్రూర దానవుండా దీనుని బంధించి నేల పడవైచి యాడ్చుకొని పోవుచుండెను. ఆఘోరదృశ్యమును గాంచి కన్నీరుగ్రమ్మి ధర్మనందనుడా యార్తునితో యిట్లనియె. అయ్యా! తామెవ్వరు? ఈ యవస్థకు కారణమేమి? అమాటలువిని అత డిట్లనెను. నాయనా! నేను అంగీరసుడను బ్రాహ్మణుడను ఈ నిశాచరుండు నన్ను వధింపబూనినాడు దయగలదేని నాప్రాణ ముల రక్షించి పుణ్యముగట్టుకొనుము అని ప్రార్థించెను. ధర్మ పుత్రుడా దనుజుని దారికడ్డమై ఓరీ! నీవింత ఘోరకార్యమునకు సాహసింపదగదు "అహింసాపరమోధర్మః" యను న్యాయంబు పాటింపవా? నీకాహారము కావలెనన్న యెన్ని వన్యమృగంబులు లేవు నరమాంసమే కోరితివా? విడువుము దయాధర్మములు

పాపించుము అనెను. ధర్మసుతుని వాక్యములకు దానవుడు వికటముగానవ్వి ఓరీ! బాలకా! గృహద్రువచ్చి పిల్లను వెక్కిరించినట్లు నీవునాకు హితోపదేశంబు చెప్పజూనితివా! నేనితనిని నాహారముగా గొనిపోవుటలేదు నాయిష్టదైవమగు దేవికి బలిగా గొనిపోవుచుంటిని. ఆ జగన్మాతకు నరబలియొనంగినగాని నాకోరికదీరదు కావున నీధర్మ వన్నములు కట్టిపెట్టి నీవారినేగుము. ధర్మసుతు సకావాక్యము లు ధర్మవిరహితములగుటచే ఓయీ! దేవి నరబలి గొనునదనుచుంటివా పిపీలికాది బ్రహ్మపర్యంతము యెనుబది నాలుగులక్షల జీవరాసులకు తల్లియైన ఆ జగన్మాత తనబిడ్డలనే బలిగొనునా? కల్ల. ఒకవేళ యట్లేయనుకొనుము నేనొక్కటి చెల్పెద దాని నీకిష్టమైన యట్లానర్పుము వీమందువా? దైవబలికి నియమితుడగువాడు తాపసియై మిడుమిక్కిలి యువకుడై యుండిన యెంతయో మేలు. కాన ఈ బ్రాహ్మణోత్తమునికి మారుగా నన్ను బలికి గొనిపొమ్ము. యీ మహాత్ముని ప్రాణరక్షణమునకు నాప్రాణంబులు బలినొసంగెదను. "పరోపకారార్థమిదం శరీరం" అను ధర్మముగా నాదేహమీ భూసురోత్తమునకు సమర్పించెద ననెను. ఆదానవుండందుల కియ్యకొని అంగీరసుని విడచెను. అంగీరసుడు తన ప్రాణరక్షణకై సంతసించెనే గాని, తనకై యా బాలుని ప్రాణములర్పించుట కెంతయు విలపించెను. ధర్మపుత్రుండా బ్రాహ్మణుని యావరవాక్యంబుల దనిపి పంపెను. రాక్షసుని యాజ్ఞానుసారము ధర్మసుతుడు తన కంఠమున పాశము తగిలించుకొని వాడొసంగిన పెద్దమృగమాంసపు మూట నెత్తినుంచుకొని యాతనివెంట నడచుచుండెను. యెండవేడిమికి తాళలేక నెత్తిపైని యా భారము మోయజాలక కాళ్లు తడబడ

నడువలేక వెనుకాడుచుండ ఆ క్రూరుండదలించి మెడపాశమును మరింత లాగుచుండ ఆ బాలుడు పడుచు లేచుచు పడచు చుండెను.

ఇట్లు కొంతదూరమేగునరికి ఆ సమయమునకే మగధరాజు సైన్యసమేతముగా వేటాడవచ్చెను. ఆ రాజభటులీ కిరాతకుని కెదురువచ్చుచుండుటచే ఆ భటులు తన్ను వధింతురనుభీతిచే దనుజుండా ధర్మనందనుని యొక కొండబిలంబునదాచి తాను పరువెత్తుచుండెను. మగధసార్వభౌముడదిమూచి దానవుని వెంట నంపెను. వారిరువురు చాలాచప్పు పరువిడిరి. కొంతతడవ్వాకా రాజేంద్రుడా నిశాచరునిపై తన నిశితాస్త్రంబుల బడనేసెను. దానవుడు మరణించెను. రాజు తనదారినేగెను.

బిలమునందున్న ధర్మనందనునకు ఆయాసము మిక్కుటమై క్షుత్పిపాసలధికమై శరీరము తూలిపోవుచు నెలంబడి పరమేశ్వరుని మనమున దలంచి ఓ దయామయా! మహేశ్వరా! భక్తపరదుండవగు నీకిబాలుని రక్షింపభారమా! దేహయాసబాధను తాళలేకున్నాను. ఈ దేహము కిరాతకున కర్పణమైనది గాన యియ్యది వానిది. అతడెపుడువచ్చునో, ఎప్పుడునన్ను బలియొసంగి నాబాధలు మాన్పునో ఈశ్వరా! నాయజమానుని త్వరగా రప్పింపుము తండ్రీ! యని యనేక విధంబుల ప్రార్థించుచు మూర్ఛనొందెను.

కైలాసపర్వతంబున శంకరుండు కొలువుదీరియుండెను. అభగవానునకు దివ్యాభరముగా నలంకరించియున్న "వాసుకి" యను సర్పరాజు పరమేశ్వరుని సెలవొంది పాతాళమునన్న తన యేలికయైన ఆదిశేషుని దర్శింప పయనమయ్యెను. పాతాళ

మునకు పొమ్మటకు ధర్మసందనుడు మూర్ఛనొందియున్న బిల మార్గమునకనే పాపలయమును. వాసుకి యా బిలమున ప్రవేశించు సరికి ధర్మసుతుడు చైతన్యవిహీనుడై నేలపై బడియుండెను. వాసుకి యా బాలునిగాంచి బాలిగొని యాతని మేలుకొల్పి సేవ దీర్చి నాయనా! నివెవ్వడవు యీ యవస్థకు కారణమేమన ధర్మ పుత్రుండు తన జన్మచరిత్రమంతయు నెఱింగించి తన శరీరము కిరాతకుని కర్పించిన విధమును, అతడు రాకుండుటయు దెలి పెను. ఆ మాటలాలకించి వాసుకి యా బాలుని ధర్మనియతి కచ్చెరువొంది తనలోకమునకేగి ప్రభువైన యాదిశేషుని దర్శిం చెను. అనంతుడా వాసుకిరాకకు సంతసించి లోకవార్తలేమైనా వెల్పుమన వాసుకి తెల్పుచు ఆవార్తలలో ధర్మపుత్రుని కథ వెల్పెను ఆచరిత్ర వినినంతనే ఆదిశేషునకు అత్యంతాశ్చర్యమై వాసుకి! నివేగి యాబాలునిదెచ్చినిచ్చి నాకన్నులకు జూపింపు మని త్వరపెట్టెను. వాసుకియు మఱల బిలమునకు చనుదెంచి "బాలకా! మాయేలికయైన ఆదిశేషునియాజ్ఞయైనది గాన పాతాళ మునకేగుదము రమ్మా" అనెను. ధర్మపుత్రుండు సమస్కరించి భుజంగరాజా! నీకుతెలియని ధర్మంబులేదు. ఈ శరీరంబు నాయపకాదు. పనికారాకినుపె యజమాని అతడు తానువచ్చు వఱకు నన్నుండుమని యాదేశించెను. నేను నాయజమాని యాజ్ఞల్లంఘనమొనర్చుట ధర్మవిరుద్ధముగాన రాబాలనని తెల్పు టకు భయపడుచున్నానని ప్రార్థించెను. వాసుకి బాలుని వాక్య ములకు బ్రహ్మసందమొంది ఆ కిరాతకుని యునికితెలియుటకై దివ్యదృష్టినిడికించెను. మగధరాజుచే మరణించుట కన్పించెను. ఆ వార్త ధర్మసందనున కెఱింగించి సందియముదీరు నట్లాతనికా

రాక్షస కళేబరము గన్పింప దూరదృష్టినొసంగి సంతృప్తునిగావించి తనవెంటనిడుకొని పాతాళలోకమునకు గొనిపోయెను.

పాతాళలోకము పన్నగరాజధాని. ఆ నాగకులంబునకంతకును ఆదిశేషుడే యధిపతి. ఆ మహాత్ముడే భూభారము వహించి సర్వజీవుల రక్షించువేల్పు. ఆ యనంతుని కొలువుకూటంబునకు వాసుకి ధర్మపుత్రుని దోడ్కొనిపోయెను. సింహాసనాసీనుండై యున్న భగవద్రూపియైన యనంతదేవుని గాంచినంతనే ధర్మపుత్రుడు పరమానందమొందెను. వాసుకి యాబాలుని యనంతమూర్తికి చూపించెను. ధర్మనందనుడు ఆపన్నసుని యనేకవిధంబుల నుతించి అంజలిబద్ధుండై నిలిచియుండెను. నాగసార్వభౌముడు ఆబాలుని దీవించి, బుజ్జగించి యుచితాసనమున కూర్చుండజేసి కరుణామయు వాక్యంబుల నిట్లనియె. "నాయనా! నీచరిత్ర వాసుకి వలన నెఱుంగితిని. నీధర్మనిష్ఠను మెచ్చుకొంటిని. నీకేమి కావలయునో కోరుకొమ్ము" అని బల్కెను. ధర్మపుత్రుండు మహాత్మా! తాము భగవత్స్వరూపులు మీదర్శనమాత్రంబున నాజన్మంబు సార్థకంబైనది ధన్యుండనైతిని. పన్నగచమున నేను చాంచిల్య తగినదెద్దియును గనుపింపదు. ఏమందువా, సమస్తభోగభాగ్యముల విడచి సర్వసంగ పరిత్యాగినైన నాకేమి కావలయును? ఐనను మహాత్ములు తాము ప్రేమపూర్వకముగా కోర్కొనిత్తునన వలదనుటతప్పుగాన నాకోర్కెవిందుము. చతుర్యుగముల పరిమాణమెంత? అందు కలియుగంబున మావైశ్యాన్వయంబెట్లు వృద్ధినొందెను అందు కన్యకా స్వరూపమున కాత్యాయని యవతరించి అగ్నిదగ్ధమగుటకు కారణమేమి? దయయుంచి తెల్పుడని ప్రార్థించెను. ఆదిశేషుడానందమొందుచు యిట్లు చెప్పదొడంగెను.

కృతయుగము పదియారులక్షల యిరువది యెనిమిది వేల వత్సరములు. త్రేతాయుగము పన్నెండులక్షల యెనుబదియెనిమిది వేలు. ద్వాపరము యెనిమిదిలక్షల అరువదినాలుగువేలు. కలి యుగము నాలుగులక్షల ముప్పదిరెండువేలు సంఖ్యలుగలవియై యున్నవి. యిట్టి నాలుగు యుగంబులు చేరిన నొక మహాయుగ మనబడును. ఆట్టి డెబ్బదియొక్క మహాయుగములుచేరిన యొక మన్వంతరమనబడును. అట్టి పదునాలుగు మన్వంతరములు చెల్లిన బ్రహ్మదేవునకొక దినమగును. అట్టి దినములతో బ్రహ్మ దేవునకు నూఱెండ్లు నిండిన నొక కల్పమనబడును. ఆ బ్రహ్మ కల్పములు నూఱు చెల్లిన దీర్ఘాయువను వానికొక దినముగ గడచును ఆదీర్ఘాయుపులు నూఱెండ్ల జీవితపరిమాణముగలవారు యిరువదియేడుకోట్లమంది యంతరించిన రోమశుడనువాని కొక రోమమూడును. అట్టి రోమశులు ముప్పదికోట్లమంది గతించిన అష్టావక్రునకొక శల్యము రాలును. అట్టి అష్టావక్కులు నలుబది కోట్లమంది గతించినకాలమే విరాట్పురుషునకొక నిమిషకాలం బగును. అట్టి విరాట్పురుషుడే సృష్టిస్థితి లయకారణ భూతుడు. ఆ పరబ్రహ్మము శక్తివలననే త్రిగుణంబులచే త్రిమూర్తులు యేర్పడుచున్నారు. రాజసగుణంబున బ్రహ్మజన్మించి సృష్టి యధి కారము నిర్వహించుచుండెను. సత్వగుణంబున విష్ణువేర్పడి పోషణాధికారము వహించెను. తామసగుణంబున శంకరుండు జన్మించి లయకారకుడై యుండెను. మఱియు ఆ పురాణ పురు షునకు మనంబున అపరార్కమునియు, ప్రాణవాయువున పులహుడును, అపానంబున క్రతువును, వ్యానమున పులహుడును, ఉదానమున పులస్త్యుండును, సమానమున వశిష్టుండును, నేత్ర

ముల సూర్యచంద్రులును, ముఖమున దిక్పాలకులును, నాభి యం దంతరిక్షమును, రోమముల లోకంబులును, అవయవముల దేవ యక్ష కిన్నర నవగ్రహ వసురుద్రాదిత్య సముద్ర వన పర్వత పక్షి మృగాదులను నుద్భవింపజేసి, చాతుర్వర్ణ విభాగంబొనరించి వేదపాలనము విప్రులకును, ధరాపాలనము క్షత్రియులకును, కృషివాణిజ్య గోరక్షణములు వైశ్యులకును, దాసత్వము శూద్రులకును నియమించెను. వైశ్యసంతతికెల్ల ధర్మనిర్ణయములు చెప్పుటకై అపరార్కమునిని నియమింపబడెను. ఆ మహానుభావుడు వైశ్యులకెల్ల ఉపనయన వివాహాది కార్యములొనరించి గోత్రప్రవర గణ నిర్ణయంబొనరించి, ఆశ్రమ ధర్మంబుల బోధించి ధర్మ మూర్తుల గావించెను.

సత్యలోకము చతురాననుండైన బ్రహ్మదేవునకు నివాసము. జగత్సృష్టి యాతని కర్తవ్యము. అతడెవ్వల్పెద్ద. ఏ ధర్మాధర్మ నిర్ణయము కావలసినచో ఆతనిసభయందే జరుగును. ఒకనాడు కమలాసనుడు కొలువుదీరియుండెను. ఆతనివామభాగమున వాణి వీణాపాణియై సామగాన మధుర సంగీతస్వనంబుల పాణినేశ్వరుని పరవశుని గావించుచుండెను. వేదమయులైన మహర్షులు వేల్పు పెద్దవలన వివిధధర్మంబులు వినుచుండిరి. సభాభవనమంతయు నిష్కామయోగులచే నిండి పవిత్రకృతమయ్యెను. ఆ సమయం బునసే సభావిశేషములు వినుటకై సంకర్షందనాద్యష్ట దిక్పాలు రును పలుమూలలనుండి బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రాది వివిధ భక్తబృందంబులును చేరిరి.

అరవిందభవుడు సభనంతయు నొక్కపరి కలయంజూచెను. కన్నులపండువైనది. బ్రహ్మ క్షత్రియ వైశ్యులనుజూచి "మీమీ

గోత్రగణముల సంఖ్యయెంతయో దెల్పుమనెను. అంత దుర్వాస మహర్షి బ్రాహ్మణ సంఘంబునుండి లేచి యిట్లనియె. మహాత్మా! భూసురవంశము నూటతొమ్మిది గోత్రములతోడను, పదునెనిమిది గణంబులతోడను వెలయుచున్నదనెను క్షత్రియ సంఘంబు నుండి ధనుంజయుడను నతడు యిట్లనెను. పితామహా! క్షత్రియ వంశము యేడుగోత్రములతోడను, ఒకగణముతోడను విరాజిల్లు చున్నదనెను. వైశ్యసంఘంబునుండి సమాధియనునతడు యిట్ల నియె. కమలాసనా! వైశ్యవంశము యేడువందల పదునాలుగు గోత్రములతోడను, నూటరెండు గణంబులతోడను వృద్ధిగాంచిన దనెను. సభచాలందరు వైశ్యవంశము గోత్రగణ వృద్ధికి సంతోషించిరి. ఆ సమయమున వైశ్యసంఘమునుండి అరునూట్లపదిరెండు గోత్రములవారు తమగోత్ర వృద్ధికి గర్వించి, తక్కుంగలవారి స్వల్పగోత్రములకు తమలో నవ్వుకొనుచు యేకకంఠమున సభా సదులందఱుచిన నరసిజాసనునితో నిట్లనిరి. పితామహా! వింటిరి గదా అగ్రవర్ణజుల గోత్రగణ విశేషము. ఇందునుగూర్చి మా వంశమునకే యాధిక్యత గల్గుచున్నది. వేదమయులమని విఖ్యాతిగు బ్రాహ్మణ గోత్రగణములుకూడ మాకంటె యెంతయో తక్కువగానున్నవి. కావున కొద్ది గొప్ప తారతమ్యముల ననుసరించి యేవంశమును గౌరవింపవలెనో దేవర లే యోచింపుడు" అని సగర్వముగా మాటలాడుచు బ్రాహ్మణ బృందమును పరిహసించిరి. ప్రశాంతమైన బ్రహ్మ సభలో పరుషోక్తులకు పరిహాసములకు తావులేదు. అరువందల పదిరెండు గోత్రజుల వాక్యములు అందరుకు కటువుగాదోచెను. ఆ పరిహాస వాక్యములుపని ఆగ్రహావేశుడై దుర్వాసముని యార్భటించుచు, కన్నులెఱ్ఱజేసి రౌద్ర మూర్తియై యిట్లనియె. "పెద్దపిన్న తారతమ్యమెంచక పరనిందా

పరాయణులైన ధూర్తులు ప్రతిఫల మనుభవింపకపోరు. తమ గోత్రాధిక్య గర్వమున విప్రసంతతిని బరిహసించిన యీ యాఱు సూట వండ్రొండు గోత్రజులు పవిత్రమైన వైశ్యవంశంబునుండి బహిష్కరింపబడి కర్మభ్రష్టులై గౌరవవిహీనులయ్యెదరుగాక" యని ధారుణముగా శపించెను. దూర్వాసుని ఘోర శాపవాక్య ములువిని సభవారందఱు జంకిరి. బ్రహ్మదేవుడు పల్లెత్తి మాటాడ కుండెను. నిరంకుశమైన దూర్వాసుని శాపము నిర్మలమైన వంశ మును నిర్మూలించెనేయని సమాధి మొదలగు వైశ్య తపోనిధులు జాలినొంది పరమేష్ఠిచెంతజేరి యిట్లు ప్రార్థించిరి. "దయానిధీ! వింటివిగదా! దూర్వాసునికఠోరశాపము. మేము నీభక్తులము తమయానతి నెన్నడు దాటువారముగాము. అజ్ఞానమున క్రిందు మీదెఱుంగక బల్కిన వీరివలన అన్వయమంతయు కళంకము రానీయకుడు. ఆ చండ్రకార్కముగా అగ్నవంశములలో నొకటియైన మావైశ్యవంశ గౌరవమునకు హానిగలుగకుండునట్లు కరుణింపుడు. ఉత్తమమైన యొకవంశము నశించిపోయిన అయ్యది తమ సృష్టికి మాత్రము లోపముకాదా! మహాత్మా! నీవారమైన మమ్ము రక్షించుభారము నీదెసుమా" అని పరిపరి విధముల ప్రార్థింప పంకజాసనుడు కరుణాసముద్రుడు కాపున సమాధిమొదలగు నూటరెండుగోత్రజులతో యిట్లనెను. నాయన లారా! గతమునకువిచారింపకుడు. అరువూటపండ్రెండుగోత్రజుల అహంకారమెట్టిదో దూర్వాసుని తొందరపాటును ఱట్టిదేసుమా శాంతివిహీనుడైన వానితపంబు సముద్రమున వానగురిసిన చంద మున వ్యర్థమునుమా! దూర్వాసునిశాపము ద్రిప్పనసాధ్యము. కాన తక్కుంగల నూటరెండు గోత్రజులు ధైర్యమవలంబింపుడు.

పవిత్రమైన మీ వంశమున జగన్మాతయైన పర్వతరాజనందని బాలయై జన్మించి భక్తులైన మీవంశములెల్ల నుద్ధరించి లోకపూజితయై మిమ్ముల ధన్యులగానించును. భగవతి మీవంశమున జన్మించుటచే పదునాల్గు భువనములయందును ఆర్యవైశ్య సంతతి అఖండదిగ్విజయశ్రీల నలరారుచుండునట్లు నేను వర మొసంగుచుంటని. ఆ కన్యమూలమున కొంత దుష్టశిక్షణము కల్గును. కొండొక కారణంబున ఆకన్య అగ్నిప్రవేశమొనర్చి మీ వైశ్యవంశమున కిలవేల్పగుటయేగాక సర్వలోక పూజితయై సర్వదా మిమ్ముల రక్షించుచుండును. అని కరుణారస వాక్యంబులచే బుజ్జగించెను. అంత సభచాలించి వారివారి నెలవులకుంజేరిరి.

సమాధి మొదలగు వైశ్యోత్తములు తమ నివాసములజేరి కులగురువైన అపరార్కమునింద్రునితో బ్రహ్మ సభావిశేషంబులు చెల్పి తమవారికి గల్గిన శాపంబువచించి బ్రహ్మదేవుని వాక్యంబులు విన్నవించి ప్రపంచసౌఖ్యములపై భ్రాంతివిడి యిట్లువేడిరి. మహాత్మా! పవిత్రమైన మోక్షసామ్రాజ్యము ననుభవింపజాలని మా జీవితము లింక వ్యర్థములు. దయయుంచి నిరంతరము కైలాసవాసుని సన్నిధానమునందనివసించి ఆమహాత్ముని దివ్యసేవలొనరించి జన్మములు ధన్యములొనర్చు మార్గముపదేశించి పున్నెముగట్టుకొనుడు అని ప్రార్థించుచున్న శిష్యబృందంబులంగాంచి అపరార్కముని యిట్లనియె. నాయనలారా! శాశ్వతమోక్షానందమొసంగునది సర్వేశ్వరుని సేవయేగాని వేఱుగాదు. మీరెల్లరు అత్యంత నిష్ఠాగరిష్ఠులై శివునిగూర్చి తపమొనరింపుడు. శివునికన్న మోక్షప్రదాతయగు దైవమువేఱులేడు. కావున గౌతమీనదీతీరమున శివలింగమును ప్రతిష్ఠించి సూర్యోదయాత్పూర్వమే మేలుకాంచి

నిత్యనైమిత్తికముల నెఱవేర్చి నమకచమక పారాయణాలతో శివ లింగాభిషేకమొనర్చి పురుషసూక్త మంత్రపఠన పూజలుగావించి తపస్సమాధి నిష్ఠాగరిష్ఠులై శంకరుని సేవించిన యమ్మహాత్ములు ప్రసన్నుండై కామితార్థంబులొసంగును. అని దెల్పి వారందఱకు శివపంచాక్షరి మంత్రంబుపదేశించెను. అంత నావైశ్యసంఘంబంతయు గౌతమీనదిఁజేరి పర్ణశాలలు నిర్మించుకొని కులగురుదేవుడుపదేశించిన విధంబుగా తపంబుసల్పుచుండిరి. కొందఱు కందమూలముల భుజించియు, కొందఱు వాయుభక్షణమొనర్చియు, మఱికొందఱు జలభక్షణమొనర్చియు నిష్టతో తపమాచరించుచుండిరి. యెన్నియో యేండ్లు గడచెనుగాని ఈశ్వర సాక్షాత్కారము దూరమయ్యెను. ఒకనాడు మఱల అపరార్కుని వారలతో అనఘులారా! మీరందఱు యిష్టవస్తువర్జితము యీశ్వరార్పితముగా చేసిన యిందుశేఖరుని దర్శనము త్వరలో లభించునని దెల్పెను. అవాక్యములాలకించి నూటరెండుగోత్రజులు తమతమ హృదయంబులకేది ముఖ్యపదార్థమో దానిని పరమేశ్వరార్పితముగా ధారపోసి మఱల తపంబుసల్పుచుండిరి. ఆ వైశ్యబృందంబుల తపోమహిమకు వామదేవుడుమెచ్చి పార్వతీ సమేతుడై ప్రత్యక్షమయ్యెను. ఆదరంబున ప్రత్యక్షమైన అంబికాపతినిగాంచి ఆర్యవైశ్య తాపసులు ఆనందహృదయులై పునఃపునః ప్రణామంబులాచరించి చేతులుజోడించి యిట్లు ప్రస్తుతించిరి. ఓభగవానుడా! సత్యమూర్తివై, నిత్యసంప్రాప్త సాధనుండవై, కాలత్రయస్వరూపుడవై యున్న నిన్నాశ్రయింతుము. నీయధీనమైన మాయ గెల్వ నెవ్వరికి తరముగాదు. మహేశ్వరా! నిలీలలు శ్రుతులె వర్ణింపబాలవన మేమెంతచారము. పురాణయోగులు యోగమార్గ

నిరూపులై నిన్ను గనుగొంటిమందురేగాని నిక్కమైన నీదివ్య తేజమునుగాంచ శక్యమా! విలయకాలమున విశ్వమంతయు నీ బొజ్జలోదాచిన మేటినటుడవైన నీలీలలు అవాగ్మానస గోచరంబులు. దయామయా! మృత్యుంజయా! భవసాగరమునబడి పరితపించు మమ్ములను భవదీయపాదసన్నిధిజేర్చి పరిరక్షింప ప్రార్థింతుము. యింతకన్న వేఱొండు వాంఛితంబులు మా మనంబునలేవు. మాయామయ సంసారనాటకంబున మఱల మఱల పాత్రధారుల గావింపకుము. అని యనేకవిధంబుల ప్రార్థించు భక్తులంగాంచి పరమేశ్వరుండు కరుణాళుడై "అట్లే మీయభీష్ట మీడేరుగాక, మీరందఱు నెడుమొదలు నాకైలాసమునందే నిత్య నివాసమొనర్చుడు" అని చెల్పి యంతర్హితుడయ్యెను. వైశ్యబృందంబు తమ తపంబులు ఫలించి ధన్యులమైతిమని సంతసించి కైలాస నగరంబుచేరి నిరంతర శివపంచాక్షరీ మంత్ర జపధ్యాన తత్పరులై నీలకంఠుని సేవలందు నిమగ్నులై కాలము గడుపు చుండిరి.

కైలాసమున నివసించుచున్న వైశ్యతాపసులలో పులస్త్య గోత్రసంభవుడైన సోమదత్తుడను సతడు మహాతపసి, విజ్ఞానసంపన్నుడు, అతని యిల్లాలు "విమల" అమె పతికి దగిన సతీమణి. ఆ పుణ్యదంపతుల గర్భంబున నొక కన్యారత్నంబుదయించెను ఆబాలికామణికి "కీర్తికన్య"యను నామకరణమొనర్చి గారాబముగా పెంచుచుండిరి. ఆ బాలిక దినదినప్రవర్ధమానయై, సర్వ విద్యావిలసితయై, సుగుణముల ఖనియై, పరిపూర్ణయౌవనవతియై విలసిల్లెను. ఆ కీర్తికన్య అహర్నిశంబులు గౌరీపాపపంకేరుహంబులు పూజించుటదప్ప అన్యచింతలు లేకుండెను. ఆ తరుణమణి

దివ్యవిలాసమువర్ణింప భాషాపతికైన శక్యముగాదు. ఆమోహనాంగి నొక్కసారి కన్నెత్తిచూచిన మహాతపసి మనసైసను మరులుగొనక మానదు. ఆ దివ్యవిలాసిని అవయవవిలాసము అనుపమానము. ఆ సుధరద్రూపిణి యొకనాడు తన చెలిమికత్తెలతోడ సుందరోద్యానంబునం బ్రవేశించి మధుర కాసారజలంబుల స్నానమాడి పువ్వుదేనియలగ్రోలి తుమ్మెదలరొదమాడ్కి తంత్రీనాదంబు హెచ్చరించు వీణంగొని తన మృదుమధురగాత్ర సంజనిత గానాలాపనంబున మ్రోడుమ్రాకులు చిగుర్చునట్లు రాగరసంబు జిలకరింపుచు నొయ్యారంబున చంద్రకాంతా శిలాతలంబున దనయిష్ట సఖులతో గూడియుండెను.

ఆ సమయమునకే గంధర్వ నాయకుండైన చిత్రకంఠుండు విమానారూఢుండై పరమశివునింజూడ కైలాసంబున కేతెంచుచు పురబాహ్యోద్యానమునుండి వినుపించు గానమునకు ముగ్ధుండై విమానంబుడిగ్గి యా సుందరాంగినిగాంచి తదీయ శృంగార విలాసంబుల కచ్చెరువొంది మహేశ్వరునిసేవ మఱచి మన్మథ బాణ పరంపరలకులోనై మనంబునన్నిట్లు దలంచెను. "అహా! నేడెంత సుదినము ఎన్నడు కనివిని యెఱుంగని కమనీయవిలాసమును కన్నారగాంచితిని. ఇది బాలయా? లేక పరమేష్ఠినిర్మితమైన బంగారుబొమ్మయా! అయ్యారే! చతురాసనుని సృష్టి చాతుర్య మంతయు యీ సర్వాంగ సుందరియందె ప్రతిఫలింపజేసినాడు. ఈ మదిరాక్షిని చెట్టపట్టి ఆనందసాగ్యాంబుధి నోలలాడెడి పురుషుడెంత ధన్యాత్ముడో. ఈ నవలాశిరోమణి మనసార ప్రేమించిన యువకునిదే మహానీయమైనజన్మ. సురయక్షరక్ష గరుడ గంధర్వ కిన్నర కింపురష కామినీమణుల నెందరినో చూచితిని గాని

వారి సౌందర్యమీ బింబాధరోష్టి కాలిగోటికైననుసరిరాదు. అబ్బా! ఈ హరిణాక్షిని జూచుచున్నకొలంది నాకీలోకమే మఱపుపచ్చి మతిపోవుచున్నది. ఏమైననేమి సమీపించి నాహృదయవేదన మెఱింగించి దయజూడుమని ప్రార్థించనా? ఆట్టులేనొనర్చిన ఆ రమణీలలామ అనుగ్రహమునకు మారు ఆగ్రహించునేమో. అయ్యో! నావెఱ్ఱిగాని నావంటివానికిట్టి సౌందర్యదేవత సంబంధ మబ్బునా? ఏమో? "యత్నేన కార్యసిద్ధి"యన్నట్లు సమీపమున కేగి సంభాషణలోదించెద. ఆపై నాయదృష్టమెట్లున్న నట్లగును. అని చిత్రకంరుడు మన్మథావస్థలో క్రమ్గుచు మెల్లమెల్లగా ఆకిర్తి కన్యా సమీపమునకు చేరెను. కొత్తగాచనుదెంచిన పరపురుషుని జూడగనే కోమలాంగి యుల్లము జల్లుమనెను. చేతనున్న వీణె నేలపైనిడి చెలిమికత్తెలచాటునకేగి శిరమువంచి నిలువంబడెను. సిగ్గున దూరముగానేగిన చెలువను వీక్షించి చిత్రకంరుడిట్లనెను. విలాసినీమణీ! నీవెవ్వతెవు? తలిదండ్రులెవరు నీవీ వనదేవతవా? లేక మన్మథునిపై యలిగి వచ్చిన మంగళాంగివైన రతీదేవివో యని సందియమొందుచున్నాను. నీయుదంతమెఱిగింపుమనెను. కీర్తికన్య ఆతనిపల్కులువిని స్వయముగా తానాతనికి ప్రత్యుత్తర మొసంగ నిష్టమొందక తనచెలికకు కనుసన్నజేయ నాచెలి యిట్లనెను. ఆర్యా! ఈయము కైలాస నివాసుడైన సోమదత్తుడను వైశ్యమహర్షి తనూజ. పేరు కీర్తికన్య ఈ మానెచ్చెలి యింకను అవివాహిత. మీరెవ్వరో గొప్పవారుపలె గన్పించుచున్నారు గాని ఏకాంతమునసున్న యింతులకడకిట్లువచ్చుట యెంతన్యాయము మాచరిత్రతో తమకేమి కావలయును. దయయుంచి తమదారి నేగుడు అనెను. "అవివాహిత" అనువాక్యములు వినుసరికి చిత్ర

కంపుని కోర్కెలు మఱింత చిగిర్చెను. తనవాంఛీర నైవాహిక మొనర్చుకొన వచ్చునని యువ్విళ్లూరుచు మఱికొంత సమీపంబు జేరి యిట్లనెను. సుందరీ! నేను గంధర్వ సార్వభౌముడనైన చిత్రకంపుడనువాడ. నినుగాంచినంతనుండి నాహృదయము నీయందు లగ్నమైనది. నీవు అవివాహితవౌట యెంతయుమేలు. కోరివచ్చిన నన్ను చెట్టబట్టి నామన్మథ సామ్రాజ్యమునకు పట్ట మహిషివిగమ్ము. ఆచెలికత్తె యిట్లనెను. అయ్యా! ధరాపరిపాలన మొనర్చు చక్రవర్తినని తాము సెలవిచ్చితిరిగదా, ప్రభువర్యులిట్టి యాగడంబునకు పాల్పడవచ్చునా? మీరెక్కడ మేమెక్కడ. మాబాల నిన్ను చేపట్టుట అసంభవమేమో? యోచింపుడనెను. అమాటలకు చిత్రకంపుడిట్లనెను. అమ్మీ! మీనెచ్చెలి నన్ను చేపట్టుట సంభవింపదేమోయని పల్కుచుంటివిగదా, నన్నుగా కున్న మఱొక్కనినైనను పెండ్లాడవలసినదేకదా అట్టయెడ మన సార కోరిన చక్రవర్తిని విడిచి సామాన్యుని గట్టుకొనిన సౌఖ్యము లినుమడించునా? నీవూరకుండుము. అనవకోమలాంగి నాప్రార్థన మంగీకరించునేమో అమెనే ప్రత్యుత్తర మొసంగనిమ్మనెను. కీర్తికన్యాదేవికి ఆతని ప్రలాపంబులు వినుటకే హృదయము సమ్మతింపకుండెను. కామాతురుడై ప్రేలుచున్న ఆతనితో కాల హరణమొనర్పుట కామె యిష్టపడక యిట్లనెను.

అయ్యా! వివాహమనునది దేహధారులజీవితములో నొక ముఖ్య ఘట్టము. అయ్యది కెవలము కామమునకై యేర్పడినది కాదని తామెఱుంగనగును. మఱియు నేను తలిదండ్రుల చాటు దానను అస్వతంత్రురాలను. నాగురుదేపులు నన్నెవ్వరికిడ నిశ్చ యించిన ఆతడే నానాథుడు గాన మీరు మాజననీ జనకుల సన్నిధి

కేతెంచిన మీ సందియము దీరుననెను. చిత్రకంరుడావాక్యములు విని తదయాశ సన్నగిల చేయునదిలేక మెల్లమెల్లగా నటనుండి బరువైన హృదయముతో ఒయలు దేరెను. పాదములు వెనుకకు పోవుచుండెనేకాని ముందునకు సాగకుండెను. ఈనిమ్మ ఎట్లయి నను యీమె తల్లిదండ్రులను యొప్పించియైన యీపెను పెండ్లాడక మానసని నిశ్చయించుకొని అటనుండి బయలుదేరెను.

సోమదత్తుడింటి ఆనాడు సమాధి మొదలైన వైశ్యముని ముఖ్యులందఱు చేరిరి. ఆ పెద్దలందరితో సోమదత్తుడు తన పుత్రికారత్నమైన కీర్తికన్యా పరిణయమునుగావించ సంభాషణ జరుపుచుండెను. ఆ సమయమునకే చిత్రకంరుడచటికేతెంచెను. ఆ నూతన పురుషునిగాంచి వైశ్యమునులందఱు ఆశ్చర్యమొంది కూర్చుండ గౌరవించి సోమదత్తుడిట్లనియె. మహాశయా! తామె వ్వరు యిందులకు రాగతంబేమి? అనిన చిత్రకంరుడు ఆర్యా! నేను గంధర్వరాజును చిత్రకంరుడను కైలాసవాసుని దర్శనా ర్థమై వచ్చితిననెను. సోమదత్తుడిట్లనెను. రాజేంద్రా! నీవు కడు ధన్యుడవు పార్వతీరమణునిపైగల నీభక్తియెంతయు ప్రశంస నీయము కాని నాయింటికి వచ్చుటకు హేతువేమో తెలియగోరు చున్నాననెను. చిత్రకంరుడామాటల కిట్లు బలికెను. వైశ్యకుల రత్నాకరా! నేనీకైలాసమున బ్రవేశించుటలో పురబాహ్యోద్యాన మున నన్నొక గానరస తరంగిణి యడ్డగింప జేసినది. వెంటనే వనంబులోనికేగి యందొక లావణ్య సుందరీమూర్తినిగాంచి మన సార ప్రేమించి ఆ యబలను పెండ్లాడనెంచి నాహృదయంబు వెల్లడించితిని అంత నాబాల తాను సోమదత్తుని కొమార్తెననియు తనవివాహమునకు తలిదండ్రులే అధికారులనియు వారిష్టమొం

దిన నాయభ్యంతరములేదనియు చెల్పుటచే మీసముఖమునకు వచ్చితిని. మీరు నాయాప్తితము మన్నించి మీకొమార్తెను నాకొసంగుడనెను.

ఆ వాక్యములువిన్న బంధుజనులండఱు విభ్రాంతులైరి. సోమదత్తునకు తలపై పిడుగుమోదినట్లయ్యెను. కొంతతడవునకు సోమదత్తు యిట్లనెను. గంధర్వరాజా! మీకోరిక సమంజసము కాదు. వీలయన మీకును మాకును హస్తిమశకాంతరమున్నది. జాతివేఱు, ఆచారమువేఱు మాకన్నెను స్వకులంబున విడచి అన్యులకొసంగుట అసంభవము. మా వంశాచారప్రకారము మేనల్లునకు కన్నె నొసంగవలసినదేకాని వేఱుకాదు మీకోర్కె చెల్లింపజాలనందుకు క్షమించి మిదారినేగుడనెను.

సోమదత్తుని మాటలకు గంధర్వరాజు క్ష్వేర్యము వహించి మఱల కొంతశాంతించి యిట్లనెను. సోమదత్తా! మీవాక్యములు వింతగానున్నవి. ఆడబిడ్డనొసంగుసపుడు ఐశ్వర్యవంతుని, అనురూపుని యోచించి యొసంగవలెనుగదా? రాజ్యాధిపతిని, గంధర్వలోకంబునకు మహారాణికాదగిన మంగళాంగిని సామాన్యమైన బడుగుతపసికొసంగి ఆమె జీవితప్రేమాసందము అగ్నిదగ్ధమొనర్తువా? నేను నీపుత్రికమేలుకోరి వచింపుచుంటిని. నీసనాతన సంకల్పములకు స్వస్తిజెప్పి భావిభాగ్యోదయంబునకు ప్రయత్నింపుము. కావలెనని వలచివచ్చిన కల్మిని కాలదన్నకుము.

చిత్రకంఠుని దీర్ఘోపన్యాసమువిని ఆ బంధువులందఱిలో పెద్దవాడైన సమాధియను ముని ఓయీ! చిత్రకంఠా! నీయుపన్యాసము కట్టిపెట్టుము, నీవెంత! నీరాజ్యాధికారమెంత! కొదమ

సింగముతో మైత్రినెఱపనెంచిన గొఱ్ఱెవిధంబుననున్నది నీయాశ. మాబిడ్డను నీకొసంగుట కలలోనివార్త మఱలిపొమ్ము.

సమాధివాక్యములు వినుసరికి చిత్రకంఠుడు ఆశారహితుడై అగ్నిపై గుగ్గిలమువలె భగ్గుమనిమండిపడుచు యిట్లనెను. ఓయీ! సోమదత్తా! ఈ గంధర్వ సార్వభౌముని పరాక్రమము యెఱుంగకున్నారు. మీమెట్టవేదాంతములు కట్టిపెట్టి పట్టినొసంగుడు లేకున్న మీరు మీవంశంబులు సర్వనాశనమొందుట నిశ్చయమని బెదరించెను. సోమదత్తుడును జంకక ఓరీ! గంధర్వా! మమ్ముబెదరించెదవా! మహర్షుల తపోమహిమలు మరఱింపలేదు సుమా. అగ్నిలోదుమకు మిడుతపోల్కి మాపైన నీప్రతాపంబు జూపనెంచితివా చెనట భద్రముగా వచ్చినదారిబట్టుమనెను.

చిత్రకంఠుని హృదయము చిచ్చుమట్టించి నట్లయ్యెను. ఒకవంక ప్రియురాలు లభింపలేదను బెంగ, మఱొకవైపు మహర్షుల తిరస్కారావమానములాతనిని తపింపజేసెను. అంతనాతడు రౌద్రావేశుడై యావైశ్యమునుల నవలోకించి యిట్లనెను. ఓమూర్ఖులారా! మీరునాకొనర్చిన యవమానమునకు తగినఫలము నొసంగుచున్నాను. మీవంశమువారందఱు కైలాసనివాసభ్రష్టులై భూమిపై జన్మించి కాంతావ్యామోహాగ్నిదగ్ధుడనై నేను తపించునట్లే ఒక కాంతమూలమున మీరందఱు అగ్నిదగ్ధులగుదురుగాక యని శాపమొసంగెను.

పిడుగువంటి యీ శాపవాక్యములకు వారందఱు భీతిల్లియు ఆ గంధర్వుని మఱల నిట్లు శపించిరి. ఓరీ! నీచుడా! నిరపరాధులమైన మమ్ము శపించితివిగాన నీవును గంధర్వ రూపంబు బాసి భూవలెనే భూమిపై జన్మించి మేము దగ్ధముగాబోవు కాంత

మూలమునసే నీకును దుర్మరణము గల్లుగాక! అని కఠోర శాప మొసగిరి. ఒండొరులనిట్లు శపించుకొనిరి. గంధర్వుడు కామపిశాచ మావహించి కఠోర శాపమునొంది కదలిపోయెను.

కుడిచికూర్చుండి ఘోరశాపమునకు గురియైతిమని పూట రెండు గోత్రజులు కుమిలిపోవుచుండిరి. పరమేశ్వరుని దివ్యసన్నిధానమును బాసిపోదుముకదాయని బహుభంగుల విచారమొందుచుండిరి.

అంత నొకనాడావైశ్యమునులకడకు కణ్వమహాముని యేగుదెంచెను. సమాధిమొదలగు పెద్దలామునిచంద్రుని సగౌరవముగా దోడ్తెచ్చి యుచితాసనాసీనుంగావించి సర్వోపచారములొనర్చి సావధానులైయున్నతరి తమకును గంధర్వునకును గల్గిన పరస్పర శాపకారణంబు విన్నవించి కీర్తికన్యా వివాహవిషయమై యాలోచన మడిగిరి. కణ్వముని వారలతో నిట్లనియె. మునులారా! దిగులొందకుడు ప్రారబ్ధమనుభవింపక యెంతవానికైనను తప్పునా? విధివిధానమతిక్రమింపనీయము. కాని మీరు కీర్తికన్య విషయమై యవలంబించిన పట్టుదల యెంతయు శ్లాఘనీయము. స్వధర్మమును విడిచి పరధర్మమునవలంబించుట పాపకారణము కాదా? అందును పవిత్రమైన మీవంశమున మేనరికము ముఖ్యమనియు, అట్లొనర్చిన కన్యాదాన ఫలమే పితృదేవతల తరింపజేయుననియు వేదసమ్మతముగాన ఈవిధ్దను తప్పక మేనరికమొసంగి ధన్యులు గండు. మీదుమిక్కిలి మీరనుభవించు శాపములయందు భక్తవత్సలుండైన పరమేశ్వరుండు మిమ్ము విడనాడక రక్షించును. భయము నొందకుడు. అని దెల్పి కణ్వముని తనదారినేగెను. సోమదత్తుని మేనల్లుడు సుదంతుడు. ఆ యువకుడు చక్కని

వేదధర్మమార్గ ప్రవర్తకుడు. పరమభక్తుడు, విద్యావంతుడు అట్టి వానికి కీర్తికన్య నొసంగి వివాహమొనర్ప నిశ్చయించి సుముహూర్తము నిర్ణయించిరి. పెండ్లిపనులు విశేషముగా జరుపుచుండిరి. ముహూర్తము సమీపించుచుండెను. ఈవార్త యెట్టులో చిత్రకారుని చెవింబడెను. అతనిహృదయము మతింతదావానల దగ్ధంబయ్యెను కనుమూసినను తెరచినను కమనీయగాత్రి కీర్తికన్యయే గన్పించుచుండెను. నిద్రాహారములకు దూరమైన యాతని దేహముచిక్కి కృశించి శల్యావశిష్టమయ్యెను. ఆతడు కీర్తికన్యను దలంచుకొని ఓ హృదయాధిదేవతా! నీ దివ్యమంగళ విగ్రహ దర్శనభాగ్యంబు నాకేజన్మమునకింక లేదుగదా! అయ్యో! నీ వియోగమెట్లు సహింతును. దైవమా! నేనునాకు కైలాసపర్వతాణమేల చేయవలయును. చేసితినిబో యుద్యానవనంబున నాసుందరాంగి దర్శనమేలకావలయును. అయ్యనుబో నాయిచ్ఛిత మొసంగించినంతనే ఆ మునిమ్రుచ్చులు తిరస్కరించి వాదంబునకు దీకొన యుభయులము శాపములపాలుగానేల ఇంక నాకేది కర్తవ్యము? కర్తవ్యమేమున్నది బ్రతికినన్నాళ్లు ప్రణయదేవతను స్మరింపుచు ప్రాణములు త్యజించుటయే కర్తవ్యము. ఔరా! నేనింత నిరాశచెందవలసినదేనా నేనీపెండ్లి జరుగనీయరాదు యెట్లయినను నామాయోపాయంబున పరిణయ భంగమొనర్చెద నని సంకల్పించెను ముహూర్తదినము వచ్చినది సమస్తబంధువులు, మహాఋషులు, పిన్నపెద్దలు కల్యాణమంటపమున క్రిక్కిరిసిరి. వేదవిదులు నూతనవధూవరుల కల్యాణవేదిక నలంకరింపజేసి వివిధవాద్యంబులుమ్రోయ వివాహమంత్రంబుల జపక్రమించిరి.

ఆ సమయంబున చిత్రకంఠుడు కామరూపమున వివాహ మంటపమునకుం జనుదెంచి తన మాయావిద్యా ప్రభావంబు ఆ వధూవరులపై ప్రయోగింప వారు చైతన్య విహీనులై పడిపాయిరి. అందఱు గొల్లుమని యేడ్వసాగిరి. సోమదత్తునకు యేమియుం పాలుబోక కారణమెఱుంగజాలక వివాహమునకేతెంచిన నందీశ్వరుని పాదములపడి మహాత్మా! ఈ విపరీతమేమి? ఈయాపద నుండి మేముద్ధరింపబడుపెట్లు? దయామయులగు తామి వధూవరుల ప్రాణములు రక్షించి పున్నెము గట్టుకొనుడని యనేక విధంబుల ప్రార్థించెను.

నందీశ్వరుండొక్కింత తడవు యోచించి దివ్యదృష్టిని సర్వము గ్రహించి సోమదత్తునకిట్లనెను. ఆర్యా! భీతిల్లకుము. వీరికి ప్రాణభయంబులేదు. మీపేరాపమొంది మీ బాలికను వరించిన చిత్రకంఠుడే యిందులకు కారణము మికొమరితపై వ్యామోహంబు వీడక యిరువురాత్రంబులు కృశింపుచు యిట్లైనను యీ వివాహంబు భంగమొనర్పనెంచి ఆతడే తన మాయావిద్యను యీ వధూవరులపై ప్రయోగించినాడు. వీరికి మీరు యిడుము తొలగుమార్గమెఱుంగింతు వినుము. వింధ్యవాసియైన పార్వతని కోసకమల లక్ష్మిని శ్రద్ధాభక్తిచే పూజింపుడు. ఆమాత లిర్వురు కలశరూపంబున చనుదెంచి యీ కల్యాణదంపతుల ప్రాణము కాపాడుదురు. ఈ గంధర్వుని మాయా విద్యబలము సప్తరాత్రములుతీరినంతనే యేమియుంజేయబాలదు అనిదెల్పెను. సోమదత్తాదులు నందీశ్వరుండెఱుంగించిన విధంబున సమస్త దివ్యోపచారములతో లక్ష్మి పార్వతులను బూజించిరి. ఆలోకమాత లిర్వురు కలశరూపమున జనుదెంచి ఆ దంపతుల ప్రాణములు

యథావిధిగా పూర్ణాయురారోగ్యమొందునట్లు సల్పిరి. సోమదత్తుడు పరమానందమొంది నందీశ్వరుని యనేకవిధంబుల సర్వోపచారంబుల పూజించి మహాత్మా! తమ కరుణావిశేషంబున మాబిడ్డల ప్రాణంబులు మఱల పొందగల్గితిమి. దయామయులైన తామీ మార్గమెఱింగింపకున్న మాబిడ్డలను మేము కోలుపోయెడివారమే కదా మీ యుపకారము యెన్నటికి మఱువరానిది యని వేనోళ్ల స్తుతించి మఱల వివాహముచేయ బూనిరి.

చిత్రకంఠుని మాయాప్రభావంబు భంగమగుటచే యాతని హృదయము యెంతయో విచారమొందెను. మఱల వేరొకపన్ను గడచేనైనను వధూవరుల నెడబాటొనరింపబూనెను. వివాహము మూడవ దినమున నవదంపతులను గంగపూజనొనర్ప గంగాతీరమునకు గొనిపోయిరి. సమస్తబంధుజనంబులతో గంగలోనికిందిగి యా కల్యాణదంపతులు గంగను పూజించి వేడుకలు జరుపుచుండిరి.

చిత్రకంఠుడు యిదియే సమయమని యెంచి గంగమున్న ఆ దంపతులను ముంచిగిపోవునట్లుచేసెను. బంధువులందఱు హాహాకారములొనర్చి యేడ్చుచుండిరి. సోమదత్తుడు దుఃఖమున జగదంబను దలంచి ఓ లోకమాతా! దయామయీ! పార్వతీ! ఈ దీనులనుద్ధరింప నీవేశరణ్యము లేక లేక కల్గిన యీ చిన్నారి పాపను బ్రతికించి మాయాత్మలకు శాంతిగూర్చుము. నీకన్న మాకు రక్షకులులేరు. నినునమ్మిన పాదసేవకులపై నీ కరుణ జూపకుండుట ధర్మమా; మాతా! దుర్మార్గుడైన చిత్రకంఠుడే మా యీ యాపదలకు కారణము. పాదసేవకులరక్షించుట నీవే యుపేక్షించిన యిక మాకుదిక్కెవ్వరు. భక్తకుటుంబము పాడై

పోవుచుండ పరమేశ్వరీ! అంటిందెపహా అమ్మా! శీఘ్రమున జనుడెంచి యీవధూవరులను ప్రాణములతో విడించి యొడ్డునకు జేర్చుము. అని అనేకవిధంబుల స్తోత్రమొనర్చుచుండెను. ఆ నవ వధూవరులు గంగానదీ తరంగములలో మునుగుచును తెలుచు ప్రాణములపై యాసవిడచి పార్వతీ పరమేశ్వరుల బహుభంగుల ప్రార్థించుచుండిరి.

జగదంబకు తన భక్తుల మొర చెవిబడినంతనే ఆతురత నొంది ఆ దంపతుల ప్రాణరక్షణమునకై రెండు నావలు ఆ నదీ జలంబుల సృజించి వారలకడకు చేరునట్లుచేసెను. ఆదంపతులా నావలు తమకడకువచ్చుట ఈశ్వరకృపా విశేషమనియెంచి యెట్లో ప్రయాసపూర్వకముగా వారిర్వురు ఆ నావలయందు గూరుచుండిరి. నావలు నదీతీరమునకు వచ్చెను. సోమదత్తుడు సంతోషించి పార్వతిపరమేశ్వరుల భక్తసంరక్షణకు బహువిధముల కొనియాడి బంధువులందఱితో కూతును అల్లుని బెడ్కాని నిజ గృహంబుజేరి వివాహ కార్యంబు నెఱవేర్చిరి. బంధుజనంబులెల్ల రను విందుభోజనంబుల సంతృప్తిగావించిరి. సందీశ్వరాదులింకను వివాహ వేడుకలయందుననే వుండిరి. ఆ సమయమున చిత్రకంఠుడు తాను వన్నిన పన్నాగములన్నియు భంగమగుటచె మరింతపట్టుదలయు, క్రౌర్యమునుబూని కైలాసమునకు చను దెంచి కల్యాణమందిరముచేరి రౌద్రావేశంబున సోమదత్తునితో యిట్లనెను. ఓయీ! నీకొమార్తను నాకొసంగనంత మాత్రముస దానిజీవితముమాత్రము నిల్వనిత్తునా? ఇమ్ముగా యిప్పుడే ఆదంపతుల తెగటార్తును చూడుమని కత్తిదూసి ఆ దంపతులపైకి బోవుచుండెను. సోమదత్తుడు భయమొంది వధూవరులతో సంటు

శ్వరుని శరణుజొచ్చి మహాత్మా! ఈ దురాత్ముడు మాకుటుంబ మును హతమొనర్చువఱకు విడచునట్లులేదు మమ్మురక్షింపుము ఈ దురాత్మునకు బుద్ధిచెప్పము నీవేమాకు శరణ్యము. అని ప్రార్థించిరి. నందీశ్వరుండు వారలకు భయమునొందవలదనిచెప్పి చిత్రకరుతో యిట్లనెను. ఓయీ! నీవు యిట్టి క్రూరాత్ముడవని యెఱుంగనైతిని. నీపై భ్రాంతిలేని యీబాలను గట్టుకొన యత్నించిన నీకేమి సుఖము. విధివిలాసమిట్లుండెనని తలంపవేల. యీ నవదంపతుల వధించి మహాపాపము గట్టుకొన నెంచితివా యిది యేనా నీరాజ్యధర్మము. నామాట విశ్వసించి యొక్కింత యోచించి యీ దుష్టకార్యమునుండి మఱలిపొమ్ము లేకున్నచో నీకును ప్రమాదమేనుమా యని మందలించెను.

నందీశ్వరుని యుపదేశవాక్యములు గంధర్వునకు రుచింపలేదు. అతడు తన మూర్ఖము విడువక నందినింగూడ దిరస్కరింపుచు ఓయీ! నీయుపన్యాసముచాలింపుము. యీపాటి భర్మము నాకునుంచెలియును నాయీకార్యమునకు అడ్డురాకుము. నీవే కాదు మఱియెవ్వరును నన్ను వారింపలేరు నీవుచూచుచుండగనే ఈదంపతులను హతమొనర్చెదనని నిశితకరవాలముగొని పైకి ఱచ్చుచుండెను. నందీశ్వరుండు హుంకరించి ఓరీ! నిచుడా! నిలువుము నాహితవచనములు నీకయిష్టమైనవి నీకు కాలము దాపురించినది ఈవధూపరులు పార్వతీపరమేశ్వర భక్తులు వీరిని వధింప నీతరముగాదు నీపాపఫలము నిప్పుడే అనుభవింతువుగాక అని శాపోదకంబు చేగొని ఆగంధర్వునిపై చల్లెను. వెంటనే చిత్రకరుడు అగ్నిదగ్ధుడై పోయెను.

సోమదత్తుడు బ్రహ్మానందమొంది తనపాలిట మనఃకాంత రించెనని బహువిధంబుల సంస్తుతులు ప్రార్థించెను. సదాశివేశ్వరా దులు వివాహమును యథావిధి నిరవరింపజెసిరి. బంధుగులందరు వారివారి గృహంబులజేరిరి. నూతనసంపదలు సంసారసౌఖ్యం బుధినోలలాడుచుండిరి.

సాలంకాయనమని వాక్యములువిని వైశ్యబుధులు ఆనంద మొంది మునీంద్రా! వైశ్యసంతతి యంతయు కైలాసమంచే నిల చిరికదా తరువాత వారు భూలోకమెట్లు పొందిరో దయచేసి నెల విండు. అని ప్రార్థింప సాలంకాయనుడిట్లనెను. అనఘులారా! తొల్లి దక్షాధ్వరంబున దాక్షాయణి దగ్ధమై అనంతరము పర్వత రాజనందనయైనది. ఆమెయే భూలోకంబున వాసవకన్యయై అవతరించెను. ఆమెమూలమునచే వైశ్యసంతతి భూలోకమున వృద్ధియగుటకు కారణమైనది అనెను. ఆమాటలువిని వైశ్య బుధులు మునీంద్రా! దక్షయజ్ఞమున సతీదేవి దగ్ధమగుటకు కారణమేమి? మరల పార్వతియై జన్మించిన విధానమేమి? దయయుంచి ఆకథ సవిస్తరముగా నెఱింగించి మమ్ముక్కృతార్థుల బేయుడని వైశ్యమునులు ప్రార్థింప కరుణార్ద్ర హృదయుడై సాలంకాయన ముని వారలతో నిట్లనియె. నాయనలారా! మీరడి గిన చరిత్రము అత్యంత విచిత్రమైనది మఱియు భవబంధ నిర్మూలనమై యిష్టకామ్యార్థసిద్ధిప్రదమైనది. అట్టి శ్రీ పార్వతీ పరమేశ్వరుల పావనచరిత్రము భక్తిపూర్వకముగా వినువారలకు మరల జన్మములేదు. నాకుతెలిసినంత తెల్పెద సావధానమతులై వినుడు.

దక్ష ప్రజాపతి ప్రజాసృష్టి యొనర్చుచు పరాశక్తినకు కుమార్తె కావలెనని సంకల్పించి తపంబొనర్చెను. ఆతని తపంబు మహోగ్రమై చూడుచోల పత్సరంబులు గడచెను. అంత కొన్నాళ్లకు పరాశక్తి ఆతని తపంబునకు మెచ్చి దక్షుని కర్తెదుట ప్రత్యక్షంబైనంత దక్షుడు సంతసించి అలోకమాతకు పునఃపునః ప్రణామంబులాచరించి కరకమలంబులు ముకుళించి అత్యంత భక్తితో యిట్లు ప్రార్థించెను. ఓ జగన్మాతా! సృష్టిస్థితి లయములకు కారణభూతురాలవునీవు నీమాయ తెలియ బ్రహ్మాదులునేరరన నేనెంతవాడను. అఖిలాండేశ్వరీ! నీ దివ్యమంగళ దర్శనంబున నాజన్మతరించినది కృతార్థుడనైతిని. అని బహువిధముల ప్రార్థింప అమాత సంతసించి వత్సా! నీయుగ్ర తపంబునకు మెచ్చితిని వలయు వరంబు వేడుమన దక్షుండు ఆనందమొంది యిట్లనెను. అమ్మా! నీకరుణకు యెంతయు ధన్యుడను. సింహవాహన సంచారివైన నీకు జోహారు. కృష్ణమేఘగాత్రమూర్తివైన నీకు వంద నము. నగుమోమును రక్తలోచనయుగంబును కోటిసూర్యప్రభా భాసమానవిలాస విభ్రమముగలనీకు పదివేల నమస్కారములు. జగదంబా! మహేశ్వరీ! సత్కృపావిశాలా! అగణితకల్యాణగుణ గణా! నీకివే వొతలు. శివరూపిణీ! భక్తవరదా! భగవతీ! ఆదిమూర్తీ! రక్షింపుమమ్మా. అమ్మా! నీకరుణాకటాక్షవీక్షణ ప్రసారమున నెంతయు ధన్యుడను. వరమొసంగ దయుగలదేని నాకొక్కి వినుము. భగవానుడైన పరమేశ్వరుడు తాపసవ్రతమూని అత్యంత నిష్టతో తపమాచరించుచున్నాడు అమ్మహత్తుడు ఉమాకర్తృణను వరింపడుకదా! నీవెలభూమిపై జన్మించుట? ఆ భగవానునకు నీవర్ధాంగివైనకదా లోకములుద్ధరింపబడుట గాన దయయుంచి

నీవు నాగర్భమున పుత్రికారూపమున జన్మింపుము. భగవానుడైన శంకరుని చేపట్టుము. మీదాంపత్యములమున సర్వలోకములకు మేలుగల్గును. సమస్తజీవులు మిమ్ము సేవించి తరించుదురు. అని ప్రార్థించెను. దక్షునికోరిక విన్నంతనే లోకమాత ముందుమ్రొక్క పదనారవిందయై యిట్లనెను. దక్షుడా! నీకోర్కె చాల పథ్యమైనది. నాకును పరమ సమ్మతమైనది. ఆ భగవానునివరించి చేపట్టి జన్మజన్మములు ఆతని పాదపద్మములు సేవింప నాకుగూడ వేడుకకలదు. ఆ శంకరునకు అర్ధాంగినైయుండుటకన్న నాకు వేరొండు భాగ్యముకలదా? నాయన్నా! నేను త్వరలో నీకు కుమార్తెనై జన్మించెదను నన్నామహేశ్వరునకు గూర్చి ధన్యుడవుగమ్ము. నీ తపంబునకెంతయు సంతసించితిని తప్పక నీకుబిడ్డనై జన్మించెద కాని ఒకమాటమాత్రము వినుము. ఏమన నీకు నాపై యెప్పుడు అనాదరముగల్గి అవమానముచేతువో ఆ క్షణమునాసే నాశరీరము చాలింతును మరొకజన్మమునొందుదును గాన బుద్ధిమంతుడవై శాంతమూర్తివై సమత్వముగల్గి ప్రవర్తింపుము నీవు యుకలొమ్ము. అని ఆ లోకమాత అంతర్ధితురాలయ్యెను. దక్షుడు బ్రహ్మసుండి మొంది తన తపంబు ఫలించెనని వేయివిధముల భగవతిని ప్రార్థించి నిజమందిరము చేరెను.

దక్షుడు వీరణ పుత్రికయగు "వీరిణి" పెండ్లాడి అనేకశత సంతానముగాంచి ప్రజావృద్ధి యొనర్చుచుండెను. అనంతరము కొన్ని దినంబులకు జగన్మాతకరుణవలన దక్షుని యిల్లాలు వీరిణి గర్భము ధరించెను. ఆ గర్భమున తేజోమయి అయిన భగవతి రూపము నిండెను. ఆమె గర్భము క్రమక్రమముగా పరిపూర్ణత నొంది ఒక శుభతారాగ్రహలగ్నవేళ దక్షుని హృదయంబు సంత

సింప వీరిలె ప్రసవించి ఆడశిశువును గనెను. దేవదుందుభులు మ్రోగెను. పుష్పవృష్టిగురిసెను. దక్షుడు శిశువు జన్మించినతోడనే ఆనందంబున చేతులుజోడించి జగదంబా! పరమశక్తి! కరుణా మూర్తివైన మహాదేవీ! ఏ మహాతల్లిచేత ధాత యీజగన్నిర్మాణ కృతి నియుక్తుడగుచు సతమొనర్చునో అట్టి భువనధాత్రినగు మహేశ్వరీ! నీకు సాష్టాంగ నమస్కారము. ఏ లోకమాత కరుణచే నారాయణుండు యీరేడు జగములపోషించుచు లీలామాత్రుడై విహరించుచుండెనో అట్టి జగన్మాతవైన నీకువందనములు. అని ప్రార్థింప ఆలోకమాత బాలరూపముననసుండియు యిట్లనెను. ఆర్యా! మున్ను నీకు నేనొసంగిన వరప్రకారమున నీకు పుత్రికనై జన్మించితిని నీవు ధన్యుడవు. అని దెల్పి బాలికావిధంబున రోదనము చేసిన జనయిత్రి మున్నగు శుద్ధాంత వధూజనములెల్ల బాలనుజూచి సంతసంబున పొంగి పొరలిరి. దక్షుండు వంశాచార ప్రకారమున బ్రాహ్మణులకు దానంబులొసంగి సమస్తజనంబులకు అన్నదానంబుసల్పి "ఉమ" అనియు "సతీదేవి" అనియు నామకరణంబు చేసెను. అనేక వేడుకలచే దక్షునిమందిరము కలకలలాడుచుండెను. బ్రహ్మాదులు చనుదెంచి ఆ లోకమాతను అనేక విధంబులఁప్రార్థించి తమదారినెగిరి. దక్షప్రజాపతికి కుమార్తెయైన కారణమున "దాక్షాయణి" యను పేరుగల్గెను.

దక్షుడు దాక్షాయణిని అల్లారుముద్దుగా పెంచుచుండెను. శుక్లపక్ష చంద్రరేఖవలె దినదినాభివృద్ధి గాంచుచు క్రమక్రమంబున యుక్తవయస్సు వచ్చెను. వివాహయోగ్యమైన సతీదేవికి పెండ్లి యత్నమునకు దక్షుడు యోచింపుచుండ బ్రహ్మదేవుండు చనుదెంచి దక్షా! ఏల యోచించెదవు. మహాఋషుల రాయబారమంపి

మహేశ్వరునికి సతినిచ్చి వివాహమొనరింపుమని ఆలోచనచెప్పెను. దక్షుడు సంతసించి నారదాదిమునుల రావించి కైలాసమునకు పంపెను. వారేగి యీశ్వరునకు సతీదేవిని పరిణయమాడుమని ప్రార్థించిరి. శంకరుండు సంతసమందెను. శుభముహూర్తము నిశ్చయింపబడెను. పరమేశ్వరుడు దక్షునియింటికి తరలివచ్చెను. దక్షుడు పరపూజసల్పి దేవమంత్రయుక్తముగా సతీదేవిని పరమేశ్వరునకు ధారపోసెను. కల్యాణహేతుకలు ఘనముగా జరిగెను. అదిదంపతులనుగాంచి సమస్తదేవతలు మునులు సంతసించి వేనోళ్ల కొనియాడిరి. పుష్పవృష్టి కురిసెను. అప్సరల నృత్యగానములు మిన్నుముట్టెను దెసదుందుభులు మ్రోగెను.

అనంతరము బ్రహ్మదేవుడు నూతన దంపతులను చూడ్డశాలకు గొనివచ్చి విధిప్రకారంబు హోమకార్యంబు నెరపెచ్చి ప్రదక్షిణ నమస్కారంబులాచరించజేసెను. తదుపరి సతీ శివులు యేకాసనంబున గూరుచుండ విష్ణుమొదలగు సమస్తదేవ మౌని బృందములు దివ్య ప్రముఖ భూతగణంబులు ఆ దంపతులకు ప్రణమిల్లి అనేక విధంబుల స్తోత్రమొనర్చిరి.

ఆ మఱునాడు సతీ శివులు పర్యాణమైరి. దక్షుడు కూరుకు అల్లుడకు అనేక ఆభరణంబులిచ్చి చేయగలుంబలుగొల్వ పయనింపజేసెను. దాకొయంతతోహాటి పరమశివుడు కైలాసమున ప్రవేశించి అందఱకు యుక్తముగా గౌరవములొనర్చెను. పెండ్లిక చనుదెంచినవారందఱు వారివారి నెలవులకుంబనిరి. సతీశివులు బ్రహ్మానందముగా క్రీడలలో తెలియాడుచుండిరి. ఓవైశ్యులని శిఖామణులారా! ఈ సతీ శివుల వివాహ చరిత్రము యెప్పుడా కర్షించినను, చదివినను వారలకు ఐహికాముష్మిక ఫలంబు

లొదవుటకు సందియములేదు. తరువాత కథావిధానం బాకర్ణింపు డని సాలంకాయనముని యిట్లుచెప్పదొడంగెను.

మహామునులు ప్రయాగక్షేత్రమున నొక యజ్ఞము నొనర్ప సంకల్పించిరి. ఆమఖము బహుకాలము జరుగునట్లు ఏర్పఱిచిరి. అందులకై బ్రహ్మాది దేవతలను సప్తఋషులను, సమస్తలోక వాసులను మునులు ఆహ్వానమొనర్చిరి. క్రతుసమయమునకు అందఱు వేంచేసిరి. భగవానుడైన పరమేశ్వరునికూడా ప్రార్థించి తెచ్చిరి. యజ్ఞము గొప్పగాజరుగుచుండెను. ఒకనాడు యజ్ఞమును చూచుటకు దక్షుడు వచ్చెను. దక్షునిరాక గాంచి అందఱు యెదు రేగి సగౌరవముగా తోడితెచ్చి పూజించి ఉచితమర్యాదలొనర్చిరి. దక్షుడును వారలను తగురీతి గౌరవించెను. దక్షుడు తండ్రియైన బ్రహ్మదేవునకు మ్రొక్కి తనకు నియమించిన యుచితాసనమున గూరుచుండి తన ప్రక్కనే గూరుచున్న తన యల్లుడైన శివుడు మామనైన తనకు మ్రొక్కి గౌరవింపలేదని కోపమున ఈర్ష్యా స్వభావుడై సభాసదులందఱితో రోషభీషణవాక్యముల నిట్లనియెను. సభికులారా ! చూచితిరే ఈశివుని గర్వము నాకొమార్తెనొసంగితిని గాన నేను యితనికి పూజార్హుడనుకదా మీరందఱు నన్నింత గౌర వించినప్పుడు యీతడు అణుమాత్రమైన ఆసనంబునుండి లేచి మర్యాదలొనరింపలేదు. యింత మూఢుని యెందైనను చూచి తిరా ? శుచిహీనుడు, లుప్తకర్ముడు అయిన యీతనికి నేను బిడ్డ నొసంగుట అసహ్యుడైనవానికి వేదవిద్యనొసంగినట్లు వ్యర్థముకదా ! భూతప్రేత పిశాచగణములతోగూడి సంచరించువాడు, ఇల్లువాకిలి లేక వల్లకాటిలో కాపురమున్న కాటికాపరి తిసతిండిలేక కట్టు బట్టలేక తిరిపెమెత్తుకొను బికారి - తామసగుణప్రధానుడు -

నష్టశౌచుడు - ఇట్టివానికి బంగారముచంట పవిత్రమైన నాభిష్ట నిచ్చి అమె సౌఖ్యము అతనివిపాలొనర్చితిని. యింతసు చూచు చుండ నింతసభల నన్నింత అపమానమొనర్చిన యీ చెసటిక త్వరలో ప్రతిఫలము అనుభవింప చేసెద అని శాపొదకంయి చేత ధరియించి యిట్లనెను. ఈనాడు మొదలు సమస్త యజ్ఞముల యందును బ్రహ్మాది దెవతలతొపాటు ఈతనికి పవిర్భాగము లేకుండపోవుగాక - యిట్టివానికి యజ్ఞఫలము నొసంగుటకూడా అవివేకము అని శపించెను. అపల్కాలువిని బ్రహ్మాయు దక్షుని అనేక విధముల మందలించిరి కాని మూర్ఖమతియైన దక్షుడు వినకుండెను.

తన ప్రభువును నిష్కారణముగా క్రూరముగా శపించుటచే నందికెశ్వరుడు మండిపడి దక్షునితో యిట్లనెను ఓరి! దురాత్మా! భగవానుడైన నాయేలికను అక్రమముగా శపించితివి పరమేశ్వరుని యజ్ఞఫలమునకు వేఱుసెయు నీ తరమా? ఏ మహాపురుని స్మరించిన మాత్రమున జనసమూహాపు భవబంధము లడంగునో - ఏ పుణ్యపురుషుని సేవించిన సమస్త కామ్యంబులీడెరునో - ఏ ప్రభువును బ్రహ్మాదిదెవతలు భక్తియుక్తిగా గొల్తురో అట్టిశంకరుని వృథా శపించితివిగాన నీపును తత్ఫలమనుభవింపగలపు. యిదిగో వినుము పరమేశ్వరుని నించించిన నీ శిరము త్వరలో ఛేదింప బడుగాక! అని నంది దక్షుని శపించెను. నందియొసంగిన శాపము విని సభవాఅందరు భయభ్రాంతులైరి. తనను శపించిన నందిని గని దక్షుడు మండిపడి ఓరీ! శపసేపకా! మీ యజమానుని శపించితినని కొపంబున నీపు నన్ను శపింతువా? దుర్మతీ? ఇదిగో నేడుమొదలు మీ శివభక్తులందఱు వేదబాహ్యులై పైకా

చారములకు దూరమై, భసితదేహులై, దేవ, ముని బృందముల దూరిచేరక మూర్ఖులయ్యెదరుగాక! అని శపించెను. తనను తన వారిని శపించినంత నందికేశ్వరుడు కోపము పట్టజాలక మరల యిట్లు శపించెను. ఓరీ దక్ష! ఎవరు శివునకు విముఖులై నీ శాప వాక్యములకు సంతసించిరో అట్టి నీచాచందలు వేదతత్వార్థమునకు దూరులై, క్షామాత్మకులై, దరిద్రులై, అభక్ష్యములనుదిని, కూడ్చి యాజకులై ప్రపంచమున వెలయుదురుగాక! అని మఱల శపించెను.

అంత శివుండు దక్షుడు నిర్నిమిత్తముగా తన్ను తనవారిని శపించిరందులకు అలుగక తన భృత్యుడైన నందితో యిట్లనెను. ఓయీ! నీవేల తొందరపాటొందెదవు యీ అవివేకి దూషించినంత మాత్రంబున మనకు లోటగునా? నీవు నిర్నిమిత్తముగా అంద రిని యేలశపించితివి తప్పకదా! శాంతింపుము. అని మందలించి వెంటనే తన పరివారమును వెంటనిడికొని కైలాసమునకు వెడలి పోయెను.

దక్షుడు కుపితుడై భృగువు మొదలగువారిని దోడ్కొనిపోయి ఒక దివ్యక్షేత్రంబుజేరి అందు శివ విహీనంబుగా బృహస్పతి సవ నంబు చేయనెంచి సకల దేవతలను, మహామునులను పిలిచి యజ్ఞారంభము చేసెను. ఆ యజ్ఞమునకు బ్రహ్మ, యింద్ర, విష్ణు, దిక్పాలాదులు భార్యలతో వచ్చిరి. వసువులు, ద్వాదశా దిత్యులు, గ్రహములు వేంచేసిరి. విశ్వదేవతలు, మరుత్తులు, పితృగణములు, అప్సరోజనంబులు, గంధర్వ సిద్ధవిద్యాధర, కిన్నర యక్షోరగ పతంగ ముఖ్యులును, కశ్యప, అగస్త్య, వామ దేవ, భృగు, అత్రి, మరీచి, నారద, పరాశర, గర్గ, భార్గవాది

పరమమునీంద్రులు చనుదెంచిరి. వారండఱకు దక్షుడు ఉచిత సత్కారంబులొనర్చి, విశ్వకర్మ విరచితమైన ఉచిత నివాస స్థలంబుల వారండఱనుంచి యజ్ఞసూనుడు భృగుపు . మొద లగు వారల ఋత్విజులుగను, పుండరీకాక్షుని అధిష్టాతగను, బ్రహ్మదేవుని దర్శకునిగను నియమించెను. అగ్నిహోత్రుండు నిజరూపంబున ఆహుతులందుకొనుచుండెను. ఆ యజ్ఞమునకు ఎనుబదియెనిమిదివేలు ఋత్విగ్గణములును, అరువదినాలుగు వేలు ధాతృగణములును దీక్షితులైయుండిరి. దక్షుడు భార్యతో మంగళాచరణుడై దీక్షితుడై యజ్ఞశాల చేరెను. ఆ సభయందు సతీమహేశ్వరులు దప్ప తక్కిన సమస్త మునిజనంబులు; బ్రహ్మర్షులు, రాజర్షులు, దేవతలు మొదలగువారండఱు సపరివారంబుగ విచ్చేయుటచే సభయంతయు గొప్ప సందడిగా యుండెను. అండఱిలో శివభక్తుడైన దధీచి సతీ శివులను గానక మనంబున విచారమొంది దక్షునితో యిట్లనెను. దక్షా! సమస్త దేవ మునిగణంబులుచేరిరి గాని జగంబునకు తల్లి దండ్రులైన సతీ శివులు రాకుండిరి నీవు వారిని ఆహ్వానింప లేదా? యింతయుగల్గి యుండియు యీ సభ దేవుడులేని జాతరవలె యున్నది గదా! నీయజ్ఞమునకు యిది తీరనిలోపము సుమా! ఏ మహామహుని చేత భక్తజనులు సమస్త శుభములు పొందుదురో అట్టి పరమ శివుడులేక నీయజ్ఞము నెగ్గగలదా? శివుడు లేకున్న నీ యజ్ఞ మంతయు అమంగళమేకదా! ఇప్పటికైనను మించిపోలేదు బ్రహ్మనుగాని లేక విష్ణువునుగాని పంపి యిందుశేఖరుని సతి సమేతముగా రప్పించుము నీ యజ్ఞము ధన్యమగును. శివవిహీన యజ్ఞము నిష్ఫలమయి సుమా! అని మండలించెను.

దధీచివాక్యములువిని దక్షుడు కోపించి యిట్లనెను. మునీం ద్రా! ఆ శివుడు పిశాచగణంబులతోగూడి శ్మశానవాటికల సంచ

రించు దౌర్భాగ్యుడు. అతనితోగూడ నాకొమార్తెయు తిరుగాడు చున్నది అట్టివారు నాయజ్ఞమునకు అనర్హులని పిలువనైతిని అనెను. ఆమాటలకు సభవారెవ్వరు మంచిది కాదనజాలకుండిరి. దధీచి దక్షుని మాటలు సహింపజాలక యిట్లనెను. ఈశ్వరరహిత మైన యీయజ్ఞము విఘ్నముగుగాక యిందు చూడవచ్చినవారంద అకు హానిగల్లుగాక - ఈ దక్షునకు త్వరలో ఆపదగల్లుగాక! అని శపించి తనశిష్య బృందమునువెంటగొని బయలుదేరెను. దధీచితో పాటు మఱికొండఱు మునులును వెడలిపోయిరి. దక్షుడు వారి కోపము లెక్కసేయు తక్కుంగలవారితో యజ్ఞము జరుపు చుండెను.

కైలాసంబున నున్న మహేశ్వరి సఖులతో విహరింపుచు ఆకసంబున విమానంబులతో దక్షాధ్వరంబున కరుగుచున్న వేల్పులంగాంచి సఖియగు విజయనుపంపి ఆమెవలన సర్వం బెరింగి మనంబున నిట్లాందోళనంబొనర్చెను. ఔరా! నాతండ్రి యజ్ఞమొనర్చుచున్నవాడట! నన్ను బిలువకయుండుటకు కారణ మేమి? ఏమైనను నేను యజ్ఞమునుచూడవలెనని కోర్కెజనించు చున్నది ఈ విషయము ప్రాభేశ్వరున కెఱింగించి అమ్మహాత్ముని యాజ్ఞవడసి వెళ్లెదగాక; అని తన మనంబుననెంచి దాక్షాయని త్వరితగమనంబున శివుని యాస్థానంబునకేగి నమస్కరించి నిలువబడియున్న ప్రియురాలితో ఈశ్వరుండిట్లనెను. సతీ! ఏమంత తొందరగావచ్చితివి. నీరాకకు ఏదియోమహత్తరకారణ ముండి తీరును తెల్పుమన జగదంబ మృదుమధుర వాక్యంబుల నాథునితో నిట్లనెను. హృదయేశ్వరా! నాతండ్రి దక్షుడు యజ్ఞము సేయుచుండెనట అందులకై సమస్త దేవ ముని గణంబులు

కుటుంబసమేతముగా చేరియుండిరట నాకాపోతరూపమూపమానము కల్గినది. యిందమునుబిల్చి మనుజనాథులారా మీరు నాపై నింతటి కారణమేమో యూహింపబాలరన్నారు - ఇకవేళ నాదురదృష్టమో యని తలంచెదను మరపుగాకున్న బత్తువలనుపట్టిన మనుజులు అల్లుని పిలువకుండురా? పెద్దలుపోయినచో మనుజులిట్లయిపోవుట నేపుగాన పాగలేశ్వరా! నీపాప మాకరాదను నాపైన్ని దయగలదని నన్నుపంపుము అడవి పుట్టలంపై అడుగిడ నీని ప్రపంచధర్మముగదా; ప్రమదగణము లో మునుపెప్పటివారగుట చాలమఖ్యము మీరురాదలంపని పకముగా మమయందించి నన్ను నను పంపి నాముద్దుచెల్లింతురని ప్రార్థించుచున్నదాన అమిమోహత్సవము కన్నులారగాంచి మురిపివచ్చెదను అని అనేకవిధంబుల ప్రార్థించుచున్న దాకామము ఆనుమోహకర్త్వంబుగల భర్త రుండు నవ్వి శాంతవచనంబుల యిట్లనెను. ప్రియురాలా! మీ తండ్రిచేయు యజ్ఞంబునకు కారణము తెల్పెదవిను. అది నన్నవమానమొనర్చుటకుగాని వేఱుగాదు. ఆభిజలోక మానులను విలచి నన్ను పిలువకుండుట నాకు అవమానకారణమని నన్ను అహ్వానింపకయే అధ్వరము చేయుచున్నాడు. అట్టియెడ మనము అచటికి పోయినయెడ యెంత గౌరవమందుదో యోచింపుము. యజ్ఞములకు నన్ను వెలిబెట్ట మీతండ్రి సంకల్పించినాడు అపటికి పోవుట యనర్థకారణమునుమా! అనెను. ఆభవుని మాటలకు అంబిక యిట్లనియె. జీవితేశ్వరా! మీరన్నది నిజమెయ్యైనను ఆదు దానను నాపుట్టింటిపై భ్రాంతి నేనెట్లు వీడగలను మీరు సమర్థులుగాపున ఒకరినొకరు సాధించుకొనవచ్చునుగాని ముష్ట నన్ను ఒత్తిడిచేయుట ధర్మమా? నాకు మీరిప్పుడు సహాయమె

కదా ! దయయుంచి నన్నైనను పోవ నాజ్ఞయొసంగుడు అని యనేక విధములఁ బ్రార్థింప పరమేశ్వరుఁడు భాగ్యవిధిని మనం బున గుర్తించియు సతీదేవిని పోయిరమ్మని అజ్ఞయొసంగెను.

అంత వాకొనుని అరుపదివేలమంది సఖులుగొల్వ నంది వాహనంబెక్కి తండ్రి యజ్ఞశాలకు పయనంబై పోపుచుండెను. మార్గమధ్యమున యనేక దుశ్శకునములు బోయుచుండినను వుట్ట నింటకపోవు భ్రాంతిచే సతీదేవి ఆ శకునములను లక్ష్యముసేయుక ఎంత త్వరగముగ యజ్ఞశాల చేరుమనాయని యువ్విళ్లూరుచుం దెను. కొలదికాలమునకు యజ్ఞశాలచేరి ప్రాకారంబు ముందఱ వృషభమువిడిగి తనచెంట వచ్చినవారినెల్ల అచ్చటనేయుంచి ముఖ్యపరివార ముతో యజ్ఞశాలలోనికిం జనెను. అంతలో తల్లి యైన వీరిణి కొమార్తెయయిన సతినిచూచి ఆనందమొంది లోనికిం గొనిపోయెను. తండ్రియైన దక్షుడు అనాదరంబు చూపుటయు, వేల్పులందఱు దక్షునకు భయపడి తన్ను గౌరవింపకుండుటయు తన భర్తకు యజ్ఞమున హవిర్భాగము శూన్యము చేయుటయు గాంచి దాక్షాయణి రోషించి కనులెఱ్ఱజేసి తండ్రియైన దక్షునితో యిట్లనెను. జనకా ! లోకజనకుడైన నాభర్తనేల పిలువకుంటివి ? ఆ మహాత్ముడులేని యజ్ఞమున నివెట్లు ఫలమనుభవించెదవు ? యీ బ్రహ్మచేఁబూ, ఈ నారాయణుఁబూ, ఈ యింద్రాదిదేవతలు ఆమహామహుని దయవలననే సమస్తపదవులందియు, ఆతడులేని యజ్ఞము చేయుటనెట్లు సమ్మతించి వచ్చిరో తెలియకున్నాను. విరంచులు నేటికి దొరలైరి కాబోలు ? అని బ్రహ్మాది వేల్పులతో యిట్లనెను. ఓ పద్మసంభవా ! ఓ హరి ! ఓ హుతాశనా ! ఓ మునివర్యులారా ! మీకైనను మతియున్నదా ? మీ దేవదేవుని పిలువని

యజ్ఞమునకు మిరెట్లు సమ్మతించి వచ్చితిరి? ఓ నారాయణా! నీకు ధర్మమా? నీకు సమస్తఅధికార మహిమ లొసంగి చక్రాది ఆయుధంబులొసంగి, ప్రపంచరక్షణ భారమొసంగిన నీయేలికపై నీకింత భక్తి శూన్యమగుటకు కారణమేమి? ఓ బ్రహ్మదేవుడా! నిన్ను సృజించి నీకు సర్వసృష్టి అధికారమొసంగి వేదములెల్ల నీస్వాధీనమొనర్చిన శివునిపై నీకింత అనాదరము తగునా? ఓ యింద్రా! నీకింత గర్వమా? నీకు త్రిలోకాధిపత్యమొసంగిన ప్రభువునే మఱచితివా? నీకు అధికారగర్వము తలకెక్కినదా? ఓ మునిచంద్రులారా! మీ మీ తపంబులకు ఫలప్రదాతయైన పరమశివుని ధిక్కరింప పాల్పడితిరా? ఎంత అన్యాయము! ఎంతదుర్మార్గము! త్వరలో మీరందఱు దీనికి తగిన ప్రతిఫలము నందకుందురా? అని అనేక కోపవాక్యంబులు బల్కి దాక్షాయణికి యెవ్వరును మాఱుబల్కలేకుండిరి.

అంత దక్షుండు సతీదేవితో యిట్లనెను. దాక్షాయణీ! నిన్నీ యజ్ఞమునకు పిల్చినవారెవరు? ఏల వచ్చితివి? వచ్చినదానపు అధికప్రసంగమొనర్చుట గౌరవభంగమేగాని వేఱుగాదు. నీవు వెంటనే బుద్ధిగలిగి మఱలిపొమ్ము. నీనాథుని యజ్ఞమునకు పిల్వలేదని యేమేమో అవ్యక్త ప్రలాపంబులాడుచున్నావు. నీ నాథుని గొప్పదనము నీకును తెలియనిదిగాదు. పిశాచగణంబులతో నల్లకాటియందు దిరుగువాడు, కశ్మలుడు అట్టివానియోగ్యత తెలియక నిన్నొసంగి నీజీవిత సౌఖ్యమును నాశనమొనర్చితిని. ఇది నీకర్మయని మిన్నకుంటిని నీవును అవశ్యము మఱలిపొమ్ము అనెను. తండ్రిమాటలకు తల్లడపడి దాక్షాయణి మహారౌద్రమూర్తి యయ్యును మనంబున భర్తయెరింగించిన వాక్యములు దలంచి

తాను మూర్ఖముగా వచ్చుటయు, తనకు గల్గిన పరాభవంబును తెలిసి పశ్చాత్తాపంబునొంది మనంబున నిట్లు వితర్కించెను. ఔరా! నేను మఱల కైలాసంబునకెట్లు పోవుదాన – నాథుని మొగము ఎట్లు చూచుదాన వలదని ప్రాణేశ్వరుండు ఎంతయో ధించినను వినక మూర్ఖమతినై వచ్చినందులకు ప్రతిఫలమనుభవించితినిగదా! అని అనేక విధంబుల విచారించి కోపంబుపట్ట జాలక తండ్రిలో యిట్లనెను. జనకా! శంకరుని చేసిన నిందకు త్వరలో ఫలమనుభవింతువుగాక - గొప్ప దుఃఖంబున పరమ పదమొందెదవు - ఘోరనరకము అనుభవింతువు. భగవానుడైన సర్వేశ్వరుని నీవు దూరమొనర్చితివి గాని మఱియెవ్వరిట్లు చేయుదురు? పవిత్రమై మంగళప్రదమై శివనామ దూష్యము నొనరించుటకు నీనోరెట్లాడెనో తెలియకున్నాను. కాటికాపరి యనియు, పిశాచగణ సేవితుడనియు దూషించితివి. అట్టివాని కరుణయేగదా సమస్తదేవగణములు అధికారమునొందుట - అదిమఱచి ప్రల్లదంబులాడుచున్నావు - ఎవడు శంకరుని దూషించునో అతడు శిరచ్ఛేదన బొందగలడు - ఆమహామహుని దూషించుచున్న నీ వాక్యములు వినిన నా మానసము అపవిత్రమైనది, మహాపాపమైనది. యింక యీదేహముతో మఱల ప్రాణేశ్వరుని సమక్షమునకు పోజాలను. యిచ్చటనే నాప్రాణంబులు దగ్గమొనర్చుకొందును. ఇక నీ చుట్టరికముచాలు. యిట్టి క్రూరుడవైన నిగర్భమున బుట్టుటచే నేనొక పాపాత్మురాలనైతిని. నీకొమార్తెననిపించుకొని జీవించుటకంటె మరణించుట చాలామేలు. ఓ సురలారా! ఓ మునులారా! ఉచితానుచితములరయక యజ్ఞకర్మము నడుపుచున్నారు గావున జడులై హరుదండనమునొంది దుఃఖమునందుదురుగాక!

ఈ యజ్ఞము పాడగుగాక! ఇట్లు పల్కి ఈశ్వరి ఉత్తరాభి ముఖ ముగా పృథ్విపై గూరుచుండి మౌనమునంది యుదకము ఆచ మనంబొనర్చి కనులుమూసి శివుని దలంచి దేహంబున యోగాగ్ని గల్పించుకొని అనేక విధంబుల శివుని ధ్యానింపుచుండెను. అంతలో యోగాగ్ని జాజ్వల్యమానమై సతీదేవి శరీరమును దగ్ధ మొనరించుచుండెను. సభవారందఱు హాహాకారములొనర్చుచుం డిరి. దక్షునకు నాశనము దాపురించినదని కొందఱు, నేటితో వీని యాయువు మూడినదనికొందఱు, శివుడు సతీవియోగమున సర్వ లోకములు భస్మమొనర్చునని కొందఱు, ఏవేళకేమి కడుమూడునో యని కొందఱు, కన్న బిడ్డను దగ్ధమొనర్చిన కఠినుడైన దక్షునకు శాస్తికావలసినదేనని కొందఱు పరిపరి విధముల పల్కుచుండిరి. దాక్షాయణివెంట వచ్చినవారు ఆ మహాతల్లి దుర్మరణమునకు గొల్లుమని వాపోయిరి. ఆ సమయమున ఆకాశవాణి పెద్దయెలుం గుతో యిట్లనెను. ఓరీ! మదాంధా! దక్షా! ఈశ్వరునితో పగబూని యజ్ఞము చేయబూనితివి దధీచి హితోక్తులు తిరస్కరించితివి జగన్మాతయైన సతీదేవిని అవమానవాక్యములాడి ఆమె ప్రాణ ములు బలిగొంటివి త్వరలో ఈ ఫలము నొందెదవు. ఈ సభా సదులు చూచుచుండగా నీతలతెగి భూమిపై పడును-నీయజ్ఞము ధ్వంసమగును - నీయాజ్ఞావర్తులైన యీ వేల్పులందఱకి తగిన శాస్తియగును అని బల్కెను. ఆవాక్యములాలకించి దేవతలు, మునులు శ్రీమన్నారాయణుని జేరి నమస్కరించి స్వామీ! ఈ విపరీతమేమి? ఈనాటితో ప్రళయము అగునట్లు తోచుచున్నది. మమ్ము రక్షించుభారము నీదేసుమా. అని అనేక విధంబుల ప్రార్థించిరి. నారాయణుండును చేయునదిలేక యోచనా నిమగ్నుడై యుండెను.

అంత సతీదేవివెంట వచ్చినవారు పరుగు పరుగున కైలాసం బునకేగి పరమేశ్వరుని సన్నిధిజేరి దుఃఖింపుచు యిట్లనిరి. మహాత్మా! పరమేశ్వరా! దేవదేవా! కరుణాకరా! దీనరక్షకా! ఏమని విన్నవింతుము. జగదంబ తమ యాజ్ఞగొని దక్షుని యజ్ఞశాలజేరి ఈశ్వరహీనమైన యజ్ఞమొనర్చుట తప్పని బ్రహ్మాది దేవతలను దక్షుని యనేక విధంబుల దూషించినది. ఆ మాటలకు దక్షుడు మండిపడి తమను అనేక విధంబుల అనరానిమాటలు అనుటచే ఆలోకమాత సహింపజాలక యోగాగ్ని కల్పించుకొని దగ్ధమై పోయినది యని దెల్పిరి.

ఆ వార్త విన్నంతనే పరమశివునకు భరింపరాని దుఃఖము కల్గి సతినిగూర్చి అనేక విధంబులవాపోయి వియోగదుఃఖము మితిమీరి క్రోధాగ్నియై ప్రజ్వలించుటచే కఠోర ఘోర గర్జనము చేసి ఒక్కజెడ త్రెంచి నేలపైమోదెను. ఆజడ కొట్టినంతనే భూత భోంతరములు మ్రోతలుగల్గి ప్రళయకాలమూర్తియు, సహస్ర బాహుడును, దివ్యాయుధ ధరుండును, రౌద్రారుణ నేత్రుండును నైన వీరభద్రుడను వాడు జన్మించెను. అతని ప్రక్కనే ఘోర రూపముతో భద్రకాళి జన్మించెను. అంత వీరభద్రుండు పరమ శివునకుమ్రొక్కి జనకా! నన్ను కల్పించిన కారణమేమి? నా వలన కాదగిన కార్యమెద్ది నీ ఆజ్ఞయయ్యెనేని గరుడ గంధర్వ యక్ష రాక్షసానీకంబులెల్ల బలిపెట్టెదను నాకాజ్ఞయొసంగుడు. అనిన మహేశ్వరుండు యిట్లనియె. నాయనా! మదాంధుడైన దక్షుడు నీ జనని సతి మరణకారకుడైనాడు. నన్ను ధిక్కరించి యజ్ఞమొనర్చుచున్నాడు నీవేగి అతనివధించి యజ్ఞధ్వంసమొనర్చి రమ్ము అనెను. శివుని వాక్యానుసారము వీరభద్రుడు వల్లెయని

భద్రకాళిని వెంటగొని సింహంబులుపూన్చిన రథంబెక్కి మూడు కోట్ల రుద్రగణంబులుగొల్వ భేరీనాదంబులు, శంఖధ్వనులు, పటహ, కాహళ, డమరు ధ్వానంబులు మిన్నుముట్ట పారిషద సంఘము ముందునడువ దక్ష యజ్ఞశాల చేరిరి. దక్ష యజ్ఞశాల ననేక దుర్నిమిత్తములు దోచుచుండెను. సూర్యమండలము కళా విహీనమయ్యెను. నక్షత్రములు భూమిపై పడెను. అగ్నివర్షము కురిసెను. రక్తధారలుగురిసెను. దక్షుని యెడమకన్ను అదరెను. గృధ్రములు దక్షుని తలదన్నెను. యజ్ఞశాల యంతయు ధూళి గమ్మెను. నక్కలు రోదనధ్వనులు చేయుచుండెను. సభవారి చిత్తములు జల్లుమనెను. అంతఃపురస్త్రీలు వీరిణి మొదలగు వారిట్లు దిగులొందిరి. అయ్యో! కొమార్తెను గోలుపోయితిమి. ఆ కారణంబున శివునకు కోపముగల్గి యుండును ఏమిహానిగల్గునో కదా! యని యేడ్చుచుండిరి. ఇంతలో ఘోరాకారంబుతో వీర భద్రుండు మొదలగు రుద్రసైన్యంబులు యజ్ఞశాల ప్రవేశించిరి. వారినిగాంచి మునులు, దేవతలు భయభ్రాంతులై చచ్చితిమి దేవుడా! యని నలుమూలల నొదుగువారును, పరుగిడువారును, తత్తరపాటొందువారును, యేడ్చువారునునై యుండిరి. దక్షుడును మతిచలించి చేయునదిలేక తనవారితో శ్రీమహావిష్ణువును దరిజేరి రక్షింపుమని వేడెను. శ్రీహరి దక్షునితో యిట్లనెను. ఓయీ! నీ యవివేకము యింత అనర్థమునకు కారణమైనది. భగవానుడైన హరుని దూషించి ప్రాణహానిదెచ్చుకొంటివి. నీమూలమున మాకం దఱకును హానివాటిల్లుచున్నది. మేమందఱము మతిహీనులమై నీయాగమునకువచ్చి ముప్పుదెచ్చుకొన్నాము. ఈ మునులు, దేవ తలు మొదలగువారెందరైనను ఈ వీరభద్రుని యెదుర్కొన తర

మౌనా? ఈనాడు చాలా ప్రళయముగా నున్నది. దైవయోగము తప్పింప నెవ్వరితరముగాదు అనెను.

అంతలో వీరభద్రసైన్యములు ఇంద్రాది దిక్పాలురపై గవిసి యుద్ధమొనర్పసాగిరి. బాణయుద్ధము, ముష్టియుద్ధము, మల్లయుద్ధము, గదాయుద్ధము మొదలగు రకరక సమరక్రియలతో సంకులమయ్యెను. విరిగిన రథంబులు, తెగిపడిన గజతురంగములు, కూలిన భటులు, తోరణరంగము నెత్తురు కాల్వలై ప్రవహించెను.

ఆ సమయంబున వీరభద్రుండు శ్రీహరిపై యుద్ధమునకు తారసిల్లి యిట్లనెను. దామోదరా! ఎంతవీరుడవైతివి. నీకు యీ యధికారమొసంగిన దెవుడెవరు? నీకీచక్రమొసంగి అనవరతము కాపాడు పరమేశ్వరు డెవరు? మఱచిపోతివా? ఇంతలో యింత విశ్వాసహీనుడవైతివా? నీమగటిమెంతయో యీనాటితో తేలగలదు. అని వీరాలాపములాడుచున్న వీరభద్రునింగని శ్రీహరి యిట్లనెను. భద్రమూర్తి! నాహృదయమున యేనాటికిని ఈశ్వర విరోధములేదు – ద్వేషముబూనను – ఎల్లప్పుడు ఈశ్వర ప్రియుడనే ఈ యజ్ఞమునకు వచ్చుట తప్పిదమనియే గ్రహించితినికాని దక్షుని ప్రార్థన త్రోయజాలక విధిలేక యాగమునకు వచ్చితిని ఆ కారణమున దక్షునకు సాయమొనర్పక తప్పదు. కాని విజయము ఈశ్వర పరమగునని యేనెరంగుదును అని దెల్పి శ్రీహరి వీరభద్రునితో యుద్ధమునకు పూనుకొనెను. నారాయణునితో పోరుచున్న వీరభద్రుని శరలాఘవము అమోఘముగా నుండెను. వీరభద్రుడు ఐదుబాణంబుల హరికవచంబుచించి రథంబు నుగ్గుగావించి విరథుని జేసెను. శ్రీహరియు కోపమూని క్రూర

నారాచంబులచే శరీరమెల్ల తూంట్లుపడమోది రక్తధారలు గారునట్లు జేసెను. వీరభద్రుడు రౌద్రమూర్తియై త్రిశూలము హరిపై వేయ కేశవుడు మూర్ఛిల్లెను. కొంతతడవునకు హరి మూర్ఛతేరి తన చేతి చక్రము గిరగిరందిప్పి భద్రమూర్తిపై ప్రయోగింప వీరభద్రుడు మూర్ఛిల్లెను. యింతలో చండీశ్వర, భైరవులు శ్రీహరిపై తారసిల్లిరి. అంతలో బ్రహ్మదేవుడు శ్రీహరి సమీపంబు చేరి యిట్లనెను. మహాత్మా! యిది మనకు మంచి సమయము గాదు. ఈ సమరమున ఎంత వారికైన అపజయము తప్పదుకాన మనము తొలగిపోవుట యెంతయుమేలుసుమా! అనెను. మాధవుడు బ్రహ్మవాక్యములువిని సమరరంగమువదలి సూక్ష్మరూపము ధరించి నిజనివానంబుచేరెను. బ్రహ్మయు అట్లే తన మందిరమునకేగెను. శివసైన్యములు కొందఱు అంగీరసుడు మొదలగు మునులనుబట్టి బాధించిరి, కొందఱు దేవతలను హింసించిరి కొందఱు సదస్యశాలలు ధ్వంసమొనర్చిరి, కొందఱు యజ్ఞశాల దగ్ధమొనర్చిరి, కొందఱు అంతఃపురముల దూఱిరి, కొందఱు అగ్నుల నార్పిరి, వీరభద్రుడు, చండీశ్వరుడు, నందీశ్వరుడును తలపడి భృగుని గడ్డములు, మీసములు ఊడబెఱికిరి, కన్నులు పెకలించిరి, పండ్లు ఊడదన్నిరి. వీరభద్రుడు కేకలువేయుచు దక్షునిపై తారసిల్లి శిరోజములబట్టి కరకు కరవాలముచే అతని కంఠము పరపరగోసి అగ్నిలోవైచి దగ్ధమొనర్చెను. అంత వీరభద్రాది వీరులు కైలాసంబున కరిగి తమ విజయంబు పరమేశ్వరున కెఱింగించిరి.

ఛిన్నభిన్నాంగులైన సురమునిగణంబులు వైకుంఠమున కేగి రమారమణుని దర్శించి అనుగ్రహింపుమని ప్రార్థించి దేవ

ముని రక్షింపొనర్చ వేడిరి. అంత పుండరీకలోచనుండు వారం డఱని వెంటనిడుకొని కైలాసంబునకేగి పరమేశ్వరుని దర్శించి అమ్మహాత్ముని పాదపద్మములంబడి యిట్లు ప్రార్థించిరి.

భగవానుడా! నిర్వికారచిదానంద నిత్యరూపా! ధర్మమున కాధారభూతుడవీవు - సమస్తచరాచరములకు ఆధారమైనకర్తవు నీవు - నీ మహిమవర్ణింప నెవ్వరికిసాధ్యముకాదు. నీకారుణ్యమే మాశ్రేయంబులకు కారణము - నిన్నువినా దైవమేశూన్యము - నీవులేని జగము కల్ల - నిన్ను నిరసించినవారలకు దుర్గతియే గాని సుగతి గల్గదు. దయామయా! మానేరములు మన్నింపుము అపరాధియైన దక్షుని కరుణించి బ్రతికించి యజ్ఞసాఫల్యమొన ర్పుము. క్రతుఫలము పూర్ణముగా స్వీకరింపుము. సుధాకర మకుటా! త్రిగుణాత్ముడవైన నీకు సహస్ర ప్రణామములు. అని యనేక విధములబ్రార్థింప బాలేందుశేఖరుడు దయగలిగి వార లతో యిట్లనెను. కేశవా! మూఢమతియైన దక్షుని క్రోధావేశము యింత అనర్థ కారణమైనది. అందులకు తగిన ఫలమాతడనుభ వించుటయేగాక ఆతనిచేరినవారికిని అనుభవమైనది. గతమునకు వగవవలదు. నేనిదే ప్రసన్నుడనైతిని. దక్షుడు జీవించును మఖంబు సఫలమగును దిగులొందకుడన వారందఱు పరమేశ్వ రుని మఖశాలకు రమ్మని ప్రార్థించిరి. శంకరుడు సంతసించి వారందఱను వెంటబెట్టుకొని యజ్ఞవాటిక జేరెను. శివానుమతం బున మెకశిరంబును దక్షుని శరీరమునకు అతికించినంతనే సజీ వుడై ముందఱనున్న శివునిం జూచినంతనే శరత్కాలంబునందలి హ్రదంబుబోలి యకల్మషచిత్తుండై పూర్వవైరంబు మఱచి మృతి నొందిన కూతుందలంచి దుఃఖంబున బాష్పపూరిత నయనుడై

యెద్దియు పలుకజాలక యెట్లో హృదయంబు బిగ్గబట్టి చేతులు జోడించి మహేశ్వరునిట్లు ప్రార్థించెను.

మహాదేవా! త్రిపురహరా! ఫాలలోచనా! దయానిధీ! మూర్ఖుడనై భగవన్మూర్తివైన నీమహిమ యెఱుంగజాలక నోటి కొలంది నిందించిన మహాపాపుడను, దైవద్రోహిని, నేనెనర్చిన మహాపాపము జన్మజన్మంబులకు నన్ను కట్టి కుడుపకమానదు. నిన్ను దూషించి నీ కపకారంబుజరిపిన పాపాత్ముడనైన నాపై మఱల కరుణించి ఱ్ఱతికించిన నీదయాగుణంబు నేనెంతనివర్ణింతును. వరదుడవు, అర్తబంధుడవు, జ్ఞాననిధివి, సనాననుడవు, సర్వదేవాధిపతివి, ప్రశాంతమతివి, సర్వకారణుడవైన నీమహిమ వర్ణింప నాతరమా? చంద్రశేఖరా! నాఅజ్ఞానము అంతరించినది. నన్ను మన్నించి నాయజ్ఞరక్షణమొనర్చి నన్ను ధన్యుని గావింపుము. పరమమూర్ఖుడనైన అనరానిమాటలాడి కడుపారకన్న బిడ్డను పోగొట్టుకొన్న పాపిని. నన్ను మన్నింపుము. అని యనేక విధముల ప్రార్థింప శివుడు దయార్ద్ర హృదయుడై యిట్లనెను.

దక్ష! నీయెడల పగనన్నుడనైతిని. నీ యపరాధముల మన్నించితిని. ఎన్నటికిని నేను నాభక్తులకు లోనగువాడనేసుమా! నన్ను పూజించు భక్తులు నాల్గు విధములు. ఆర్తులు, జిజ్ఞాసువులు, అర్థార్థులు, జ్ఞానులు నన్నర్చింతురు. వీరిలో జ్ఞాని నాకు ప్రియుడు. అతడునన్ను బాగుగాగుర్తింతును. అజ్ఞానులు నన్ను గన్గొనుట కష్టము. దానధర్మయజ్ఞతపోసాధనములకంటే భక్తిచే నన్ను సులభముగా వశ్యమొనర్చుకొన వచ్చును. నీవు మూర్ఖమతివై, భక్తిజ్ఞానశూన్యుండవై యిట్టిముప్పు దెచ్చుకొంటివి. ఇతనైన అహంకారమువదలి సర్వము ఈశ్వరార్పిత మొనర్చి జ్ఞానివి

గమ్మ. నీయాగంబు మఱల సక్రమముగా నొనరింపుమన దక్షుండు సంతసించి యజ్ఞంబు సక్రమంబుగా నడపి హవిర్భాగంబు దేవతలకు, పరమేశ్వరునకు అర్పించి కృతార్థుడయ్యెను. సర్వేశ్వరుడు నిజనివాసంబు జేరెను. ఓ వైశ్యతపోధనులారా! ఈ దాక్షాయణీ చరిత్రము భక్తియుక్తముగ పఠించినను, వినినను సకలసౌభాగ్య సంపదలుగలిగి కైవల్యప్రాప్తినొందుదురనెను.

అంత సాలంకాయనమునికి వైశ్యమహర్షులిట్లనిరి. మహాత్మా! సతీదేవియే పార్వతియై పరమేశ్వరునివివాహమాడిన వృత్తాంతము అవివాహ సమయముననే కైలాసవాసులైన మావైశ్యసంతతికి భూలోక నివాసము శివునిచే కల్గుటకు కారణము సవిస్తరముగా వచింపుడనిప్రార్థింప సాలంకాయనముని వైశ్యమునుల కోర్కెకు సంతసించి పార్వతీ పరమేశ్వర చరిత్రమును భక్తియుక్తముచే చెప్పనెంచి పరమేశ్వరుని మనసారధ్యానించి వారలతో నిట్లనియెను. అన్నలారా! ఈ చరిత్రమును మీరలు శ్రద్ధాత్ములై వినినచో యిహపరసుఖంబులందెదరు. భారతదేశంబునకు నుత్తర భాగంబున హిమశైలమను పేరుగల పర్వతరాజముగలదు. మహా మణిరత్న కాంతులచే ప్రకాశితమై యొప్పెను. గంగానదీతరంగములలో నయ్యలలూగు రాజహంసలతోడను, గంధర్వవిద్యాధర బృందములతోడను, వన్యమృగంబులనెల్ల చించిచెండాడు భిల్ల సమూహంబులతోడను, మణిమయమందిర ప్రదేశంబుల నృత్య గీతాభినయములతో విలసిల్లు యచ్చరలతోడను, పరమేశ్వరు పాదభక్తియుక్తులై యణిమాద్యష్టసిద్ధులందిన సురమునిగణంబుల తోడను, సూర్యకాంతులకుం గరగిన మంచుగడ్డలు సెలయేరులై పారుచు నేత్యోత్సవము గల్గియు, నానావిధ సుగంధ పుష్పసమ్మి

శితమై మధురఫలభరిత తరుసమన్వితమై, పరమతపోధనాగ్ర గణ్యులైన మునీంద్రాశ్రమ విలసితమై, భక్తవాంఛాఫలప్రదాత యైన గేదారేశ్వరనివాసమై, స్వర్ణరత్నాది లోహముల కాలవాలమై నిఖిల దివ్యౌషధులకు మూలమై, ముముక్షుజనులకు తపోసాధన కాశ్రమమై, హిమాలయము చెలువొందెను.

ఆ పర్వతరాజు పరిణయమాడి వంశవృద్ధి, ధర్మవృద్ధిసేయ సంకల్పించెనుగాని అనుకూలవతియైన కాంతకై యన్వేషింపు చుండెను. ఆసమయమున కొందఱు మునిచంద్రులు హిమవంతుని యభిమతంబెఱింగి పితృదేవతల కడకుజని యిట్లనిరి. అయ్యలారా! హిమవంతుడు గొప్పధీనిధియని మీకెల్లరకుం దెలిసిన విషయమేకదా! ఆతండు పెండ్లియాడ సంకల్పించెను గాన మీకొమార్తెయయిన మేనకను ఆతనికిచ్చి వివాహమొనర్చితిరేని ధన్యులగుదురు. మీదుమిక్కిలి ఆ దంపతులమూలమున లోక కల్యాణమగు ఫలముగల్గునని తోచుచున్నది గాన మీరు అవశ్యము మేనకను హిమవంతునకిచ్చి పరిణయమొనర్పుడనిదెల్పిరి. మహా మునుల వాక్యములువిని పితృదేవతలు సంతసించి సమ్మతించిరి. అంతట పితృదేవతలు సుముహూర్తము నిశ్చయించి హిమవంతుని ఆహ్వానించి సాలంకృత కన్యాదానమొనర్చిరి. ఆ వివాహమునకు బ్రహ్మ, విష్ణు, పురందరాది సమస్త దేవగణంబులు వచ్చిరి. వివాహము బ్రహ్మానందముగా జరిగెను. మహాఋషులు దేవతలు మేనకా హిమవంతులను వేనోళ్ల పొగడి యాశీర్వదించిరి. హిమవంతుడు అర్ధాంగియైన మేనకతో హాయిగా స్వస్థానము జేరి ఆనంద సౌఖ్యము లనుభవించుచుండెను.

ఇట్లుండ నొకనాడు శ్రీహరి దేవగణములతోగూడి హిమవంతుని యింటికేతెంచెను. భగవానుడు తనయింటికి దేవగణముతో వచ్చినంతనే పర్వతరాజు బ్రహ్మానందమొంది భక్తియుక్తుడై అర్ఘ్య పాద్యాది విధులపూజించి యుచితాసనంబులిచ్చి యనేక విధంబుల ప్రార్థించుచు యిట్లనెను. లక్ష్మీరమణా! నేనెంతయో కృతార్థుడనైతిని. దయామయుడవగునీవు నాయందలి పరిపూర్ణ కటాక్షమున నాయింటికి వచ్చుటచే నావంశము తరించినది. నా జన్మసార్థకమైనది. నేను మీసేవకుడ - మీయాజ్ఞశిరసావహించెద ఆజ్ఞయిండని అనేక విధములప్రార్థించిన నారాయణుండు సంతసించి హిమవంతునితో యిట్లనియె. శైలరాజా! నీవు చాలా ధన్యుడవు. మీ దంపతులు పుణ్యాత్ములు మీమూలంబున లోక కల్యాణము కల్గునని తోచి మేము నీ గృహంబున కరుదెంచితిమి. మీకొక పరమరహస్యం బెరిగింతుము. జగదంబయైన యాదిశక్తి మున్ను దక్షునకు కూతురై సతీనామంబున శివుని పెండ్లాడినది ఆ సమయంబున దక్షుడు ఈశ్వరునియందు ఈర్ష్య వహించి అహంకారబుద్ధిచే పుత్ర్యర్థియై శివరహితమైన యాగమొనర్చెను. ఆ యాగసమయమున సతీదేవి తండ్రిచే నవమానింపబడి దేహత్యాగ మొనర్చెను. ఆ కారణమున భార్యావియోగమందిన పరమశివుడు విరక్తినొంది తనస్వమాహనిష్టాగరిష్ముడై యున్నాడు. ఆమహాదేవి మఱల భూమిపై యవతరించి పరమేశ్వరునకు భార్యయైనచో అమ్మహాత్ముండు హృదయశాంతి నొందును. ఆదేవదేవిని నీ కూతుగా గనుటకు మీదంపతులు తగినవారు. ఇది విధివిధానముగాన మీదంపతులు ఆలోకమాతనుగూర్చి నిశ్చల తపమొనర్చుడు మీకు మేలుగల్గును. ఈవిశేషంబెఱిగించుటకై మీగృహంబునకు

మేమరుదెంచితిమి. అని నుడివిన హిమవంతుడు సంతసించి జగన్మాతా! దానునిపైదయగల్గి తాము సెలవిచ్చినట్లు సేయువాడను. మీయానతివలన నాజన్మము సార్థకంబగును, అతపోవిధానము ఈ దానునకెరింగించి పుణ్యముగట్టుకొనుడని వేడిన, నారాయణుండు సంతసించి హిమవంతునకు తపోవిధానము నెఱింగించి యట నుండి కదలి వైకుంఠమునకేగుచు హిమవంతుని తపస్సిద్ధికై జగదంబను వేడుకొననెంచి మనసారా ధ్యానించెను. వెంటనే జగన్మాత శ్రీహరి సమక్షమున ప్రత్యక్షమయ్యెను. శ్రీహరి ఆతల్లిని ధ్యానించి యిట్లువినుతించెను. భవానీ! సృష్టికిమూలమైన శక్తివి నమస్త జీవజాలంబులు నీమాయచే నటించుచున్నారు. నీఆజ్ఞయే మా యధికారంబునకు మూలము. నీశక్తి వర్ణింప మావలనగాదు. నీభక్తులమైన మమ్ము కరుణించి మాప్రార్థన మాలకింపుము. మాతా! మున్ను దక్షునకు కుమార్తెవై జన్మించి సతీనామంబున పరమేశ్వరునిచేపట్టి తండ్రి యవమానంబున దేహత్యాగమొనర్చితివి. నీ వియోగ దుఃఖమున శంకరుడు సమస్తము మఱచి తపోనిష్ఠలో మునిగియున్నాడు కాన దయామయీ! మఱల యవతారమునొంది శివుని పెండ్లాడినగాని లోకకల్యాణము గల్గదు. మాయందు దయయుంచి మామొరాలకించి యవతారమునొంద ప్రార్థించుచున్నామని వేనోళ్ల బ్రస్తుతింప జగన్మాత సంతసించి కరుణార్ద్రచిత్తయై వారలతో యిట్లనియె. అయ్యలారా! మీకోరిక యెంతయు మెచ్చితిని నేనును పతివియోగ దుఃఖమున పరితపించుచున్నదానను. నానాథుడు నాకై విరాగియై దిరుగాడుచున్నాడు. ఆమహాత్మునిదలంచిన నామనంబు తల్లడిల్లుచున్నది హిమవంతుడు పరమపుణ్యాత్ముడు వారు నన్నుగూర్చి తపమొన

రింతురు నేను ఆ దంపతుల గర్భమున కుమార్తెనై జన్మించి పరమేశ్వరుని చేపట్టెదను. మీరింక నిజనివాసములకు బొండు అని యానతిచ్చి యాదేవి అంతర్హితయయ్యెను. శ్రీహరి మొదలగు వారు తమతమ నెలవులకేగిరి.

అట హిమవంతుడు మేనకాసమేతుడై శుభముహూర్తమున గంగాతీరమున పర్ణశాల నిర్మించుకొని నిశ్చలభక్తియుక్తులై జగదంబనుగూర్చి తపంబు సేయబూనిరి. మేనకయు గౌరీవిగ్రహమును ప్రతిష్ఠించి నిర్మలమనంబున నహోరాత్రములు సేవించుచుండెను. నిశ్చలమైన హిమవంతుని తపోవేడిమి లోకముల గాల్చుచున్నట్లుండెను. కొన్నాళ్లు కందమూలాహారముల తోడను, కొన్నాళ్లు జలాహారముతోడను, కొన్నాళ్లు పవనభక్షణతోడను తపంబుసాగించిరి. పరమ పవిత్రమై మేనకా హిమవంతుల తపంబుఫలించెను. అంత నొక్కనాడు పరమేశ్వరీ మేనకా సతి యెదుర ప్రత్యక్షమయ్యెను. మేనకశరీరము పులకరింప, సంతసముప్పొంగ నాదయామయికి పునఃపునః ప్రణామంబులాచరించి చేతులు జోడించి యిట్లు ప్రార్థించెను. ఓ తల్లీ! భక్తజనకల్పవల్లీ! ఈ దీనురాలిపై నేటికి దయగల్గెనా మాతా! నీదివ్యమంగళ విగ్రహసందర్శనమున నేనెంతయు ధన్యనైతిని. నీమాయ తెలియ బ్రహ్మాదులు సాధ్యులుగారన నేనెంతదానను. అబలను, అజ్ఞానురాలను సమస్తలోకములకాధారమూర్తివి, భక్తుల దుఃఖములను పటాపంచలు గావించు పరమదయాస్వరూపిణివి, మాతలకు మాతవై మంచిమార్గమునుజూపి రక్షించు మహాదేవివి. అమ్మా! నీపాదములు శరణుజొచ్చితిని నాకు ప్రసన్నవగుము. అని అనేక విధముల ప్రార్థింప లోకమాత సంతసించి యిట్లనియెను. మానినీ

మణీ! నీతపంబునకు మెచ్చితిని - మీరు పుణ్యదంపతులు. మీ కేమికావలయునో కోరుమన మేనక యిట్లుపలికెను. భగవతీ! నాకు వంశోద్ధారకులైన నూర్గురు కొమారులను ప్రసాదించి నీవు నాగర్భమున పుత్రికవై జన్మించి పరమేశ్వరుని పెండ్లాడి ప్రపంచమునుద్ధరింపుము. అంతియేచాలునన జగదంబ సంతసించి అమ్మా! అట్లే అగుగాక! యనిదెల్పి అంతర్ధానమొందెను. మేనక తన నాథునకు పరమేశ్వరీ సాక్షాత్కారమును, వరప్రదానంబును యెఱిగించిన హిమవంతుడు బ్రహ్మానందమొందెను. అంత నా దంపతులు తపంబు చాలించి నిజమందిరమున జేరిరి.

మేనకా హిమవంతులు సంసారసౌఖ్యములలో నోలలాడు చుండిరి. కొన్నాళ్లకు మేనకాగర్భమున మహాబలవంతుడైన మైనాకుడను పేరుగల కొమారుడు జన్మించెను. ఆతని తరువాత అనేక మంది కొమారులుగల్గిరి కాని యా దంపతులు పుత్రికా ఫలంబు నకై యెదురు చూచుచుండిరి. కాలక్రమమున మేనకాదేవి గర్భము ధరించెను. పరదేవతాతేజము మేనక గర్భమునచేరెను. దినదినంబునకు మేనకగర్భము తేజోవంతమై వృద్ధియగుచుం డెను. ఇట్లు క్రమక్రమంబుగా గర్భము పదిమాసములు గల్గెను. అంత నొక్క శుభముహూర్తమున గ్రహములు శుభస్థితినుండ మేనక సుఖప్రసూతియై బాలికను గనెను. శిశువు జన్మించినం తనే పుష్పవృష్టిగురిసెను, దేవదుందుభులుమ్రోసెను, అప్సరసల నాట్యములు ఆనందముగా చెలగెను. శ్రీ చైత్రశుక్ల నవమి తిథి యందు జగదంబ యవతరించెను. హిమవంతుడు పురోహితులతో పురిటిల్లుజేరి బాలికనుగాంచెను. నగరాజు జననోత్సవము మహా వేడుకలచే చేసెను. బ్రాహ్మణోత్తములకు వెలలేనిదానంబులొసం

గెను. అంత పురుడుతీరినంతనే అబాలికకు జాతకర్మంబులొనర్చి పర్వతరాజు కొమార్తె వెలయుటచే "పార్వతి" యని నామకరణ మొనర్చిరి. మఱియు నాబాలికను లలిత, గౌరి, శివ, భవాని, అపర్ణా, దుర్గ మొదలగు నామములతో పిల్చుచుండిరి.

పార్వతి శుక్లపక్ష చంద్రకళవలె దినదినాభివృద్ధి గాంచు చుండెను. జగదంబ యవతరించుటచే దంపతుల యానందము నకు మేరలేకుండెను. ఆదంపతులు బాలికను యల్లారుముద్దుగా బెంచుచుండిరి. ఐదవయేడు రాగానే విద్యాభ్యాసమొనర్చిరి. పార్వతి గురువులయెడ భక్తిగల్గి వినయవివేకాది సద్గుణములతో విద్యల నభ్యసించుచుండెను. సర్వవిద్యాస్వరూపిణియైన వేద మాత విద్యలు చదువుట విచిత్రముకదా! సమస్త విద్యలు గురు ముఖమున విన్నంతనే వచ్చుచుండెను. క్రమముగా యుక్త వయస్సుగల్గి వివాహయోగ్యతయై యుండెను. ఆజగన్మాత సౌం దర్యము అదిశేషుడైన వర్ణింపజాలడన నతిశయోక్తిగాదు. యుక్త వయస్సు, వయస్సునకు తగిన సర్వాంగసౌష్టవము, చక్కదన మునకు తగిన సద్గుణసంపత్తి యెంతయో మెచ్చదగియుండెను. మేనకా హిమవంతులు పార్వతి కల్యాణవిషయమై పరిపరి విధ ముల యోచించుచుండిరి. పరమేశ్వరుడే భర్తయగునని తెల్పిన తొల్లి జగదంబ వాక్యమును తలంచుచు అందులకు మార్గము తోపక హృదయాందోళన మొందుచుండిరి. ఒకనాడు బ్రహ్మ మానసపుత్రుడైన నారదముని లోకసంచార మొనర్చుచు హిమ వన్నగరంబునకు జేరెను. పర్వతరాజు నారదునిరాకకు పర మానందమొంది బహువిధముల ప్రస్తుతించి యుచితమర్యాద లొనర్చి యాతిథ్యమొసంగి యోగక్షేమంబులు తెలిసికొనిన

యనంతరము హిమవంతుడు తన పుత్రికయైన పార్వతిని పిలిపించెను. పార్వతి మహామునికి సవినయముగా నమస్కరించి తండ్రికడ నిలువంబడియుండెను. అంతట హిమవంతుడు నారదునకిట్లనెను. మహాత్మా! మునిచంద్రమా! మీరు భూతభవిష్యద్వర్తమానము లెఱింగిన బ్రాహ్మణ్యమూర్తులు, తపస్సంపన్నులు తమకెఱుంగరానిదిలేదు. ఈ నాకొమార్తె యుక్తవయస్సు గల్గినది వివాహమొనర్పలేదు. ఈ కోమలిని వివాహమాడు పుణ్యాత్ము లెవరు? ఈమె జీవితవిశేషమేమి? నాయందు దయయుంచి యెఱిగింపుడన నారదముని చిరునవ్వునవ్వి నగరాజుతోయిట్లనెను. పర్వతరాజా! యీబాలికామణి సర్వలక్షణ సంపత్పరిపూర్ణవతి. యీయమ లోకకల్యాణమొసంగు భాగ్యశీల సకలసౌభాగ్యములకు యాటపట్టు యీమె కరుణవలననే నిఖిలజగంబులు యానంద మొందును. కాని యీమెకుమాత్రము బైరాగియు, యేకాంగియు, దరిద్రుడును, గుణరహితుడును నైన దిగంబరి భర్తయగునని తోచుచున్నదిసుమాయనెను. అమాటలువిని పార్వతి బుద్ధిసూక్ష్ముచే నారదుడుచెప్పిన యంశములు పరమేశ్వరునందున్నవని గ్రహించెను. కాని హిమవంతుడు మాత్రము తనకు కాబోవు యల్లుడు హీనుడనియెంచి విచారమానసుడై మునీంద్రా! యిది యేమి యన్యాయము లేకలేక యొక్కగానొక్క బిడ్డగలిగెగదా యే మంచి సంబంధమో యివ్వ కోర్కెగల్గియుంటిని మీరుదెల్పిన వాక్యములు వృథాకావుగదా! నాకింక గతియేమి? పరమదౌర్భాగ్యునకిచ్చి బ్రతికినన్నాళ్లు బాధనొందవలసినదేనా? మహాత్మా! మీరు దయామయులు నాకేదైన దారిజూపించి మంచిసంబంధము లభించునట్లు చేయుడని హిమవంతుడనేక విధముల ప్రార్థింప

నారదముని యిట్లనెను. హిమవంతా! భీతిల్లకుము విధిని తప్పింప నెవ్వరితరముగాదు. కాని నేనిందులకొక యుపాయ మెఱిగించెద ఏమందువా? యిప్పుడు నేను నుడివిన యంశము లన్నియు శంకరునియందు గలచు కాని యాతడు జగత్ప్రభువు గాన నీబిడ్డను శివునకొసంగి వివాహమొనరించితివేని నీజన్మ సార్థక మగును. ఎట్లయినను నీవీ కార్యసాఫల్యమొనర్చి ధన్యుడవుగమ్ము. భగవానుడైన శివుడు యఖిలేశ్వరుడు, ఆశ్రితజనరక్షణుడు, సమస్త లోకారాధ్యుడు అట్టి దేవాదిదేవుడల్లుడగుటకన్న భాగ్యమేమున్నది? మఱియు పార్వతి పరమేశ్వరునే వివాహమాడగలదని బ్రహ్మ దేవుని లిఖితమందున్నది దానినెవ్వరు తప్పింపగలరు? ఈదాంప త్యము నిర్మలానందమయమై నిఖిలలోకకల్యాణమై శాశ్వతమై యుండును. పార్వతియు మహామహిమాన్వితయై, సమస్తలోక పూజితయై యెల్ల వేల్పులకు యిష్టకామ్యార్థదాయినియై చెలు వొందును. అదియునుంగాక తపోమయమూర్తియైన పరమేశ్వ రుని నీకొమరిత తపంబుచే మెప్పించి శివుని యర్ధశరీరయై బ్రహ్మాదిదేవతలకు పూజనీయయై యుండును. వేఱొక రహ స్యంబుగలదు వినుము. కైలాసాధిపతియగు యీశ్వరుడు నీకొమ రిత పార్వతిందక్క యన్యకాంతలను వివాహమాడడు. యిది నీ మనంబున నుంచుకొనుము. నావాక్యములకన్యథాత్వము గల్గదు గాన నీవెన్నడును పార్వతి వివాహ విషయమై పరులకై ప్రాకు లాడకుము. అట్లొనర్చిన దైవాపచారమొనర్చిన వాడవగుదువు సుమా. పార్వతి పరమేశ్వరుని భార్యయేనని ముమ్మాటికి నమ్ముము అని దెల్పిన హిమవంతుడు నారదునితో యిట్లనెను. మునినాథా! శివుడు సతీదేవి వియోగమైన నాటినుండి విరక్తిచే సంసారసౌఖ్యంబులుమాని సర్వసంగ పరిత్యాగియై సన్యసించి

తపంబొనర్చుచున్నాడనియు, సతీదేవివంటి కాంతను పొగొట్టుకొని సామాన్యకాంతలను పెండ్లాడనని విరాగియయ్యెననియు చాలా మందిచే వినియున్నాను. అట్టి పశుపతి నకొమార్తెనెట్లు పెండ్లాడు నని నమ్మకముజెందుదును? అనిన నారదుండిట్లనెను. శైలరాజా! గిరిజా నిసందియము [illegible] పూర్వము దక్షపుత్రికయగు దాక్షాయణి తండ్రిచే నవమానింపబడి యోగాగ్నిదగ్ధయైనది. అనం తరము భార్యావియోగమున పరమశివుడు విరక్తుడైనాడు అది యెఱింగి బ్రహ్మాదులు జగదంబను మఱల జన్మించి శివుని పెండ్లాడుమని కోరుటచే యాజగన్మాత మీదంపతులకు జన్మింతు నని దెల్పినది. ఆమెయే యీ పార్వతీ రూపము, నీ సందియము మానుమనిదెల్పి నారదముని తనదారినేగెను. హిమవంతుడు సంతసించి సంశయముదీర్చుకొనెను.

ఇట్లు కొన్ననాళ్ళు గడచినంత పార్వతి యొకనాటిరేయి నిదురించి యానిద్దురలో నొక స్వప్నముగాంచి తలిదండ్రులతో నిట్లు విన్నవించెను. మాతా పితృదేవులారా! రాత్రి నేనొక దివ్య స్వప్నము గాంచితిని. ఆ కలలో నొక్క తపోనిధి సాక్షాత్కరించి నన్ను తపముసేయ ప్రేరేపించి శివమంత్రము నుపదేశించి యేగెను. మీరుమిక్కిలి నన్ను తపంబుజేయ త్వరపెట్టి యద్దాన నామనోభీష్టంబు నెరవేరి కోరినప్రియుని చెపట్టుదునని కొండంత యాశ దెల్పిపోయెను. కాన నేనాపరమేశ్వరునిసేవకై నాజీవితము వినియోగింతుననిదెల్పి యహోరాత్రములు శివపంచాక్షరీ మంత్రమును చింతనసేయుచు శివగీతికలబాడుచు చంద్రశేఖరు చరిత్రంబులు జదువుచు శివధ్యానమగ్నయై యుండెను.

కైలాస నగరంబున శివుండు సతీవియోగమైన నాటినుం
డియు మనశ్శాంతిలేక విరాగియైయుండి తపస్సమాధి నిష్ఠలో
మునింగియుండెను. ఇట్లుండ నొక్కనాడమ్మహాదేవుని నొసటి
నుండి చెమ్మట బిందువొక్కటి భూమిపైబడెను. వెంటనే ఆ
బిందువునుండి యొక్క బాలుడుద్భవించెను. దీర్ఘమైన నాలుగు
చేతులతోడను విశాలచక్షుస్థలములుగల్గి అరుణకాంతులతో గంభీర
మైన యాకారముగల్గి రోదనముచేయుచున్న యాబాలునెత్తుకొని
భూదేవి శివుని సమక్షమునకు వచ్చెను. కొమారునెత్తుకొని తన
సమక్షమున నిలచిన భూదేవిని సాపరభావంబునజూచుచు మృదు
మధుర వాక్యంబుల పరమేశ్వరుండిట్లనెను. ఓ ధారుణీ! నీవు
కడుధన్యురాలవు నాస్వేదబిందువున జన్మించిన వీడు గొప్ప
ప్రతిభాశాలియై, గ్రహములందు పూజనీయుడై, శాశ్వతుడైయుం
డును. యీబాలునిపెంచి పెద్దగజేసి విద్యాబుద్ధులు గరపుమనిన
క్షమాదేవి నంతనించి యాబాలునకు "భౌముడు"అని నామకరణ
మొనర్చెను. అతడే కుజగ్రహము.

సదాశివుడు కొన్నాళ్లకు కైలాస పర్వతమువదలి హిమవన్న
గంబున గంగాతీరమునజేరి యోగమూర్తియై తపోనిష్ఠాగరిష్ఠుడై
యుండెను. మహాఋష్యాదులుసైతము మహాదేవుని తపోనిష్ఠకు
విభ్రాంతులైరి. యిట్లుకొన్నాళ్లు జరిగెను. పరమేశ్వరుడు తన
నివాసమైన పర్వతమున గంగాతీరమున తపంబొనరించుచుండె
నని హిమవంతుడువిని ఆమహాత్ముని దర్శింపనెంచి పరివార
ముతో పరమేశ్వరుని సన్నిధికేగి నమస్కరించి అంజలిబద్ధుడై
యిట్లు ప్రార్థించెను. మహాదేవా! భక్తరక్షణా! దేవాదిదేవా!
శంకరా! సకలలోకములకు రక్షకుడవు నీవేకదా! సగుణనిర్గుణా

తీతుడవైన నీకు వందనము - సృష్టిస్థితికారణ భూతుడవైన నీకు జోహారు – భక్తపరాధీనుడవైన నీకు ప్రణతి - దీనజనరక్షాదక్షుడవైన నీకు చేమోడ్పు - అఖిలజగన్నాటక సూత్రధారుడవైన నీకు అభివాదము. మహేశా! నీప్రమథ గణంబులతో నాపర్వతంబున వసించుట నాభాగ్యమెంతయు ఫలించినది. నేనెంతయు ధన్యుడను. ఆదిదేవా! నన్నును నీపరిచారకులలో నొక్కనిగా దలంచి యేదేని యాజ్ఞదయసేయుడు చేతులుగట్టుకొని సల్పెదను. ఈ దీనుడు నీయాజ్ఞాబద్ధుడు. అని అనేకవిధంబుల ప్రార్థింపుచుండ భగవానుడు మందహాసమొనర్చి కరుణాకటాక్షవీక్షణముల హిమవంతునిజూచుచు యిట్లనియె పర్వతరాజా! నీవుచాలా పవిత్రుడవనియెంచి యిందు తపంబొనరింపవచ్చితిని. నీయందు పరమపవిత్రయై గంగాభవాని నివసించుచున్నందున తత్తీరము తపోధనులకు ముఖ్యము. నేనుకొంతకాలమిందు తపంబొనరింపనెంచితిని నీవు నాకొనరించు సాయమొక్కటియే అదియెద్దియన నేనున్న యాస్థలంబునకు నితరులెవ్వరు రాకుండునట్లు ఆజ్ఞ సేయుము. అట్లువచ్చిన నాతపంబున కంతరాయము కల్గును. నీవీపాటి చేసిన నేనెంతయో సంతసింతును అనిన శైలరాజు సంతసించి మహాదేవా! యీపాటిభాగ్యమీదాసుడు నెరవేర్పగలడు మహాఋష్యాదులకుసైత మగోచరుడవైన నీవు నాయందునిల్చి తపంబొనరించుట నాపూర్వపుణ్యముకదా! ఈసేవకునిపై తమకింత దయగల్గుటకేనెంతయు ధన్యుడను. అని వేడుకొని తన పరివారంబునకెల్ల నిట్లుదెలియంజేసెను. "ఎవ్వడేని గంగాతీర భూములలోని కేగరాదు అట్లుపోయినవారు కఠినముగా శిక్షింపబడుదురు" ఈ విధముగా కట్టడియొనర్చి హిమవంతుడు తాను మాత్రము యప్పుడప్పుడు పరమేశ్వరుని సేవకేగుచుండును.

ఒకనాడు పర్వతరాజు పూజాద్రవ్యంబులంగొని పార్వతిని వెంటనిడుకొని పరమేశ్వరుని సన్నిధికేగెను. తపస్సమాధినున్న భగవానునకు పార్వతీ పర్వతరాజులు నమస్కరించి నిలువంబడి యుండిరి. కొంతతడవునకు శివుండు కనులుదెరచిచూచెను. హిమశైలరాజు తానుదెచ్చిన పూజాద్రవ్యంబులచే భగవానుని పూజించెను. పార్వతియు పరమేశ్వరుని కనులారగాంచి ఆమహాత్ముని ప్రశాంత వేషంబునకెంతయు నానందమొందెను. హిమవంతుడు చేతులుజోడించి యిట్లనెను. దయానిధీ! మహేశ్వరా! ఈమె నాకొమార్తె పార్వతి మీపాదసేవజేయ నెంతకాలము నుండియో కాంక్షించినది. దయయుంచి తామిందులకు సమ్మతించిన యీయమ యత్యంత భక్తితో మిమ్ము సేవింపగలదు. దేవరయాజ్ఞకై యెదురుచూచుచున్నాననెను. ఈశ్వరుడు హిమవంతుని వాక్యములువిని తనకెదుటనున్న పార్వతిని గాంచెను. తనయర్ధాంగియైన దాక్షాయణికన్న మిన్నసౌందర్యవతియై, మహాయోగులను సైతము మరులుగొల్పు మనోహర యౌవనాంగియై, జగన్మోహనాకారిణియై, కలువరేకులవంటి కనుబొమలు, చంద్రమండలము వంటి ముఖము, తామరతూండ్లువంటి హస్తములు, ముత్తెముల వంటి పలువరుస, సన్ననినడుము, తుమ్మెదరెక్కలవంటి కురులు మన్మథబాణములవంటి చూపులు గలిగి త్రిలోక మోహనమూర్తియై విరాజిల్లు పార్వతిగాంచి యామె సౌందర్యము తనివిదీర గాంచియు మఱల మోమువాంచియున్న భగవానునిగాంచి హిమవంతుడు యిట్లనెను. మహాత్మా! ఈదానుని ప్రార్థనమొండుగలదు నేనునుదినంబు నాకొమార్తెతో మీసేవకు వచ్చి పోవుచుందును. కరుణించి యాజ్ఞదయసేయుగోరుచున్నానన శంకరుడు యిట్లనెను.

హిమవంతా! నీవుమాత్రము నాసేవకనుదినము రావచ్చును కాని నీకొమార్తెతో రావీలుగాదు అది మాతపంబునకంతరాయము గావున నీకోర్కె మన్నింప వీలుగాదనిన పర్వతనేత యిట్లనెను. చంద్రశేఖరా! నీవు దయామయుండవు, సర్వజన సేవి [illegible]పు నాకొమార్తెమాత్రము నీసేవకర్తురాలుకాదా? ఆమె మిమ్ము సేవింప తగదనుటకు కారణమేమి? దాసులపై మీకింత నిర్దాక్షిణ్యము ధర్మమా? అనిన పరమేశ్వరుం డిట్లనెను. శైలరాజా! స్త్రీలు మోహదేవతలని వేదములె బోధించును అట్టిచో యౌవనవతులైన తరళాక్షుల సన్నిధి తపోభంగమునకు కారణమని వేఱుగాచెప్ప నక్కరలేదు గాన నీవుమాత్రము యీమెను యింటనుంచరమ్ము లేకున్న నీవును రావలదు. కామినీ మోహపాశబద్ధులు పవిత్ర తపంబులు పాడొనరించుకొన్న మహర్షులు యెందఱిని మనము వినుటలేదు అదియునుగాక నీకొమార్తె త్రిలోకమోహన సౌందర్య వతి నేనో సర్వసంగ పరిత్యాగమొనర్చిన తపసిని నాకీమె సేవతో పని యేమియులేదు నీవును సర్వధర్మములు తెలిసినవాడవు నా తపంబునకిది యంతరాయకారణము గాన యీకోర్కెమానుమని గట్టిగా బల్కెను.

భగవానుని వాక్యములకు పర్వతరాజు మారువచింపబాలక భయభ్రాంతుడై మిన్నకుండెను. పార్వతి తన తండ్రిస్థితి గమనించి పరమేశ్వరుని వాక్యములువిని మనంబున కొంత ధైర్యము వహించి మృదువాక్యములతోశివునకిట్లనియె. మహాత్మా! దేవదేవా! తాము నాతండ్రితో వచించిన మాటలకు నేను ప్రత్యుత్తర మొసంగెద దేవరచిత్తగింపుడు. స్త్రీలన్న మాయామోహితులని సెలవిచ్చి తిరి కాని ఆ ప్రకృతియేలేకున్న తామెట్లు పూజనీయులగుదురో

సెలవిండు. ఆమాటలకు హరుడాశ్చర్యమొంది యిట్లనెను. గిరిజా! నేను ప్రకృతినే జయించినవాడను గాన నీయర్ధంబు నాయెడ చెల్లదు. నీమాట లోకభ్రాంతిగలవారియెడ సహజము. యిందుకే మందువు? అనిన పార్వతి యిట్లనియె. పరమపురుషా! తాము ప్రకృతిని జయించితినని బల్కుచుంటిరేకాని ప్రకృతి సహితము గానిదేదియులేదు. వినుట, కనుట, మాటలాడుట మొదలగు సమస్త కార్యములు ప్రకృతి సహితములేకదా! తమ నుడులు ప్రకృతి సహితములుకదా! ఐనచో తామెట్లు ప్రకృతిని జయించి తిరి - ప్రకృతినే జయించినవాడైనచో తమకీతపమెందుకు? దేహ ధారులెంతవరకు యింద్రియాధీనులయ్యెదరో అంతవఱకు ప్రకృతి సహితులనియే నమ్మవచ్చునుగదా! అని వేదాంతవాక్యములు బల్కుచున్న పార్వతిందగాంచి హరుండు మారుపల్కజాలక హిమవంతునితో నిట్లనెను. ఓయీ! నీ కొమార్తె చాలా చదివిన జాణగా తోచుచున్నది. అట్లె ప్రతిదినము నాసేవకైవచ్చుటకు నాయాటంకము లేదనెను. హిమవంతుడును సంతసించెను. పార్వతియు దనకోర్కె ఫలించెనని నిజమందిరమునకేగెను.

భగవానుడైన పరమేశ్వరు ననుమతిపై పార్వతి ప్రతిదినంబును శివతపోస్థానంబునకేతెంచి యత్యంత భక్తితో యమ్మహాత్ముని సేవించి మరలి గృహంబునకు పోవుచుండెను. హిమవంతుడు తన పుత్రికకు పరమేశ్వరు పరిచర్యాభాగ్య మొదవెనని యానందమొందెను. ఈశ్వరుడు సంతృప్తిగా పార్వతి యొనర్చు సేవలనందికొనుచు తనహృదయంబునకేమి వికలత్వములేక నిర్మల తపంబుసాగించుచుండెను. పార్వతియు శివుని సన్నిధి నిర్భయముగా చరించుచు ఒక్కొక్కనాడు తన కిన్నెరస్వరమున

మధురగానాలాపనం బొనర్చుచు ఒక్కొక్కదినమున పర్ణశాలనెల్ల చిత్రవిచిత్ర పూలమాలికలచే నలంకరించుచు, ఒక్కొక్క దిన మున మధురఫలములందెచ్చి మహాదేవునకు నివేదనమొనర్చుచు అనేక విధముల కైలాసవాసునికడ సేవలతో కాలమువెళ్లించు చుండెను. పార్వతియొనర్చు పరిచర్యకు పరమశివుడు లోలోన మెచ్చుకొనుచు ఒక్కొక్క సమయమున నామె జగన్మోహన విలాసమునుగాంచి ప్రేమించి పెండ్లాడిన యెంతయో యానంద మని యెంచుచు పరమపవిత్రమైన తన తపంబునకు వివాహం బంతరాయంబని మఱల మనంబున ధైర్యంబు వహించుచు కాలముబుచ్చుచుండెను. పార్వతియు శివుని ప్రశాంతమైన తేజో మయాకారమునుగాంచి లోలోన ప్రేమకల్గియు మఱల మఱల సిగ్గున మిన్నకుండి తానొనర్చు పరిచర్యాభాగ్యమునకు కూడా భంగము కల్గునేమోయని లోలోన భయమున మిన్నకుండెను. పార్వతీ పరమేశ్వరులు యీవిధముగా కాలము వెళ్లబుచ్చు చుండిరి.

కశ్యప ప్రజాపతి దక్షుని కొమార్తెలను పదమువ్వుర వివాహ మాడెను. వారిలో దితి సంతతియంతయు రాక్షసులే. ఆకాలమున దితి తనినాథుడైన కశ్యపుని నియిట్లు ప్రార్థించెను. ప్రాణేశ్వరా! నాసంతానము యేనాటికి వృద్ధిగల్గకుండెను దయయుంచి త్రిలోక విజయుడైన కొమారుండుగల్గునట్లు వరము ప్రసాదింపుడని కోరిన కశ్యపుడిట్లనియెను. దితీ! నీవు నిశ్చల మనంబున పరమేష్ఠిని గురించి తపంబొనర్పుము ఆ మహాత్ముండు నీకోరిక సిద్ధింప జేయునని దెల్పిన దితి సంతసించి పతియాజ్ఞగొని పితామహుని గూర్చి యఖండభక్తితో నిశ్చలతపంబొనరించెను. హిరణ్యగర్భుడా

దితి తపంబునకచ్చెరువొంది ప్రత్యక్షమై అమ్మా ! నీ తపంబునకు మెచ్చితిని. నీవు కోరిన్నట్లు త్రిలోక విజయుడైన కొమారుండు గల్గునని చెల్పి యంతర్హితుడయ్యెను. దితియు సంతసించి యావార్త ప్రాజాపత్యుని కెఱిగించెను. కొన్నాళ్లకు కశ్యపుని పవిత్రతేజంబున దితి గర్భముధరించెను. అగర్భము పరిపూర్ణమై యొక సమయమున దివ్యరూపధరుండైన నొక కొమారుని గనెను. ఆ బాలుని అంగసౌష్టవము, పటుత్వముగాంచి కశ్యపుడా బాలునకు "వజ్రాంగు" డని పేరిడెను. దితి యాబాలుని యత్యంత గారాబమున బెంచుచుండెను. ఆబాలుడు దినదినప్రవర్ధమానుడై యుక్తవయస్సు కల్గెను. ఒకనాడు దితి వజ్రాంగునితో నిట్లనెను. కుమారా ! నేను ఘనతపోమహిమచే నిన్నుగాంచి సంతసించితిని. నీవు బలపరాక్రమ సంపన్నుడవుగాన త్రిలోకవిజయమొనర్చినచో నాయానందమునకు మేరలేదు గాన నామాత్రుశాసనము శిరసావహించి ధన్యురాలినొనర్పుమనిన వజ్రాంగుడు ముదమొంది రథారూఢుడై స్వర్గపురంబునకు దాడివెట్టెను. యిందుడు సమస్త దేవబలంబుతో వజ్రాంగునిదాకి యనేక దినంబులు పోరాడెను. వరప్రభావజనితుడగుటచే వజ్రాంగుడుక్కు మిగిలియుండెను. సురసైన్యములు దానవుని పరాక్రమమునకు తాళలేక పలాయనమైరి. పాకశాసనుండును వజ్రాంగునిధాటికి నిల్వనేపక సతీసుత సమేతముగా స్వర్గముబిడచి యరణ్యములోబాగి యుండెను. వజ్రాంగుడు యింద్రుని రాజ్యమాక్రమించుకొని సింహాసనాసీనుడయ్యెను. దితి తన కొమారుని విజయమునకు తన సవతియైన యదితి సంతతియైన దేవతల పరాజయమునకు లోలోన పట్టరాని యానందమొందెను. స్వర్గపట్టణము వదలి భార్యాబిడ్డలతో చెట్టు

గుట్టలపాలై యుల్లాడుచున్న దేవనంమముల దుర్దశగాంచి బ్రహ్మ దేవుండు విచారమానసుండై కశ్యపుని చావునకెగి పజ్ఞాంగుని విధానముచెల్పి యాతనివెంట నిడుకొని స్వర్గమునకేగి పరమేష్టి పజ్ఞాంగునితో యిట్లనియె. వీరాధివీరా! దానవనేతా! నిపగ్వి జయమునకెంతయు సంతసించితిమి గాని త్రిలోకవిజయుడవైన నీకు యొక్కచో నధికారముసేయుచు కూరుచుండుట ఘనత గాదు. గాన దేవతలరాజ్యము వారలకొప్పగించి నీవు మూడులోక ములయందును సంచరింపుచూ సర్వాధికారివై స్వేచ్ఛానుపర్తివై మెలంగుమనిన వజ్రాంగుడు సమ్మతించెను. బ్రహ్మదేవుడు యిందాగ్నిదులరావించి వారి యధికారము నొప్పగించెను. ముఖ పుడు యెప్పటియట్లు తన స్వర్గరాజ్యమును పాలించుకొనుచుం డెను. అంత వజ్రాంగుడు బ్రహ్మదేవునకట్లనియెను. మహాత్మా! ఈ యింద్రుడు మహామత్సరియై నాతల్లి దితి సంతతినెల్ల పొట్ట బెట్టుకొని స్వర్గరాజ్యమాక్రమించుకొని నిక్కుచున్నాడు. మాతృ శాసనంబున వీనినిట్లు చేసితినిగాని వేఱుగాదు. మఱియు నాకొక వాంఛగలదు. నాకు స్వర్గాది భోగములయందుగాని, త్రిలోకాధి పత్యమునందుగాని యిచ్ఛితములేదు. కాని ప్రశాంతమైన సత్వ సంపన్నత్వము ప్రసాదింపుమనిన పరమేష్టి సంతసించి తనలో నిట్లుదలంచెను. అహో! వీనికి హృదయంబున దానవత్వము మాఱిపోయినది సత్వగుణమున భ్రాంతిజనించినది గాన వీనికై యొక కాంతను సృజించిన యాతడాయెతో శాంతముగా సౌఖ్యము లనుభవించుచు కాలము వెళ్లించును. యిక లోకములకు హాని లేదు అనియెంచి తనసొప్పన నొక్క సుందరాంగిని సృజించి యామెకు "వరాంగ" యను నామధేయమించి వజ్రాంగునితో యిట్లు

నెను. దానవేశ్వరా! నీసత్వగుణసంపన్నతకెంతయు సంతసించితిని. ఈ యవివనాంగి సకలసద్గుణవతి. నీవిమెనుగైకొని సంసార సౌఖ్యంబులనుభవింపుము నీజన్మము సార్థకంబగుగాన వజ్రాంగుడు వల్లెయని వరాంగిని స్వీకరించెను. బ్రహ్మాయు కశ్యపుడును తమదారినేగిరి వజ్రాంగుడు కామసగుణాయినవలి సత్వగుణాను రక్తుడై యాలోశ్వరియందు బద్ధానురాగుడైయుండెను. వరాంగియు తన పతిని సద్భక్తితో సర్వోపచారములచే బూజించుచు యిష్టోప భోగములనుభవించుచుండిరి. వజ్రాంగుడు తన యిల్లాలిచేతిలో సేపలను మెచ్చుకొని యొకనాడామెతో యిట్లనియె. బాలశేశ్వరీ! నీపరిచర్యలకెంతయో సంతసించితిని గాన నీకేమి కావలయునో కోరుమనెను. వరాంగియు నాథుని వాక్యముల కానందమొంది హృదయేశ్వరా! ఈ దాసురాలిపై మీకు దయగల్గుటచే నిక్కముగా ధన్యురాలనైతిని. పతిహృదయంబునకెక్కునట్లు నటించుటయే భార్య ధర్మము. మీరు నాకు వరమీయదలంచులేని త్రిలోక విజయుడును సకలదిక్పాలుర జయించువాడునగు కొమారుని ప్రసాదింపుడనియెను. వజ్రాంగుని గుండె జల్లుమని తనలోనిట్లు విచారించెను. ఔరా! కుడిచి కూర్చుండి యెంతటిముప్పు దెచ్చుకొంటిని. ఈమె కోరిక లోకనాశహేతువు. త్రిలోక విజయుడైన కొమాయిడు గల్గినచో మఱల వాడు సమస్త దేవమునిబృందమునకు హానిచేయకమానడు. అక్కటా! ఏమిచేయుదును ఈవరము కాదనినచో యసత్యదోషము నొందెదను లేక యిచ్చినచో లోక కంటకమొనర్చిన వాడనగుదును. ఏమిచేయుటకు దోచకుండెగదా యని యనేక దినములు యోచించి యేమియుసుం దోచక తుట్ట తుదకు బ్రహ్మదేవునిపాలికేగి యిట్లనెను. పితామహా! నేనొక

తెలివిమాలినపని యొనర్చితిని. నాభార్యను కోరినవరమొసంగితిని కోరుమన నామె లోకకంటకుడైన కొమారుని కోరినది యిచ్చిన లోకాపకారము యీయకున్న యసత్యదోషము నాకేదిమార్గమో సెలవిమ్మన బ్రహ్మదేవుండు యోచించి వజ్రాంగా! నీయిల్లాలు యీప్సితమే నెరవేర్చుము. యీపై భగవానుడున్నాడనిన వజ్రాంగుడు సంతసించెను. కొన్నాళ్లకు మహాబలుడురాక్రమ సంపన్నుడైన వజ్రాంగుని దివ్యతేజము వరాంగి గర్భమునజేరెను. ఆమెగర్భము క్రమక్రమముగా యత్యంత తేజోమయమై వృద్ధియగుచుండెను. ఇట్లు కొన్నాళ్లు గడువ నొక్కదినంబున వరాంగి ప్రసవించి యొక కొమారుని గనెను. ఆ కొమారుని జనసకాల విశేషమేమో గాని భూమి వణంకెను, దిక్కులుపిక్కటిల్లెను, గ్రహములు కంపించెను, కుక్కలు రోదనమొనరించెను, సూర్యచంద్రాదుల కళలు మాసెను. తారలు రాలెను. ఈవిధముగా యెన్నియో యుత్పాతంబులు గల్గెను. ఆబాలుని శరీరము సామాన్యమైన కొండవలె యున్నతమై యొప్పెను. ఆ బాలునకు "తారకాసురుడు" అను నామకరణమొనర్చిరి. ఆతారకుడు దినదిన ప్రవర్ధమానుడై పెరిగి పెద్దవాడైన యొక్కనాడు వరాంగి కొమారునితో యిట్లనెను. నాయనా! తారకా! లేకలేక నా గర్భమునగల్గినవాడవు నాకొక్కొలన్నియు నీవేనుమా! నేను నిన్నుగన్నందుకు సార్థకమొనర్పుము యేమందువా! నీవలన త్రిలోక విజయము గల్గునని గంపెడాశతో నుంటిని గాన నీవు తపంబొనర్చి సర్వశక్తి సమన్వితుడవై లోకముల జయించి త్రిలోకాధిపత్యము నొందుమనిన తారకుడు వల్లెయని మాతృశాసనము తలదాల్చి మధువనంబునకేగి తపోనిలయంబేర్పఱచుకొని నిశ్చలమానసుండై తపంబొనర్పబూనెను.

తారకుడు బ్రహ్మదేవునిగూర్చి చేయుచున్న తపంబు చాలా భయంకరముగా నుండెను. కొన్నివత్సరములు యొంటిపాదమున నిల్చి చేతులు పైకెత్తి సూర్యుని బింబమును గాంచుచు తపంబొనర్చెను. మఱికొన్ని హాయనములు పాదాంగుష్ఠమున నిల్చి తపంబొనర్చెను. కొన్నియేండ్లు తలక్రిందుగ జేర్చి యఖండతపమొనర్చెను. యిట్లు అనేక దివ్య వత్సరములు జలనులనుండి, అగ్నిమధ్యమునుండి, బహువిధ ప్రయాసలకోర్చి యుగ్రతపమొనర్చెను. ఆ తారకుని తపంబునం గల్గిన యగ్ని లోకములన్నియు దహించుచుండెను. ఋషులు, దేవతలు ఆబాధ భరింపలేక సత్యలోకమునకేగి చతురాననునితో యిట్లు మొరబెట్టుకొనిరి.

మహాత్మా! చతురాననా! దేవదేవా! శరణుశరణు; తారకాసురుని తాపసవ్రతాగ్నిచే సమస్తలోకములు మాడిపోవుచున్నవి. యింతపట్టుదలతో మున్నెవ్వరు తపమాచరింపరైరి. దయామయా! నీవీ బాధమాన్పి యాతని తపంబు నిల్పకున్న జగంబులునిల్వవు. జగన్నేతవు నీవెఱుగని దెద్దియునులేదు. పరమపవిత్రమైన మీ కరుణయేలోకజీవనాధారము. నీవుపేక్షించిన లోకములకు హాని గల్గుట తథ్యము: అని వేయువిధముల బ్రార్థింప పితామహుండు యోచించి వారలనూఱడించి యుల్లమొసరెదనని దెల్పెను. దేవతలు, మునులు వారివారి సదనంబులకేగిరి.

బ్రహ్మదేవుడు వెంటనే హంసవాహనారూఢుండై తారకుని మ్రోల ప్రత్యక్షమయ్యెను. తారకుడు కన్నులు తెరచి తనకట్టెదుట నిలచిన కమలాసనునిగాంచి బ్రహ్మానందమొంది పాదములపైబడి వందనంబాచరించి చేతులుమోడించి ఓ దయామయా!

పద్మసంభవా! వాఙ్మనాథా! సర్వసృష్టికారకా! జగద్వంద్యా! భక్తపరాధీనా! నేను నీదివ్యరూపమునుగాంచి ధన్యుడనైతిని నాజన్మము సార్థకమైనది. నావాంఛలడేరినవి. జగన్నియామకా! నాయందు పరిపూర్ణ దయారసముచే చనుదెంచిన తావక కరుణా రసహృదయంబున కనేక నమస్కారములు అని యనేక విధంబుల ప్రార్థించుచున్న తారకుని బుజ్జగించి సరసిజాసనుండట్లనియె. నాయనా! తారకా! నీతపంబు మహనందమొసర్చినది. మున్నెవ్వరు యిట్టి యుగ్రతపంబున నన్ను మెప్పింపరైరి. నాకే యాశ్చర్యమొదవినది. నీ సచ్ఛక్తికెంతయు మెచ్చితిని. యింత కష్టతరములైనను నీకోర్కెలన్నియు నొసంగెద సంశయింపక కోరుమన తారకాసురుడు సంతుష్టాంతరంగుడై బ్రహ్మదేవుని పదములకు మ్రొక్కుచు యిట్లుకోరెను.

పితామహా! నీవు దయామయుడవై నాకు వరంబొసంగెదనన్న నాకేమి కొరంతయున్నది? ప్రేమగా నాకు వాంఛితమీయదలంచితివేని సమస్త దేవసంఘంబులనుగెల్చి త్రిలోక విజయమొనర్చునట్లును దైవతేజముదక్కతక్కుంగలవారునన్నుజయింపలేనట్లును వరము ప్రసాదింపుమనెను. తారకుని పరమువిని ధాత మనంబున భయమొందియు తప్పనివిధియగుటచే తథాస్తని తన నిలయంబునకు చేరెను.

తారకాసురుడు ధాతవలన వరంబునొంది సంతుష్టాంతరంగుడై దన నిజపట్టణమైన శోణితపురంబు ప్రవేశించి దానవకులగురుండైన శుక్రాచార్యునిరావించి యమ్మహాత్ముని యాశీస్సులంది శుభముహూర్తంబున దానవరాజ్యాభిషేకంబునొంది తన రాక్షససైన్యంబులనెల్ల గూర్చుకొని దిగ్విజయార్థము వెడలి స్వర్గ

మును పుట్టడించెను. ఇంద్రుడు తారకుని వరప్రభావమెఱంగిన వాడగుటచే యాతనితో యుద్ధమొనర్చిన తనకపాయమని గుర్తించి సామవచనంబుల నాతని చక్కఁబెట్టనెంచి తారకున కెదురేగి యుచితమర్యాదల దోడ్కొనివచ్చి చింతామణిభద్ర సింహాసనా సనుంగాఁబఁచెను. తారకుడునుసంతసించి యింద్రునితోయిట్లనెను. ఇంద్రా ! నేఁడుమొదలు నీపుఁజు, నీపరివారము నాసేవకులు. అమృతకలశము, కామధేనువు, కల్పవృక్షము, ఐరావతము, రంభాద్యప్సరసలు నాయధీనము. నీవు నా ప్రతినిధివై నాయాజ్ఞల తలదాల్చి స్వర్గమున నివసించుము. నాయాజ్ఞ తిరస్కరించినచో నీ మరణము తప్పదుసుమా ! అనెను. యిందుఁబోవాక్యములాల కించి హృదయంబున నెంతయో చిన్నపడియు విధిబద్ధుడై వల్లె యనెను. అటనుండి తారకుడు యుత్తరదిక్కునకేగి యలకా పురమును ముట్టడించెను. ఆపురాధి నాథుఁడైన కుబేరుడును తారకుని శక్తిదలంచి గుండెచెడి యాతనికెదురేగి శరణుజెప్పి తన కున్న నవనిధులు మొదలగు సమస్తభాగ్యంబుల నాతనియధీన మొనర్చెను. అంత తారకాసురుడు దక్షిణదిక్కునకేగి యముని ముట్టడింప సమవర్తి భయమొంది చనుదెంచి తారకునకుచిత మర్యాదలొనర్చిన యాతండిట్లనెను. ధర్మరాజా ! నేఁడు మొదలు నీవు మాకు బంటువైతివి. నాయాజ్ఞలేక యేజీవినైన స్వతంత్రించి సంహరింపరాదు. అట్లొనర్చితివేని నీకె మరణముతప్పదు. ఈ నాటికిని నీయమదండనలచే బాధింపబడుచున్న దానవులందఱిని సదేహములతో విడచిపుచ్చుమనిన యముండు భయమున వణ కుచు చిత్తమని యట్లొనర్చెను. అంత తారకుడు సూర్యమండల ముస కెగసినంతనే భానుడు తన ప్రపంచడకిరణముల యుగ్రత

శాంతింపజేసి తారకుని గౌరవించెను. తారకుడు సూర్యునితో యిట్లనెను. భాస్కరా! ఈనాడు మొదలు నీవు నారాజ్యమున సర్వకాలములయందును సమానమైన యెండకాయపలయును గాని హెచ్చుతగ్గులొనర్చితివేని శిక్షింపబడుమవుసుమా! యనెను. ప్రభాకరుడు నట్లెయనెను. తారకుడు వాయుదేవునికడకేగి ఓయీ! నీవిదిమొదలు నారాజ్యమున యెల్లవేళల మందమలయమారుత మునే వీచెదవుగాని ప్రచండమైన సుడిగాడ్పుల ప్రయోగించితివేని శిక్షింపబడుదువనెను. వాయుదేవుడు సమ్మతించెను. అంత తారకుడు అగ్నిదేవునికడకేగి ఓయీ! నీపు దానవరాజ్యములోనెల్ల యింటింట వంటలుచేయుచు రాక్షసలోకమును సుఖింపజేయు మని యాజ్ఞాపించెను. అగ్నియు నేరు మెదల్పక సమ్మతించెను. గ్రహములందఱును బిలచి మీరందఱు యెప్పుడు నాజ్ఞాతమున శుభస్థానమున నివసింతురుగాని అశుభస్థానములలో సంచరింప రాదు అట్లొనర్చితిరేని మీమీ ప్రాణములపై యాసమానుకోపలసినదే సుమా! యనెను. వారందఱు చిత్తము చిత్తమని సమ్మతించిరి.

తారకాసురుడి విధమున దిగ్విజయమొనర్చి లోకపాలకులిచ్చు గౌరవసపర్యలందుచు దానవరాజ్యముపాలించుచుండెను. తారకుని యండచూచుకొని దుర్మార్గులైన దానవులు మునుల యజ్ఞములు భంగమొనర్చుచు, స్త్రీలనవమానించి చెఱచెట్టుచు, పట్టణములు, పల్లెలు కొల్లగొట్టుచు యల్లరులు చేయుచుండిరి. యేనాటికేమి కీడుమూడునోయని సకలలోకవాసులు ప్రాణములు యరచేతనుంచుకొని కాలము గడుపుచుండిరి.

ఒకనాడు తారకుడు తనలో నిట్లుదలంచెను. సమస్తలోక ములు జయించితినిగాని సర్వలోకాధిపతి ననియు, భగవంతుడ ననియు శ్రీహరికి గర్వముగలదుగాన నేను వైకుంఠమునకేగి నారాయణుని జయించినగాని నాదిగ్విజయము సార్థకముగాదు. ఎందఱు వేల్పులను జయించినను యేమిలెక్కగాదు. అని యెంచి సమస్త రాక్షససైన్యంబుల వెంటనిడుకొని వైకుంఠ పట్ట ణమును ముట్టడించెను. శ్రీమహావిష్ణువాతారకుని రాకవిని యాతనికి బ్రహ్మదేవుడొసంగిన వరంబుదలంచి తనకాతడు యజే యుడనియెంచియు తానును యుద్ధసన్నద్ధుడై తారకుని డీకొనెను. తారక దానోదరుల పోరు మహాఘోరముగా సాగెను. శ్రీహరి ప్రయోగించు నారాయణాస్త్రాది మహాసాధనములను తారకుడు యవలీలగా చెండివైచుచుండెను. నారాయణుడెట్టకేలకు చక్ర ప్రయోగమొనరించెను గాని తారకుడా సుదర్శనము తనశూలా యుధముచే మొక్కవోవజేసెను. వైకుంఠుడిక చేయునదిలేక తారకుడవధ్యుడనియెంచి యాతనితో మైత్రియొనర్చి తప్పించు కొనుట మంచిదని కాలమునకుబద్ధుడై తారకునితో యిట్లనెను. దానవేశ్వరా! నీవునాకు మిత్రుడవుగాని శత్రుడవుకావు. నీబల మును చూడనెంచి యిందనుక యుద్ధమొనర్పితినిగాని వేఱుగాదు. అందులకై హృదయంబున కినుకపొందకుము. నేడుమొదలు నీవు నాకు ముఖ్యమిత్రుడవై నాతో సఖ్యమొనర్పుము. నావలన కాదగినదేదియైనను నెరవేర్చెదను. అనిన తారకుండు సంతసించి దేవాదిదేవా! యట్లేకానియ్ము. అని యుద్ధము మాని నిజపురం బున కేగెను.

సమస్త లోకవాసులు, దిక్పాలకులు, నవగ్రహములు వీరు వారననేల త్రిలోకములు తారకునకు మూడిగము సల్పుచునే

యుండిరి. సృష్టికర్తయైన బ్రహ్మదేవుడు ప్రతిదినము తారకునాస్థా నంబునకేగి పంచాంగ శ్రవణము చేయించుచుండెను. ఇంద్రుడు నందనోద్యానమందలి రకరకంబులగు పూలసుకరించి మాల లుగాగూర్చి దినదినంబును తారకునలంకరించు కర్మముగల్గెను. అగ్నిహోత్రుడు సమస్త రుచ్య పదార్థములపండి తారకునకు సమర్పించు పంటలవాడయ్యెను. యమాది సకలదిక్పాలురు తార కుని వాకిట యహర్నిశంబులు కాపలిగాయుగతి సంభవించెను. యీవిధమున సకలలోకవాసులు తారకుని యాజ్ఞకంబొనరింప లేక యహర్నిశలు తల్లడిల్లుచు యెన్నడీపీడపోవునాయని లోలోన కృశించుచు భగవంతుని మనంబుల ప్రార్థించుచు కాలముగడుపు చుండిరి. కాని కష్టములు తుదముట్టునట్లులేదు. అంత నొకసమ యంబున సమస్త దేవతలును, మహామునులును, యేకాంత ముగా బ్రహ్మదేవునిపాలికేగి దండప్రణామంబులొనర్చి యున్నంత కమలాసనుడు వారలగాంచి అయ్యలారా! మీరిట్లు రాకారణం బేమి? మీకేమి యాపద ఘటిల్లినది? నాపలనకాదగినదెద్దియైన గల్గిన దెల్పుడు దేవహితార్థమవశ్య మాచరించెదనినన బ్రహ్మ వాక్యములువిని యింద్రాదులు దుఃఖమున నిట్లనిరి.

ఓ భారతీరమణా! నీకుతెలియని విషయంబెట్టిగలదు? మావిపత్తులను విన్నవించుకొనుటకై వచ్చితిమి. మేమనుభవించు నీచబాధలు పర్ణింపనసాధ్యము. క్రూరాత్ముడైన తారకాసురునకు కోరినవరంబులిచ్చితివి. ఆ వరప్రభావమే లోకములకు చేటు వాటిల్లినది. ఆ దివ్యశక్తిచే నతండు సమస్త లోకములంగెలిచి త్రిలోకములు తనయేలుబడిలో నుంచుకొనెను. మేముండుటము ఆతని సేవకులము. సేవకులమేకాదు ఆతనిసేవకులకు సేవకుల

మైతిమి. తాము మాకొసంగిన యీయధికార ముడిగికలేల? యిందుగనంతటివాడు తారకునకు నగుడులకుమడుగులొత్తుచు పూలమాలలుగూర్చువాడై యహర్నిశములాతని సేవించుచుండ యిక పరులకష్టము వర్ణింపనేల? సురాసురయక్షరక్షో గరుడ గంధర్వ కిన్నర కింపురుష విద్యాధరాద్యఖిలఖేచర సమూహం బులు, మహాఋషులు, దేవఋషులు, రాజర్షులు తారకుని దాస్య మొనర్పక మిగిలినవారులేరు. యజ్ఞయాగాది క్రతుసముదాయ ములు పూర్తిగానశించినవి. ఒకవేళ యొనరించినను హవిర్భాగ ములు యసురులపాలై పోవుచున్నవి. తపంబులు చేయువారు తారకునిగూర్చియే చేయవలయునట. మేమందఱమాతనికి లొంగితమనినేల సర్వరక్షకుండైన చక్రిచక్రమే తారకుని యేమి చేయలేకున్నది. యిక సామాన్యుల సంగతియేల? ఆ దురాత్ముని మంత్రులు, సామంతులు దేశములపైబడి ప్రజలభాగ్యంబుల కొల్లగొట్టుచు, స్త్రీలంజెరబట్టుచు ఘోరకార్యములొనర్చుచుండిరి. దయామయా! ఈ యాపదనుద్ధరింప నీవేమాకు శరణ్యము. యీ కష్టసముద్రమున మునింగిన మమ్ము మునించిననూ తేల్చిననూ నీదే భారము. అని గోడుగోడున విలపించుచున్న దేవతలంగాంచి పంకజాసనుండొక్కింత తానును విచారమొంది వారలతో యిట్లనియె. సురబృందములారా! దుఃఖింపకుడు. మీరనుభవించు కష్టపరంపరలు నాకుతెలియును. కాని కాలమహిమసుదాటనెవ్వరికిని తరముగాదు. అనాడు వాని తపోవేడిమి భరింపలేక మీరే వానితపమునాపింప నన్ను పురిగొల్పితిరి. అతని తపో శాంతికై కోరిన వరంబులొసంగక తప్పసదికాదు. ఆవరములే లోకముల కింతటి చేటయ్యెను. మహామునుల తపంబులకు

అంతరాయము గల్గుచుండెనని నామనంబున ఖేదమొందు చున్నాను యేమిచేయుదును. తారకుని రణరంగమున నిల్చి జయింపగలవీరుడు పదునాల్గులోకములలేడు. కాని నావరంబున నొక్కవీలుకలదు. అదియెద్దియన పరమేశ్వరుని తేజముమాత్రము తారకుని వధించును. గాన ఈశ్వరునకుగల్గు కుమారుడే తారకాసురుని సంహరించును. ఈశ్వరుడు తనయర్ధాంగియైన దాక్షాయణి గతించినప్పటినుండి వియోగదుఃఖముననుండి యిప్పుడు హిమవద్గిరిపై తపమొనరించుచున్నాడు. ఆనాటి దాక్షాయణియే పర్వతరాజగు హిమవంతునకు కుమార్తెయై పార్వతినామంబుననున్నది. ఆమెయు తపస్సమాధినున్న పరమేశ్వరునికడ పాదపూజలొనర్చు చున్నది. వారిర్వురకు దాంపత్యము గల్గెనేని వారిగర్భమునగల్గిన పుత్రుడు యీ తారకుని సంహరించును నామాటనమ్ముడు. యింతకంటెచక్కనైన హితమార్గము వేఱొండులేదు. మీరందఱు మీమీ సామర్థ్యము వినియోగించి పరమేశ్వరునకు పార్వతియందు ప్రేమగల్గించుడు మీకోరిక తీరును అని బోధించెను.

పరమేష్ఠి వాక్యములకు దేవతలు సంతసించి తమ తమ నివాసములకేగిరి. యిందుడు స్వర్గముజేరి యేకాంతముగా సభ జేసి బృహస్పతితో యిట్లనెను. గురువరా ! చతురాననుని యాదేశము వింటివికదా ! పరమేశ్వరునకు పార్వతిపై భ్రాంతిజనించు మార్గమూహింపుడనెను. బృహస్పతియింద్రునితో నిట్లనియె. సురనాథా ! దీనికింత యోచనయేల ప్రేమస్వరూపుడైన మన్మథుడు ఈ దేవకార్యముదీర్ప సమర్థుడు గాన నాతనిరప్పించి మనమంధ అము ప్రార్థించిన మనకష్టములుదీరును సందియమొందకనెను. అంత నిందుడు మన్మథునిరావించి యుచితమర్యాదలొనర్చి

యిట్లనెను. రతీరమణా! యీనాటి లోకములబాధ నీకును విశదమే తారకునిదౌష్ట్యము నానాటికి మితిమీరుచున్నది. లోకములు తల్లడిల్లుచున్నవి. నీపు లోకములకెల్ల మిత్రుండవు. నీసహాయమిప్పుడు ముఖ్యము. సర్వజీవులసేమమునకై తనశక్తిని వినియోగించుట ధర్మముకదా! నీయందుమాకుగల ప్రియమిత్రత్వమున నిన్నిటురావించి ప్రార్థించుచున్నాము. ఆపత్కాలము, భయము దీర్చినవాడే భగవంతునితో సమానముకదా! నీవే మహాబలపరాక్రమ సంపన్నుడవు నీమహిమకు లొంగనివారు సృష్టిలోలేరు. యీ దుర్నివార్యమైన యాపదలో మమ్ముద్ధరించి పున్నెముగట్టుకొనుము. ఈ కార్యక్రమమునుండి నీకు విజయము గల్గునని తోచుచున్నది. అని వేడుకొనుచున్నంత మన్మథుడు ఇంద్రునకిట్లనియె. దేవనాథా! నీపు మాకండఆతడు యేలికవు. లోకహితార్థ కార్యమొనర్ప నన్నింత ప్రార్థింపనేల? నేనొనర్పదగిన కార్యమేదో విశదీకరింపుడు యవశ్యమాచరించెదననెను. యింద్రుడు యిట్లనెను.

మన్మథా! దుర్మార్గుడైన తారకుడు కూలినగాని లోకములకు, మనకు మేలుగల్గదు. ఆదానవుని సంహరింప బ్రహ్మ వరప్రభావంబున యెవ్వరికి సాధ్యముగాదు. అందులకొకమార్గము విరించి దెల్పెను. శివతేజముగాని రాక్షసుని వధింపదనెను. యిప్పుడు పరమేశ్వరుడు హిమవద్గిరిపై తపంబొనరించుచున్నాడు. అతడు దాక్షాయణీ వియోగంబున విరాగియై యుండెను. అదాక్షాయణియే పార్వతిగా జన్మించి యామహాత్ముని సమ్ముఖంబుననే సేవలొనర్చుచున్నది. గాన నీనేర్పుచేత ఆ పరమేశ్వరునకు పార్వతియందు మోహముగల్గునట్లొనర్చితివేని వారిర్వురకువివాహమగును. వారి గర్భమున నుదయించు కొమారుడే తారకుని

సంహరింప సమర్థుడగును. అంత లోకములపీడ తీరిపోవును గాన యింతమేలుచేసితివేని నీపుణ్యమున యెల్లలోకములు సుఖించి శాశ్వతముగా నిన్ను గొల్చుచుందురు.

ఇందుండీవిధముగా బ్రతిమాలుచున్నంత మారుండు ధీరత్వము బూని యట్లనెను. మహేంద్రా! యాస్వల్పకార్యంబునకు నన్నింత వేడవలయునా? సృష్టిలో నాబాణమునకు లొంగని జీవుచుకలరా? బంకకుము. శివునకు ప్రేమగల్పించుటొక పెద్ద పనిగాదు. నేనిదేపోయి యా పార్వతీ పరమేశ్వరులకు పుష్పబాణ వేదనగల్గునట్లు పుష్పబాణములగుప్పి ఆకార్యమున విజయముగాంచెదను. లోకములకు మేలుచేకూర్చెదను. నాపుతాపము నీవెఱుంగనిదికాదు. లోకహితార్థము నాప్రాణములనైన ధారపోసెదను. యిక మీరండఱు చింతదక్కి యుండుడు. అని పుష్పబాణమ్ముండనేక బింకంబులాడి యటనుండి కదలెను. పరమేశ్వరుని పైకి దాడివెడలుచున్న ప్రాణేశ్వరుని తీరుగాంచి రతీదేవి భయమొంది ప్రియునితో యిట్లనియెను. మునీశ్వరవర్యా! జగత్సృష్టికర్తయై అనాదిదైవమైన భగవానుడగు పరమేశ్వరుని తపోభంగమొనర్ప పాల్పడుచుంటివా? యిది నీకు హానికరమునుమా! యీ యింద్రాదులు స్వార్థమూని యీ ఘోరకార్యమునకై నిన్ను ప్రయోగించిరి. కాని నీకురామన్నయాపద వారును నీపునుగుర్తింపరైరి. శివునితో కలహము చేటునకు మూలమునుమా! ఆ భగవానుని యనుగ్రహములేనిది పిపీలికాది బ్రహ్మపర్యంతము సృజింపజాలవు. నీసామర్థ్యము తెలియక కొండను తగరు డీ కొన్నట్లు యీశ్వరుని చెనకునెంచుచున్నావు. ప్రాణేశ్వరా! యిది మనకు హానికరము సుమా! యనెను. మన్మథుడు రతి వాక్యము లాల

కించి వికటముగా నవ్వుచు యిట్లనెను. వెఱ్ఱిదానా! ఎంతబేల మాటాడితివి. నీనాథుని ప్రతాపము నీవు గుర్తింపక యిట్లు బల్కితివి గాని వేఱుగాదు. సృష్టియంతయు ప్రేమమయము అట్టి ప్రేమ నాయధీనము. గాన నాకు లొంగనివారు పదునాల్గు లోకములలేరు. అయినను లోకములు తారకుని దౌర్జన్యమునకు బలియగుచుండ మనము చూచుచు యూరకుండవచ్చునా?

అ మాటలకు రతి యిట్లనెను నాథా! పరులకొఱకు ప్రాణములు పోగొట్టుకొందురా! తారకుని సంహారమునకు సృష్టికర్తయైన బ్రహ్మదేవుడులేడా? రక్షకుడైన శ్రీహరిలేడా? యిందఱుండ యీ ఘనకార్యము నీతలపైనుంచుటకు హేతువేమో కొంచెమైనను తామూహించితిరా? అనిన మన్మథుడిట్లనియె. ప్రియురాలా! వారందఱసమర్థులై కాదు. యే కార్యము యెవ్వరొనర్పనన్నులో వారిచేయువలయునుగాని మఱొకరికిసాధ్యమా? ఈదేవకార్యము నొనర్చితిమేని మనకీర్తి శాశ్వతముగానుండును. ఐనను నాకిదియొక లెక్కగాదు. నీవు భయమొందకుము.

రతీదేవి మఱలయిట్లనియెను. నాథా! మీరెన్నిచెల్పినను నాహృదయమేమో కతునే సూచించుచున్నది. నాకుడికన్నుదరుచున్నది. మీరుమాత్రము యీదుర్ఘటన కార్యమునకైపూనవలదు. సమస్త దేవతలకు సాధ్యముగాని కార్యము సాధింపయత్నించుట హానికరముగాని వేఱుగాదు. నామనవి విని యీప్రయత్నము విరమించుకొనుడు. కర్తమాట చెప్పుచెల్లును గాని ముందు రాబోవు ముప్పు తప్పించుకొనుడు. పెద్దరికమునకై పెనుగులాడి ప్రాణహాని యొనర్చుకొనకుము. అదియునుంగాక పరమేశ్వరుడు తామస

గుణప్రధానుడు అమ్మహాత్ముడలిగెనేని లోకంబులుభస్మమగును. నీవాదేవదేవుని కోపాగ్నికేల గురియయ్యెదవు. నాహితోక్తులాలకిం పుము అని ప్రార్థించెను.

ప్రియురాలెంత ప్రార్థించినను మన్మథుడు వినక ప్రయా ణము సాగించెను. నాథుని మూర్ఖమునకు రతిదేవి లోలోన చింతి ల్లుచు తానును పతివెంట ప్రయాణము సాగించెను. అంత రతీ మన్మథులు హిమవన్నగరంబునకు ప్రయాణమైరి. వారివెంట వసంతాదులు కూడా నడచి త్వరలో వారు పరమేశ్వరు తపో వనము జేరిరి.

పరమేశ్వరుని తపోవనమంతయు వసంతోదయమయ్యెను. ఎందుజూచినను హృదయానందమైన ప్రేమస్వరూపమే పొడగట్టు చుండెను. కన్నులపండువుగా కలానిధి తన పండువెన్నెలలు వెద జల్లెను. చిగిర్చిన వృక్షములజేరి కోయిలలు తమ మధురస్వర గానంబున వినువారి వీనులకమృతము పోయుచుండెను. ఆవసంత కాల విశేషమును నాసమయంబున పరమేశ్వరుడు కనువిచ్చి చూచి యాశ్చర్యమొంది యిట్లు దలంచెను. అహా! ఏమి యీ చిత్రము. కాలముగాని కాలమున యీవసంతశోభ యెట్లుగల్గినది. ఎంతవింతయని తలంచి మఱల తన తపంబునమునిగెను. అట్టి సమయమున నాపర్వతమున నివసించిన గంధర్వాదులు తమ ప్రియురాండ్రతో ప్రణయసామ్రాజ్య పట్టభద్రులై సుఖంబులనుభ వించుచుండిరి. కాని పరమేశ్వరుని హృదయమున మాత్రము ప్రేమయనునదెట్టితో తెలియకుండెను.

ఆ సమయంబున పార్వతి పూజాద్రవ్యంబులుంగొని ఈశ్వరసేవకై చనుదెంచి భగవానుని సమీపమున గూరుచుండెను.

శంకరుడు పార్వతిరాక గ్రహించి కన్నులు దెఱచి చూచెను. అదే సమయమనియెంచి మన్మథుడు తనవాడియైన పువ్వుటమ్ముల నొకేవిధముగాగుప్పించి పరమేశ్వరునిపై ప్రయోగించెను. అంతనే ఈశ్వరుని హృదయము చలించినది. ప్రణయమూర్తియై తన యెదుటనున్న పార్వతింగాంచి పట్టరానియానందమొంది అయ్యము సుందర రూపము నిట్లువర్ణించెను.

ఆహా! ఏమియీ జగన్మోహనాకారము సౌందర్యమంతయు ముద్దగాజేసి యీకాంతను సృష్టించిరని తలంచెదను. లేకున్న యిట్టి సుకుమారగాత్రి యెందైనుగలదా? చంద్రబింబమును ధిక్కరించు ముద్దుమోము - కలువల నెకసెక్కెమాడు కన్ను దోయి - మన్మథుచాపంబువెక్కిరించు బొమలు - దొండపండును గేలిసేయు అధరము - తుమ్మెదలనుయీసడించు ముంగురులు - ముత్తెములవంటి పలువరుస - కోయిలను చిన్నబుచ్చు స్వరము - ఔరా! యీ బంగారుబొమ్మను గన్న హిమవంతుడెంత ధన్యుడు. మహాతపోధనులైన నొక్కపరి యీమెను వీక్షించిన మతులు చెడి మన్మథభిక్ష ప్రార్థింపకుందురా?

అని యొకేతీరున పార్వతినివర్ణింపుచుండెను. పార్వతియు తనకోర్కె ఫలింపబోవుచుండెనని యువ్విళ్లూరుచు తన వాలు చూపులతో భగవానుని భ్రాంతిని మఱింత రెచ్చగొట్టుచుండెను. శివునకు తపంబుపై భ్రాంతితొలగినది. పార్వతీ ప్రణయముపై భ్రాంతి యగ్గలమైనది. యిట్లు తర్కించుకొనుచుండెను. ఆహా! ఈ సుకుమారగాత్రితో ప్రణయ సుఖానందమొందగల పురుషు డెంత ధన్యాత్ముడోకదా. ఈ పువ్వుబోణిని పెండ్లాడి సర్వసౌఖ్యము లనుభవించువానిదే జన్మముగాని తక్కినవారిజన్మమునిరర్థకము.

ఎన్నితపంబులొనర్చినను ఈసుందరీమణి కొగిటిలోమెలగు పదివి కంటె యెక్కుడుఫలముకాదు. అని యనేక విధంబుల దలం చుచు కొంతతడవునకు మనంబున మఱల ధైర్యంబునొంది తన మనోవికారంబునకు విచారమొంది పార్వతిని మందిరమునకు బంపి తనలోనిట్లు తలంచెను.

ఔరా! యిదియేమి యాశ్చర్యము సకలలోకములకు కర్తనై సమస్త ధర్మములకు మూలమైననేను నాతపోనిష్ఠనైన దలంపక యొక సుందరిని ప్రేమమూర్తిగా వర్ణించుట యెంత పొరబాటు. నేనే యింత ప్రేమకు లోబడుచుంటినన యిక సామాన్యులమాట లెక్కయా? మహాఋష్యాదులెంద ఱీప్రేమకుదాసులై తపోభ్రష్టు లైరి? నా తాపస ధర్మమును విడిచి జడునివలె ప్రేమపిచ్చిలో బడితిని. అని తర్కించుకొనుచున్నంత మన్మథుండు వేఁడొక పుష్పశరంబును శివునిపై గాటముగానేసెను. పరమేశ్వరుని యొడలు జల్లుమని దిక్కులు కలయజూచెను. అంతలో మన్మథుడు భగవానుని కంటబడెను. తనమనోవికారంబునకా మూర్ఖుడే కారణంబనియెంచి రౌద్రమూర్తియై యిట్లనెను.

ఓరీ! మన్మథా! నీకింత కండకావరమా! అంతరము గుర్తింపక యీ యభవునే జయింపవచ్చితివా! పలుగాకీ! నీ బాణములకు తూలిపోవుటకు నేనంత తేలికననుకొంటివా? నీకు యంత్యకాలము సమీపించుటచేతనే యిట్టి దుర్బుద్ధి గల్గినది. లేకున్న నగ్గిలోదుముకు మిడతవలె నాపైకి నీబాణప్రయోగ మొనర్ప తారసిల్లుదువా? ఈమతీ! నీగర్వము సర్వము నేటితో తీరగలదు. నీపాపఫలము ననుభవింపుమని తన ఫాలనేత్రమును

దెఅచెను. వెంటనే అందలి యగ్నివీక్షణములతో మన్మథుడు బుగ్గియై పోయెను.

ప్రాణేశ్వరుని పాటుగాంచి రతీదేవి హా యని మూర్ఛిల్లి కొంతతడవునకు తెప్పరిల్లి యా బూడిదకుప్పపైబడి కన్నీరు మున్నీరుగా నేడ్చుచు హా నాథా ! నన్నింత యన్యాయమొనర్చి పోయితివా ? యింక నీదివ్యమంగళ దర్శనము నాకుగన్పింపదా? పరమేశ్వరునిపైకి పోవదని యెంత ప్రతిమాలినను వినక చేటు దెచ్చుకొంటివి. భగవానుడు నాకొక లెక్కయాయని పౌరుషోక్తు లాడి ప్రాణములకు ముప్పుదెచ్చుకొంటివి. పరుల మాటలువిని తలకుమించిన సాహసకార్యముబూని సర్వనాశనమైతివి. మనో రమణా ! నీకప్పుడే యాయువుమూడెనా ? నాజీవితమింత వృథా యగునుగదా ! నీవులేకున్న నాజీవితమేల ? ఎంత ప్రతిమాలినను నాయాడుకూయి కాసింతయైన పాటింపవైతివి. నిమ్ముపురికొల్పిన యింద్రాదులు యీ సమయమున నొకరైన రక్షింప యడ్డుపడిరా? హా జీవితేశ్వరా ! నాకింకదిక్కెవ్వరు. ప్రాణహానిమీకుగల్గి మన దాంపత్యము మంటగలిసెగాని నిన్నుబంపిన దేవతలకేమిహాని గల్గినది. వారు సుఖముగనే నున్నారుగదా ! నీవు లేకున్న నాకీ లోకమేల ? నాకర్మమిట్లగునని కలనైన దలంపనైతినిగదా ! ప్రాణ ప్రియా ! ఒక్కమాటు గన్పింపవా ! నీ ప్రేమవీక్షణంబులతో నీ ప్రాణప్రియ నొక్కసారి వీక్షింపవా ? మృదుమధురమగు నీప్రేమ వాక్యములతో నన్ను బుజ్జగింపవా ? ఓ పరమేశ్వరా ! నీవు దయా మయుడవుకదా ! నాప్రియుడు నీకొనర్చిన ద్రోహమేమి ? దంపత స్వరూపులైన మీయిర్వురను కూర్చుటకు నావిభుడు ప్రయత్నించి సాయపడెనేగాని వేఱుగాదు. అట్టిమీ ఉపకారమొనరింప మా

దాంపత్యమును వేఱు సేయుదువా! నా భర్తనిట్లు భస్మమొనర్ప నీకు ధర్మమా? ఓ వేల్పులారా! మీరందఱు నాపతినిట్లు పురి గొల్పింపు పరమేశ్వరుకంటిమంటచే భస్మమొనర్చి మీమీ నివాసంబుల యిల్లాండ్రతో సుఖంబుగా నుంటిరా. ఓ యిందా్ర! యిదియేనా నీధర్మము. నీ స్వార్థమునకై నా పతిని బలిగొందువా అని వాపోయెను.

రతీదేవి మొరవిని యిందు్రడు వేల్పులతో చనుదెంచి యామెనుచేరి యూరడింపు వాక్యములనిట్లనియెను. అమ్మా! రతీ! దుఃఖింపకుము. నీపతి మరణించెనని బెంగగొనకుము యెట్లయినను బ్రతికింప యత్నింతుము. పరమేశ్వరుడు దయామయుడు భయములేదు. మమ్ము నిందింపకుము. లోకములకు మేలుగూర్ప నుంకించువారికి యొక్కొక్కప్పుడు కష్టములు గల్గును గాని అవి స్థిరముగావు. అంతమాత్రమునకే యధైర్యపడవచ్చునా? నీ నాథుని నీకు గూర్చునుపాయము చేతుము చింతిల్లకుము. అని యనేక విధంబుల నూరడించి యింద్రాదులు పరమేశ్వరుని సమీపంబుజేరి పాదపద్మములవ్రాలి యిట్లు నిస్తుతించిరి.

మహేశా! శరణాగతవత్సలా! దీనరక్షకా! శరణు శరణు నీ పాదదాసులమైన మామొరాలకించి మమ్ము రక్షింపుము. జగత్కర్తవైన నీకపకారమొనర్ప మేమెవ్వరము పూనుకొనలేదు. నీచేదగ్ధమొనర్పబడిన యీమన్మథుడు నిరపరాధి. యీతడొనర్చిన పని స్వార్థమునకుకాదు. లేక మీకపకారమునకునుకాదు. లోకహితమాచరించి మీ కల్యాణమే లోకకల్యాణమనియెంచి చేసెనే గాని వేఱుగాదు. దుర్మార్గుడైన తారకాసురుని బాధలు సహింప

లేక లోకములు భయమొందుచున్నవి. అట్టి దుష్టుని భవదీయ తేజముగాని సంహరింపలేదని బ్రహ్మదెల్పెను. ఆ కారణమున మీ దాంపత్యము ,లోకమునకత్యవసరము. అందులకై యీ మన్మధుని మీ ప్రేమమూర్తుల యేకమొనర్చి పుత్తెంచితిమి. అంతియే గాదు రాగతమునకుగాదు. మహాత్మా! భక్తపాలనా! లోకరక్షణము దుష్టశిక్షణము మీకు ముఖ్యధర్ముకదా. దేవదేవా ! దీనురాలైన యీ రతీదేవిని కరుణింపుము. నిరపరాధియైన మన్మధుని బ్రతికించి యీమెకు పతిభిక్ష నొసంగుము. మమ్మనుగ్రహింపుము. నీ యాగ్రహము నెవ్వరడ్డగింతురు ? లేనిచో యీ మన్మధునితోపాటు సమస్తలోకములను భస్మీభూతమొనర్చుము. తారకునిబాధకంటె యయ్యదియే యెంతయో మేలు. దినదినంబు దానవులకు ఘోర సేవలొనర్చుటకంటె యొక్కపరి మీచే మరణించిన శ్రేయో దాయకము. మహేశా ! దీనజనబాంధవుడవైన నీకన్న మాయార్తి బాపువారెవ్వరు?

అని యనేక విధమ్ముల ప్రార్థించు యింద్రాదుల మొర విని పరమేశ్వరుడు ప్రసన్న హృదయుడై జాలిగొని శాంతవచనం బుల యిట్లనియెను. దేవతలారా ! భీతిల్లకుడు. ఈ మన్మధుని బ్రతికింప మీరు ప్రార్థింప నాహృదయంబు కరిగినది. కాని యీ తడిప్పుడు మఱల శరీరమునొందడు. ద్వాపరంబున శ్రీకృష్ణుడు భూభారరక్షణార్థమై నిలచును. ఆతనియిల్లాలు రుక్మిణి గర్భ మున నీతడు ప్రద్యుమ్నుడనుపేర జన్మించును. అప్పుడీ రతీదేవి యాతనితో సుఖములనుభవించును. అందనుక మన్మధుడు రతికి మాత్రమే శరీరధారియై గన్పించును గాని లోకములకు గన్పిం పడు. అని వరంబొసంగెను. దేవతలు సంతసించి నిజనివాసంబు

లకుంజనిరి. రతీదేవియు గుడ్డిలో మెల్లయేమేలని కొంత శాంతించి మహాదేవునకు నమస్కరించి తన నెలవుజేరెను.

శంకరుడు యిక హిమవన్నగంబున నుండుట మంచిది కాదని యెంచి తక్షణమే తన స్వస్థానమైన కైలాసమునకేగెను. పార్వతి యథాప్రకారము చనుదెంచి పరమశివునింగానక శోకింపుచు యిలుజేరి నిద్రాహారములుమాని దుఃఖసముద్రమున మునింగెను. పార్వతి తనహృదయమున నిట్లు విచారించుకొనెను. అక్కటా! నేనెంత యదృష్టహీనురాలను దయామయుడగు పరమేశ్వరుని దర్శనభాగ్యమునకు దూరమైతిని. యింక నాబ్రతుకేల పరమేశ్వరుని పరిచర్యకుదూరమైన నాజీవితమంత వ్యర్థము. నేనెందుబోదును – భగవానుని యెట్లుజేరుదును. ఆ మహాత్ముడెందున్నవాడోకదా! నాహృదయావేదన మాదేవదేవున కెవ్వరెఱిగింతురు. ఆ ప్రభుని సేవమాని నేనొకక్షణమైన జీవింపగలనా? నన్నాభగవానుని దరికిజేర్చు పుణ్యాత్ములెవరు?

అని యనేక విధంబుల దుఃఖింపుచు చెలికత్తెలతో మాటలాడుటమాని సుఖంబులనిరసించి నిద్రాహారంబులొల్లక రేయుం బవళ్లు యీశ్వరునిపై భ్రాంతిచే చింతాసముద్రమున పార్వతి మునింగియుండెను. మేనకా హిమవంతులు కొమార్తెదుఃఖము గాంచి యెంతశాంతి వాక్యములుబోధించినను వినదయ్యెను. వారును పార్వతి దుఃఖమును చూడజాలక యేమార్గమును దోచక దిగులుపడిరి.

ఒకనాడు నారదమునీంద్రుడు భగవన్నామ మొనర్చుచు హిమవంతుని యిల్లుచేరెను. నగరాజు మునికి సర్వోపచారములొనర్చి యిట్లనెను. మహాత్మా! నాహృదయంబున కొక తీరని

దుఃఖము సంభవించినది. అదియెద్దియన యిన్నిదినంబులనుండి నాకొమార్తె పార్వతి పరమేశ్వరుని సేవించుచున్నది. యిప్పుడా మహాత్ముడు యీ పర్వతంబువిడచి యెందేగెనో తెలియదు. మా పార్వతి ఆ మహానుభావుని సేవకుదూరమైన కారణమున నిద్రా హారముల వర్జించి దుఃఖసముద్రమున మునిగియున్నది. అమెను జూచిన మాప్రాణము లెగిరిపోవుచున్నవి దయామయులగు మీరు యీ దుఃఖసముద్రమునుండి మమ్ముద్ధరించి రక్షింపుడు అని ప్రార్థించెను. నారదుడు హిమవంతునకు ధైర్యముజెప్పి పార్వతి మందిరంబునకేగి విచారమూర్తియైయున్న యామెకిట్లనియెను. అమ్మా! పార్వతీ! నీవు విజ్ఞానమూర్తివి-నీకుతెలియని ధర్మములు లేవు. భగవానుడైనశివుడు భక్తులకు గాని పరులకు వశ్యుడుకాడు. కాన నీవు నిశ్చలహృదయంబున పరమేశ్వరునిగూర్చి తపంబొనరించినచో యమ్మహాత్ముడు నీకు ప్రసన్నుడై నీ యిప్సితంబీడేర్చును. అట్లొనర్పకున్నచో శివుండు నీకు వశ్యుడుకాడు. నావాక్యములు ముమ్మాటికి నమ్ముము. యేదియెట్లున్నను పరమేశ్వరుడే నీభర్తయగును గాని యన్యులు కాజాలరు. యిది విధిలిఖిము. నేజెప్పినచొప్పునరించి కృతార్థురాలవుకమ్ము. నారదుని వాక్యములు విని నగరాజనందని సంతుష్టాంతరంగయై మునీంద్రా! నీవాక్యములు సంతోషదాయకములు. నేను నీవు చెప్పినచొప్పునరించెదను. మున్నొకమారు నాస్వప్నయున పరశివమూర్తి కన్పించి పంచాక్షరీ మంత్రంబుపదేశించెను. నేనిపుడా మంత్రప్రభావంబున తపంబొనరించి భగవానునిమెప్పించి నాకామ్యంబొనగూర్చుకొనెదను. పరమేశ్వరుడుదయామయుడు నాహృదయంబెఱుంగకపోడు. నన్నురక్షించితీరును అని పల్కెను. నారదుండు సంతసించి తనదారినేగెను.

పార్వతి సంతసంబున తనతండ్రిదా పునకేగి నమస్కరించి యిట్లనెను. జనకా! మునినాథుడైన నారదుడు పరమేశ్వరుని గూర్చి తపమొనరింప నిష్టార్థసిద్ధియగునని బల్కెను. నాకును యట్లేతోచుచున్నయది. గాన దయయుంచి తపంబొనర్చుటకాజ్ఞ యొసంగుడన హిమవంతుడు సంతసించి అమ్మా! నీయూహకెం తయు సంతసించితిని. నీవు తపంబొనర్చి పరమేశ్వరుని కరుణకు పాత్రురాలవగుట నాకెంతయు సంతోషమేయగును. భగవానుడు తపంబునకు వశ్యుడైనట్లు యితర మార్గముల వశ్యుడు గాడని యేనును యొఱుంగుదును గాన నీవు యవశ్యము తపమొనరింప బోయిరమ్ము. త్వరలోనీకు పరమేశ్వరుడు ప్రసన్నుడగుగాక యని దీవించెను.

పార్వతి తండ్రిచే సెలవొంది తల్లికడకేగి నారదాగమనము దెల్పి తపమొనరింప ననుజ్ఞయిమ్మనిన మేనక దిగులొంది కన్నీరు నింపుచు యిట్లనియెను. అమ్మా! పార్వతీ! యిదియేమి విపరీతము. భర్తకై తపమొనరించిన వారిని మున్నెన్నడైనా వింటిమా? ఎందతో దేవఋండమునలేరా? యిష్టమైన వేల్పును చెట్టబట్టి సుఖింపరాదా? తపమన్న సామాన్యమా? కుసుమకోమలివైన నీవు ఘోరమైన ఋష్కోపవాసంబులబూని తపమొనరింతువా? అయ్యో! నాచిట్టితల్లీ! యీ యుద్యమము మానుకొనుము లేకున్న మనయింటనుండియే తపము సేయుము. అంతియేగాని అరణ్యభూములలో కష్టములపాలుగాకుము. మున్ను యీశ్వరుని ప్రతిదినంబు పూజించి పొందిన భాగ్యమేమున్నది? యిదియంతయు నీదురాశయేనుమా అని దుఃఖించుచున్న పార్వతి మేనకతో యిట్లనియె. మాతా! విచారింపకుము. నాహృదయంబు యేనాడు

ఈశ్వరార్పితమైనది గాన మఱొకరిని పరింపుమనుట నీకుభావ్యము గాదు. మఱియు భగవానుడైన పరమేశ్వరునకు పరులు సాటి యగుదురా ? నాకుతపంబేమియు కష్టముగాదు. నేను సుఖముగా భగవానునిగూర్చి తపంబొనర్చి కృతార్థురాలనయ్యెదను. విచారింప కుము అని యనేకవిధంబుల ప్రార్థింప యెట్టకేలకు మేనక సమ్మతించి ప్రియమార దీవించెను.

పార్వతి సంతుష్టాంతరంగయై నిజమందిరమునకేగి తన యొడలిపైనున్న దివ్యాంబరంబులును, విభూషణములు దీసివైచి వల్కలముల ధరించి, జింకవర్మంబుధరించి, కమండలము చేబూని, కురులన్నియు ముడిచి శిగగాగట్టి తనవెంట జయ, విజయలను ప్రాణసఖులరానియోగించి వారలతోగూడి నిజగృ హంబువదలి యా హిమవన్నగంబునుండి కొంతదవ్వు క్రిందికిదిగి యొక్క దివ్యస్థలంబున గంగాతీరంబునజేరిరి. చెలులు పర్ణశాల నిర్మించిరి. పార్వతియు తపోవేదిక నేర్పఱచుకొని గంగాజలం బులనుస్నాతయై తపంబాచరింప మొదలిడెను.

పూర్వము తనకు కలలోన పరమేశ్వరుడుపదేశించిన పవిత్ర పంచాక్షరీమంత్రంబును పఠించుచు చిత్తంబు ఈశ్వరాయత్తంబు గావించి యింద్రియాద్యరిషడ్వర్గంబుల ద్రెంచి నిర్మలాంతఃకర ణంబున పంచాగ్ని మధ్యంబుననిల్చి నిరాహారయై కందమూలం బులైన భుజింపక నీరంబునైన గ్రోలక నిశ్చల మానసమున యేకాగ్రచిత్తయై తపంబొనరించుచున్నంత అమె యుగ్రతపం బునకు మహాభయములు సైతము అచ్చెరువొంది ఔరా ! ఏమి యీ బాలిక తపోనిష్ఠ మహాయోగులను సైతము ధిక్కరించియున్నది. పర్ణమైనను భుజింపక నిరాహారయైనదిగాన యీమె " అపర్ణ "

యని యనేక విధముల కొనియాడిరి. అనేకమంది ఋషులామె దీక్షగాంచి సంతసించి తామును యట్లే యొనర్ప బూనుకొనిరి. గంధర్వాదు లాతపముగాంచి గడగడలాడుచుండిరి. మఱుల లోక ములకేమి హానిగల్గునోయని దివిజులు భీతిల్లుచుండిరి. పార్వతి తనహృదయమున పరమేశ్వరుని దివ్యరూపమును దలంచి భక్తిగా ప్రణామంబులొనర్చి యిట్లు భజించి ప్రార్థించెను.

దేవదేవా ! మహాదేవా ! సర్వజగన్నియామకా ! శంకరా ! నిర్జరార్చితా ! కారుణ్యనిధీ ! ప్రభూ ! సర్వజ్ఞుడవు - సర్వజగన్ని యామకుడవు. నాపైనీకింతటి నిర్దయతగునా? నాతపంబు ఫలింప జేయవా ? దయామయుడవు - భక్తజనసంరక్షకుడవు నీపాదపద్మ ములే దిక్కని నమ్మిన చరణదాసిని దూరమొనర్చ ధర్మమా ? నాసేవలు నీకుయిష్టములేదా? ఎన్నియేండ్లకైన నాతపంబుఫలించి నన్ను నీవు రక్షింపకతీరవని కొండంత యాసతోనుంటిని. అట్లు కాదేని నాప్రాణంబుల నీపాదములచెంత విడతునుగాని యన్యుల పెండ్లాడను. దీనదయాభరణా ! నాకెన్ని కడగండ్లు గల్గినను నీసేవమానను. అని యనేక విధంబుల ప్రార్థించుచు పార్వతి యత్యంత నిష్ఠాగరిష్ఠయై తపమొనర్చుచుండెను.

పార్వతి తపంబు క్రమక్రమమున ప్రచండాగ్నిక్షణమైపో యెను. తపోవేడిమి లోకములకెగబ్రాకెను. యింద్రాదులు మనం బులభీతిల్లిరి. యేమియుందోచక వారందఱు బ్రహ్మదేవుని సన్నిధి జేరి వాణీధవా! పార్వతి తపంబు పరికించితివా ? ఎంతప్రళయ రూపము దాల్చుచున్నదో; యిట్లు కొంతకాలము జరిగిన లోకము లన్నియు భస్మమగుట నిక్కము. యిందునకేదైన నొక్కమార్గ ముపాయింపకూరుకున్నారేమి ?

దేవతల ప్రార్థనవిని కమలాసనుడు తనకేయాలోచనము పాలుబోక వారలందఱవెంటనిడుకొని వైకుంఠంబునజేరి శ్రీహరిని దర్శించి భక్తియుక్తుడై నమస్కరించి చేతులుబోడించి లక్ష్మీ రమణా! నీవు జగన్నియామకుడవు. నీవూరకొన్నచో లోకములు బాగునొందవు. పర్వతరాజ పుత్రి తపంబు వీక్షింపలేదా. తపో మహిమ చాలావర్ణనాతీతము. ఆవేడిమి లోకములన్నిటికావరించినది. యేదేని యొక్క మార్గమూహించి తపంబునిల్పి పున్నెము గట్టుకొనుము. అని యనేక విధంబుల వేడుకొనెను. శ్రీహరి బ్రహ్మాదుల ప్రార్థన విని యిట్లనెను.

అయ్యలారా! మీరు పార్వతితపంబు నిల్పగోరినచో కైలాస మునకేగి హరుని ప్రార్థించి పార్వతికోర్కె దీర్పుమనుడు. అట్లైన ర్పితిరేతి లోకములకు మేలుగల్గును అనెను. ఆమాటలు విని యిందుధరుడిట్లనెను. జగన్నాథా! మున్నొకమాఱు మన్మథునంపి తిమి అమ్మహాత్ముని కంటిమంటచే నాతండుభస్మమయ్యె మఱల ఆ దేవునిదరికి పోవుదమన్న మా హృదయంబులు జంకుచున్నవి గాన దయయుంచి మీరే యేదైన నొకమార్గమూహించి పున్నెము గట్టుకొనుడు. అని పరిపరివిధముల ప్రార్థింప పంకజాక్షుడు యిట్లనెను. వేల్పులారా! భయమొందకుడు పరమేశ్వరుని సన్నిధికి నేనును వచ్చెదను. ఆతడు దయామయుడు మనకు మేలు చేయును భీతిల్లకుడని శ్రీహరి వారందఱిని తోడ్కొని వైకుంఠము నుండి కదలి మున్ముందు పార్వతి తపంబొనరించు చోటికేగి యామె పరిపూర్ణనిష్ఠకు సంతసించి యటనుండి కదలి కైలాసం బునకుంజని తపోనిష్ఠాగరిష్ఠుండైన నిటలాక్షుంజేరి యందఱు భక్తితో నమస్కారంబులాచరించిరి. అంత విష్ణుదేవుండు యిట్లు

ప్రార్థించెను. మహాత్మా! సర్వలోకశరణ్యా! జగదాధారా! కరుణా సముద్రా! నీ ప్రియులమైన మమ్ము కరుణింపుము. నీ కరుణా కటాక్షవీక్షణ ప్రసారమొక్కింత మాపైరానిమ్ము. సమస్తజీవులకు నీవేకదా యాటపట్టు. విపత్సముద్రమున మునిగియున్న దీనుల నుద్ధరింప నీకన్న దిక్కెవ్వరు? అని యనేక విధంబుల ప్రార్థింప పరమేశ్వరుండు కనుదెఱచి యెదుటనున్న శ్రీహరి, బ్రహ్మ, యింద్రాదులగాంచి ముదమునొంది వారలగూర్చుండ నియమించి సాదర వాక్యంబుల నిట్లనెను. లక్ష్మీరమణా! మీరేల యింత దవ్వరుదెంచితిరి నావలన కాదగిన కార్యమేమి? మీమొగంబులు చూడ దీనత్వము గాన్పించుచున్నది. అట్లుండుటకు కారణ మేమి? అని బల్కిన రమారమణుడు శాంతవాక్యంబుల హరున కిట్లనెను. మహాదేవా! లోకంబునంగల బాధలు దలంపక తాము తపోనిష్ఠ బూనియున్నారు. కాని తారకాసురుని దుండగములు భరింపరాకున్నవి. ఆ దురాత్ముడు యీవిధాత వరగర్వమున మమ్మందఱి నిర్జించి దుష్కృత్యములంతులేకుండ సాగించుచు లోకకంటకుడయ్యెను. వానిసేవచేయని వారీ భువనత్రయమున లేరు. తానేదైవమునని యా దనుజుడు విర్రవీగుచున్నాడు. అది యట్లుండ పర్వతరాజ నందనియైన పార్వతి నిన్నే భర్తగాగోరి యుగ్రతపంబు జేయుచున్నది. ఆ మహాతల్లి తపోవేడిమి లోక ముల భస్మమొనర్చబూనినది. గాన దయానిధీ! కరుణించి యా మెను పెండ్లాడుము. మీయిర్వురి గర్భమున జనించినకొమారుడు గాని దురాత్ముడైన తారకుని సంహరించునని విరించి వరము. తామింక యాలసించిన తారకుని బాధకన్న ముందు పార్వతి తపోవేడిమి లోకముల దగ్ధమొనర్చును. ఆ విషయము దెవరకు

మనవి చేయుటకై వచ్చితిమిగాన శంకరా! లోకరక్షణార్థము తామీ వివాహము నంగీకరింపక తప్పదని యనేక విధంబుల వేడుకొన హరుండు చిర్రునవ్వున నిట్లనెను. పంకజాక్ష! విచారింప కుడు. నేనెన్నడో వివాహము విడచితినిగాని లోకకల్యాణమునకై మీకోర్కె పాలింతును. తారకవధార్థమై కొమారుని ప్రసాదింతును. దినత్వము మానుడు. మీరింక మీమీ నివాసములకుబొండు. పార్వతి తపంబు ఫలించుకాలము దాపురించినదని దెల్పెను. శ్రీహరి మొదలగువారు సంతసించి తమతమ నెలవుల జేరిరి.

శివుండు పార్వతి తపంబు పరీక్షింపనెంచెను. ముదుసలి వేసముధరించి యొకకర్ర చేయూతగాగొని గొడుగుధరించి వణకుచు పార్వతి తపోభూమికి చేరెను. పార్వతి తపస్సమాధి నిష్ఠాగరిష్ఠయై యుండుటకు పరమేశ్వరుడెంతయు లోలోనమెచ్చుకొని పర్ణశాలలోనికేగెను. పార్వతి కనులుదెరచి తనయెదుటనున్న వృద్ధ తాపసమూర్తినిగాంచి లేచి నమస్కరించి యతిథి పూజా గౌరవంబులొనర్చి యుచితాసనంబిడిన నామాయాముని కూరుచుండెను. పార్వతియు చేతులుజోడించి మహాత్మా! తామెవ్వరు? యిందువచ్చుటకు కారణమేమి? మీరు నన్ను కృతార్థురాలిగా చేయవచ్చిన భగవంతుడవని దలంతును. అనిన యా వృద్ధ బ్రాహ్మణ వేషధారి యిట్లనెను.

అమ్మాయీ! నేను బ్రహ్మవంశ సంజాతుడను స్వేచ్ఛగా నెందైనను దిరుగువాడ. లోకహితార్థమై యెన్నియో పుణ్యకార్యములొనరించుచుందును. నీవెవ్వతెవు? త్రిదేవులలో నొక్కతెవో? లేక యీ వనదేవతవో? ఏల యిట్టికఠోరతపంబు చేయుచున్నావు? నీ తలిదండ్రులెవ్వరు? నిన్ను వివాహమాడిన పతియెవ్వరు

యిట్టి నవమోహనాంగిని పెండ్లాడి కఠినతపంబునకు పాలొనర్చిన దుర్మతియెవ్వరు ? అతడెంత మూర్ఖుడు ! ఎంత దయాహీనుడు ! ముని వాక్యములు విని పార్వతి యిట్లనెను.

విప్రోత్తమా ! నేను యేదేవకాంతనుగాను. పర్వతరాజైన హిమవంతునకు మేనకయందు కగల్గిన కొమార్తెను. నాపెరు పార్వతి. నేనవివాహితను. బాల్యమాది పరమేశ్వరునే భర్తగా గోరియుంటిని. ఆ మహాదేవుని దివ్యకరుణకై యిట్లు తపమాచరించుచుంటిని. యెన్నడాదేవదేవుడు నన్ను కృతార్థురాలిగా నొనర్చునో తెలియదు. కాని యింక యెంతకాలమీ తపమొనరింతును. శ్రీహరుని దయరాకుండెను. యింక యీ దేహమును అగ్నిపాలొనర్చ జూచుచున్నాను. అని యనేక విధంబుల విచారము వెలిబుచ్చి పల్కు పార్వతి వాక్యములువిని వృద్ధబ్రాహ్మణుండిట్లనియె. పార్వతీ ! ఎంతటివెఱ్ఱివానవు పరమేశ్వరుని పెండ్లాడు తలంపు నీకేగల్గెనా ? యితరులెవ్వరైన బోధించిరా ? అతని చరిత్రము నీకు తెలియదా ? తినతిండిలేదు - కట్టబట్టలేదు - ఎక్కుటకు వాహనములేదు - ఉండనిల్లులేదు - కాటికాపరియై పిశాచములతో సంచరించు బికారివానిని పెండ్లాడవాంఛించిన నీఅమాయికత్వంబునకు విచారించుచున్నాను. పూర్వము దాక్షాయణికూడా నీవలెనే ప్రేమించి యనంతము ఆ సంసారదుఃఖములు భరింప జాలక తండ్రియజ్ఞమున దగ్ధమైనది. త్రిలోక మోహనమైన నీ సుకుమారమెక్కడ బూడిదం బొరలాడు శివునిరూపమెక్కడ. సమస్త సౌభాగ్యములతో తులదూగు పర్వతరాజు పట్టివై యే లోకాధిపతినైన చెట్టబట్టక యీ బడుగుబీదను ప్రేమించితివే యమ్మా ! కస్తూరిజవ్వాజి మొదలగు సుగంధ ద్రవ్యములు

పూసిననీవు కాటిభస్మమును కోరితివా? చీనిచీనాంబరములు ధరించునీవు పులితోలుపై భ్రాంతినొందితివా? వజ్రవైడూర్యరత్న హారములు ధరించునీవు సర్పహారములకై సంతసించితివా? షడ్రసోపేత పక్వాన్నంబులు భుజించునీవు బిచ్చపు కూటికాస జెందితివా. అయ్యయో! పరువు మర్యాదయైనను లేని దిగంబరు నిపై యెట్లు భ్రాంతి నొందితివి. భాగ్యములేదు, విద్యలేదు, వంశ మర్యాదలేదు, చక్కదనములేదు, యిల్లువాకిలిలేదు, యేమి సౌఖ్యములు అనుభవింప శివుని పెండ్లాడ దలచితివి. పోనీ నిన్నా తడు ప్రేమించెనందువా? అదియుశూన్యమే యేలయన అతనికి నీయందే భ్రాంతియున్నచో అనాడు మన్మథుని మంటిపాలు జేయునా? ప్రియమార నిన్నుపరింపడా? కావున నావాక్యములు విని యీశ్వరుని పెండ్లాడువాంఛ మాని వేఱొకని పెండ్లాడి నీజీవి తము సుఖవంత మొనర్చుకొనుము. నీమేలుకోరి నేదెల్పిన వాక్య ములు నిరసింపకుము. నీనిండుజవ్వనము యీ పాడుతపంబు పాలు జేయకుము.

శివదూషణ మొనర్చుచున్న యా విప్రుని వాక్యములకు పార్వతి కినుకవహించి యాతడెవ్వడో శివద్వేషి. నాతపంబును భంగమొనర్పవచ్చిన వంచకుడు అని యోచించి రోదనపూరిత హృదయయై యిట్లనియెను. అయ్యా! నీవు దైవవంచకుడవని తలంచుచున్నాను. లేకున్న సకల లోకారాధ్యుడైన శంకరుని నిందింతువా? ఆ జగన్నాటక సూత్రధారుని మహిమంబెఱుంగ నీతరమా? నిర్గుణపరబ్రహ్మమైన భగవానునకు అస్థిరసుఖంబుల యందాసగల్గునా? సృష్టిస్థితిలయంబులకు అమ్మహాత్ముడే మూల కారణముకదా! స్వర్గసౌఖ్యములతో తులదూగునింద్రునకా భాగ్య

మొసంగిన ప్రభువెవ్వడో తెలియలేకుంటివి. నవనిధులనొసంగి ప్రపంచమునకెల్ల భాగ్యవంతునిగా కుబేరునొనర్చిన దాతయెవ్వడో గుర్తింపవైతివి. అమ్మహాత్ముని చేతివిల్లు బంగరుకొండకదా! ఆ దేవదేవు నివాసము వెండికొండకదా! సమస్త భోగభాగ్యములకు మూలాధారుడా పరమేశ్వరుడేకదా! అవియన్నియు తన్నుగొల్చు భక్తబృందంబులకొసంగి తాను విరాగియై యుండు మహానుభావుడు. ఎల్లప్పుడు తనభక్తుల మేలుగోరుగాని తనసౌఖ్యమాసింపని దయామయుడు. శివనిందయొనర్చిన నిన్నేమిచేసిననుపాపములేదు. నీవు నిక్కువముగా బ్రాహ్మణుడవుగావు. బ్రాహ్మణుడవేయైన పరమశివుని తత్వమెఱుంగకుందువా చాలు చాలు నీయుపన్యాసమింక కట్టిపెట్టిపొమ్ము. యింక నాముందు పరమేశ్వరుని దూషింపకుము. అట్లొనర్చితివేని నీకు దగిన శిక్ష భగవానునిచే ననుభవింతువు. అని యనేక విధంబుల బల్కి యాతనియెదుటనుండుటకుగూడ నిష్టపడక యవ్వలికేగబోయెను.

భగవానుడైన శివుడు పార్వతి హృదయపవిత్రత కెంతయు సంతసించి తన నిజరూపంబున ప్రత్యక్షమయ్యెను. స్వస్వరూపమున ప్రత్యక్షమైన శంకరునిగాంచి పార్వతి నిర్భరానందమొంది పాదములంబడి నమస్కరించి లేచి సిగ్గున దూరమున నిలువంబడి తలవంచియున్న శివుండు మందహాసంబున నిట్లనియె.

ప్రియా! పార్వతీ! నీభక్తికెంతయు సంతసించితిని నీమనంబు బరీక్షింప విప్రరూపంబునవచ్చి యిట్లంటిని అన్యథా తలంపకుము. నాకై నీవిన్ని దినంబులనుండి యనుభవించిన కష్టంబులకు నన్ను మన్నింపుము. నేనును నిన్ను మనసారకోరి వరించితిని. నేటితో నీకష్టములంతరించినవి. నాతో రజితాద్రి

కేగుదము రమ్ము. యేల బిడియమొందెదవు మాటాడవేమి? నిన్నింతకాలము కష్టపెట్టితినని కోపమా? అట్లయిన నాలోపము ప్రేమతో సైరింపుము. యింక నీ విరహము భరింపజాలను. వీదీ తలయెత్తి యొక్కమారు నీ త్రిగంటి ప్రసారములతో నన్ను చూడుము. అని యనేక విధంబుల బల్కుచున్న శివునింగాంచి పార్వతి హృదయంబున పట్టరాని యానందమునొందుచు మృదు మధుర వాక్యంబుల నిట్లనెను. మహాత్మా! తాము సర్వజ్ఞులు మీరెఱుంగని ధర్మంబులేదు. నేను మనసారా మిమ్మెన్నడో వరించితిగాని ధర్మము యోచింపవలయును గదా! నేను తల్లి దండ్రుల చాటుదానను వివాహమగువఱకు స్త్రీ తల్లిదండ్రుల యాజ్ఞాబద్ధురాలుకదా కావున దయయుంచి నాతలిదండ్రుల యాజ్ఞనంది నన్ను వివాహవిధిం బరిగ్రహింపుడు అని దెల్పెను. పరమేశ్వరుడు పార్వతి ధర్మవచనంబులకు సంతసిల్లి యామెను తపంబుమానుమనిదెల్పి పార్వతి చూచుచుండగనే యంతర్ధానమొందెను. పార్వతియు తనకోర్కె ఫలించెనని యెంతయో సంతసించి చెలులతో నిజనివాసంబునకరిగెను. హిమపంతుడును మేనకయు పుత్రికరాకకెంతయో సంతసించిరి. పార్వతియు పరమేశ్వరుని దర్శనకథయెతింగించిన వారెంతయో సంతసించిరి.

కైలాసగిరిజేరిన శివుడు తానును పార్వతియుండు బిడ్డలు రాగుడై తనమనంబున సమస్త ఋషు [illegible] యరుంధతీ సహితులై శివునిమ్రోల నిలచి యమ్మహాత్ములను నమస్కరించి ఘట్టులబల్కిరి. మహేశా! దేవర మమ్ముదలంచిన కార్యమేమో యానతిండు. శిరసావహించి చేయుదుము. అనిన శంకరుండు వారలతో నిట్లనియె.

మునీంద్రులారా ! పర్వతరాజగు హిమవంతుని సుతయైన పార్వతి నన్ను వరించినది. నేనామెను ప్రేమించితిని. ఆమె ఇంతదనుక నాకై యనేక కష్టములకోర్చి తపంబొనరించి నన్ను మెప్పించినది. నేనామెను వేదవిహితమైన వివాహమున స్వీకరింప నిశ్చయించితిని. అందులకు పెద్దల రాయబారము ముఖ్యము. మీరు మాకెల్లరకు పూజ్యులుగాన మీరు హిమాచలంబునకేగి హిమవంతునకును యాతనియిల్లాలు మేనకకును నాబాంధవ్యము నచ్చుగట్టువచించి ఫలప్రదానము చేసిరండు. అమ్మా ! అరుంధతీ! మేనకకు మాత్రము మాబాంధవ్యము భాగ్యహీనమని మనంబున కొఅంతగలదని నేను గ్రహించితిని. నీవాయిల్లాలునకు నచ్చజెప్పి కార్యసాఫల్య మొనర్పుము. ఈ కార్యభారంబెల్ల మీ యందే నిల్పితిని. యిందున లోకంబునకఖండమైన మేలుగలదు యేమన తారకాసురుండు దేవతలను, మౌనులను యిక్కట్టుల పాలొనర్చుచుండెననియు, ఆతడు నాకు గల్గిన కొమారునిచేత సంహరింపబడుననియు బ్రహ్మాదులు మొరలిడిరి. కావున మా దాంపత్యము మీకందఱకు ముఖ్యముగాన మీమీ వచనాచమత్కారంబున యీ సంబంధమును నిశ్చయమొనర్చి రండనెను.

సర్వేశ్వరుని వాక్యములకు సమస్త ఋషులు బ్రహ్మనందమొంది స్వామికి నమస్కరించి యిట్లనిరి. శంకరా ! మేమీ కార్యభారమునకై నియోగించుటచే యెంతయో ధన్యులము. నీవు జగములకు తండ్రివి - ఆయమ జగములకు తల్లి. మీ యిర్వురి కల్యాణము లోకకల్యాణమగునని శివునకేక విధంబుల ప్రార్థించి యమ్మహాత్ముని సెలవొంది హిమవన్నగంబునకు ప్రయాణమై పోవుచు మార్గమధ్యమునగల వింతలు దిలకించుచు తమ

యదృష్టంబునకు సంతసింపుచు కతిపయ దినంబులకు హిమగిరి చేరిరి.

మహామహులైన సప్తఋషులు అరుంధతీ సమేతముగా హిమాలయము చేరిరి. అలకాపురమువలె అఖిలసౌభాగ్యముల కాటపట్టయి, అమరావతివోలె ఆనంద సౌఖ్యముల కాలవాలమై, ప్రశాంతనిలయమై, తపోధనులకు యుక్కపట్టయి, ధర్మదేవతకు తావలమై, పవిత్ర గంగానదీమతల్లికి జన్మభూమియై భాసిల్లు తుహినభూధరము గాంచినంతనే సప్తఋషులు ఆనందమొంది అందున్న హిమవంతుని దివ్యమందిరము చేరిరి.

మహాఋషులరాకకు హిమవంతుడు సంతోషించి భార్యా సమేతముగా నెదురేగి అర్ఘ్యపాద్యాదివిధుల పూజించెను. మేన కయు అరుంధతీ దేవిని సగౌరవముతో దోడ్కొనివచ్చెను. వారం దఱకు యుచితాసనములొసంగి భోజనాది సౌకర్యంబులదీర్చి యనంతరము అందఱు విశ్రాంతిగా కూరుచున్న సమయమున హిమవంతుడు మహాఋషులతో నిట్లనెను. మునిచంద్రులారా! తమరాకవలన మద్గృహంబు పావనంబైనది. నేనును, నాపితృ దేవతలును తరించితిమి. నాపై తమకింత దయారసముకల్గుట నాయదృష్టము. తామువచ్చిన కార్యముదెల్పిన దానుడు శిరసావ హించి చేయుటకు సిద్ధముగా యున్నాడనెను.

మహాఋషులు పర్వతరాజు వినయసంపత్తికి, పూజలకు బ్రహ్మానందమొంది యిట్లనిరి. శైలరాజా! నీవు కడుపుణ్యాత్ము డవు. పరమ పవిత్రమైన నీవంశము భగవతి బాలికయై జన్మించి పార్వతి నామమున విలసిల్లుటచే కడుంగడు ధన్యమైనది. ఆయమ యుక్తవయస్సు కలిగి వివాహయోగ్యయై పరమశివు ని

వరించినదని మేమును బ్రహ్మానందమొందితిమి. నీకడకొక కార్య భారమువహించి వచ్చితిమి. అదియెద్దియన సర్వజగన్నాథుడైన శివుడు ప్రపంచ సృష్టికాదిపురుషుడు నీకొమార్తె ప్రకృతి స్వరూపిణి యిట్టివారల దాంపత్యము లోకకల్యాణమునకు యెంతయో యుపకరించును. గాన నీకొమార్తె పార్వతిని శంకరునకిచ్చి సాలంకృత కన్యాదానమొనర్చితివేని భవద్వంశము పావనంబగును ప్రపంచమునకు మేలుగల్గును. నీవు సర్వలోక పూజితుండవయ్యెదవు. మేమందులకు రాయబారులమై నీసన్నిధికి చనుదెంచితిమి అనిరి. మునీంద్రుల వాక్యములకు మోదమంది పర్వతరాజు మఱల యిట్లనియెను.

ఆర్యులారా! మీవాక్యములు ఆదరణీయములు. తలదాల్చి చేయుటకెంతయు సిద్ధముగనుంటిని గాని నా భార్య మేనకకు అప్పుడప్పుడు శివునిపై విరక్తిగల్గునట్లు ఎవ్వరెవ్వరో చెడ్డమాటలు దెల్పుచుండుటచే ఆమె హృదయము మాత్రము కొంత పంకోచమున నుండెను అనెను. మునులామాటలువిని యిట్లనిరి. నగకులేంద్రా! నీవు సర్వము తెలసినవాడవు. పరమేశ్వరుని లీల తెలియ బ్రహ్మాదులకు తరముగాదు. అట్టి పరమశివమూర్తి నీ యల్లుడగుట నీ జన్మమెంతయో ధన్యమని లోకులెల్లరు మెచ్చు చుండ నీవేల సంకోచించెదవు. స్త్రీలసహజముగాచే మేనక శివతత్వము తెలియజాలకుండెను. బాలికయయ్యును పార్వతి పరమేశ్వరుని చక్కగా గుర్తెరింగి పతిగావరించి పలుబాధలొంది తపంబొనరించి భగవానుని మెప్పించి వరములందినది. నీయిల్లాలునకా దేవదేవునకు సంపదలు లేవని సందియమేమనని యనుకొందుము. కాని సర్వభాగ్యములకు కారణభూతుడై సమస్త భక్తజనములకు

ైశ్వర్య ప్రదాత శంకరుడుగాక వేరెవ్వరు? మఱియు నొక్క రహస్యంబు వినుము. మీ దంపతులు తుచ్ఛభాగ్యములాసించి మఱొకనికి సాధ్వినిచ్చుటకు ప్రయత్నింతురేని ఆయుష ప్రాణ హానియైన నొందుదురుగాని పరమశివుడప్ప పరులను పెండ్లాడదు యిది నిశ్చయము. పార్వతి భగవతి యవతారమని నీవెఱుంగవా? ఎన్ని జన్మములు ధరించినను జగదీశ్వరునకు భార్యయే యగునుగాని యితరుల వరింపునా? లేక నీపును నీ యిల్లాలును మూర్ఖమునొందిన పార్వతి స్వతంత్రించియైన ప్రాణ విభుని జేరును. గాన మామాటలు విశ్వసించి యీ వివాహంబున కిచ్చగించి కన్యాదానఫలము దక్కించుకొనుము. మావాక్యములు తోసిపుచ్చకుము. సామాన్య కార్యమైనచో మేమిందఱము నడుము కట్టుకొని రాయబారమునకై వత్తుమా? సత్వరమీ వివాహంబు జరిపి కృతార్థుడవుగమ్ము. ఈనాటికేశవ దినంబున దివ్యముహూర్తంబు గలదు. అముహూర్తమునకు వివాహము స్థిరమొనర్పుము అనిరి.

శైలరాజు మునులవాక్యములు విని ఆమోదమునొంది మైనాకుడు మొదలగు పుత్రులరావించి మునుల యాదేశంబును పార్వతి హృదయాభిమతంబును దెల్పిన వారును సంతసించి సమ్మతిజూపిరి. ఆంత యరుంధతి మేనకతో యిట్లనెను. ఆమ్మా! నీవీసంబంధమునకు సంకోచింపకుము. దేవదేవుడైన పరమేశ్వరుడు నీ యల్లుడగుట నీ యదృష్టము. భగవానుడు భిక్షారియనియు, సౌభాగ్యహీనుడనియు, శ్మశానవాసియనియు, దిగంబరియనియు, భిక్షకుడనియు, నిలువ నీడలేనివాడనియు సంకోచింపకుము. కనుదెఱచి కావలసినన్నచో సకల సౌభాగ్యములు

ఆమహాత్ముని కరతలామలకముకదా ! పార్వతి చాలా భక్తురాలు ఉత్తమకాంత. ఈ యమ లోకములకెల్ల మాతృస్వరూపము. ఈ పరమపావని మహిమము బ్రహ్మాదులు వర్ణింపలేరు. నీవింక ఆల సింపకుము. అన్యుల దుర్బోధలు వినకుము. పార్వతి మనసారా పరమేశ్వరుని వరించినది. కాంతకు యిష్టమైన భర్తతోడి కాపు రము కష్టమయమైనను స్వర్గతుల్యముగా బోచును. గాన ఆమె మనోభీష్టమును వేఱుచేయకుము. అని యనేక విధంబుల బోధించిన మేనకయు మారుమాటాడక మిన్నకుండెను.

అంత హిమవంతుడు మహాఋషులనరుంధతీ సహితముగ పూజలొనర్చి మేనకాయుక్తముగ వారలకు చందనతాంబూలాది సత్కారములొనర్చి మహాత్ములారా ! మీ యాజ్ఞకు వేఱులేదు మాహృదయ పూర్వకముగా మాముద్దుబిడ్డ పార్వతిని మృత్యుం జయునకోసంగి పరిణయమొనర్తుమని పంచభూతములు సాక్షులుగా బల్కిరి. అంత పార్వతియు వశిష్టారుంధతులకు వందన మాచరించి తక్కుంగల మునులకు నమస్కరించిన వారలా గౌరిని దీవించి ఫలపుష్పాక్షతలు అమె దోసిటనుంచి ప్రధాన కార్యంబు నిర్వర్తించిరి. మహర్షులు తిథివారనక్షత్ర యుక్తముగ శుభలగ్నము నిర్ణయించిరి. పరస్పర సంతుష్ట హృదయులైరి. అంత మునీంద్రులు హిమవంతునితో ఆర్యా ! మేమికపోయి వత్తుము నీవు వివాహయత్నమొనర్పుము. భగవానుడగు శివుడు పెండ్లికొమారుడై బ్రహ్మానందముగ వివాహమునకు తరలివచ్చును అని దెల్పి యాతనిచే పూజలంది యరుంధతిని వెంటగొని కతి పయ దినంబులకు కైలాసము జేరిరి.

మునుల రాకకు పరమేశ్వరుడెదురు చూచుచుండ వారు వచ్చి శివునకు దండప్రణామంబు లాచరించి వెళ్లినదిమొదలు తిరిగివచ్చు వఱకు జరిగిన ప్రతివిషయము నెఱింగించి ఫలము నెఱింగించిన శివుండు మునులకిట్లనెను. మహాత్ములారా! పెండ్లి పేరంటములేమో నాకెఱుకలేవు. నాకు తలిదండ్రులుగాని అన్న దమ్ములుగాని అక్క సెల్లెండ్రుగాని లేని యేకాకిని. పెండ్లి ప్రయత్నమునకేమి సంబారములు వలయునో సెలవిండన మునులు నవ్వి భగవానుడా! నీవు సర్వజ్ఞుడవయ్యును తెలియనివానిగతి మమ్మొక పెద్దలుగాజేసి యడుగుచున్నావు. తమసెలవు దయ చేయుడు. లక్ష్మీ నారాయణులును, బ్రహ్మ సరస్వతులును, శచీ యింద్రులును చనుదెంచి సమస్త ప్రయత్నముల నొనరింతురు. ధనదుడు నీప్రియమిత్రుడగుటచే ద్రవ్యలోపములేదు. అనిదెల్పి సప్తఋషులు శివుని సెలవొంది నిజనివాసంబులకు చేరిరి.

పర్వతరాజు పార్వతీ కల్యాణము నిశ్చయించి తన పురోహితుని రావించి లగ్న పత్రిక వ్రాయించి యాభూసురోత్తమునితో శివునకు పంపెను. పురోహితుడాలగ్న పత్రికగొని కైలాసంబుచేరి శంకరునకొసంగిన యా దేవుండు పురోహితుని చందన తాంబూల మధుపర్కములతో సత్కరింప నాపురోహితుండు సంతుష్టాంతరంగుడై మఱలి వచ్చెను. హిమసంతుడు తన పరివారము నంద ఱని రావించి పెండ్లి సామగ్రులు సిద్ధమొనర్ప నాజ్ఞయిడెను. వారండఱు త్వరలో సమస్త వస్తుసముదాయంబులు జతగూర్చి పందిళ్లువేసి పచ్చలతోరణములతో నలంకరింపజేసి నవరత్నంబులచే కల్యాణమంటపంబమర్చి పట్టణమంతయు స్వర్గతుల్యముగా నలంకరించిరి.

పర్వతకాంతలు మంచి ముహూర్తమున పార్వతికి మంగళ స్నానముచేయించి జిల్లు పట్టువల్వలు గట్టజేసి నవరత్న దివ్యా భరణములచే నలంకరించి పెండ్లికొమార్తెనుజేసిరి. హిమవంతుడు పేరుపేరు వరుసగా తన బంధుజనంబులకు శుభలేఖలు బంపిన వారందఱు తమతమ పుత్రమిత్ర కళత్రాదులతో చనుదెంచిరి. మఱియు సురాసుర యక్షగంధర్వ కిన్నర కింపురుషాదులందఱిని మహాఋషులందఱిని యుచితమర్యాదల నాహ్వానించెను. వారందఱును చనుదెంచిరి. హిమవంతుడు వచ్చిన బంధుమిత్రులందఱికి తగిన విడుదులనేర్పఱచి యుచిత మర్యాదలొనర్ప తన కొమారుల నియమించెను. పురోహితుని యాజ్ఞానుసారంబుగా వివాహంబునకు వలయు వస్తువులనెల్ల సిద్ధమొనర్చిరి.

అట కైలాసంబున పరమేశ్వరుండు వివాహముహూర్తము సమీపించుచుండెనని యెంచి నారదమునిని మనంబున దలంచి నంతనే ప్రత్యక్షమై మునీంద్రుండిట్లనెను. పరమేశ్వరా! నాపలన కాదగిన ప్రయోజనంబెద్దియో యానతిండన శంకకుండిట్లనియె. నారదా! నావివాహ ముహూర్తము సమీపించినదిగాన నీవు త్రిలోక సంచారివి. వేఱు శుభలేఖ లేకయే నీవేగి త్రిలోకవాసులందఱని నావివాహమునకు నాహ్వానించి తోడ్కొనిరమ్ము. నావివాహంబునకు యెవ్వరు రాకుందురో వారు నాయాత్మ వర్గంబునుండి వేఱు జేయబడుదురు. త్వరితముగా బొమ్మనిన నారదముని వల్లెయని తన మనోవేగంబున త్రిలోకములు సత్వరంబునందిరిగి అండఱిని యాహ్వానించి వచ్చెను.

వైకుంఠమునుండి లక్ష్మీ నారాయణులును, సత్యలోకమునుండి బ్రహ్మసరస్వతులును, స్వర్గమునుండి శచీయింద్రులును

మఱియు బృహస్పతి మొదలగు గురుబృందంబులును, సూర్య చంద్రాది నవగ్రహములును, అష్టదిక్పాలురును, సప్తమాతృకలును, సప్తఋషులును, సమస్తదేవ, మునిగణంబులును చనుదెంచిరి. వారందఱు మహేశ్వరునకు మ్రొక్కి నిలచిన శివుండు వారినెల్ల యుచితరీతి గౌరవించెను. వచ్చిన బ్రహ్మ, విష్ణు, యింద్రాది బృందమెల్ల ఎవరికితగిన పెండ్లిప్రయత్నములు వారొనర్చిరి కుబేరుడు నవనిధులు తెమ్మనించెను - విశ్వకర్మ కైలాసమును కన్నులపండువుగా నలంకరించెను - పుణ్యాంగనలు పరమేశ్వరునకు మంగళాభిషేకంబుగావించి యలంకరించిరి. అంత శివుండు పెండ్లికొమారుడై చనుదెంచ బ్రహ్మాది మునిబృందములు ప్రణవ గీతములుచ్చరింప - నారదాదిమునులు గానములు పాడుచుండ రంభాద్యప్సరసలు నాట్యమాడుచుండ – భేరీ మృదంగ, పటహ, శంఖ, కాహళాది వివిధ వాద్యములు మ్రోయుచుండ – నందీశ్వర, భృంగీశ్వర, చండీశ్వరాది ప్రమథగణంబులు పరాకులు దెల్పుచు వెంటనంటిరాగ పరమేశ్వరుడు కల్యాణమునకై హిమవంతమునకు ప్రయాణమయ్యెను.

కొలది కాలంబున కందఱు హిమవద్గిరి జేరిరి. శివుడు తనరాక నారదునిచే నెఱిగింప హిమవంతుడు సంతసించి మేనక సమేతుడై పురోహిత యుతముగా సమస్త వాద్యములతో నెదురేగి పరమేశ్వరునకు వరపూజగావించి సపరివారముగా వారండఱను దోడ్కొనివచ్చి యుచిత మర్యాదలొనర్చి విడుదుల నేర్పఱచెను. అంత సుముహూర్తంబు సమీపించుటచే శివుండు మంగళ ద్రవ్యములతో స్నానమాడి దుకూలములు ధరించి పవిత్రమైన భూతి నలంది సర్వాభరణములలంకరించుకొని నందివాహనారూఢుండై

సమస్త జనంబులు వెంటరాగ మంగళ వాద్యములతో కల్యాణ మంటపము జేరెను. అంత పురోహితుండు పార్వతీ కన్యను కూడ రావించి కల్యాణవేదికలపై పార్వతీ పరమేశ్వరుల గూర్చుండ జేసి వేదోక్త మంత్రముల విధిహితముగా బాడుచు వివాహఘట్ట ములు వేడుకగా జరిపెను. హిమవంతుడు దంపతీయుక్తముగా పరమేశ్వరుని పాదంబులం బంగరు పళ్లెరమునం గడిగి పార్వతీ కన్యను భగవానుని హస్తములందు ధారపోసెను. ఆ దివ్యమంగళ సమయమున పుష్పవృష్టి గురిసి దేవదుందుభులు మ్రోసి లోకము లెల్ల కాంతివంతమై సర్వజీవ సంతోషదాయకమై యొప్పెను.

కల్యాణము యథావిధిగా జరిగెను. హిమవంతుడు పార్వతీ పరమేశ్వరులకు బహుళారణంబుల నొసంగెను. లక్ష్మీ నారాయ ణులు, వాణీ హిరణ్యగర్భులు, శచీపురందరులు సమస్త మణి మయదివ్యాభరణ కానుకలతో మహేశ్వరుని పార్వతిని గౌరవిం చిరి. యింకను కుబేరాది సమస్త లోకపాలురును స్వర్గమునుండి దేవతలును, పాతాళవాసులు సమస్త కానుకలచే పార్వతీ పరమే శ్వరుల గౌరవించిరి. అని వైశ్యమునులకు సాలంకాయనమ ని డెల్పి మఱల యిట్లనెను. ఓనాయనలారా! అన్ని లోకములనుండి పరమేశ్వరు కల్యాణమునకు కాన్కలు వచ్చెనుగాని భూలోకము నుండి ఒకచిన్న మెత్తైన కాన్క నెవ్వరుతేకుండిరి.

ఆ కారణమున భగవానుడగు పరమేశ్వరుడు తన మనం బున నిట్లు వలంచెను. ఔరా! ఏమివింత సమస్తలోకవాసులకు నాకల్యాణము కన్నులపండువై కట్న కానుకలుదెచ్చి గౌరవమర్యా ధలు పొందిరిగాని భూలోకమునుండి ఒక్కమానవుండైన గౌరవ పూర్వకమైన కాన్కతెచ్చినవాడులేడు. కారణమేమై యుండును.

వారలకు నావివాహంబు యిష్టములేకనైయుండునా ! లేక కొండొక కారణము కలదా ? యిది నాకెట్లు తెలియగలదు నాసందేహము తీరుటెట్లు ? మానవులిట్లుపేక్షయొనర్చుట నన్నవమానమొనర్చుట కదా! దీనికింగల కారణము నాకెవ్వరెఱింగింతురని సభనంతయు కలయజూచెను. తన మిత్రుడైన కుబేరుడు కంటికిదోచి వెంటనే యాతని తనకడకుబిలచి రహస్యంబుగా నిట్లనెను.

కుబేరా ! ఈ వేడుకసమయంబున నాకొక్క సందియంబు గల్గినది అద్దానినిదీర్చ నీవు సమర్థుండవనెను. కుబేరుడు భయ భ్రాంతుడై నమస్కరించి పరమేశ్వరా ! యిట్టి ఆనంద సమయ మున తమకు సంశయముగల యాలోచనమేమి గల్గినది ? సెల విండు ఈ దాసునకు తెలిసినంతవఱకు చెప్పగలడని యనేక విధంబుల ప్రార్థింప విశ్వనాథుండిట్లనెను.

ధనదా ! నా యీవివాహసమయము సమస్త లోకంబుల కును, సర్వజంతుజాలంబులకును ఆనందదాయకముగదా ! ఇట్టి సమయమున అన్ని లోకములనుండి అనేక కానుకలుదెచ్చి అందఱు నన్ను గౌరవించిరి. కాని భూలోకమునుండి ఒక్క మానవుడైనరాలేదు. స్వల్పకాన్కయైన నీయలేదు. నాకల్యాణము మానవులకంత కంటకప్రాయముగ దోచెనా ? లేక నాయందు వారికి యనాదరముగల్గి భక్తినశించినదా ? లేక మదోన్మత్తులై మనమేల పెండ్లికి పోవలయునని గర్వించిరా ? నాకేమియు దోచ కున్నయది. యిందలి రహస్యమేమిటో తెలిసిన సవిస్తరముగా నెఱిగించి నా సంశయము దీర్చుమనెను.

పరమేశ్వరుని వాక్యములు వినినంతనే కుబేరునకు భయ సంభ్రమములు పెనగొని యేమివచించుటకు నోరాడకయ్యెను

అంత కొంతతడవాతడుయోచించి తనకెఱింగినంతవరకు దెల్పెద నని నిశ్చయించి చేతులుజోడించి యిట్లుబల్కెను. మహాదేవా! మృత్యుంజయా! పార్వతీరమణా! నీలకంధరా! త్రిలోచనా! త్రిశూలపాణీ! చంద్రశేఖరా! నీవు సర్వజ్ఞమూర్తివి సృష్టి స్థితిలయంబులు నీయందగల్గి, నీయందనశించును. నీమాయాజాలంబునుం దెలియ కమలగర్భాదులకు తరంబుగాదు. నీయూహలెన్న యాదిశేషుడైన నేరడన నెనెంతవాడను. సమస్తము నీకు తెలియక పిపీలికాది బ్రహ్మాండములు కదలజాలవుకదా! అట్టిచో యీ స్వల్పకారణము తామెఱుంగకకాదు. యీ దాసునినోట వినవలెనంచి యిట్లడుగుచుంటిరని దలంతును. ఐనను నాకుతెలిసినంత వివరింతును. మహాదేవా! తాము సృష్టిచేయు కాలంబున బ్రాహ్మణకులంబువారికి వేదాధ్యయన తపోనియతి జరుపుకొనుచు తక్కుంగలవారికి సమస్త ధర్మంబుల బోధించుచు శాంతి దాంతిగల్గి చరింపవలయునని యాజ్ఞనొసంగితిరి. క్షత్రియజాతిని సృష్టించి వారలకు భుజబలంబునొసంగి సమస్త దేశముల పరిపాలించుచు దుష్టశిక్షణ శిష్టరక్షణ మొనర్చుచు భూసురులవలన ధర్మములు వినుచు వారలబోషింపుచు ధర్మము నాల్గుపాదముల నడుపుడని వారలకు శాసనము చేసితిరి. వైశ్యులను సృష్టిగావించి వారలకు ధర్మప్రవర్తన సత్యవచోనియతి నొసంగి కృషిచేయుట వాణిజ్య మొనర్చుట - గోసంరక్షణము చేయుట - సమస్త వస్తుజాలంబును క్రయవిక్రయములొనర్చి ధర్మయుక్తముగ ప్రజలకందించి లోకమును లక్ష్మీసంపన్నమొనర్చుట విధయని వారలకు నియమించితిరి. శూద్రులకు దైవభక్తియు, బ్రాహ్మణసేవయు, ధర్మ బుద్ధియునొసంగి పైమూడువర్ణంబులవారికి హితులై చేదోడు వాదోడుగా నుండునట్లు యేర్పఱచితిరి.

ఈ నాల్గు వర్ణంబులవారిలో వైశ్యులుదక్క తక్కుంగల వారు భూలోకమునకేగి తమతము నియమిత వ్యవహారంబుల జరుపుకొనుచుండిరి. గాని వైశ్యులు మాత్రము పాపభూయిష్టమైన భూలోకము వసింపనర్హము కావనియు, భక్తియు, తపంబును, శూన్యంబనియు, భగవత్సేవకు బహుదూరంబనియు, అట్టిచోట వసించిన యిహపరంబులకు భంగంబనియు యెంచి గంగాతీరంబునంచేరి నిరాహారులై నిశ్చలచిత్తములతో మిమ్ముగూర్చి యనేక దివ్యవత్సరములు తపంబొనర్చిరి. పరమ పవిత్రమై వారితపంబులకు మెచ్చి తాము ప్రసన్నులై వరమువేడుమంటిరి. అంత వారు మీకు సద్భక్తితో మ్రొక్కి అనేక విధంబుల మిమ్ము స్తోత్రమొనర్చిన మీరు సంతసించి వరము వేడుమంటిరి. వారు భూలోకమునకు పోజాలమనియు, నిరంతరము కైలాసమున నివసించి మీపాదసేవ సల్పుకొనుచు తపంబొనరింతుమనియు మిమ్ము వాంఛించిరి. మీరందులకుసమ్మతించితిరి. ఆకారణమున వైశ్యులు భూలోకమున నివసింపక కైలాసమునందే నిలచిరి. వైశ్యులులేకుండుటచే భూలోకమున వాణిజ్యమునశించి వస్తులభ్యమునకువైనది. ఆకారణమున అవనీతలమునుండి కాన్కలు వచ్చుటలేకుండెను అని పూర్వసవిస్తరం బంతయు పూసగ్రుచ్చినట్లు కుబేరుడు వచించెను.

కుబేరుని వాక్యములువిని భగవానుడైన పరమేశ్వరుడు యిట్లనెను. కుబేరా; నీవు వచించినది నిజము. నాకిప్పుడు స్మరణకు వచ్చుచున్నది. కాని యిది చాలా లోపమైన విషయము సమస్త లోకములు సకలసంపదలతో తులతూగుచుండ భూలోకమింత దరిద్రదేవతకు నిలయమైయున్నదన నామనంబెంతయో

నిచారమొందుచున్నది. వైశ్యులు తమకుగల సౌఖ్యమును, తమ జన్మరాహిత్యమును జూచుకొనిరేగాని లోకహితమును నెంచరైరి. కావున వైశ్యులు యిట్లే కైలాసమున నున్నచో క్రమక్రమముగా భూలోకమున సమస్త జనములు అన్నవస్త్రములకుకూడా కరువై యల్లాడవలసివచ్చును. గాన వారు సత్వరము భూలోకమున కేగుట ముఖ్య కర్తవ్యమని నాకుబోధచున్నది. వారు కైలాసమున నున్నచో యిక ధరణియందు ధర్మకార్యములునశించును. క్రయ విక్రయములుజరుగబోవు సమస్తరత్నమణిమయపస్తుజాలములు శూన్యమగును. యజ్ఞయాగాదిసమస్త ధర్మకార్యములుచేయుటకు ధనంబు దొరుకదు. ఆకార్యములొనర్పకున్న దేవతలు సంతృప్తి నొందరు. దేవతలుతృప్తినొందకున్న వర్షములు కురియవు. వర్షము లేకున్న కఱువు కాటకములు ప్రజలను పీడించి, వ్యాధులచే నశింతురు. చూచితివా! కృషివాణిజ్యములే జీవాధారము. కనుక వైశ్యులు భూలోకమున నివసింపకున్న సమస్తమైన సిరి సంపత్తులు లభింపవు. గాన వారలను అపశ్యము భూలోకమునకు పంపవలయునని దెల్పి హిమవంతువి గృహంబునుండి పరమేశ్వరుడు పార్వతీ సమేతుడై సమస్త దేవబృందములతో కైలాసమున కేగి దేవబృందములనెల్ల యుచితరీతి సత్కారంబులొసర్చెను. సమస్త దేవసంఘములు పార్వతీ పరమేశ్వర కల్యాణవేడుక కన్నులారగాంచి గౌరవమర్యాదలంది తమతమ నివాసంబులకు జేరిరి.

అంత పరమేశ్వరుండొక్కనాడు వైశ్యభక్తబృందంబునెల్ల రావించి వారలతో మృదుమధుర శాంతవాక్యంబుల నిట్లనియెను. భక్తులారా! మీరు పరమపవిత్రులు మీమీభక్తికెంతయుమెచ్చితిని.

కాని మీరందఱు నావాక్యములు సావధానమతులై ఆలకించి మాఱువచింపక చేయవలయును. అట్లొనర్చితిరేని నేనెంతయో సంతసించి నిరంతరము మీశ్రేయోదాయకుడనై యుందుననెను. వైశ్యబృందము లెల్ల పరమేశ్వరుని మాటలువిని తమలో యిట్లు తర్కించుకొనిరి. ఔరా! సర్వేశ్వరుండు మనలనుగూర్చి చెప్ప బోవు కార్యక్రమమేమో యెఱుంగరాకున్నది అయ్యది మనకు కష్టతరమగునేమో యెఱుంగరాదు - పోనీ యెంతటి బాధయైనను ఈశ్వరాజ్ఞను తిరస్కరింపరాదుగదా! అట్లొనర్చిన యమ్మహాత్ముని కోపానలంబున భస్మమగుట తప్పదుగదా! అయ్యో! ఏమిచేయు వారము - ఎట్లుబల్కువారము? ఏదియెట్లున్నను సమ్మతి వాక్యములు బల్కుటయేకర్తవ్యము అని నిశ్చయించి అండఱేకముఖంబున నిట్లనిరి.

దయామయా! దినబాంధవా! శంకరా! గౌరీరమణా! నీకారుణ్యమే మా జీవనాధారము నీయాజ్ఞను బ్రహ్మాదులే మీర జాలరన మేమెంతవారము. తమయనుజ్ఞ యేదోదెల్పుడు శిరసావహించి చేయుదుము అనిరి. ఆ వాక్యములువిని యాశ్వరుండిట్లనియె. వైశ్యపుంగవులారా! మీరు పవిత్ర వంశజులు సృష్టి మొదట మీకు కృయవిక్రయ, కృషి, గోరక్షణాది యధికారంబు లొసంగి అండఱతోబాటు భూలోకంబునకు చేరబొమ్మనిదెల్పితిని. కాని మీరు ధరణియందు నిల్వజాలక నన్ను తపమున మెప్పించి మఱల నాసన్నిధినే నిలచితిరి. కాని మీరు భూలోకమునకు పోకుండుట గొప్పయనర్థకారణమైనది. ఏమన కృషివాణిజ్యములు కొఱతబడుటచే ధారుణియెల్ల దారిద్ర్యదేవత తాండవించుచున్నది. యజ్ఞయాగాదులు శూన్యమైనవి. ధర్మము నశించుచున్నది గాన

నాయాజ్ఞ శిరసావహించి మీరు భూలోకంబునకేగి కృషివాణిజ్య గోరక్షణంబులు సల్పుచు సమస్త ధర్మకార్యంబులకు ఆధార భూతులై సిరిసంపదల దులదూగుచు తక్కుంగల వర్ణంబుల వారికి చేదోడువాదోడుగానుండి శాశ్వత యశఃకాములై మెలంగ వలయును. యిదియే నాకోరికయని వచించెను.

భగవానుని యుపన్యాసంబువిని వైశ్యబృందమెల్ల భయ భ్రాంతులై గుండెలు జల్లుమన నొక్కింతతడపు శరీరముల చైత న్యమేలేక కొయ్యబారినట్లై మఱుల యెట్లో ప్రాణములు కుదుట జేసుకొని తమలో నిట్లుదుఃఖించిరి. అయ్యో ! యిదియేమియన్యా యము – పరమేశ్వరునకు మనపై నింతటి యనాదరణమునకు కారణమేమి ? మనమేమి తప్పొనర్చితిమి ? మనమిందుండ సహింపజాలక యెవ్వరైనా పరమేశ్వరునకీ యాలోచన దెల్పిరా ? అంతమాత్రమున నిరపరాధులను భగవంతుడు శిక్షించునా ? ఏమైనను మనము పరమేశ్వరుని విడిచి క్షణమాత్రమైన బ్రతుక జాలము. ఎట్లయిన యీదేవదేవునేప్రార్థింతమని విచారమానసులై అందఱిట్లు మొరబెట్టిరి.

కరుణామయా ! ఆదిదేవా ! సర్వేశ్వరా ! సృష్టిస్థితిలయ మూలకారణా ! ఆదిమధ్యాంతరహితా ! అనాదబంధూ ! ఆర్తావన దీక్షాపరతంత్రా ! భక్తజనపాలనా ! పాపతిమిరభాస్కరా ! పార్వతీ హృదయాబ్జ ప్రభాకరా ! నీకు శరణు శరణు. మహాదేవా ! నీ యాజ్ఞవిన్నంతనే మాప్రాణంబులెల్ల నశించినవి. ఈ దీనులపై తమకింత నిరాదరణ గల్గుటకు కారణమూహింపజాలకున్నాము. పరమపవిత్రమైన నీసన్నిధి మెలంగినమమ్ము పాపభూయిష్టమైన భూలోకమునకు బొమ్మని యానతిచ్చునంతటి యపరాధ

మేమొనర్చితి. అట్లైదేని తప్పానర్చితిమేని నీ పాదపద్మములకు దూరము సేయక యేశిక్షయైన విధింపుడు సంతోషమున ననుభవింతుము. శ్రీకంతా! తల్లిని విడచి బిడ్డ జీవింపనట్లు నీపును వదలి మత్స్యము మనజాలని భంగి, నీసన్నిధివిడచి నిమిషమైనా జీవింపలేము. భూలోకంబున అధర్మము, అసత్యము, అనాచారము మొదలగు నీచకృత్యములకు ఆలవాలమైనది అట్టి పాప కూపంబున బడి కృశింపుననుట ప్రభువులకు భావ్యమా? ఆనాడు తాము మీసన్నిధిని మమ్మునిల్వుమని సెలవిచ్చితిరికదా! మఱల యింతలో యిదేమి శిక్ష. మేము యిందు నివసించుట దేనరకేమైనా కష్టముగానుండెనా? దయయుంచి యీశాసనము మఱల్చుడని యనేక విధంబుల బ్రార్థింప యీశ్వరుండు నవ్వుచూ వారల కిట్లనియె. నాయనలారా! మీమాటలు వింతగానున్నవి పవిత్రమైన భూలోకము పాప భూయిష్టమా? మహామునుల కాలవాలమై దివ్యగంగాది నదీమతల్లులచే తేజరిల్లు నదియై పవిత్ర పుణ్యక్షేత్ర – దివ్యతీర్థవిలసితమై - యెప్పుడు భూలోకము స్వర్గతుల్యముగా – పాపభూయిష్టమా? మఱియు మీరొచ్చు కార్యమన్ననో సర్వ జనోపకారముగాని వేఱుగాదు. సూర్యునకు సంచారమున లాభమేమి? వాయువునకు తనగమనమున మేలేమి? యివి యంతయు లోకోపకారమునకేగదా! అట్లే మీరును లోకోపకారముగా ధర్మయుక్తముగా సర్వజీవులకు ధన, ధాన్య వస్తువాహనాది సమస్త సుఖంబుల బ్రసాదించుట మీయుపకారమెంతయో మెచ్చదగును. అట్టిచో మీకేల యింత విచారము. మీరు యెందు నివసింతురో ఆయాస్థలంబుకెల్ల సకల సౌభాగ్య సమన్వితమై వెలసిల్లును. ధర్మము సమృద్ధిగానుండును.

ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగాంతురు. మీకునేనొసగిన వృత్తియు సత్యధర్మయుక్తమై సమస్తజగమునపోషించుచూ పుణ్య మార్గమైనదేగాని వేఱుగాదు. మీకేల సందియము. నామాటవిని ప్రయాణంపుడు. అనిన వైశ్యమునులు మఱలయిట్లు ప్రార్థించిరి.

విశ్వనాథా! తాము పలంచినదంతయు సత్యమేగాని, మేము భాగ్యభోగ్యముల భ్రాంతి నొందలేదు. అధికారములకు ఆసనొం దుటయులేదు. అనవరతము నీవర్శనభాగ్యమే అభిలషించితిమి గాని, వేఱెమియుకోరము. అట్టి మేము మిమ్ము విడచి యెట్లు పోగలము. అని కన్నీరు మున్నీరుగా దుఃఖించిరి. కరుణామయుడగు విరూపాక్షుండు వారలనూరడించి మంచిమాటల మఱల నిట్లనియె. నాయనలారా! మీరు అధైర్యమొందకుడు. మీయభిప్రాయంబు నెఱింగితిని, మీరు నావియోగమునకై మిక్కిలి చింతిల్లుచున్నారని గ్రహించితిని వినుడు. మీకు నాయందుగల భక్తికెంతయు సంతసించితిని. మీరు భూలోకమునకు వెడలుడు నేనును మీవెంటనే జనుదెంచి, "నగరేశ్వరుడను" నామంబున వెలసి, అనవరతము మిమ్ముకంటికి రెప్పవలె గాపాడుచూ, మీకే కష్టములు గల్గనీక రక్షించుచుండెదను. మఱియు నేనొక్కడనే గాదు, నాయిల్లాలు పార్వతీ, "వింధ్యవాసిని" యనుపేరున నుద్భవించి యెల్లప్పుడు మీకు సకల కార్యములందును విజయ మొసంగుచు, కంటికి రెప్పవలె కనిపెట్టుచుండును. శ్రీవైకుంఠ వాసుడైన రమారమణుడు "జనార్దను" డను పేరునవెలసి మీ రొనర్చు క్రయవిక్రయాది సకల వాణిజ్యంబుల ధర్మము చెడ కుండగను, పాపములంటకుండగను మిమ్ముపాలించుచుండును. యింక లక్ష్మీదేవి, "కోనకమల" అను నామంబున విలసిల్లి

మీకు వాణిజ్యమున నిసుమంతయైన లోటురానీక, లాభదాయినియై యుండును. సత్యలోక నివాసుడై సృష్టికర్తయగు, బ్రహ్మదేవుడు మీకు కులగురుండై భాస్కరాచార్య నామంబు ధరించి, పవిత్రమైన వేదాధ్యయనంబు లొనరింపజేసి, విద్యల బోధించి సకల కార్యసిద్ధి మార్గంబుల నుపదేశించుచుండును. మీరు భూలోకంబున నుండునంతకాలము సకలైశ్వర్యముల తులదూగగలరు. అని యానతిచ్చెను.

భగవానుని వాక్యములకు వైశ్యబృందము మాఱుపలుకక భయమునొందిరి. యీవిధముగా సర్వ సౌఖ్యములు గూర్చి పొమ్మనిన పోకున్నచో భగవంతుడు శపించునేమోయని దిగులు పడి, విధిలేక, అందఱు సమ్మతి జూపిరి. భవానీ ప్రియుడు సంతసించెను. ప్రయాణమునకై సిద్ధముగాక తప్పకపోయెను. భక్తబృందములగు వైశ్యులు, ప్రపంచమున తమకు యెట్టివిధులవసరమో తెలిసికొనుటయు, మఱియు ప్రయాణమెఱింగించుటయు ధర్మమనియెంచి అందఱును సత్యలోకమేగి కమలాసనుని గాంచి, కరములుమోడ్చి కడుంగడు భక్తియుక్తముగానిట్లు స్తుతించిరి. వాణీనాథా! జగత్సృష్టి కారణుడవైన నిన్నుగని మాజన్మములు ధన్యమొనర్చుకొంటిమి. భక్తజనార్తిహరణుండవైన నీదయాగుణమే ప్రజల నుద్ధరించును. నిరంతరము నీదాసులమైన మాయందు పుత్రవాత్సల్యమును విడనాడకుము. మేమిప్పుడొక యాపదనొంది వచ్చితిమి. అయ్యది తప్పించుటకు తామసమర్థులు. యేదేని యొక్క యుపాయం బెఱిగించి పున్నెము గట్టుకొనుడని వేడిరి. వైశ్యఋషుల ప్రార్థనవిని పద్మజాసనుడు యిట్లనె. నాయనలారా! మీరు పరమభక్తులు పరమేశ్వరాను

గృహమొంది నిరంతరము శివసాన్నిధ్యమువసించు దివ్యమూ
ర్తులు మీకు ఆపద సంభవించుచెపుమి ? చాలాచోద్యము అదియే
దియో తెల్పుడు అనెను. వైశ్యబ్రుందము మిట్టనిరి.

మహాత్మా! పార్వతీ కల్యాణ సమయమున, సమస్తలోక
ములనుండి పరమేశ్వరునకు కాన్కలు వచ్చినవిగాని, భూలోక
మునుండి రాలేదు. అందులకు భూలోకము దరిద్రమునకు
మూలమైనదనియు అట్టి దరిద్రమునకు కారణము కృషివాణి
జ్యములు శూన్యమగుటయనియు తా కృషి వాణిజ్యములకు అధి
కారులమైన మేము భూలోకమున నుండక కైలాసమున నుండు
టయే కారణమనియు, పరమేశ్వరుడు యోచించి మమ్మందఱను
మఱల భూలోకమునకేగుడని యానతిచ్చి త్రిమూర్తులము, త్రిశ
క్తిసహితముగా రక్షింతుమని వరమొసంగిరి. మాకుమాత్రము భూ
లోకమునీద మనసులేదు. గాన దయయుంచి మా పర్యాయము
నిలచుమార్గమేదైననున్నచో దయయుంచి దెల్పి పున్నెము గట్టు
కొనుడుఅని బ్రతిమాలిరి. వైశ్యబ్రుందము ప్రార్థనమువిని విధాత
యిట్లనెను ఆర్యులారా! మీ మాటలు విన్న బాలియగుచున్నదిగాని,
మీకోర్కెదీర్చ సాధ్యముగాదు. యేలనన పదునాల్గు లోకములు
పరమేశ్వరు నాజ్ఞపైనే నడచును. భగవానుడైన యాతని యాజ్ఞ
నుల్లంఘింప మీకేగాదు నాకును విష్ణుమూర్తికినిగూడ తరము
గాదు. మీదు మిక్కిలి యాడయామయుడు మిమ్మొడ బాయునని
వచించుటచే మీరెంతయు ధన్యులుగాన వేఱు యోచన మొందక
త్వరితగతి భూలోకమునకు బొంతని దెల్పెను. పరమేశ్వరుని
శాసనమును బ్రహ్మదేవుడు బలపఱచుటచే వైశ్య బ్రుములకు
యిక మార్గము లేక యిట్లు ప్రార్థించిరి. మహాత్మా! మేమింత

వఱకు పవిత్ర జన్మంబున నుంటిమి యిట్టిమేము భూలోకమున గర్భనరకమెట్లనుభవించి జన్మింపగలము. దయామయుడవైన నీవు యిందులకే దీని మార్గమూహించి సెలవిండని వేడిన విరించి యిట్లనెను.

అయ్యలారా! అట్లయిన మీరు విచారము మాని నా వచ నంబులవినుడు. గర్భనరకము సహింపలేమని బాధనొందు చున్నారు గాన మీరందఱు పవిత్రమైన కామధేను కర్ణరంధ్రము లనుండి భూలోకమున జన్మింపుడు. అచట స్త్రీ, పురుష భేద ముల ననుసరించి, నేను భాస్కరాచార్యుడనొదుగాన మీకు వివా హాది కార్యముల నెఱవేర్తునని దెల్పి విశ్వకర్మను రావించి యిట్లనెను. ఓయీ! శిల్పకళాధౌరేయా! నీవొక్క కార్యమొన ర్పవలెను అదియెద్దియనిన, గోదావరీతీరంబున రమ్యపర్వత ప్రాంతమున పులస్త్యుని యాశ్రమ సమీపమున పవిత్రమైన పుణ్యక్షేత్రముకలదు గాన అయ్యది యీ వైశ్యోత్తములకు వాస యోగ్యమగునుగాన, నీవేగి నీనేర్పుచే చిత్ర విచిత్ర శిల్పకళా విలసితముగా పదునెనిమిది పట్టణంబుల నిర్మించి యీ వైశ్య బృందముల కొసంగుమని యానతిచ్చెను. విశ్వకర్మయు విధాత యానతి శిరంబున ధరించి వెంటనే భూలోకంబునకేగి, పుర నిర్మాణమొనర్ప నారంభించెను.

ఆ సమయమునకు కుబేరుడాచతుర్ముఖుని యాస్థానము నకు వచ్చెను. వైశ్యమహర్షులగాంచి వారి పర్యాణవార్తనెఱింగి యిట్లనెను. అన్నలారా! విచారింపకుడు మీరు నాకాప్తులు. మీ వాణిజ్యములయందుగాని, మీ వస్తు సంచయ వృద్ధియందుగాని, ధన ధాన్య వృద్ధియందుగాని, సకల సంపదలయందుగాని నేను

అనవరతము తోడునీడగానుండి అభివృద్ధి యొనర్చెద. దరిద్ర దేవత మీ దాపునచేరదు. అని యనేక వరంబు లిచ్చెను. అంత వైశ్యఋషులు భూమిపై యవతరింప నుద్యుక్తులై యుండిరి.

ఆ వాక్యములు సాలంకాయనమని చెల్పినంతనే మణి గుప్తుడు మొదలగు వైశ్యమహర్షులును యిట్లనిరి. మునిచంద్రమా! సాలంకాయనా! మాపూర్వవైశ్యఋషులు కైలాసమునుండి భూలోకమేగ సమకట్టిరని చెల్పితివిగదా! జగదంబయైన పార్వతి మా వంశమున పుట్టుటకు కారణము తెల్పవైతివి దయయుంచి ఆ కారణము చెల్పుమని వేడిరి. వైశ్యమునుల కోర్కెవిని సాలంకాయనమని సంతసించి యిట్లనెను. వైశ్యమహామునులారా! మీప్రశ్న ఉత్తమోత్తమైనది. జగదంబయైన పార్వతి మీవంశమున జన్మించుటకు నందీశ్వరుడామెను శపించుటయే కారణము అనెను. అంత మునులామాటవిని అయ్యా! నందీశ్వరుడు పార్వతిని, భక్తియుక్తుడై మాతగా కొల్చునుగదా! అట్టి తల్లిని యేల శపించెను? ఆచరిత్ర సాంతముగా నెఱిగింపుడని వేడిన, సాలంకాయనమని యిట్లు చెప్పదొడగెను. ఆర్యులారా! పార్వతీ పరమేశ్వర కల్యాణ చరిత్రము వింటిరిగదా! అనంతరము పార్వతీ పరమేశ్వరులు బ్రహ్మానందముగా క్రీడా విహారమొనర్చుచుండిరి. అసమయమున దేవతలు యిట్లు దలంచిరి. పార్వతీ పరమేశ్వరుల కుమారునిచే తారకుడు మడియునను భ్రాంతిచే యింత ప్రయత్న మొనర్చితిమిగాని, వారికింకను కుమారోత్పత్తి లేదు. మన బాధలు తీరలేదు కాన విష్ణుదేవునితో మఱల జ్ఞప్తి చేయుదమని యెంచి, యింద్రాదులు ఒకనాడు వైకుంఠమున కేగి. శ్రీమన్నారాయణుని దర్శించి యిట్లుబల్కిరి. నారాయణా!

నీవును మీ కష్టము గుర్తెఱుంగనట్లు నిద్రించుచుంటివా, తారకాసురుని బాధలు నానాటికి మితిమీరుచున్నవి. దయామయుడైన పరమేశ్వరుడు పార్వతియందు కొమారుని గాంచుననియు అతని వలన మాకష్టములు తీరుననియు సెలవిచ్చితిరిగాని, అట్టి యోగమింతవఱకును గన్పింపలేదు. మేమెంతకాల మీదుఃఖములు భరింపగలము అనివేడిరి.

దానొదరుడు దయామయమూర్తిగావున దేవతల నెల్ల వెంటబెట్టుకొని కైలాసమునకేగి, కనకకంచుని మందిరద్వారము జేరబోవుచుండ కావలియున్న ప్రమథగణము హరికిట్లనిరి. అయ్యా! పార్వతీ పరమేశ్వరులు క్రీడా విహారంబుననున్నారు. పరులు లోనికి రానీవలగని భగవదాజ్ఞ. మీరు పోరాడని యడ్డు పెట్టిరి. గోవిందుడు అదియే సమయమని యెంచి, దేవతలతో కూడ ఆద్వారము సన్నిధి యందే నిలచి, పరమేశ్వరు నిట్లు ప్రార్థించిరి దయామయుడైన శివుడు వారల ప్రార్థనవిని కేళీమందిరమునుండి ద్వారము చెంతకేతెంచి మీరాకకు కారణమేమన? హరియిట్లనె శంకరా! తారకాసుర బాధతాళలేకున్నాము మీతేజమునగల్గిన కుమారు నెప్పుడు ప్రసాదింతువాయని వేడుచుంటిమన శివుండిట్లనె కమలనాభా! ఆకార్యమునకై మామక వీర్యముమస్తకమునందే నిల్పియుంచితిని దానిని భరించువారివ్వరా? యని యోచించుచున్నాను. అని యోగశక్తిచే పవిత్రవీర్యము స్వర్ణమయమైనదానిని బారవిడచెను. దేవతలందఱు ఆవీర్యము భరింపజాలక అగ్నిహోత్రుని ప్రార్థింప నాతండద్దానిని తనయందుంచుకొనెను. దేవతలు తమ నివాసముల కేగిరి.

పరమేశ్వరు వీర్యము మంటలు భరింపజాలక అగ్నిదేవుడు అనేక హాయనములు బాధనొంది, ఒక్కనాడా తేజము గంగ యందు పారవైచెను. గంగయు కొంతకాలము తనయందుంచు కొని తానును భరింపజాలక యొక యొడ్డునకు రెల్లుగడ్డిలోనికి త్రోచెను. అట్లు త్రోయబడిన వీర్యమునుండి, దివ్యతేజోవిలసి తుండైన కుమారుండొక్కండుద్భవించెను. ఆబాలుడు ఆరుముఖ ములతోడను, పండ్రెండు కరంబులతోడను, కోటిసూర్య ప్రభా భాసమానుడై వెలుగొందుచుండెను. ఆసమయమున దివినుండి పుష్పవర్షము వర్షించెను. దేవదుందుభి ధ్వనులు చెలంగెను. ఆబాలునకు షట్కృత్తికలార్యురు అచ్చటికేతెంచి తమస్తన్యపాన మొసంగి పెంచుచుండిరి. ఆ బాలునకు అనేక నామములు గల్గెను. ఒక్కనాడు బ్రహ్మదేవుడు చనుదెంచి యాతనికీనామ ములు పెట్టెను.

వీర్యముస్కందమగుటచే పుట్టుటచే - స్కందుడనియు గాంగానదియందా వీర్యముండుటచే – గాంగేయుడనియు, రెల్లు నందు బుట్టుటచే – శరజన్ముడనియు, కృత్తికల పాలుద్రావి పెరుగుటచే – కార్తికేయుడనియు, కుజనులను కూల్చు వాడ గుటచే – కుమారుడనియు మొదలగు నామకరణము లొనరించి తనదారి నేగెను. ఒకనాడు పార్వతి పరమేశ్వరునితో యిట్లనెను. నాథా! పవిత్రమైన మీవీర్యము భార్యనైన నాయందు నిల్పక భూమిపై విడచితిరి. దేవతలు దానినేమి చేసిరో తెలియ కున్నది. ఆవీర్యమున యిప్పటికి కుమారుడు తప్పక కలిగియుం డును. ఆబిడ్డడెందుండెనోకదా! యని విచారమొందుచున్నంత శివుండు అగ్నిని రావించి వీర్యవృత్తాంతంబడిగెను. అగ్నియిట్లని

దెల్పెను. మహాత్మా! భవదీయ వీర్యము నేను భరింపక గంగ లోవైచితిని. గంగాదేవియు భరింపలేక, యొకగట్టు రెల్లులో విసరినది. అరెల్లునందా వీర్యమున నొకబాలుడుద్భవించెను. అహహా అజగన్మోహనాకారము వర్ణనాతీతము. ఆబాలుని బాహు విక్రమము అమోఘము. వేయేల ఆబాలుడు త్రిలోకవిజయు డనుటకు సందియములేదని వర్ణించి చెప్పిపోయెను. పార్వతి ఆవార్త విన్నప్పటినుండియు బాలునిచూడ భ్రాంతిగలదైయుం డెను. అంత పరమేశ్వరుడు నందిని బిలిచి, ఓయీ! నీవు త్వరి తముగానేగి బాలుని తోడ్కొని రమ్మనెను. అంత నందీశ్వరుడు త్వరిత గమనంబున కుమారస్వామి దాపునకేగి, యిట్లనెను. నాయనా! నీవు పరమేశ్వరుని నందనుడవు. దేవకార్యార్థమై అవ తరించినదేవుడవు. అని యాతని జన్మవృత్తాంత మెఱిగించి తల్లి దండ్రుల యాజ్ఞ దెల్పి, కుమారునితో కైలాసముజేరెను. పార్వతి కుమారునకెదురేగి చంకనిడుకొని ముద్దాడెను. శంకరుడును బాలుని యనేక విధముల ఆలింగనాది ప్రేమములనంది, తన ప్రక్కగూరుచుండజేసెను. యిట్లు తల్లిదండ్రులకడ షణ్ముఖుడు అల్లారు ముద్దుగా పెరుగుచుండెను. కొన్నాళ్ళకాతనికి యుక్త వయస్సుకల్గెను. ఇంద్రాదులు కైలాసమునకేగి, పార్వతీ పరమే శ్వరుల పూజించి తారకవధార్థము తనయుని బంపుమని వేడిరి. పరమేశ్వరుండు కుమారస్వామిని దీవించి, దేవకార్య మీడేర్చి దిగ్విజయము సాధింపుమని యిందునివెంట నంపెను. ఇం ద్రుడు తనవెంట చనుదెంచిన కుమారస్వామితోపోయి, విశ్వకర్మ నుదలంప నాతండు చనుదెంచి, యొక దివ్యస్థలంబున చిత్ర విచిత్రమైనదియు – సకల శత్రువులకు చొరరానిదియు నభేద్య

మగునదియునైన యొక దుర్గము నిర్మించెను. అంత విష్ణుదే వుండు చనుదెంచి, దేవతల సమక్షమున కుమారస్వామిని రత్న సింహాసనా సీనుంగావించి, బ్రహ్మాండాధిపత్యము పట్టాభిషేక మొనర్చెను. కుమారస్వామి దేవసేనకెల్ల నాయకత్వము వహించి వారందఱు సంతసింప నిట్లనెను. వెల్పులారా! లోకకంటకుడైన తారకాసురుని వధించి మీకండఱకు మేలు చేకూర్చెద. నేటి నుండి సుఖంబుగానుండవలెను. వేల్పులా వాక్యములువిని ఆనాడే తారకుడు నశించెనని సంతసించిరి.

అమ్మఱునాడు కుమారస్వామి యిందుధనితో యిట్లనె. వాసవా! మనము యుద్ధమునకు ముందు తొందర నొందరాదు. ఒకవేళ తారకుడు మనకు లొంగునేమో కాన అతనియొద్దకొక రాయబారినంపిన బాగుండుననెను. యింద్రుడును, సమ్మతించెను. కుమారస్వామి తన ప్రాణమిత్రుడును, ప్రమథగణములలో బలవంతుడునునైన వీరబాహుడను వానినిపిలచి యిట్లనెను. ఓయీ! నీవేగి తారకునిగాంచి, తన దుష్కృత్యములుమాని శాంతి మార్గమున నడచునోలేక నాతోరణమొనరించునో తెలిసికొనిరమ్ము నీనేర్పుచే అతనికెట్లయినను, బుద్ధిగరపుము పొమ్ము. అనినంత వీరబాహుండు షణ్ముఖుని యాజ్ఞ శిరంబునదాల్చి, తారకుని యాస్థానంబున జేరెను. వజ్రకంఠాది రక్కసులతో తారకుడు సభజేరియుండెను. అంత వీరబాహుడు సభాభవనముజేరి తారకాసురునితో యిట్లనెను.

దానవా! నీవు యిన్నిదినంబులనుండియు చేసిన దుష్కృత్యముల కంతులేదు. సమస్త పాపముల కొడిగట్టితివి. మునుల యాగముల ధ్వంస మొనర్చితివి. దేవేంద్రాదులను సేవకులుగా

వినియోగించితివి. అనేకమంది స్త్రీలను చెరబట్టితివి. నవగ్రహం బులను బానిసలుగావించితివి. నీకుగల పరగర్వంబున యింత కాలము నిక్కపడితివి. యిక నీయాటలు సాగినావు. నేనెవ్వం డనో కొంచెము గుర్తింపుము. పార్వతీ పరమేశ్వరులకు కుమారు డైన కుమారస్వామి బంటును. ఆమహాత్ముండు నీవధార్థమై అవతరించినాడు. యింకనైన నీదుండగంబులు మాని శాంత మతివై యుండుమని మాయేలికకడ శరణుజొత్తువో? లేకున్న సం గరమునకు సన్నద్ధుడవయ్యెదవో? యెఱిగింపుమనెను. అని నిర్భయముగా బల్కుచున్న వీరబాహు వాక్యములు విని తార కుడు రౌద్రమూర్తియై యిట్లనెను. ఓయీ! రాయబారివై బ్రతికి పోతివి గాని లేకున్న నిన్నింతకాలము బ్రతుకనిత్తునా? కుమార స్వామి నన్ను సంహరింప జన్మించి, నీతో రాయబారము బంపెనా పోనీ కుమారస్వామికిగానీ, పరమేశ్వరునకుగాని నేనెన్నడు యెగ్గు చేయలేదుకదా! అతడు నన్నేల అకారణముగా సంహరించును. దేవతలు, రాక్షసులకేనాటికి శత్రుపక్షము వారుగాన మేము మేము పెనగులాడుదుము గాని యిందు మీయజమానునకు పిలుచని పేరంటమేల? సూర్య చంద్రాదులు గతులు తప్పి నను, పర్వతంబులు దొర్లినను, సముద్రము లేకమైనను యీ తారకుడు రణరంగమునకు జంకువాడుగాడు. కాన, మీయేలిక తో నాపై యుద్ధమునకు వచ్చుట యనవసరమనుము. వినకున్నచో సిద్ధముగా నుంటినని వచింపుమనెను. తారకుని బిరుసుదన సమాధానమును విని, వీరబాహుడు అటనుండి కదలి మఱల కుమారస్వామి కడకేగి అరాక్షసుని ప్రత్యుత్తరంబు విన్నవించెను. అంత కుమారస్వామి యిందాది సమస్తదేవ సైన్యములను

బురికొల్పుకొని, దివ్యాయుధంబులు ధరించి రథారూఢుండై తారకునిపై యుద్ధమునకు వెడలెను. అట్లు వెడలుచున్న కుమారునికెన్నియో శుభశకునములు చూపట్టెను. దేవసైన్యములు కుమారస్వామి వైర్యమును జూచుకొని కోలాహల మొనర్చుచు తారక పురంబు ముట్టడించిరి. తారకాసురుండు తన దానవ సైన్యంబులనెల్ల పురికొల్పుకొని దేవసైన్యములతో డీకొనెను.

ఉభయ సైన్యంబులు నొండొరులండలపడి తమ తగిన యోధులతో సంగ్రామంబు సల్పుచుండిరి. క్రమ క్రమంబుగా పోరు ఘోరమగుచుండెను. శిరోహీనమైన మొండెములు విరిగిన రథములు, తెగిపడిన హస్తంబులు, తుప్పకుప్పలైపడిన కాల్బలంబులు రణరంగమెల్ల రక్తమయంబై మాంసపు కుప్పలచే కడు భయంకరముగా గన్పించుచుండెను. కొంతతడవునకు తారకాసురునితో వీరభద్రుడు తలపడి, మహా పోరుసంబున యుద్ధ మొనర్చుచుండెను. తారకుడును తనశక్తికొలది వీరభద్రునితో విసుగులేక పోరాడుచుండెను. కొంత తడవునకు తారకుడు కోపోద్దీపిత మానసుండై, వీరభద్రుని కవచంబుచించి, సారథిని వధించి గుఱ్ఱముల కూల్చిన, వీరభద్రుండు మండిపడి వేరొక రథంబెక్కి దెబ్బతిన్న బెబ్బులి చందంబున, త్రిశూలంబెత్తి తన బాహుబలంబుకొలంది తారకుని యురంబునం గ్రుచ్చిన నాఘాటుతో తారకుడు రథంబున మూర్ఛిల్లెను. సారథి రథంబును మఱలించుకొని పోయెను. తారకుడు కొంత తడవునకు మూర్ఛ తేరి తోక త్రొక్కిన పాములవలె పగబూని మఱల తలపడిన శ్రీహరి తారకునకు యెదురయ్యెను. తారకుడు నారాయణుని భ్రాంచి, వికటముగానవ్వి యిట్లనెను. గోవిందా! మున్నొకనాడు

యీతారకునిచే రణమున నోడిపోయిన నీవు మఱల యేమొగము బెట్టుకొని యుద్ధమునకు వచ్చితివి. యీనాటితో నీజీవితమంత మని యెరుంగుమని భగవానుని తలపడి ప్రచండ బాణంబుల బ్రయోగించెను. శ్రీహరియు అతని యాయుధంబులనెల్ల తుని యలు గావించి మఱల వానిపైనెన్నియో మార్గణంబుల బ్రయో గించెను. యిట్లు కొంతతడపు వారిర్వురు పోరుసాగించుచుండిరి. తారకాసురుడు బ్రహ్మాస్త్రమెత్తి బాహుబలంబున పద్మనాభుని వక్షంబున నాటనేయ నాతాకుతో వైకుంఠుడు మూర్ఛిల్లెను. దానవసైన్యము కోలాహలమొనర్చిరి. అంతలో హృషీకేశుడు మూర్ఛదేరి ఘట్టరాని యాగ్నేయాస్త్రంబును దానవునిపైవేయ నయ్యది తారకుని గుండెనాటి నంతనే, దనుజుడు మూర్ఛిల్లెను. అంత కొంతతడవునకు తారకుడు మఱల మూర్ఛదేరి యుద్ధము సాగించెను.

ఆసమయమున బ్రహ్మదేవు డరుదెంచి యేకాంతంబుగా కుమారస్వామితో యిట్లనెను. మహాత్మా! తారకుడు సామాన్యుడుగాడు. ఈ విష్ణు, యింద్ర, యమాది సర్వలోకపాలురైనను వానిని వధింప సాధ్యులుగారు. గాన నామాట మన్నించి భవదీయ బాహుబలంబుజూపి, భండనమ్మున పాపాత్ముడైన తారకుని వధించి లోకకల్యాణమొనర్చుము. నీవే యాతని వధింపనేర్తువు. ఆలసింపకుము అని అనేకవిధంబుల బోధించి పోయెను.

అంత కుమారస్వామి రథారూఢుడై తారకునిపైకి తార సిల్లెను. సమస్త దేవ సైన్యంబులు ఉత్సాహమున స్వామికియండగా నిల్చిరి. తారకుడును మొండి ధైర్యంబున పార్వతీ నందను భండనమునదాకెను. రణరంగము మహా యోధులతో

కిటకిట లాడుచుండెను. హయహేషలు అతిశయించుచుండెను. గజబృంహితంబులు దిక్కులు మార్మ్రోగుచుండెను. ఘంటా రావములు, శింజినీభయధ్వానములు చెవులు చిల్లులు పోనజేయు చుండెను. అంత కుమార తారకాసురులు బాణ ప్రళయోగ్ర ప్రారంభించి సమస్త లోకంబులవారు యీనాటితో లోకములకు డంతరించునని యుత్ప్రేక్షలొందుచుండిరి. ఆసమయమున తారక, కుమారుల యుద్ధము ఘోరమయ్యెను. ఒండొరులు దీర్ఘాపం బులాడుకొనుచు ఒకరి దివ్యాస్త్రంబులొకరు ద్రుంచుచు ఒకరి నొకరు మూర్ఛపడ మోదుకొనుచుండిరి. యిరువురి శరీరంబులు రక్తమయంబుగా నయ్యెను. ఆసమయమున భగవానుండైన కుమారుని తేరిచూడ భయముగా నుండెను. కొంత తడవునకు కుమారస్వామి యిక నాలసింప మేలుగాదని యెంచి, వింట పాశుపతాస్త్రంబు సంధించి మనంబున మాతాపితృల దలంచి ఆకర్ణాంతము విల్లువంచి బాహుబలంబు కొలదిలాగి పాపాత్ముడైన తారకుని యురంబునకు గురిచూచి విడచెను. దేవసైన్యములు దిమ్మరవోయి చూచుచుండ పాశుపతాస్త్రంబు ప్రళయ రూపంబు దాల్చి రివ్వున తారకుని వక్షంబునందూరి అవ్వలికేగెను. ఆవేగ టుతో దానవుడు బొబ్బలిడుచు కూలి రక్తము గ్రక్కుచు విల విల తన్నుకొని ప్రాణములు వాసెను. కుమారుని జయ జయ ధ్వానములతో సమస్త దేవతలు పొగడిరి. పుష్ప వర్షములు దేవ దుందుభులు అమోఘముగా చెలరేగెను. సకల లోకములు శాంతి నొందెను. అనంతరము కుమారస్వామి దేవతలతో స్వర్గము జేరెను.

అని వైశ్యబుములకు సాలంకాయనమును దెల్పి అవ్వలి కథ యిట్లనెను. మునులారా! కుమారస్వామిచే తారకాసురుడు సంహరింపబడెనన్నవార్త కైలాసమునకు జేరెను. పార్వతీ పరమేశ్వరులు సింహాసనాసీనులై, కుమారుని పరాక్రమును మెచ్చుకొనుచుండిరి. ఆసమయమున నందీశ్వరుడు కుమారుని విజయానకు పొంగిపోవుచు తాండవ నృత్యము సల్పుచు భగవానుడైన శివునకు ప్రదక్షిణ నమస్కారము లొసర్చెను. పార్వతి అదిగాంచి తనకు నమస్కరింపక శివునకొక్కనికే నమస్కరించెనని, కోపమానసయై నందితో యిట్లనెను. ఓరీ! పరమేశ్వరుని అర్ధాంగినైన నన్నువదలి శివునకొక్కనికే ప్రదక్షిణ మాచరించి నన్నవమాన మొనర్చితివి. కావున నీవు పాదహీనుండవై భూలోకంబున జన్మించుమని శపించెను. ఆవాక్యములు విని నందీశ్వరుడు భయమొంది అమ్మా! తల్లిదండ్రులైన మీరిర్వురియందు నాకు భేదమేలేదు అట్టిచో నిర్నిమిత్తముగా నన్ను శపించితివి గాన, నీవును భూలోకమున జన్మించి అవివాహితవై అగ్నిప్రవేశమొనర్చి దవుగాక, యని ప్రతిశాప మొసంగెను. పరమేశ్వరుడు యిర్వురి శాపములు దలంచి యెవ్వరిని యేమియు మందలింప కుండెను. కావున ఓ వైశ్యమునులారా! ఆశాప కారణముననే పార్వతి మీవంశమున జన్మించినది. నిర్మలచిత్తులై అవ్వలికథ నాలకింపుడు.

బ్రహ్మదేవుని యాజ్ఞానుసారమేగిన విశ్వకర్మ గోదావరీతీరమేగి తన శిల్పకళా నైపుణ్యంబున నవరత్నస్థగిత దివ్య మందిరంబులును, సుందరోద్యానంబులును, యెత్తైనప్రాకారములును, ఆకసమునంటు గోపురంబులను, విపణివీధులను, రాచనగరు

లను, అంతఃపురంబులను, సభాస్థానములును, అశ్వశాలలను, వాహనశాలలును, దాసదాసీ జనపరివారమున కుచితమందిర ములు కేళికా గృహంబులును, విద్యుద్దీప యంత్రంబులును మొదలగు సమస్త లక్షణములు గల్గిన స్వర్ణ సౌధములుగల పట్ట ణములు పదునెనిమిది నిర్మించెను. ఆపట్టణము లెవ్వియన

పెనుగొండ, ఘంటసాల, పాలము, పురంధ్రీనగరము, నిరనారాయణపురము, ఏలాపురము, విశాఖపురము, శివపురము, ధనదపురము, ధర్మవరము, జగన్నాధము, కళింగపట్నము, పాంచాలపురము, పాలకొండ, భీమపట్నము, కల్యాణపురము, కామపురము, ఇందుపురము, ఈ పదునెనిమిది పురములు భారతదేశమునకు శిరోరత్నములుగా నిర్మించి విశ్వకర్మయేగెను.

కైలాసము నందున్న వైశ్యబృందములు భూలోక ప్రయా ణమునకు సన్నద్ధులై తమతమ యిల్లాండ్రతోకూడా పయనించి పవిత్రమైన కైలాసంబువిడిచి భగవానుని సేవవదలి పోబాల మనంబుల విచారమొందుచు పోకున్న ఈశ్వరాజ్ఞ తిరస్కరింప సాహసములేక యత్యంత విషాదహృదయులై పార్వతీ పరమేశ్వ రుల సన్నిధికేగి, భక్తిపూర్వక నమస్కారము లాచరించి ప్రయాణవార్త నెఱింగించి ఖిన్నవదనులైన వారందఱను అపురూ పదంపతులు దీవించి, దిగులొందకుడని ధైర్యవచనంబులం బల్కిన, వారందఱు శివాజ్ఞనొంది యచటనుండి కదలి, నందీ శ్వర, భృంగీశ్వర, చండీశ్వరాదుల యనుజ్ఞవడసి, అనంతరము సాటిమిత్రులందఱకు దెల్పి, మహామునులచే యనుజ్ఞవడసి యావైశ్యబృందములెల్ల కామధేను సన్నిధికేతెంచి యాగోమాతకు ప్రదక్షిణ నమస్కారంబు లాచరించి, పాదపూజ లాచరించి,

భక్తియుక్తముగా పరమేశుని పవిత్రనామమును పాడుకొనుచూ, పురుషులందఱూ కామధేనువుయొక్క కుడిచెవిలో నొకరివెంట నొకరు ప్రవేశించిరి. స్త్రీలునూ కామధేనువుయొక్క చెవియందు వరుసగా ప్రవేశించి అంత వారందఱను ఆగోమాత తన మహిమ వలన భూలోకమున పవిత్రనదీమతల్లియగు గోదావరీ తీరంబున దించెను.

ఇంతలో బ్రహ్మదేవుండు భాస్కరాచార్యరూపంబు ధరించి వారున్నయెడ కరుదెంచి వారంగఱకు వేదోక్త ప్రకారంబున వివాహ కార్యంబుల నెరవేర్చెను. అంత నా నూత్నదంపతులు తమకై విశ్వకర్మచే నిర్మింపబడిన పదునెనిమిది పట్టణములలో వారివారి కుచిత మందిరములంప్రవేశించి సుఖంబుగా కాలము గడుపుచుండిరి. భాస్కరాచార్యులు ఆయా పట్టణములందు, నగరేశ్వరాలయంబులు, పార్వతీదేవళంబులు, జనార్దనకోవెలలు లక్ష్మీమందిరములు నిర్మింపజేసెను. అందు ఆయాదేవతలు శిలావిగ్రహరూపంబుల వెలసి, ప్రత్యక్షదైవంబులై వారల కాపాడుచుండిరి. పదునెనిమిది పట్టణ వాసులైన వైశ్యరత్నములు భక్తిపూరితమనస్కులై, భగవదారాధనాపరులై, దేవబ్రాహ్మణ పూజసల్పుచు, సత్సంతాన సకలసౌభాగ్య పరంపరలతో తులదూగుచూ, అతిథియభ్యాగతుల సంతృప్తిచేయుచూ, అనవరతము బీదసాదలకు అన్నె వస్త్రదానంబులాచరింపుచూ, అఖిల దేశంబులలో అద్వితీయ యశంబు నార్జించిరి.

ఆవైశ్య శిఖామణులు తమతమ పరిచర్యలు చేయుచున్న వారిచే, సమస్తభూములను బాగుచేయించి దివ్యవస్తు ధాన్యంబులను, ఆహార పదార్థంబులను పండింపజేయుచు ప్రజలందఱకు

ఆయాధాన్యంబుల పంచి యిచ్చుచూ పరసీమల వారితో రత్న ములు మొదలగు విలువగల వ్యాపారంబుల సాగించి, ధర్మ యుక్తముగా ప్రజలందఱకు ఆయా ధనకనక వస్తు వాహనం బులు లభించునట్లుజేయుచూ, ధర్మశాలలు, అన్నసత్రములు, గోశాలలు నిర్మించి పోషించుచూ తమ బాల బాలికలకునూ, బీద వారలకును నుపయుక్తముగా విద్యాభివృద్ధికై పాఠశాలలు నిర్మిం చిరి. వేయేల నాపదునెనిమిది పట్టణములు స్వర్గసామ్రాజ్య మనదగి యున్నవి.

ఆపట్టణములలో పెనుగొండపురము ముఖ్యపట్టణముగా వారెన్నుకొనిరి. ఆపట్టణమునకుగల వైశ్య వంశజులలో "ఈద్వాహ గోత్రము"నకు మూలపురుషుడు ఈద్వాహుడు. ఆఈద్వాహుడు ఘనతపస్సంపన్నుడు దైవభక్తిగలవాడు. ధర్మమే ఆరూపమున నవతరించెనా యనునట్లు నడచువాడు. పరోపకార పారీణుడు. నిత్యసత్యవ్రత దీక్షాపరుడు దానమున గొప్పవాడు. అట్టి పుణ్య మూర్తి అగోత్రమునకు కర్తయయ్యెను. ఆతనికి మఘుడను నతడు జన్మించెను. ఆమఘుడును సద్గుణములలో తండ్రికెం దునూ తీసిపోడు. మీదు మిక్కిలి వేదశాస్త్రములను అపార ముగా తెలసిన విద్వన్మణి. అట్టి మఘునకు లేకలేక యెన్ని యేండ్లకు తులాధారుడను కొమారుడు కలిగెను. తులాధారుడు తాత తండ్రులవలె ధర్మమార్గ వర్తనుడయ్యెను. తన వంశా చారమైన కృషి వాణిజ్య విద్యలయందు అద్వితీయమైన నేర్పు సంపాదించి దేశదేశముల నఖండ యశము నార్జించి, బీదల పాలిటి పెన్నిధియై కీర్తినొందెను. తులాధారునకు క్రమముగా కల్హారుడును, ఆకల్హారునకు సమాధియు కల్గిరి. సమాధియను

నతడు శాంత శమదమాదిసద్గుణ సంపన్నుడు. బాల్యమునుండి పహ్లాదమునివలె భగవన్నామము భజనచేయుటయన్న బ్రహ్మానందము. ఒక్కొకప్పుడు సమాధి పరమేశ్వరునామభజనలో మునింగి, నిద్రాహారములు సైతము మఱపుచెందును. ఆతనికి సుగుణ అను నామె యిల్లాలు. ఆయిల్లాలు, పతికిఱిగినసతి పతికన్న వేఱుదైవము లేరని భావించి యహర్నిశములు భర్తసేవయే పరమభాగ్యమని యెంచు పావనచరిత్ర. ఆ పుణ్యదంపతులు సంసార సౌఖ్యములభ్రాంతివీడి సర్వకాలములయందును సదాశివ నామసంస్మరణమున ప్రొద్దుబుచ్చుచుండిరి. కాని అదంపతులకు యెన్నాళ్ళకును సంతాన భాగ్యము కలుగలేదు.

ఒక్కనాటి సమయమున నొకసాధుమూర్తి వారింటి కరుదెంచెను. సమాధియు, సుగుణయు ఆసాధువును సకల సేవలొనర్చి పూజించిరి. మాటల మధ్య తమకు సంతతిలేదని విచారము వెల్లడించిరి. అంత నాసాధుమూర్తి సమాధితో యిట్లనెను. ఆర్యా! నీవు పరమ ధర్మస్వరూపుడవు, నీయిల్లాలు పతివ్రతామతల్లి. మీయిర్వురు దారుకావనమున కేగి అందు భగవానుడైన పరమేశ్వరుని జ్యోతిర్లింగ మూర్తిగా ప్రతిష్టించినచో తప్పక పుత్ర సంతాన భాగ్యము లభించును అనెను. సమాధి సంతసించి మహాత్మా! నాకొక సందియముగలదు దయయుంచి దానిని తీర్పుడు అదియెద్దియన పరమేశ్వరుడు లింగరూపమున వెలియుటకు కారణమేమో తెల్పుడని ప్రార్థింప సాధువిట్లనెను.

అయ్యా! సమాధీ! నీవడిగిన ప్రశ్నము సకలలోకహితము ఈలింగస్వరూప విభవంబును గూర్చి నేనేకాదు యెవ్వారు ఎన్నియేండ్లు వచించినను తనివిదీరదు. నాకెఱిగినంత తెల్పెదవినుము.

పరమ పవిత్రమైన దారుకావనము మహామునులకు తపం బొనరించు పవిత్ర స్థానము. ఆవనము అత్యంత రమణీయమై బహుపుష్ప ఫలతరుశోభితమై యలరారుచుండును. సమస్త శిష్యగణంబులతో మహార్షులెందఱో ఆవనంబునందు యత్యంత తపోనిష్ఠయందు కాలము బుచ్చుచుండి అమ్మహామునులు శీఘ్రని తమ హృదయంబుల నిల్పుకొని, భగవానుని దర్శనార్థమై భక్తి యుక్తము తపంబొనరించుచుండ పరమేశ్వరుడు వారల పరీక్షింప నెంచెను. ఒకనాడామహామునులు శిష్యసమేతముగా తమ పర్ణ శాలలు విడచి దూరముగా యింధనకుశ పత్రములకై చనిరి. ఆసమయమున పరమశివుడు నవయౌవన రూపధరుండై దిగం బరియై, భిక్షాపాత్రధరించి మధ్యాహ్న సమయమున ఆ మునిపల్లె యందు చేరెను. అందున్నమునికాంత లాయీశ్వరుని దివ్యతేజో మయమైన సుందరరూపముగాంచి మన్మథ బాధభరింపలేక తమ తమ గృహకృత్యములు మఱచి పరమేశ్వరుని చుట్టునూజేరి యాతని మంగళ విగ్రహమును మతులుచెడినట్లు చూచుచు మనసు తీరక ఆతనివెంట దిరుగుచుండిరి. కొంత తడవునకా కాంతలు శివుని పాదములంబడి తమ యభిమతంబు దీర్చుమని యిట్లనిరి. మనోరమణా! నీచక్కదనంబునకు మాహృదయం బులు ఆనందము భరింపలేక ఆశలన్నియు నీపై నిలచినవి. ఒక్కసారి నీకొగిలి నొసంగి మాతాపముదీర్చుము మాదిక్కునీవు మమ్మువీడి పోవలదు. అట్లుపోయితివేని మేమును నీవెంట వచ్చెదము. సారవిహీనమైన యీసంసారము మేమొల్లము నీకొడిదే మాకులోకము మాకు భర్తలువలదు, పుత్రులువలదు, ఈతపంబులువలదు నిరంతరము నీదివ్యరూప సందర్శనంబును

నీజగన్మోహన విగ్రహమును కొగలించికొని యానందించుట మాకు చాలును. అని యా కాంతలందఱు పరమేశ్వరుని వెంట నంటి యొక్కతి కొగలించుకొని వేఱొక్కతి మోవినొక్కి యింకొక్కతి గిలిగింతనిడి మఱొక్కతి హాస్యమాడి యిట్లనేక విధంబుల ఆసర్వేశ్వరు దివ్యాకార మోహనసముద్యమున మునింగి, శరీర భ్రాంతి వదలి సర్వము సర్వేశ్వరుడేనని యాతనివెంట బయలు దేరిరి. అంత కొంతతడవుకు వనంబునకేగిన మునులు శిష్య సమేతులై బహువిధములైన కుశఫల పత్ర యింధనాదులతో తమ తమ పర్ణశాలలంజేరిరి గాని యందెవ్వరులేరు. పర్ణశాలలయందు భార్యలంగానక, మునులు కారణము తెలియక, కనుచూపు మేరలో కాంతలెల్ల గుంపుగా పోవుటగాంచి వారి మధ్యనున్న భిక్షకుని జూచి విన్నబోయి మునులందఱు వానిచెంతకేగిరి. అంత వఱకు తమపతులయందు పరమ భక్తితోనున్న కాంతలు భర్తలను జూచి యొక్కతెయైన పల్లెత్తు మాటాడకుండెను.

మునులు మహోగ్రహ పరవశులై అభిక్షకునితో రౌద్ర వచనముల నిట్లనిరి. ఓరీ! కల్మషుడా! నీవెవ్వడవు? ఈవనంబునకేలవచ్చితివి. మావధూటులతో నీవీసంభాషణలేమి? దుర్మార్గుడవై మాయాడువారిపై మచ్చుమందుచల్లి మాయగావించి గొంపోవుచుంటివా పాపాత్ముడా! పతివ్రతా తిలకంబులగు యీకాంతలకు పువ్వులికాని బూతుగ్రంథములు పాఠము నేర్పదలచితివా! చూడుము నిన్నేమిచేసెదమో బ్రహ్మాదులైన నిన్ను రక్షింపలేరు. మాతపోమహిమాగ్నికి నిన్ను దగ్ధమొనర్చెదము, అని ఆగ్రహమున మండిపడుచుండిరి. పరమేశ్వరుడు మాత్రము వారి యాగ్రహ వచనంబుల కేమాత్రము మనంబున

చలింపక చిరునవ్వునవ్వుచూ వారలవైపుననే చూచుచుండెను. మునిబృందముల శిష్యులు రాలతోడను, కర్రలతోడను పరమేశ్వరుని మోదుచుండిరిగాని అందొక్కటియు భగవానుని బాధింపదయ్యెను. అంతలో మునులు శాంతింపక మహారౌద్రమూర్తులై రుద్రునిట్లు శపించిరి. ఓరీ క్రూరాత్మా! పరమ మునుల భార్యలనియు, పరకాంతలనియు దలంపక కామగుణమున మాకాంతలను భంగపఱుప చనుదెంచితివి నీవు సల్పిన యీదుండగమునకు ప్రతిఫలముగా నీలింగము గూలిపోవుగాక! యనిశపించిరి.

ఆమాటలు విని ఈశ్వరుడు కొంచెమైనను కోపించక తన లింగమును జెట్టికి మునులుచూచుచుండ భూమిపై విసరెను. తానును మునులు చూచుచుండగనే యదృశ్యుడయ్యెను. ఆలింగము మహోగ్రమైన యగ్నిజ్వాలతో మునులనందఱను చుట్టుముట్టెను. ఆమునులు ఆయగ్నిహంటలకు భయమొంది స్వర్గమునకేగి యిందాగ! ఈలింగాగ్ని బాధమాన్పుమని ప్రార్థింపయింద్రుడేమి చేయజాలనన వారు మఱలి యటనుండి కదలి సత్యలోకంబునకేగి, శార్వాణీనాథుని పాదంబులపైబడి భయచిత్తంబున దుఃఖింపుచు మహాత్మా! దయాసముద్రా! రక్షింపుము ఈలింగమున కల్గిన యగ్ని మమ్ము బాధింపుచున్నది. నీకంటె మాకు రక్షకులులేరు, యీవహ్నిబాధ మాన్పి మమ్ము రక్షించి పున్నెము గట్టుకొనుము. లేకున్న మాయందఱి ప్రాణములు యీలింగాగ్నికి దగ్ధమగును. ఆపన్నజనశరణ్యుడవు నీకన్న మాకు వేఱుదిక్కులేదు. మేము నిరపరాధులము మాకును మాకాంతలకును గల్గిన యవమానమున యీవని యెవరితిమిగాని వేఱుగాదు మాతపంబులు దేవుడెరుగుగాని ముందు

మమ్మి ప్రళయాగ్నినుండి తప్పించి యిందఱి ప్రాణములు రక్షిం పుము. మహాత్మా! పాహి, పాహియని దీనవదనులై ప్రార్థింప పద్మజుడు యోగదృష్టిచే సర్వమును గ్రహించి మునులతో యిట్లనెను.

ఆర్యులారా! యిది మీస్వయంకృతాపరాధము. వరదుడు, భక్తరక్షకుడు, దయామయుడునైన పరమేశ్వరుడు పరమమౌను లని మిమ్ముల ననుగ్రహించుకొఱకు మీగృహంబులకు వేంచే సెను. మీకాంతలొనర్చినపనికి మీరు పరమేశ్వరునిపై తప్పునిడి తూలనాడి రాలురప్పలచే కొట్టి యవమానించితిరి. ఆకారణ మున మీకీయాపదగల్గినది దీనినిదీర్ప లోకమున నెవ్వరికిని తర ముగాదు. మఱియు మధ్యాహ్నవేళ యతిథియై వచ్చినవారి కాతిథ్యమొసంగి పూజించుట ధర్మమని యెఱింగియు మీరట్లొన ర్చుటకు మాఱుగా భగవంతుని లీల దెలియజాలక పరాభవించి తిరి. కీడు చేసితిరి. ప్రతిఫల మనుభవించితిరి. సిరిరామోకా లొడ్డినట్లు, పరమేశ్వరుని దివ్యపాదసేవలను దూరమొనర్చుకొం టిరి. అని యనేక విధంబుల నిందించిన మునులు మఱి మఱి బ్రహ్మదేవుని ప్రార్థింపుచు, దేవదేవా! మాయజ్ఞానమును సైరిం పుము మాకీ యాపదబాపు నుపాయమెఱిగింపుము. అని యనేక విధంబుల వేడిన పద్మజుడు కనికరించి వారలతో యిట్లనియె.

మునులారా! వెఱువకుడు మీరీ యాపదనుండి తప్పించు కొనుటకొక్క మార్గముగలదు వినుడు. ఘీరందఱు జగదంబ యైన పార్వతిని ప్రార్థింపుడు. ఆలోకమాత కృపాలయగావున మిమ్ముకరుణించును. అజగజ్జనని గుహ్యాకృతిదాల్చి శివలింగ మును ధరించినచో యీబాధ మీకుదీరును. లోకములకు మేలు

గల్గును. లేకున్న మఱొక మార్గంబున మీకీ యార్తిదీరదు. అని దెల్పెను. అంత మునులు మఱల దారుకావనంబుజేరి యందొక పవిత్రస్థలంబున యష్టదళ పద్మమును నిర్మించి అమ్మ్రొగ్గు పైనొక కుంభమునుంచి అందు గంగోదకంబునింపి సమస్తపుష్పములందుంచి మునులు అత్యంత శ్రద్ధాభక్తియుక్తులై వేదసూక్తులతో లింగరూపమును శతరుద్రాభిషేక మొనర్చి దివ్యార్చన లొనర్చినంత లింగము కొంత శాంతినొందుటయు పార్వతీ పరమేశ్వరరూపముగా ఆలింగమును ధ్యానించిరి.

ఓదేవదేవా! జగన్నివాసా! ఈశా! అపరాధులము నీమాయనెఱుంగజాలక తీరని తప్పునొనర్చితిమి దయానిధీ! కరుణాకరమూర్తివగు నివు మమ్ము రక్షింపకున్న యింకమాకు దిక్కెవ్వరు? తొడెవ్వరు? నీడెవ్వరు? పార్వతిరమణా! మాయపరాధ శతసహస్రంబుల మన్నింపుము. అని వేనిధముల ప్రార్థించిరి. ఆశివలింగమున గల్గిన యగ్ని చల్లారినది, మునులు సంతృప్తినొంది తమ భార్యలతో సుఖముగా తమ తపంబులు కొనసాగించు కొనిరి.

సమాధీ! వింటివిదా! లింగోద్భవ -- కథ -- కావున నీపుసీయిల్లాలితో, త్వరితముగ దారుకావన ముజేరి శివలింగ ప్రతిష్ఠ మొనర్చుము. శీఘ్రమున సుపుత్రలాభము గల్గును. అని సాధుమూర్తివచించి తనదారినేగెను. అంత సమాధి సాధువాక్యములు మతిమఱి దలంచి సంతసించి తనయర్ధాంగియైన సుగుణతో సుముహూర్తమున దారుకావనంబుసకు ప్రయాణమై కొలదిదినంబులలో జేరి, అవనరామణీయకమున కచ్చెరువొందుచు అందందుగల మహామునులను దర్శించి వారల సేవించి వారి

యాశీస్సులంది క్రమక్రమముగా దివ్యనదీతీరంబుజేరి యందు గర్గమహాముని యాశ్రమంబుగాంచి యందు తపోనిష్ఠాగరిష్ఠుడైన యాతని పాదములంబడి నమస్కరింప నతడు కనులెరచి చూచి వారల యాశీర్వదించి యిట్లనెను.

నాయనా! నీవెవ్వరు! యిందువచ్చుటకు కారణమేమి? నావలన నీకు కాదగినపనియేమి? చేతనైనంత చేయువాడ దెల్పుమన, సమాధి భక్తియుక్తుడై యిట్లువచించె. మునిచంద్రమా! నేను పెనుగొండ పట్టణ నివాసిని నాపేరు సమాధి యందురు. యీబిడ నాభార్య సుగుణ. మాకింతవరకు సంతానము గల్గలేదు. మాపుణ్య వశంబున నొక సాధుమూర్తి చనుదెంచి దారుకాష్ఠమున శివలింగ ప్రతిష్ఠచేసినచో పుత్రసంతాన ఫలమబ్బుననిదెల్పి పోయెను. ఆకారణమున పుత్రలాభార్థినై యిందునకు వచ్చితి కరుణామయులైన తాము యీదీనునియందు కనికరముంచి నాచే విధిహితముగా ఆలింగమును ప్రతిష్ఠింపజేసి, ఆఫలము నాకు లభింపజేసి పున్నెము గట్టుకొనుడు. సంతాన హీనులమైన మావంశము వృద్ధియగునెట్లు? మాపితృదేవతలు తరించునెట్లు? మేముపున్నామనకమునుండి విముక్తి నొందునెట్లు? ఇట్టి సంకటమునన్న మమ్ముద్ధరింపుడు అని మిక్కిలి ప్రార్థించెను.

గర్గమహాముని సమాధి ప్రార్థన విని సంతసించి యిట్లనె నాయనా! నీకోరిక చాలా పుత్తమము. శివలింగ ప్రతిష్ఠ సర్వార్థ దాయకమైనది. నీయిష్ట మట్లే దీర్చెదను విచారింపకుము. అని దెల్పి గర్గమహాముని తన శిష్యులనంపి యావనమున సలుమూల లంగల మహాఋషులనంపఱు రావించి సమాధియభిమతంబెఱిగించి యొక సుముహూర్తము నిర్ణయించి దివ్యనదీతీరమున నా

ముహూర్తమునకు శివలింగమును వేదమంత్ర యుక్తముగా సమాధిచే ప్రతిష్ఠింపజేసెను. సమాధియు సంతుష్టాంతరంగుడై తన యభిమత మీడేరెనని యుప్పొంగి మహర్షులనెల్ల పూజించి వారల యనుజ్ఞనొంది యిల్లాలైన సుగుణతో బయలుదేరి మార్గ మధ్యమునగల మహా క్షేత్రములు దర్శించుచూ తీర్థముల మునుంగుచూ దివ్యదేవతా సందర్శన మొనర్చుచూ కతిపయ దినంబులకు స్వగృహంబుచేరెను. సమాధి యిల్లుచేరి అఖండ భక్తితో బీదలకు అన్న వస్త్ర దానంబులొసర్చి భూసురులకు గోదాన భూదాన సువర్ణదానాది సంభారము లొసంగి పరమేశ్వరు భజనయందు కాలము బుచ్చుచుండెను.

కొన్నిదినంబులు కడచినంత సమాధి యిల్లాలు సుగుణ గర్భవతియయ్యెను. బందుగులందఱు సంతసించిరి. సమాధియు పరమేశ్వరు కృపకు బ్రహ్మానంద మొందెను. క్రమముగా సుగుణ గర్భము అభివృద్ధియగుచుండెను. చుట్ట పక్కములు సుగుణకు అనేక వేడుక లొనరించిరి. సుగుణ గర్భము నవమాస ములు నిండెను. పరిపూర్ణ గర్భవతియైన యామె పరమేశ్వరిని యహర్నిశములు ప్రార్థించుచు, ఆగర్భభారమును త్వరగ తీరి ఫలించునట్లు చేయుమని వేనోళ్ళ కొనియాడుచుండెను.

ఒక శుభసమయమున గ్రహములన్నియు శుభస్థితినుండగా సుగుణ ప్రసవించి మగశిశువును కనెను. సమాధి యానందము వకు మేరలేదు. ఆబాలుడు జన్మించినంతనే పురిటింట కుసుమ వర్షము కురిసెను. పురుడు తీరినంతనే సమాధి బ్రాహ్మణోత్త ములరావించి కులగురువైన భాస్కరాచార్యునాజ్ఞచే జాతకర్మాది క్రియలు జరిపించెను. పుట్టినప్పుడు కుసుమ వర్షము కురియు

టచే "కుసుమాఖ్యుడని" నామకరణము భాస్కరాచార్యు లొన ర్చిరి. సమాధి పుత్రజననమున బ్రాహ్మణులను దక్షిణలచేత్ పై నొందించి అనేక దానములు నొనరించెను.

అబాలుడు దినదిన ప్రవర్ధమానుడై శుక్లపక్ష చంద్రునివలె వృద్ధియయ్యెను. క్రమముగా అబాలునకు యైదు వర్షములు వచ్చెను. సమాధి తన కొమారునకు భాస్కరునికడ నక్షరా భ్యాసము చేయించెను. కుసుమాఖ్యుడు గురులయెడ భక్తియు, తల్లి దండ్రులయెడ ప్రేమయు, పెద్దలకడ వినయమును కలిగి యుక్త వయస్సు గలుగునప్పటికి అన్ని విద్యలలో నారితేరెను. భాస్కరాచార్యులు కుసుమాఖ్యునకు సకాలమున నుపనయిన మొనర్చి వేదమంత్రముల నభ్యసింపజేసి అవిద్యయందుకూడా అఖండ పాండిత్యముగల్గునట్లుజేసెను. సమాధి తన చిరకాల గతవిచారమును మఱచి బుద్ధిమంతుడైన పుత్రునిజూచి సంత సింపుచూ కాలము గడుపుచుండెను. కుసుమాఖ్యునకు యుక్త వయస్సు గల్గియుండుటచే వివాహ మొనర్ప సమాధి సంకల్పిం చెను. ఒకనాడు సమాధి భాస్కర గురుదేవుల సన్నిధి యిట్లు పల్కెను.

గురుదేవా! కుసుమాఖ్యుడు యుక్తవయస్సు గలవాడ య్యెను. వివాహ యోగ్యతనొందినాడు నేను వయోవృద్ధుడనైతిని లేక లేక భగవానుని కరుణచే, మీయాశీర్వచన ప్రభావముచే యాతడు నావంశము నుద్ధరింప జన్మించినాడు. ఈతనికి వివాహ మొనర్చి అదంపతులకు సంసారభారమునిచ్చి నేను వానప్రస్థ మున మెలంగ సంకల్పించితిని. దయయుంచి యీకుసుమాఖ్య నకు తగినకన్నియయెవ్వరో తామే నిర్ణయించి అవివాహకార్యము

విస్తరింపుడని చేసెను. సరదాని వాక్యములకు గురుదేవుడు సంతసించి యిట్లనెను.

సదా! నీవు బాలాధమ్మ వు. పరమేశ్వరానుగ్రహపాత్రు డవు. నీకు గల్గిన యీతొమ్మిదిమంది కుమారులలో నీవు సామాన్యుడుగాడు, వరప్ర సాది వనాకుండుగాక నీవేకాదు నీ వంశపవిత్రులైన వైశ్యకులము యిల్ల ధన్యత గాంచెను. నీకోరిక లెప్పుడగునది. కుసుమాఖ్యునకు పెండ్లి యెనమ్మునకు యుపక్రమించుము. యెనిమిదింగుచును. అం దులకై నేను మున్నే కన్యను నిశ్చయించి యుంటిని. మనపట్ట ణమున మీకు బంధుబాలసులను నిక్కమైన మణికుండలుని యిచ్చుగుడుపు. అతడు బుద్ధిమంతుడు. సత్యధర్మమార్గ పరా యణుడు. అతనికి యొక కుమార్తెగలదు. ఆమె యుక్తయౌవన వతి ఆబాలికపేరు "కుసుమాంబ" పేరునకు తగిన సుందరద్రూ పము..రూపమునకు తగిన వినయ వివేక సద్గుణ సంపత్తి. అట్టి కన్య మన కుసుమాఖ్యునకు తగియున్నది. వీరిద్వరకు దాంప త్యము ముచ్చటగా లక్షణయుక్తముగా నుండును. నేను యిం తకు మున్నే గృహస్థితులన్నియు సరిచూచియే చెప్పితిని. కావున నీకు యిష్టమైన ఆసంబంధమును నిశ్చయించుకొనుమన సమాధి సంతసించి యిట్లనె. గురూత్తమా! తమ కన్న మాకు పెద్దలెవరు? మాక్షేమముకోరు దైవస్వరూపులు మీరేకదా! అట్లు తమకు నచ్చి నచో మణికుండలుని తమసన్నిధికి రావించి యిప్పుడే తథాస్తని పించుడు అనెను.

భాస్కరాచార్యులు సంతసించి మణికుండలుని రమ్మని వర్తమానమంపెను. గురువునానతిచే మణికుండలుడు చను దెంచి గురువులకు నమస్కరించి సమాధిని యోగక్షేమముల

నడిగి గురుమూర్తికిట్లనెను. మహాత్మా! నన్ను రావించిన కారణ మేమి? యనెను భాస్కర గురుదేవులు యిట్లనెను. నాయనా! మణికుండలా! నీకొక శుభవార్తజెల్పుటకై రావించితిని. నీకో మార్తె కుసుమాంబ వివాహ యోగ్యత కలదియై యున్నదిగదా, నీకును తగిన బాంధవ్యము ఇంతవరకు నిశ్చయము కాలేదు. గావున నేనొక్కటి నిశ్చయించితిని యేమన ఈసమాధిని నీవెఱుం గుదువు ఈ దేశము ధార్మికుడు, భక్తశిఖామణి, సమస్త ఐశ్వర్యసంపన్నుడు లేక లేక దైవానుగ్రహంబున యీతనికి కుసుమాఖ్యుడు గల్గి విద్యావినయ సంపన్నుడై, బుద్ధిమంతుడై వంశోద్ధారకుడని మన్ననల నొందుచుండెనని నీకును విశదమే. కాన నీకొమార్తె కుసుమాంబను ఆకుసుమాఖ్యునికొసంగి సాలం కృత కన్యాదాన మొనర్చిన సుభగకులములు తరించును. మీదు మిక్కిలి అడంపత్యము సర్వలక్షణ యుక్తముగా నుం డును అని నాకు తోచుచున్నది. అవిషయమున నీయభిమతం బును దెలియగోరి నిన్నిందు రావించితి యేమందువు? అనెను.

మణికుండలుడు గురుదేవుని వాక్యములు విన్నంతనే పర మానందమొంది యిట్లనె. స్వామీ! మీవాక్యములు అమృతోప మానములు మీయాజ్ఞ దైవాజ్ఞ, నాకు యీ సంబంధము యెం తయు సంతోషము. కుసుమాఖ్యునివంటి యల్లుడు నాకు లభిం చుట నాపూర్వ పుణ్యమువిగాని వేఱుగాదు. మీకును ఈసమాధికి సమ్మతమైన నేను కృతార్థుడననెను. సమాధియు సంతోషమున యిట్లనెను. మణికుండలా! మనకందఱకు భాస్కర గురుదేవుని యాజ్ఞ బ్రహ్మానందము. నీతోవియ్యము నాకెంతయు ముదావ హము. నేసును సమ్మతించితిననెను.

భాస్కరాచార్యులు వారిర్వురి యనుకూలముగాంచి సంత సించి దివ్యమైన యొక లగ్నము నిశ్చయించి దెల్పెను. అంత వారిర్వురు తమ విలయంబులకేగి, ఈవివాహ విషయము తమ వారికెఱిగించి వారి యామోదమునుకూడ పొంది పెండ్లి ప్రయత్నము లొనరించిరి. సుముహూర్తము సమీపించెను. సమస్త వైభవములతో వేదమంత్ర యుక్తముగా భాస్కరాచార్యాధిపత్యమున కుసుమాఖ్య కుసుమాంబలకు కల్యాణ మహోత్సవము జరిగెను. యిరుతెగలవారు సమస్త కట్నకానుకలు జరుపుకొని విందుభోజనములుచేసి బీదలకు అన్న వస్త్ర ధన దానములొనరించి అదాంపత్యముగాంచి ప్రజలందఱు వేనోళ్ళ కొనియాడిరి. కుసుమాఖ్య కుసుమాంబలు లక్ష్మీనారాయణులవలె వెలుగొందిరి. సమాధి కొడుకును కోడలును చూచుకొని మురిసిపోయి సంసార భారము కుమారునకు యిచ్చి, భార్యయైన సుగుణతో, భాస్కరాచార్య యనుమతి నొంది వానప్రస్థాశ్రమము చేరెను.

కుసుమాఖ్యుడు తనయిల్లాలితో గృహస్థాశ్రమ ధర్మంబులు నిర్వర్తింపుచూ, అతిథి అభ్యాగతుల పూజింపుచు, దాన ధర్మ పరోపకార పారీణుడై సదా దైవచింతన చేయుచుండెను.

కుసుమాంబయు నిరంతరము గౌరీపాదపూజ లొనర్చుచూ పతియే దైవముగానెంచి గృహస్థ ధర్మములలో పతికి చేదోడుగా నిలచెను.

భాస్కరాచార్యులు కుసుమాఖ్యునితో యొక్కనాడిట్లనియెను. నాయనా! భగవానుడైన పరమేశ్వరుడు వగరేశ్వరుడను పేర మీవంశమున చంద్రార్కము రక్షించుటకై లోకమునవెలసి యుండునని మున్ను దెల్పెను. నీవు ఆభగవానుని యాజ్ఞను

యిప్పుడు పాలించవలెను ఎట్లన అదేవదేవునకు దివ్యాలయం బును పార్వతీమాతకునూ, జనార్దనదేవునకును, లక్ష్మీమాతకును దివ్యాలయ నిర్మాణమొనర్చి యాదేవమూర్తులనునిల్పుము. నీజన్మ తరించును లోకమెల్ల ఆదేవమూర్తుల గొల్చి జన్మలు సార్థకం బొనర్చుకొందురనెను.

గురుదేవుని వాక్యములు విన్నంతనే కుసుమాఖ్యుండు బ్రహ్మానందమొంది యిట్లనెను. మహాత్మా! మీయుపదేశమువల్ల నాకెంతయో సంతసము గల్గినది. నాక్షేమమునకై తాముదెల్పిన విధానమునకు నేనెంతయో కృతజ్ఞుడను మీయాజ్ఞ మీఅక యిప్పుడే యేతత్ప్రయత్నమునకు పూనుకొనెదననిదెల్పి యిల్లు చేరి యావార్త కుసుమాంబ కెఱిగింప నాయిల్లాలును కడుంగడు సంతసించెను. కుసుమాఖ్యుడు వెంటనే శిల్పులను రావించి దేవతాలయ నిర్మాణంబునకు నాజ్ఞయొసంగి అందులకు కాదగిన ద్రవ్యమును నొసంగెను. పనివారలు రాత్రింబగళ్ళు అత్యంత శ్రద్ధాభక్తితో ఆలయ నిర్మాణ మొనర్చుచుండిరి. శిల్పులు తమ కళానైపుణ్యము నంతయు వినియోగించి ఆలయములను సకాల మునకు పూర్తిగావించిరి.

భాస్కరానుమతంబున కుసుమాఖ్యుడు పదునెనిమిది పట్టణ వాసులను రావించి వేదమంత్ర పూరితముగ ఆయా భగ వత్స్వరూపములను ప్రతిష్టింపజేసెను. ఆలోకకల్యాణ మూర్తు లనుగాంచి సేవించి సమస్త జనులు ఆనందవారాశిలో నోలలాడిరి. కుసుమాఖ్యుడును తన జన్మ సార్థకమయ్యెనని యెంతయో సంతసించెను. కుసుమాఖ్యుడును, కుసుమాంబయు ప్రతి

దినంబు ఆదేవతామూర్తుల సేవించుచూ, పూజలొనర్చుచు పరితృప్తి నొందుచుండిరి.

కుసుమాంబ నిత్యమూ పార్వతీమాత సన్నిధిగి షోడశోపచారంబుల పూజించి యిట్లు ప్రార్థించును. మాతా! భగవతీ! లోకపావనీ! నీవు నాయిలవేల్పువు నీసేవకన్న నాకన్యచింతయే లేదు. నీకరుణలేక సృష్టి నటింపబాలదు. బ్రహ్మాదిదేవతలు నీయాజ్ఞావర్తులు. నిన్ను సేవించు భక్తులకు యేకొరంతయుగల్గదు. నానాధునకు నిరంతరము అభ్యుదయము ప్రసాదింపుము. అని ప్రార్థించుచుండును. కాలచక్రము క్రమముగా గడమ చుండెను. కుసుమాఖ్యునకు కుసుమాంబకు కూడా వయస్సు చెల్లుచుండెను. కాని వంశాంకురమైన సంతాన భాగ్యంలేదు. ఆవిషయమై వారు అప్పుడప్పుడు విచార మొందుచునేయుండిరి. ఒకనాడు కుసుమాంబ తననాధునితో యిట్లనెను. ప్రాణేశ్వరా! మనకు యెంతోకాలము గతించినది కాని సంతాన భాగ్యము కలుగలేదు. నాతోడి కాంతలందఱూ పుత్ర పుత్రికావతులై యెంతయో యానందమనుభవించుచున్నారు. నాకట్టియోగ్యత లేకపోయినది. నేనెంతపాపిని గొడ్రాలనునైతిని. ఈవిషయమై యహర్నిశంబులు నాహృదయము కుమిలిపోవుచున్నది. ఎన్నినోములు నోచితిని, ఎన్నివ్రతములు లాచరించితి, ఎన్ని దానధర్మములొనర్చితిని, ఎంత దేవతాపూజలొనర్చితిని ఏమిఫలము. ఒకసేవయైనను ఆఫలము ప్రసాదింపలేదు. నిరంతరము ఆపార్వతీ పరమేశ్వరుల నారాధించి జపించి స్తోత్రించినను వారి కరుణ గల్గలేదు. దయామయులనియు, భక్తాభీష్టప్రదులనియు, ఆశ్రితజనరక్షకులనియు నమ్మి సేవించితిమికదా! ఏదీ

అపార్వతీ పరమేశ్వరుల భక్తసంరక్షణ వీరీవారిదయ అక్కట్టా! నమ్మిన పాదసేవకులకీపాటి ఫలంబు ప్రసాదింపరైరి. ఎంత నిర్దయాత్ములు నాసేవలన్నియు నిష్ఫలము. నాయైశ్వర్యము లన్నియు అడవి గాచిన వెన్నెలవలె వృథాయయ్యె, అని అనేక విధముల విచారించు యిల్లాలిని బుజ్జగించి కుసుమాఖ్యుడు జ్ఞానమూర్తిగాపున శాంత వచనంబుల యిల్లాలితో యిట్లనెను.

ప్రాణేశ్వరీ! కుసుమ! నీవెంత వెఱ్ఱినానవు నాకుమాత్రము సంతాన వాంఛలేదా? మనకింక మంచి దినములు రాలేదు. అంత మాత్రమున భగవంతుని నిందింపవచ్చునా? పార్వతీ పరమేశ్వరులు నిశ్చయముగా కరుణామయులే, భక్తుల గువారు తమ కాలమంతయు వినియోగింతురుకాని భక్తుల కర్మమునకు భగవానుడు కర్తగాడు. మనపూర్వపుణ్యము యీ విధముగానున్నది. మన యోగము మంచిదైన మఱొక నాటికైననూ అభాగ్యమును పొందగలము. కావున దైవముపై కినియక శాంతింపుము. ఊరడిల్లుము అనెను. పతి శాంత వచనంబులు విని కుసుమాంబ యిట్లనె. నాథా! మీరు పురుషులు కావున ధైర్యమవలంబింతురు. నాకట్టి మనోధైర్యము వహింతుమన్ననూ నిలువకున్నది. నాహృదయములోని బాధ మీకేమితెలియును. పురిటివేసము ధరించిన పుణ్యాంగనుగాంచినప్పుడు బారసాల పీటపై కూరుచుండిన భాగ్యశాలిని చూచినప్పుడు పెండ్లిపెద్దక పందిళ్ళు కంట గన్పడినప్పుడు కోడండ్రు అల్లుండ్రు అత్తవారిండ్లకు వచ్చినప్పుడు నామనమెంత కుంగి కృశించిపోయి అట్టి భాగ్యమును పొందనైతినేయని యెంత క్షోభిల్లుచున్నదో మీకెఱుక రాదు. ప్రాణేశ్వరా! నేనీదుఃఖముతో అహోరాత్రములు అల్లాడి

మరణించుట నిశ్చయము. నేను తమ పాదదాసిని గాన నాయందు దయయుంచుడు నేను మీకొక్క సంగతి విన్నవించెద నట్లొనర్పుడు. ఏమన నాకు సంతానఫలము గల్గకుండుట తామని నట్లు నాకర్మఫలమే? ఐననూ, సంతానములేకున్న వంశము నిలచిపోవును. "అపుత్రస్యగతిర్నాస్తి" యన్నట్లు మనకు సద్గతి గల్గదు. గావున తాము అన్యధా భావింపక, వేఱొకకాంతను పరిణయంబాడిన ఆమె గర్భమునందైన సంతానఫలముగల్గి వంశ వృద్ధి యగునేమోయని యాశగల్గుచున్నదిగాన మీరట్లొనర్పుడు. పురుషుడు మఱల మఱల వివాహమొనర్చుకొనుట వేదవిహితమే కదా! యనెను. కుసుమాంబ వాక్యములువిని కుసుమాఖ్యుడు చిరునవ్వునవ్వి యిట్లనెను.

ప్రియురాలా! నీవెంతటి బేలహృదయవు. నీమాటలు నాకు నవ్వువచ్చుచున్నవి. నీ యాలోచనము మెచ్చదగినదికాదు. యేమందువా? నీమాటచొప్పున నేను వేఱొకకాంతను వివాహ మాడితిననుకొనుము. ఆమెకు కూడ సంతతి గల్గకున్నయెట్లు? యింకొకతెను పెండ్లాడమందువా? ఎంతటి వెఱ్ఱి ఆలోచనము. ఏది ఎట్లయినను మనకు ప్రాప్తము కల్గిన నీగర్భముననే సంతతి గల్గి వంశము నుద్ధరింపవలెను. లేదా పోనిమ్ము. అంతియేగాని నాయేకపత్నీ వ్రతమునకు భంగము రానీయను. నీవెఱ్ఱి మొఱ్ఱి యాలోచనలు మాని దైవసేవల కాలము వెళ్ళబుచ్చుము అని దెల్పెను. పతిమాట కెదురాడలేక కుసుమాంబ మిన్నకుండెను. కుసుమాఖ్యు డొకనాడేకాంతమున భాస్కరాచార్యుల సమీపంబున కేగి పాద పద్మములకు నమస్కరించి యిట్లు బల్కెను.

గురుదేవా! ఎన్నిదినంబుల నుండియో నా మనంబున నొక్క చింత నాటుకొని యున్నది. దానిచే నామనంబునకు శాంతి లేదు. అయ్యది మీదయవల్ల తీరునేమోయని యాశగల్గినది యేమందువా! నాకు సకలభోగభాగ్యములుగల్గియు సంతానము లేకుండెను. నాతో యీవంశమంతరించునని విచార మొందు చున్నాను. నాకు వయఃపరిపాకము తప్పిపోవుచున్నది. సంతాన హీనులకు సద్గతి గల్గదని శాస్త్రవాక్యములు బల్కుచున్నవి. మీరు సర్వజ్ఞులు, త్రికాలజ్ఞులు నాకు సంతానభాగ్యము లభించునో? లేదో? దయయుంచి తెల్పుడు. అని ప్రార్థించెను.

కుసుమాఖ్యుని హృదయతాపమును భాస్కరాచార్యులు గుర్తించి యిట్లనెను. నాయనా! విచారింపకుము. నీవును బుద్ధి మంతుడవు సర్వము దైవాధీనమని తెలిసినవాడవు. నీకు సంతాన యోగము కలదని దృఢముగా చెప్పగలను. గాని అద్దానికై నీవొక కార్య మొనరింపవలయును.

పూర్వము సాకేతనగరము పాలించు దశరథమహారాజు సంతానహీనుడై చాలాకాలము గతించి వశిష్ఠమహామునితో నీవలెనే ప్రశ్నించెను. అంత నాముని యోచించి దశరథునిచే పుత్రకామేష్టియను యాగమును చేయించెను. అయజ్ఞఫలమున దశరథునకు నలుగురు పుత్రులు గలిగి ఆనందమొందెను. అచరిత్రము నీవును విన్నదేకదా! కావున నామాటవిని నీవును పుత్రకామేష్టియజ్ఞము చేయుము. తప్పక సంతానఫలము కల్గును. పితృదేవతలు తరింతురు. వంశము వృద్ధినొందును అని దెల్పెను.

గురుదేవుని వాక్యములువిని కుసుమాఖ్యుడు సంతసించి మహాత్మా! తాము సెలవిచ్చినది సత్యమేగాని నావంటివా డా యజ్ఞముసేయ సమర్థుడగునా! అట్లయిన అందులకగు ద్రవ్య

మెంతయైన వెచ్చించెదగాని తాము పూనుకొని ఆయాగము నాచే చేయించి క్రతుఫలము నేననుభవింపచేయ మీపు కరుణింపవల యునని ఈశిష్యునికోరిక ఏమందురు! అనెను. భాస్కరా చార్యులు సంతసించి నాయనా! సంశయింపకుము పరమేశ్వ రుడు కరుణామయుడు నీయంతున్నాడు. నేను నాచేతయినంత చేయుదును. అందులకై దివ్యముహూర్తమును నిర్ణయింతునని చెల్పి, కొంతతడవు యోచించి శుభస్కరమైన ముహూర్తము నిర్ణయించి తెల్పెను. కుసుమాఖ్యుడు వెంటనే గృహంబునకేగి యా సంతోషవార్త కుసుమాంబ కెఱిగింప నామె పొంగిపోయెను.

కుసుమాఖ్యుడు వెంటనే శుభలేఖలు వ్రాయించి బ్రాహ్మ ణోత్తములచే పదునెనిమిది పట్టణవాసులను ఆహ్వానింపబంపెను. పరిచారికా జనంబులచే గోదావరీ నదీతీరంబున గొప్ప గొప్ప పండిళ్ళు వేయించెను. యజ్ఞమునకు కావలసిన సంభారము నెల్లను సిద్ధమొనర్చెను. మఱియు దేశ దేశముల వారందఱని రావలయునని కబురంపెను. ముహూర్త సమయమునకు వేద మయులైన ఋత్విక్కులను భాస్కరాచార్యులు రావించెను. తాను అధ్వర్యుయి వహించెను. కుసుమాఖ్యుడును కుసుమాం బయు కంకణముల ధరించి యజ్ఞేశ్వరుని సన్నిధి యుచితా సనముల గూర్చుండిరి. సమస్త బంధు మిత్రులు యజ్ఞమునకు చనుదెంచిరి. యజ్ఞము మహా వైభవముగా లక్షణయుక్తముగా జరుగుచుండెను. అహీనాత్రములు అన్నసత్రము అఖండ ముగా నడచుచుండెను. ఆజ్యాహుతులచే యజ్ఞేశ్వరుండు పరి తృప్తినొందుచుండెను. యజ్ఞము క్రమంబుగా జరిగెను. హవి ర్భాగము ఆయాదేవతలకు చెల్లించిరి. అనంతరము యజ్ఞేశ్వ

రుండు సంతసించి యితరులకు నదృశ్యరూపమున భాస్కరా చార్యునకు ప్రత్యక్షమై పాయస పాత్ర నొసంగి చనెను. గురు దేవుడు సంతసించి యద్దానిని కుసుమాఖ్యున కొసంగెను. సభకు లెల్లరు జయ జయ ధ్వానములొనర్చి సంతసించిరి. కుసుమా ఖ్యుడు పరమానంద భరితుడై ఋత్విక్కులకు కోరినంత ధన కనక వస్తు వాహన భూదానంబులిచ్చి తక్కుంగలవారికి తగిన ధర్మంబులన్నియుసల్పి బంధుమిత్రులను యుచితరీతి సత్క రించి భాస్కరాచార్యునకు ప్రదక్షిణనమస్కారంబుసల్పి యిట్లనె గురుదేవా! ఇదియంతయు మీయాశీర్వచన ప్రభావము ఈశిష్యు నిపై తమకింతటి దయగల్గి యీ పవిత్రఫలము నందజేయుటచే నేను మీకాజన్మము కృతజ్ఞుడను అని అనేక విధంబులనుతించి సంతృప్తిగా సత్కరించి శుభసమయమున నాపాయసమును కుసుమాంబకొసంగెను. కుసుమాంబయు అత్యంత సంతోష స్వాంతయై భగవతి జగదంబను భక్తిగాపూజించి, పుణ్యాంగనల నర్చించి పుష్ప, ఫల, వస్త్రగంధభూషణంబు లొసంగి వారియాశీ స్సులంది పవిత్రమైన పాయసమును భక్షించెను.

కొన్ని దినంబులకు కుసుమాంబ గర్భము ధరించెను. అవార్తవిని సమస్త బంధువులు సంతసించిరి. కుసుమాఖ్యుని యానందమునకు మేరలేదు. అయిల్లాలు గర్భము ధరించినప్పటి నుండియు లోకమాత పార్వతిని నిరంతరము యిట్లుప్రార్థించును. అమ్మా! భగవతీ! దయామయీ! లోకమాతా! నీకరుణవలన యీఫలము గాంచగల్గితిని గాని యీదానురాలి ప్రార్థన మొండు గలదు. నీవే నాగర్భమున జనించిన నేనెంతయో సంతసింతును. నాకదియేకోరిక మేనకాదేవి నిన్నుగని యెంత ధన్యురాలైనది.

నాకును అట్టి భాగ్యమును ప్రసాదింపవా జగజ్జననీ! నీవు సంకల్పించిన లోటేమున్నది. నీవు దయనింపిన నీభక్తులకు కొఱత యేమున్నది గౌరీ! హైమవతీ! తల్లీ! యీదాసురాలి ప్రార్థనము చిన్నబుచ్చకుము.

అని అనవరతము ధ్యానించుచుండెను. కుసుమాంబికకు మూడవనెల గర్భము నిండెను అప్పట్టున ఆమెకు సమస్త మధురపదార్థములపైనను అన్నముపైనను అహిత మేర్పడెను. ఏది భుజించినను వెళ్ళబోసుకొనుచుండెను. మంటపై భ్రాంతి గల్గెను. భూతిపై కోర్కెజనించెను. చుట్టపక్కములు అనేక వేడుకలు చేయుచుండిరి. క్రమక్రమముగా కాలము గతించెను. కుసుమాంబకు నవమాసంబులు నిండిపోయెను. గర్భభార మెక్కువయ్యెను. శరీరమంతయు నీరుపట్టుటచే నడకలు మందగించెను. మోము వెలవెలబారెను. అంతనొక శుభముహూర్తంబున కుసుమాంబ స్వల్పముగా ప్రసవవేదన ననుభవించి యొక చక్కని కుమార్తెను గాంచెను. అతరువాత నొక కుమారుని గనెను. అపుత్ర పుత్రికలు వైశాఖమాస శుక్లపక్ష దశమి శుక్రవారము పునర్వసు నక్షత్రమున గ్రహములన్నియు శుభస్థానములనుండ జన్మించిరి.

ఆవార్త వినినంతనే కుసుమాఖ్యుని యానందము మేర లేదు. వెంటనే సమస్తజనంబులకు అన్నదానం బొనరించి బ్రాహ్మణోత్తములకు సువర్ణాది దానంబు లొసంగి, మధురఫలంబులు దెప్పించి సమస్తజనంబులకు పంచి, దివ్య వాద్యములు చెలరేగ, పుత్రోత్సవము చేయించెను. అనంతరము పురుడు తీరినంతనే భాస్కరాచార్యుని రావించెను. గురుదేవుడు ఆబాల

బాలిక తీయగాంచి దైవాంశజులని గుర్తించి, జాతకర్మ మొనర్చి, ఆబాలునకు "విరూపాక్షుడు" అని నామకరణమొనర్చి బాలికకు వాసవ వసువుల వరప్రసాద జనితయగుటచే "వాసవి" యని జగదంబ యంశమున కన్యగా జన్మించుటచే "కన్య" అనియు నామకరణ మొనర్చెను.

ఆబాల బాలికలిర్వురు కుసుమాఖ్యుని గృహంబు పావన మొనర్చునట్లు కలకలలాడుచు, శుక్లపక్ష చంద్రరేఖవలె వృద్ధి నొందుచుండిరి. కుసుమాంబ యెన్నియో దినంబులనుండి తాను పడిన దుఃఖము తీరెనని బ్రహ్మానందమొందుచు తన యదృష్టము మెచ్చుకొనుచు పార్వతీదేవి భక్తులపై చూపిన దయకు అభగవతిని నిరంతరము పూజించుచు కొమార్తె కొమారులతో ప్రొద్దుబుచ్చుకొనుచు ఆబాల బాలికలకు పన్నీట జలకము లాడించుచు, బొట్లు దిద్దుము కాటుకనలందుచు, అగరు ధూపంబుల వేయుచు, స్తన్యపాన మొసంగి తొట్లనుంచి జోలలు పాడి నిద్దురబుచ్చుచు కాలమంతయు ఆబిడ్డలతోడనే గడపు చుండెను. కుసుమాఖ్యుడును ఆబిడ్డలను ప్రసాదించిన పరమేశ్వరుని భక్తి భావంబున పూజించి స్మరించుచు ఆబిడ్డలతో ఆనందముగా కాలము గడుపుచుండెను. క్రమముగా బిడ్డలుయిర్వురు ఐదు వత్సరముల ప్రాయులైరి. విద్యాభ్యాస మొనర్చు సమయము అయ్యాదియేనని కుసుమాఖ్యుడు తలంచెను.

ఒకనాడు కుసుమాఖ్యుడు భాస్కరాచార్యుని సమీపమున కేగి సమస్కరించి స్వామీ! మీకరుణచే నేనెంతయో ధన్యుడ నైతిని. తాము కరుణించి నాచే యాగమొనర్ప జేయకున్న నాకీ పుత్ర పుత్రికా భాగ్యము గల్గదుగదా! ఈశిష్యునిపై తమకు గల

ప్రేమయెంతయో తెలిసికొంటిని. బిడ్డలకు అయిదు సత్సరముల ప్రాయము గల్గినది. అక్షరాభ్యాస మొనర్చుటాచారముగదా! తమ సెలవేమో యెఱిగింపుడని బల్కెను.

కుసుమాఖ్యుని వాక్యములు విని భాస్కరాచార్యుడిట్లనె నాయనా! నీవు కడుంకడు ధన్యుడవు నీపూర్వ పున్నెము మహత్తరమైనది. నీకు జన్మించిన యీకన్య సామాన్య కాంతయని యెన్నటికిని దలంపకుము నీయదృష్టమున లోకమాత పార్వతి యంశమే యిట్లు నీయింట కన్యయై జన్మించినది. యామెయొక గొప్ప మహత్తరశక్తి సమేతయై విరాజిల్లును. నీవు బల్కినట్లు ఈబిడ్డలకు విద్యాభ్యాస మొనర్పవలయును. అందులకై దివ్య ముహూర్తము దెల్పెదనని యోచించి మంచి ముహూర్తము నిర్ణయించి కుసుమాఖ్యునకు దెల్పెను. కుసుమాఖ్యుడు సంతసించి అముహూర్తకాలమునకు వేచియుండి ఆ సమయము రాగానే అఖండమైన వేడుకలు గావించి, శుభసమయమునకు భాస్కర గురుదేవుల రావించెను. గురుదేవుడు ఆబాలబాలికల కిర్వురకు పవిత్రమైన పంచాక్షరీ మంత్రములను వ్రాసి దిద్దించి వారలచే పఠింపింపజేసెను. యీరీతిగ వారు దిన దినంబు పాఠశాలకేగి విద్యల నేర్చుచుండిరి.

సాలంకాయనమని వైశ్యమహర్షులకు కన్యకా విరూపాక్షుల జన్మము తెలిపినంత వారు సంతోషస్వాంతులై యిట్లనిరి. మహామునీంద్రా! మేమెంతయో ధన్యులము. మేము కోరినంతనే శ్రమయనక మాయిలవేల్పు కన్యకా చరిత్రము కడుభక్తిచే వచించుచుంటివి. నీఋణము మేమెన్నిజన్మలకైన తీర్పజాలము. పవిత్రమైన యీదివ్యచరిత్ర వినుచున్నకొలది మా యుల్లంబులు

యెంతయో సంతోషవారాశిలో నోలలాడుచున్నవి. యిటుపై నేమి జరిగినది. వైశ్యుల శాపదగ్ధుడైన చిత్యకంరు డేమయ్యెను. యెచ్చట జన్మించెను. ఆచరిత్ర పూర్ణముగా వచింప ప్రార్థించుచుంటిమనిన సాలంకాయనమునిసంతసించి యిట్లనియె. నాయనలారా! మీరడుగకమున్నే ఆచరిత్యము చెప్పబూనితిని. మీరును మఱువక ప్రశ్నించితిరి సంతోషము. చిత్యకంరుడు వైశ్యశాపమున భూమిపై జన్మించి యేమయ్యెనో ఆచరిత్యదెల్పెద సావధానచిత్తులై పరమేశ్వరు పాద పద్మముల చిత్తంబుననిల్పి యాలకింపుడు. పూర్వము ద్వాపర యుగంబున నర నారాయణులు కృష్ణార్జునులై యవతరించి దుర్మార్గుడైన దుర్యోధనాది రాజలోకంబును సంహరించి ధర్మసంస్థాపన మొనర్చిరి. అార్జునునకు సుభద్రయందు అభిమన్యుడను కొమారుడు గలిగెను. ఆయభిమన్యుడు విరాటపుత్రికయైన యుత్తరను వివాహమాడెను. ఆయుత్తర గర్భవతియైన సమయంబున కౌరవ పాండవ యుద్ధము సంభవించెను. ఆయుద్ధమున నభిమన్యుడు మరణించెను. అభిమన్యు మరణాంతరము ఆయుత్తర గర్భము పూర్తియైయొక కొమారుని గనెను. ఆకొమారుడే "పరీక్షిత్తు" పరీక్షిత్తు పరమ ధర్మ స్వరూపుడు. ధర్మమును నాల్గుపాదములతో కలియుగమున నడిపించెను. ఆపరీక్షిత్తునకు జనమేజయుడను కొమారుడు కలకు. పరీక్షిన్మహారాజొకనాడు వేటకేగి మునిశాపమునొంది యేడుదినములకు పాముకాటువలన మరణింతునని తెలసి, వైరాగ్యమొంది రాజ్యము కొమారుడైన జనమేజయున కొసంగి, శ్రీశుకుని రావించి యేడుదినములలో మోక్షము లభించునట్లు, శ్రీమన్మహాభాగవత పురాణమును అత్యాదరభక్తితో విని అంత్య

దినమున సర్పదష్టుడై చనిపోయెను. తండ్రి సర్పదష్టుడై చని పోవుటచే జనమేజయుండు సర్పకులంబుపై పగబూని సర్ప యాగమొనర్చి పృపంచమునగల సర్పకులమునెల్ల ధ్వంసము గావించెను. అజనమేజయునకు శతానీకుడను కొమారుండు గల్గి చాలాకాలము రాజ్యము పాలించెను. ఆశతానీకునకు క్షేముడను వాడు జన్మించి తండ్రితాతలవలె ధర్మముగా రాజ్యపాలనమొనర్చి కీర్తిగాంచెను. అక్షేమునకు విజయమార్కుడను తనయుండు గల్గెను. ఆవిజయమార్కుడు రాజ్యమును చక్కగా పాలించుచు చారుమతి యను యిల్లాలితో కాపురమొనర్చెను. తొల్లి గంధర్వ రాజైన చిత్రకంరుడు కీర్తి కన్యావ్యామోహంబున వైశ్య బుషు లను బాధింప వారు చిత్రకంరుని భూలోకమున జన్మించి మాకన్యమూలమున తలపగిలి చత్తువని శపించిరికదా ! ఆశాప మునుపొందిన చిత్రకంరుడను గంధర్వుడే జన్మించు సమయము వచ్చినది. అందుచే ఆచిత్రకంరుడు తన గంధర్వ రూపమును విడచి విజయమార్కుని సతి చారుమతి గర్భమున పుత్రరూప మున చేరెను. నవమాసముల యనంతరము చారుమతి ప్రసవించి కొమారుని గనెను. విజయమార్కుడా కొమారునకు "విష్ణు వర్ధనుడు" అని నామకరణ మొనర్చెను.

అవిష్ణువర్ధనుడు దినదిన ప్రవర్ధమానుడై పెరిగి పెద్దవాడై సమస్త వేద వేదాంగముల నేర్చి, ధనుర్విద్యలలో అద్వితీయుడని కీర్తిగాంచి, భుజబలవిక్రమమున సాటిరాజలోకంబు భయమొందు నంతటి శౌర్యముగలిగి తండ్రి యనంతరము సింహాసనము నాక్రమించెను.

ఆవిష్ణువర్ధనుడు పాలించునగరము "పద్మశయన 'పురము అతని పేరువిన్న రాజలోకమెల్ల గడగడలాడుచుండిరి. అతడు తన రాజ్యమునెంతయో విస్తీర్ణమొనరించి, క్రమశిక్షణమున ప్రజలను నడిపించుచుండెను. ఆవిష్ణువర్ధనునకు రాజరాజనరేంద్రుడను నొక పుత్రుడు కలిగెను. విష్ణువర్ధనుడు తన రాజ్యము పాలించు కాంక్షదీరక, దిగ్విజయమొనర్ప సంకల్పించెను.

ఒకనాడతడు యుక్తవయస్సు గల్గిన తన కొమారుడైన రాజనరేంద్రునితో యిట్లనె. కుమారా! రాజులకు సంతుష్టియను నదిలేదు. నేను దిగ్విజయ యాత్రకేగి అఖండ యశమునార్జింప వలెనని కోర్కెజనించినది. నేను మఱలి వచ్చునందాక యీ రాజ్యభారము నీవు వహింపుమనెను. రాజనరేంద్రుడు తండ్రి మాట కెదురాడక సమ్మతించెను. అంత విష్ణువర్ధనుడు తన రాజ్యమున దిగ్విజయయాత్ర చాటింపజేసి సమస్త సమరసైన్యముల సిద్ధము కమ్మని దెల్పెను.

విష్ణువర్ధనుని సేనాపతులు నలుబదివేల అశ్వ సైనికులను ముప్పదివేల గజసైనికులను అరువదివేల కాలిబంట్లను అనేక యుద్ధసామాగ్రులను సిద్ధమొనర్చిరి. విష్ణువర్ధనుడు ఆసైన్యము నెల్ల వెంటనిడుకొని అఖండ బాహు గర్వంబున లోకమునంతయు నవలీలగెల్వగలనను గర్వంబున నుక్కుమిగిలి తూర్పుభాగంబునకు ప్రయాణమయ్యెను. అతని సైనికులు మార్గమధ్యమున పల్లెలపైబడి యాహారపదార్థములు ధనము దోచుకొనుచుండిరి. విష్ణువర్ధనుడు అంగరాజ్యమునచేరి, అభూపతికోటలను తనసైనికులచే ముట్టడింపజేసెను. అంగ భూపతియు రోషంబున తన సేనల పురికొల్పుకొని విష్ణువర్ధనుని డీకొనెను. యుభయ సైన

ములు హోరా హోరిగా పోరాడుచుండెను. జయాపజయం బులు నిర్ణయింప వీలుగాకుండెను. ఇట్లు కొన్ని దినంబులు జరుగ యొకనాటి యుద్ధసమయమున విష్ణువర్ధనుండంగరాజును ముఖాముఖి యెదిరించెను. వారిర్వురు అత్యంత పరాక్రమ మున రణమొనర్చుచుండిరి. ఒకరికొకరు తీసిపోరైరి. కొంత తడవునకు విష్ణువర్ధనుడు తనధనుస్సుండి అంగరాజు రథంబు నకు లంఘించి, అతని మెడబట్టి పడవైచి యొమ్మొకపెరపుచుండి కటికైన బాణమున వానివధింపబూనెను. అసమయమున అంగ భూపతి తనప్రాణములిక నిలువవనియెంచి యిట్లనెను.

విష్ణువర్ధనమహారాజా! శాంతింపుము నన్ను సంహరింపకు నేను యిక ముండెప్పుడైనను నీకు లోబడి యుండెదను. నన్ను విడువుము అని ప్రార్థించెను. రక్షింపు మన్నవానిని శిక్షించుట రాజధర్మముగాదు. గాన తన మనంబున నాధర్మమునెంచి అంగరాజును మన్నించి విడచి అతనితో యిట్లనెను. ఓయీ! నీవు నేడు మొదలు మాయేలుబడిక్రింద మెలంగుచూ యేటేటా పదివేల మొహరీలు కప్పమొసంగ వలయునన అంగరాజు సమ్మతించెను.

విష్ణువర్ధనుడటనుండి సమస్త సైన్యములతో కళింగరాజ్య మున కాలుబెట్టెను. అంగరాజునకు జరిగిన అవమానమును విని యుండుటచే కళింగ భూపతియును విష్ణువర్ధనుధాటి కోర్వక ముందుగనే సగౌరవముగా నాతని కెదురేగి అతనితో సంధి గావించుకొనెను. అట్లే విష్ణువర్ధనుడు వంగదేశాధిపతులతోడను, తక్కుంగల తూర్పుదిక్కు భూపతులతో సంధిగావించుకొని, తన తూర్పుదిగ్విజయమును లోకమున ప్రకటింపజేసి యటనుండి

కదలి దక్షిణదిశకు మఱలెను. ఆ కాలమున దక్షిణదేశము పాండ్య చోళరాజుల పరిపాలనమున నుండెను. వారు చాలా బలవంతులని ప్రతీతి. అట్టి రాజ్యముపైకి విష్ణువర్ధనుడు దాడి వెడలెను. చోళ పాండ్యులు ఉభయులు యేకీభవించి తమసైన్యముల బురికొల్పుకొని విష్ణువర్ధనుని దాకిరి.

ఉభయసైన్యమును పోరాటముసాగించిరి. విష్ణువర్ధనుడు తాను ఆరాజన్యుల నిర్వురందాకి వారితో మహాపరాక్రమమున పోరాడుచుండెను. పాండ్య చోళ సైన్యంబులుకూడా యుద్ధ తంత్రముల నారితేరినవారగుటచే విష్ణువర్ధను సైన్యంబుల కేమాత్రము తీసిపోక పరాక్రమమున పోరాడుచుండిరి.

యుద్ధము ముప్పది దినములు గడచెను. యుభయ సైన్యముల యందును చాలా జననష్టము గలిగినది. విరిగిన రథంబులు, తుండెములైన దేహంబులు, తెగిపోయిన శిరంబులు, మరణించిన గజాశ్వశవంబులు, కుప్ప కుప్పలుగా గూలి రణరంగమెల్ల యమలోకమువలె భయంకరముగా నుండెను.

విష్ణువర్ధనుడు భుజబల విక్రమంబున చోళ పాండ్యులపై తలపడి పోరుచుండెను. వారు తమ తమ శక్తికొలంది పోరు సాగించుచుండిరి. విష్ణువర్ధనుడు సింహనాదం బొనరించి తన శరలాఘవంబున శత్రురాజులపై బాణవర్షంబు గురియింపుచు వారల చేయాడకుండచేసెను. చోళరాజు కవచంబుబిగించి, సారథినివధించి అశ్వంబులద్రుంచి విరథునిగావించెను. తనమిత్రుని పాటుగాంచి పాండ్యభూపతి పరాక్రమంబు సడలి భయము జనించి పళ్లికై పెనుగులాడిన ఫలంబులేదు. ప్రాణములు దక్కించుకొనుట ముఖ్యమని యెంచి వెంటనే సంధి పతాకము యెత్తించెను.

విష్ణువర్ధనుండు యుద్ధమాపి ఆరాజన్యులతో సంధి గావించుకొని వారు తనకు కప్పము చెల్లించునట్లొడంబరుచుకొని యటనుండి రామేశ్వరము జని శ్రీరామలింగేశ్వరుని సందర్శించి, అఖండ భక్తియుక్తముగా పూజలొనర్చి, కొన్నిదినంబులచ్చట సేదదీర్చుకొనిరి.

విష్ణువర్ధన మహారాజు అటనుండి ప్రయాణమై పశ్చిమాభిముఖుడై యవన పుళింద దేశాధీశ్వరులపై కేగెను. వారు విష్ణువర్ధను పరాక్రమంబు అజేయమనియు తమబలంబు అత్యల్పమనియు యెఱింగిన వారగుటచే వృథా ప్రాణాపాయమేలనని యెంచి, విష్ణువర్ధనునితో సఖ్యమొనర్చుకొని యనేక కానుకలర్పించి యేటేట కొంత ధనము కప్పమిత్తుమని యొడంబడిక పత్రము వ్రాసియిచ్చిరి. విష్ణువర్ధనుడు వారలపై పగమాని మిత్రభావంబున వారల గౌరవించెను.

తన పశ్చిమ దిగ్విజయంబు పూర్తిగావించి విష్ణువర్ధనుడు ఉత్తరాభిముఖుడై పాంచాలరాజ్యభూముల ప్రవేశించెను. పాంచాలరాజ్యము పూర్వము మహాపరాక్రమశాలియైన ద్రుపదునిచే పరిపాలితమైనది. ఆరాజ్యమున ప్రస్తుతరాజు బలవంతుడే కాని విష్ణువర్ధనునకు చాలడు. అందుచే పాంచాలరాజుకూడా విష్ణువర్ధనుని దర్శించి యిట్లనెను. రాజేంద్రా! మనమొక్క జాతివారము అట్లగుటచే మనలో మనము కలహించిన మఱొకరికి స్థానమేర్పడును గాన మనము బాంధవ్యము జరుపు కొందమని మర్యాదలు గావించి మణిమయాభరణములు పెక్కు కాన్కలు సమర్పించెను. విష్ణువర్ధనుడును సంతసించి వానితో మిక్కిలి మైత్రిగా మెలగెను.

పాంచాలరాజు విష్ణువర్ధనునకు లొంగుట తక్కుంగల రాజులు తెలిసి మనకండఱకు బలవంతుడైన పాంచాలుడే విష్ణువర్ధనునకు లొంగిపోయెను. మనకేల లేనిపోని విరోధమనియెంచి ఉత్తరదేశ రాజులందఱు అనేక స్వర్ణమణి రత్న కానుకలఁదెచ్చి విష్ణువర్ధనునకిచ్చి వానితో తమమైత్రినింగూడ ప్రకటింపజేసిరి. విష్ణువర్ధనుడు సంతసించి తనదిగ్విజయము మహావైభవముగా జరిగినందులకు మనంబున పొంగిపోవుచూ వారందఱను గౌరవించెను. విష్ణువర్ధనుని దిగ్విజయవార్త లోకమంతయు వెల్లడియయ్యెను. అనాటినోజులలో అతనిపేరువిన్న భయమొందని రాజన్యుడు లేనేలేడు. అట్టి సద్యశము నార్జించి తన దిగ్విజయ యాత్ర పూర్తిగావించుకొని విష్ణువర్ధనుడు తన మంత్రి సామంతులతోడను, సమస్త సైన్యంబులతోడను మఱలి నిజనగరంబునకు పోవు ప్రయాణమయ్యెను. విష్ణువర్ధనుండిట్లు సైన్య సమేతముగా వచ్చుచుండ ఆరాజేంద్రునకు మార్గమధ్యమున పరమ పవిత్రమైన గోదావరీ నదీమతల్లి గన్పించెను. అంత నారాజు సకల సైన్యములతో ఆనదీమతల్లియందు స్నానమాడి యెన్నియో దానములు సల్పి యటనుండి ప్రయాణము సాగించి ఆనదికి సమీపసగరమైన పెనుగొండ పట్టణమును గాంచెను. ఆహా! శిల్పకారుని చిత్రమేమోకాని ఆపెనుగొండ పట్టణ వైభవము సామాన్యమానవులు వర్ణింప సాధ్యముగాదు. స్వర్ణమయమై ఆకాశమును చుంబించునట్లు దీర్ఘములైన గోపుర రాజములును, ఆగోపుర సమీపమున యెత్తైన ప్రాకార కుడ్యమును చెంత యెంతయో లోతుగల్గిన అగడ్తలును, ఆప్రాకారంబులపై యెత్తైన కోట బురుజులును, ఆపట్టణముచుట్టునూ చంప

కాశోకపున్నాగజాజి కరవీర మల్లె విరజాజి చామంతి పాటలాది సుగంధ పుష్పజాతులతోడను, మధుర ఫల సమన్వితమైన వృక్షములతో నిండిన సుందరోద్యానములును గలిగి భూలోక స్వర్గమన్నట్లు సమస్త ధన కనక వస్తు వాహనరాసులచే విలసిల్లు ఆపెనుగొండ పట్టణము విష్ణువర్ధనుని కన్నులకు చూపట్టెను.

మహారాజైన విష్ణువర్ధనుడు తానెన్నడు అట్ట సుందర నగరంబెందునూ చూచి యెఱుంగ కుండుటచే అత్యంతాశ్చర్యము నొంది తానా పురమంతయు వీక్షింప కోరికగల్గి తన సైన్యములతో అపుర సమీపమున కేగెను. విష్ణువర్ధనుడు తమ పట్టణ సమీపమునకు వచ్చెనని పెనుగొండ వైశ్యబృందముకెల్ల వెల్లడి యయ్యెను. పెద్దయైన కుసుమాఖ్యుడు రాజు చనుదెంచినప్పుడు గౌరవించుట ప్రజల ధర్మమనియెంచి తనవారిని వెంటబెట్టుకొని మేళతాళములతో యెదురేగి సమస్త గౌరవంబులొనర్చెను.

కుసుమాఖ్యుడు విష్ణువర్ధనున కిట్లనెను. రాజచంద్రమా! మీరుమాకు మిక్కిలి యిష్టులు మీరాక మాకెంతయో సంతసము మీరు మానగరంబున నేడు విడిదిసల్పి మాయాతిథ్యము స్వీకరించి మమ్మానందింప జేయుడనెను. విష్ణువర్ధనుడు తానును పట్టణము చూడ వేడుకగల్గినవాడగుటచే కుసుమాఖ్యుని మాటకు సమ్మతించెను. కుసుమాఖ్యుడు విష్ణువర్ధనుని చూరి వెలుపల నున్న సుందరోద్యాన మందిరమున విడియజేసి ఆతని మంత్రి సామంత సైన్యములందఱికి వేఱు వేఱు నరగము వెలుపలనే విడుదుల నేర్పఱచి వారికి భోజన మజ్జనాది సదుపాయంబు లొనరించి రేపు పురప్రవేశమునకు దయచేయుడని రాజునకు దెల్పి యాతని యనుమతిగొని తనవారితో పురంబునకేగి తమ పరి

వారంబును బిలచి పురమెల్ల శృంగారింపుడని ఆజ్ఞ యొసంగెను. వారును ఆపెనుగొండ పట్టణమును అఖండ చిత్ర విచిత్ర వేష ములతో అలంకరించిరి. ఆనాటి పెనుగొండ పట్టణ వైభవము అమరావతికన్న మిన్నగా నున్నదని చెప్పుట అతిశయోక్తి కాదు.

పుర శృంగార మైనంతనే పంచాయతులు తనుమూళ్ళాన కనిగించిరి. అంత కుసుమశ్రేష్ఠుడు తన వారి నందరి పెంటబెట్టు కొని ప్రభునన్నిధికేగి, తామి మానగరములో ప్రవేశించి అందలి వైభవంబులు తిలకింప గోరుచున్నామనెను. విష్ణుపర్వనుడు సంతసించెను. అంత పట్టపు పెనుగుపై యంబారువేయించి అందు స్వర్ణాసనము లలంకరింపజేసి అందు విష్ణుపర్వనుని కూరుచుండజేసిరి. తక్కుంగలవారినెల్ల యుచిత వాహనములపై నెక్కించిరి. ఉత్సవము కడు వేడుకగా జరుగుచుండెను. సమస్తమైన భేరీ మృడంగ పటహ ఘోషాది వాద్యంబులును, స్ఫురద్వ్యాపకులైన దేవదాసీ జనన్నృత్యగీతాభినయంబులును, శ్రవణానందకరంబైన బాజా భజంత్రీ వాద్యంబులును, వెదమూర్తు లైన భూసురోత్తముల స్వస్తివాచకంబులును, మంచిమాగధుల జయజయ ధ్వానంబులును, టక్కాలు పిక్కటిల్లజేయు ఘరంగీ మ్రోతలును, కన్నులు మిటుమిట్లుగానజేయు విచ్చుతో కాంతుల తోడను ఉత్సవంబు పురప్రవేశ మొనర్చెను. పల్లకి తోరణ మాణతోరణ, రంగవల్లి యొగ్గుగొలుపుచును, ఎడతెగకుమాయు హరుషమైన సుగంధ కర్పూరతాంబూలతతులతోడను, అనుపమానమైన యపూర్వ విభవమును విష్ణుపర్వనుడు చూచి ఆయా ప్రభువుల నెల్ల నైపుణ్యమునకు తన హృదయములోను మెచ్చుకొనుచూ, అం దందు తనకు రాజలాంఛన మ్మొకటుగా లేనందు కర్ధుడై

నీరాజనంబులు గొనుచు మేడలపైనుండి పుణ్యాంగనలు తనపై జల్లు లాజలు, పుష్పములు మొదలగు గౌరవంబులకు ఆసం దించు చుండెను.

ఉత్సవము క్రమంబుగా కుసుమాఖ్యుని మంచిరమునకు ముందునిలచెను. ప్రభువుకు నీరాజన మొసంగుట ధర్మయుక్త మనియెంచి, కుసుమాంబ తన ముద్దుబిడ్డయు, యౌవనవతియు నైన వాసవిచేతికి వసంతము నీరాజనముగల కనకపు పళ్లెర మొసంగెను. వాసవి తల్లి యాజ్ఞ ప్రకారము అకపురపు నీరా జనము రాజున కొసంగుటకై తనదివ్య సౌధంబునుండి వాకిట ప్రవేశించెను.

మందగమనమున పచ్చుచున్న వాసవిని విష్ణువర్ధనుడు చూచెను. వాసవియు హారతి నొసంగి వెంటనే లోనికేగెను. విష్ణువర్ధనుడు ఆయౌవనవతిని గాంచినంతనే చైతన్య విహీనుడై వెఱ్ఱివానివలె ఆమెవైపునే చూచుచుండెను. తాను రాజసనియు జరుగునది ఉత్సవమనియు మఱచెను. తన సమీపమునున్న వారితో యిట్లనెను.

ఆ బాల ఎవ్వరు? అనెను.

మహారాజా! అమె మాకుసుమాఖ్యుని కుమార్తె వాసవి కన్య అనిరి.

ఆమెకు వివాహ మైనదా? అనెను.

లేదు – అనిరి.

ఉత్సవము జరిగిపోయినది. విష్ణువర్ధనుని మఱల యు ద్యానవనమున జేర్చిరి. ఆతడుద్యానవనమున చేరి తన హృద యంబున నిట్లు విచారించెను.

ఆహా ! ఏమీ యాజగన్మోహనాకారము అది మానవకాంత కాదు దివ్యాంగన. బ్రహ్మదేవుడు చక్కదనమంతయు ముద్ద గావించి యీకప్పు గంధిని సృష్టించియుండును. లేకున్న యిట్టి విలాస మెండైన గలదా ? కొరా ! రంభాది యచ్చరలైన ఆబాల నుందు నిలువతరమగునా రు. ఏమీ అచంద్రబింబము వంటి మోము కమలములబోలు ఆకన్నుగవ మన్మథు శరంబులవంటి యాభ్రూగంటి చూపులు దొండపండువంటి యాయధరము. సన్నని యానడుముతీరు అయ్యారే ! ఆజగన్మోహనాకారము నెంతని వర్ణింపగలను. ఏమైననుగాని యాయింతిని చేపట్టకున్న నా జన్మము నిష్ఫలము నాదిగ్విజయమేల ? నారాజ్యమేల? తుదకీ జీవమేల ? ఏమైనను సరియే యాలేమ పాణిగ్రహణంబున గాని నాయాత్మకు శాంతి గల్గదు. అని తలంచి మంత్రియైన విజయసింహుని రావించి యాతనితో యిట్లనియెను.

అమాత్యచూడామణి ! ఉత్సవసమయమున నాకు నీరాజనం బొసంగిన కుసుమాఖ్యుని కొమార్తె వాసవినిచూచితివికదా! ఆమె జగన్మోహనవిలాసము నన్నొక పిచ్చివానినిగా చేసినది. ఏమైనను నేనామెను పెండ్లియాడనిది జీవింపబాల. ఆహాహా ! లోకంబున నిట్టి సర్వాంగ సుందరిని యెంచైనను చూచితిమా ? సచివుడా ! నాకొక మేలుచేయవలెను. నీవెగి యా కుసుమాఖ్యు నకు యెట్లయినను బోధించి యాకన్నెను నాకు వివాహ మొన రించునట్లు చేయుము అనెను.

విజయసింహుడు రాజునకుగల్గిన దుర్బుద్ధికి తనమనంబున నిట్లు దలంచె కొరా ! ఏమి యాతని దుస్సంకల్పము. మహారాజై యుండి ప్రజలను బిడ్డలవలె పాలించు ధర్మంబెఱింగి తాను

యింతటి యవివేకమునకు నిన్నుతూటయా, తానే యీపని నెన
ర్చిన యిక ప్రజలసంగతి వేరుగ చెప్పనలయునా ? అయినను
కొంత మండలించి చూచెదను ! వరాంగ్ రాణితో యిట్లనెను

పృభు-ప్రమా ! నాదొలయందని చిత్తగింపుడు. రాము బుద్ధి
మైన చంద్రశేఖరుని మున్న బలి బీర నృపాలుడు యున్నప్పుడు
యినను కళ్ళారగా యిట్టి [illegible] మమ్మెరా ? తాయొక్కడ ?
వారెక్కడ ? [illegible] తంతను [illegible] యొక్కడ ? [illegible] పా
థ్యము. సాటి రాజులు నిన్ను [illegible] లాంఛనాలు లైయుండి
వైశ్యస్త్రీని విడిపూమాడి కూడా వారి [illegible] కరియుండ్రి
రా ? మీరు నెరియని ధర్మములు [illegible] మాడుక
తనుక తాహీనాభిమతంబు నానుకొనుట చాలాశ్రేయుఁ అనెను.

మంత్రి వాక్యములు [illegible] విచింపడు. "భర్తృ
రోగికి పరుండ్రకార చేయుటయా నిష్ఠూరమును ఎఱుఁయుంటి"తో
యిట్లనె. ఓయీ ! విజయుఁడా ! ఈపాటి నీతులు నాకెఱుంగ
నివికావు నేను చెప్పినపని చేయుమంటినిగాని శ్రీరంగనిఁయలు
చెప్పుమంటినా ? నీకియధికా [illegible] ? వెఱిని పుర [illegible]
సభాయి యునుమూళ్యాడిలో [illegible] కార్య [illegible]
బులు చెల్ల ఫలనిద్ధి సల్లుగొ [illegible] ? అనెను. [illegible]
మంచి వాక్యములు రాజకీ [illegible] యుండుటను [illegible]
మొంచి "నినాకాలే విపరీతబుద్ధి" యనుచున్న మాటను మన్న
తలంపుగల్గినది. మఱి దేవి జయగురునే పైపమినకెఱుక యని
తలంచి పృభునితో యిట్లనెను. రాజేంద్రా ! కోపింపకుడు నాకు
తోచినతెఱం గెఱింగించితిని. అయ్యది దేవరకు కష్టమని

తోచిన క్షమింపుడు. యిప్పుడే పోయివత్తును అని రాజు సెల వంది విజయసింహుడు కుసుమాఖ్యుని యింటికేగెను.

మహామంత్రి యొంటరియై తనయింటికి వచ్చుట కుసు మాఖ్యుడు కొంత సందేహించెను. గౌరవ మొనర్చి కుసుమా ఖ్యుడు మంత్రితో యిట్లనె. సచివాగ్రణీ! వీమి విశేషము. తా మొంటరిగా వచ్చుటకు కారణమేమి? వినదగునేని సెలవిండు అనెను. కుసుమాఖ్యుని వినయ గుణసంపత్తికి మంత్రి యొం తయో సంతసించి యిట్లనియె వైశ్యశిఖామణి! కుసుమాఖ్యా! నీవు చాలా బుద్ధిమంతుడవు ధర్మమూర్తివి నీయాతిథ్యమునకు మా మహారాజెంతయో సంతసించినాడు. మీదు మిక్కిలి మీయైశ్వర్యమును మీగౌరవమును గాంచి మీతో సంబంధ మొన రింప యెంతో ముచ్చటపడుచున్నాడు. అన్యథా భావింపకుడు. మహారాజు మీకడకు నన్నంపిన కారణ మెఱిగింతు వినుడు.

దివ్యతేజో విలాసినియైన నీకొమార్తె వాసవీకన్య రూపు రేఖాదులు మహారాజును మతి భ్రష్టుని గావించినవి. ఆమెను చూచి నప్పటినుండియు పెండ్లాడ కోర్కెపడినాడు. నీవు గొప్ప యదృష్టశాలివి. సార్వభౌముడైనవాడు అల్లుడు కాగోరుచున్నాడు. సిరిరామోకాలొడ్డునట్లుచేయక నావాక్యములు విని కన్యనిచ్చి పెండ్లి గావింపుము. మతియొకమేలు మహారాజునకు పేరేగాని రాజ్యాధికారమెట్లు సమానగౌరవము నీపొందగును. యిట్టి యువ కాశమును పోగొట్టుకొనక నీయిష్టము వెలిబుచ్చుము అనెను.

మంత్రి వాక్యములు వినిన కుసుమాఖ్యుని గుండె జల్లు మనెను. ఒక్కొక్కమాట యొక్కొక్క శూలమువలె హృదయ మున నాటెను. తానేమి ప్రత్యుత్తర మొసంగవలెనో తనకే తోచకుండెను. అట్లే కొంతతడ వూరకుండి మంత్రితో యిట్లనెను

అమాత్యవరా! నీవాక్యములు నాకు నవ్వువచ్చుచున్నవి. నేనెక్కడ? మహారాజెక్కడ? సంబంధమెక్కడ? వారు క్షత్రియులు మేము వైశ్యులము. కులమర్యాదలకు చాలాదూరము. మీదు మిక్కిలి వారు మాపంటి ప్రజలను యిట్టపనులకు ప్రేరేపించుట ధర్మమా? నామనవి వినుము. మా వంశాచారప్రకార కన్యలను మేనరిక మీవలయునేగాని యన్యుల కొసంగరాదు. మీరాజు కోర్కె మన్నింప జాలనందుకు నన్నుక్షమించి యీయభిమతంబు మానుకొనుమని ప్రభుపులకు మనవిచేయుడు అనెను.

కుసుమాఖ్యుని మాటలు విని జయసింహుడు కొంతతడవూరకుండి మఱల యిట్లనియె. కుసుమాఖ్యా! నావాక్యములు త్రోసిపుచ్చకుము. దూరము యోచింపుడు. విష్ణువర్ధనుడు రాజ్యాది వైభవంబులైనను విడచునుగాని నీకొమార్తను వివాహమొందుట మానునట్లులేదు కాన నామాటవినుము. నీపు కాదని తృణీకరించ యేమియెగ్గులు గల్గునో చెప్పజాలను. అంత దూరము పోనేల సమ్మతించి కన్యనిడి వివాహ మొనర్పుమనెను.

ఆమాటలకు కుసుమాఖ్యుడు తనమనంబున కొంత భయంబును సంభ్రమమునుచెంది యేమికానున్నదో ఎట్టి విపరీతములు కల్గనున్నవోయని విచారించి యిట్లనియెను. అయ్యా! వివాహమనునది కులసంబంధమైనదిగాని నాయొక్కని స్వవిషయము కాదు. మా కులపెద్దలనందఱిని రావించి వారి యనుమతియెట్లో అట్లానర్పవలసినదేగాని వేఱుగాదు. గాన మావారినెల్ల రావింతునని భటులనంపి, పదునెనిమిది పట్టణ వాసులైన అరువదిమంది గోత్రజుల రావించి మహామంత్రికి వారల నెఱుకచేసి వారలతో కుసుమాఖ్యుడు యిట్లనెను.

అయ్యలారా! మిమ్ముల రావించుట కొక మహత్తర కారణము గల్గినది. అయ్యది మీరును విని సహింపరానిది. అయినను మీయనుమతి ముఖ్యము. ఏమన విష్ణువర్ధనుడు నాకొమార్తెయైన వాసవిని మోహించి ఆమెను తనకిచ్చి పరిణయ మొనర్చుమని యీమంత్రిమూలమున వార్తనంపినాడు. ఇయ్యది మనకుల సమస్యగాని వేఱుగాదు. నేను మీయుందఱి యనుమతిచే ప్రవర్తించు వాడనుగాని స్వతంత్రుడనుగాను. నాకొమార్తె యనియు మీకు నాతో సంబంధములేదనియు తలంపక మీరెట్లాన తిచ్చిన అట్లు చేయువాడ ధర్మమును మించి నడచుటకు నేనును యిష్టపడని వాడనే అని యూరకుండెను.

కుసుమాఖ్యుని మాటలువిని సభవారు నిశ్చేష్టులైరి. ఏమి సమాధానము చెప్పవలయునో తోచక యొకరి మొగము లొకరు చూచుకొనిరి. కొంతతడవునకు వారు స్వస్థమానసులై యిట్లనిరి. కుసుమాఖ్యా! ఇదియేమి విషమసమస్య? చాలా ఆశ్చర్యముగానున్నది. సమస్త భూమండలమును ధర్మయుక్తముగా పాలించుచూ భుజాబలంబు దుష్టశిక్షణ, శిష్టరక్షణ మొనర్చుచూ పవిత్రమైన చంద్రవంశమున నుద్భవించి మంచిచెడ్డల నెఱింగిన మహారాజు విష్ణువర్ధనుడెక్కడ? సామాన్యులమైన మనమెక్కడ? వియ్యమెక్కడ? ఆతనికిని మనకును ఎంత తారతమ్యమ కలదు. హస్తిమశకాంతరమున్నది. ఈ బాంధవ్యము విన్న వారుకూడా నవ్విపోదురు. ఇది చాలా ధర్మవిరుద్ధమైనది. రాజనియు అధికారము కలదనియు యిష్టము కొలంది మాటలాడ తేకాని ధర్మమూర్తులకీపని చాలా తగనిది అనిరి.

అమాటలు విని మంత్రి జయసింహుడు యిట్లనియెను. అయ్యలారా! మారాజునకును మీకు చాలా తారతమ్యము కల దని దెల్పితిరిగాని ఆగొప్ప ప్రభువుతో బాంధవ్యము మీకెంత గౌరవమో యోచింపరైతిరి అట్టి చక్రవర్తి తనంత తాను మిమ్మాహ్వానించి వ్యవసాయము నపేక్షించుట మీ యదృష్టమని తలపోయరు కొన్నారు. మఱియు ధర్మ విరుద్ధమనుచున్నారు గదా! ఎట్లు?

అమాటలకు అనభయుండొక్క బుద్ధిమంతుడు యిట్లనియెను. మంత్రిసత్తమా! భూలోకమున యింతపరకు వైశ్యులకును, క్షత్రియులకును బాంధవ్యము వింటివా! యిది ధర్మవిరుద్ధము కాదా! ఎవ్వడు తన కులధర్మముల నశింపజేయునో వాడు మహా పాపియై నరక బాధ లొందునని వేద వాక్యము కదా! ఎఱిగి ఎఱిగి యిట్టి యధర్మమునకు పాల్పడము అనెను.

అమాటలకు మంత్రి యిట్లనె. అయ్యా! వైశ్యులకును, రాజులకును బాంధవ్యము కలదా? అంబరి వినుడు. ధృత రాష్ట్రుడు వైశ్యస్త్రీని పెండ్లాడి ఆమె పలన యుయుత్సుడను పుత్రుని బడయలేదా! ఏమందురు?

అమాటలకు మఱియొక వైశ్యశిఖామణి యిట్లనె. అది ఆయుగమునకు తగినదికాని యీ యుగమునకు చెల్లదు. యీ లోకవాసులమైన మనము యీయుగము వారిచ్చోడనే సరిపోల్చుకొని మాట్లాడరాదు అనెను. అమాటలకు మంత్రి యిట్లనె. అనఘులారా! మఱొక్క విశేషము బాంధవ్యము చేయుటవల్ల కీర్తి గౌరవములు ముఖ్యముగా చూతురుగదా జగద్విఖ్యాతిగల భుజబల పరాక్రముడై అనంత యశోవిరాజితుడైన విష్ణువర్ధనుని బాంధవ్యము లోకమున మీకీర్తి విస్తరింపజేయునుగదా!

అనిన వేయొక వైశ్యసత్తము డిట్లనెను. అయ్యా! మీమహా రాజుచే బాంధవ్యము చేసిన మూకేమో గొప్పకీర్తిగల్గుననియాస బెట్టుచున్నావు గాని అదికీర్తిగాదు మాకులమునకు కళంకము. స్వకుల మర్యాద విడనాడి పరిభు బాంధవ్యమాసించిన పరువు హీనులమని మమ్మా చంద్రార్కముగా లోకులు నిందింతురు గాని కీర్తింపరు అనెను.

అమాటలకు మంత్రి యాగ్రహమొంది యిట్లనె. ఔరా! ఎంత గర్వముగా మాటలాడుచున్నారు. మహాపరిభునితో బాంధవ్యము మర్యాదహీనమా? సృష్టిమొదలు నేటివఱకు యెన్ని వర్ణాంతర వివాహములు జరుగలేదు? వారండఱు మర్యాద హీనులా? క్షత్రియవంశ సంజాతుడైన యయాతి, విప్రస్త్రీయైన శుక్రాచార్య తనయదేవయానను పెండ్లాడలేదా? వారు మీ మాత్రము ధర్మా ధర్మములు తెలిసినవారు కారా?

అనిన యింకొక వైశ్యపుంగవుండిట్లనె. మంత్రిసత్తమా! తాముదెల్పిన యయాతి యుపమానమును తాముపిమర్శింపుడు. దేవయానను కచుడు శపించుటచే శాపవచనమున క్షత్రియుడు భర్తయయ్యెగాని వేఱుగాదు. మఱియు మీరాజునకు కన్యలు కాపలెనన్న క్షత్రియకులమున మావాసవి కంటె యందగత్తె లెందఱుగలరు. గాన వారల వరింపుమని దెల్పుము. గాని మేము మాత్రము మాకన్యనిచ్చుట కలలోని వార్త అనెను. మంత్రి యా మాటలకు యాగ్రహమొంది యిట్లనె. ఔరా! ఏమీమిపాగరు తనము. ప్రభువాజ్ఞను తిరస్కరింతురా? విష్ణువర్ధనునకు కోపమేగల్గిన మీగతి యేమగునో యోచించుకొనుడు. సామవాక్య

ములచే వినకుండిరేని బలాత్కారముసనైన కన్యను గొనిపోదుము సుమా! అని బెదరించెను.

ఆమాటలు విని యొక మంత్రి యంతటివాడట్లనె. విజయసింహా! వీమీ నీమంత్రిత్వము యోగ్యత? మొచ్చవచ్చు రాజునకంటె మంత్రి బుద్ధిమంతుడైనగాని యా రాజ్యము సుఖసంతోషముగా నుండదు. నీవు నిబుద్ధివిశేషమున రాజునకంటె బుద్ధిహీనుడని నిట్లు బోధించుటకు మాటు నీవే పరస్త్రీల చెఱబట్టెదవనుకుంటివా, ఎంత రక్కసి తనము. పరస్త్రీల చెరబట్టిన ప్రతాపవంతుల పరిత్రములు మున్ను వినలేదా? వారిగతి యేమయ్యెనో తెలియదా? పరస్త్రీల చెఱబట్టుట వంశనాశన హేతుపుసుమా? రావణాసురుడు సీతామహాదేవిని చెఱబట్టి యేమయ్యెనో యోచింపుము. కీచకాధముడు ద్రౌపదిని చెఱగొనినవెంచి యేపాటుందెచ్చి పెట్టుకొనుము. కిరాతుడు దమయంతిని బలాత్కరించి యేను భవించిన సుఖము తలపోయుము. మా వాసవిని బలాత్కరించిన వారుకూడా అనుభవించు ఫలమదియేసుమా! అనిచెల్లి యిట్లనె. విజయసింహా! మేము మీప్రభుపు సన్నిధినతెంచి వారితో మా యభిప్రాయము చెల్లడింతుము. నీతో వావమేల? మీరు పొండు మేమును నీవెనువెంటనే వచ్చెదమనిరి. విజయసింహుడు "మంచిది అట్లెకానిండు" అనిచెల్లి తాను విష్ణువర్ధనునికడకేగి అచటి సంభాషణము విశదీకరించి వారి రాక యెఱిగించెను.

వైశ్యులందఱు యిట్లు దలంచిరి. మనము రాజు సమక్షమునకేగి న్యాయమెఱిగింతము. కాదని యాతడు మూర్ఖించిన యిప్పటి కొకసాకుచెప్పి పంపుదమని నిర్ణయించుకొని యుండ ఱును రాజు విడిదికి చేరిరి.

తనకడ కరుదెంచిన వైశ్యులందఱను విష్ణువర్ధనుడు గౌరవించి యిట్లనె. ఆర్యులారా! మీరు చాలా గొప్పవారు. నేనునూ సామాన్యుడగానని మీరెఱిగినచేకదా! అట్టిచో మన బాంధవ్యమునకు కళంకము గల్గను. వృథా వాగ్వివాదములకు పూనక కార్యసాఫల్యమునకై కడుంగడు రాజగృహమునకు పాత్రులైనచో గల్గు ఫలము మీరెఱిగియే యుందురు. నేనుమాత్రము మన సారా ఆకన్యనే ప్రేమించితిని. యెట్లయిసను ఆమెను వివాహమాడితీరుదును ఆపై మీయిష్టమనెను. విష్ణువర్ధనుని క్రూర వాక్యములువిని వైశ్యులు తమలో తామి ట్లాలోచించుకొనిరి. ఈదురాత్ముడు రావణాదుల కంటె పాపియట్లగపడుచున్నాడు. కాపున వీని బారినుండి యిప్పుడు తప్పించుకొందము తదుపరి దైవకృపయని యోచించి యిట్లనిరి.

మహారాజా! తమ యభిప్రాయంబెఱిగించితిరి. కాని మేమును మావారినందఱని చేర్చి యోచించి యొక నిర్ణయమునకువచ్చి తమ యభిమతంబు నెరవేర్తుము. ప్రభువులు మా పురంబున కేతెంచి మా యాతిథ్యంబు గొనకుండుటన్యాయము గాదు కాన తాము సపరివారముగా పట్టణమునకు వేంచేసి మా విందారగింప ప్రార్థనయనిరి.

ఆమాటలకు విష్ణువర్ధనుడు అట్లెకానిండు అనిచెల్లెను. అంత వైశ్యులందఱు పురమున కరుదెంచిరి. ఆవిందు వార్తవిని భాస్కరాచార్యులు మనంబున నిట్లు యోచించెను. ఔరా! కాలమహిమ ఈవిష్ణువర్ధనుడో చిత్రకంపుడు యీతని కాయువు సమాప్తమగు కాలము సమీపించినచి లేకున్న వానవిని మోహింపడు, కాని నాశిష్యులు రాజునకు మాఱువచింపలేక విందునకై

యాహ్వానించిరి. అతడు పురప్రవేశమైనచో యెట్టి విపరీతము లిప్పుడు కల్గునో తెలియదు. యిప్పటికి వాని నెట్లయినను యిచటనుండి పంపివేయనలయునని యెంచి విద్వాంసులును, బుద్ధిమంతులును, యుక్తిపరులునునైన బాలనాగుల కొంపకు రావించి వారలతో యిట్లనియె. నాయనలారా! యిప్పుడొక గొప్ప సంకటము కల్గినది. వీమున డిష్ణుకర్ణుడు మన చావిని గాంచి మోహించి ఆమెనొసంగుమని మీపెద్దలను నిర్బంధించి నాడు. వారు ఆపాపాత్మునకు భయపడి మాటు మాటాడలేక విందున కాహ్వానించిరి. అతడు పురమున ప్రవేశింప యేమి విపరీతములు గల్గునో తెలియదు. ఎట్లయినను మీ మీ బుద్ధికుశలతచే యారాజును మన పురమునుండి పంపివేయు మార్గము మీరు సూచింపవలెను. అవల మనము కర్తవ్యము నిర్ణయించుకొనవచ్చును. మీరు ఆలసించిన ప్రమాదమగును. రాజు మనుసునకు నచ్చినట్లు నటించి పంపివేయుడు.

ఈవిధముగా భాస్కరాచార్యులు వచించ వైశ్యయువకులు మంచిదని గురునకు నమస్కరించి యటనుండి రాజుకడకు బోయిరి. రాజు వారల గౌరవించి రాకకు కారణమడిగెను. వారిట్లనిరి. రాజేంద్రా! తాము మావాసవిని వరించితిరని మా పెద్దలవలనవిని యానందించితిమి. మీవంటి ప్రభువుల బాంధవ్యము మాకు గౌరవదాయకము. మాపెద్దలును వాసవిని పుచ్చటకు సమ్మతించియే మిమ్ము విందునకు రమ్మని యాహ్వానించి యుందురు. కాని యిప్పట్ల మాదొక విన్నపము. మాయింట్లలో అల్లుడు వివాహానంతరము విందారగించు టాచారముగాని పెండ్లికిముందు విందుచేయరు అట్లు విందుగుడుచుట అపశకునము.

వీమన "గతికినచో అటుకదు" అని యొక సామెతకలదు. మీరు ముందే విందు భోజన మొసరించితి రనుకొనుడు అనంతరము యే కారణమునైనా బాంధవ్యము తొలగినచో మీవంటి ప్రభువుల బాంధవ్యము మాకిక లభించుట దుస్తరము. ఆకారణమున సర్వజ్ఞులైన మీరును యోచించి మీ యభిప్రాయమును సెల విండు. త్వరలో ముహూర్తమును నిశ్చయించుకొన గలము. యా లోపున నింత యాతురమేల? అని తెల్పు వైశ్యయువకుల వాక్యములువిని రాజు తనలో నిట్లు తర్కించెను. విరిట్లుపల్కు టకు కారణమేమి? నన్ను మోస మొనర్చుటకు కాదుగదా? పెద్దలందఱు సమ్మతించిరని బల్కుచున్నారు యిక మోసమేము న్నది. వీరు చెల్పునదికూడా యొకలోకాచారమే కావచ్చును. అట్లయిన ముహూర్తమెప్పుడో అదినిర్ణయింపవలయును కదా! అని వారలతో యిట్లనియెను.

అయ్యలారా! మీవాక్యములను త్రోసిపుచ్చరాదు. కాని మీరు కన్యనిచ్చు ముహూర్తము నిశ్చయము కావలయుకదా! దానిని నిర్ణయింపుడనెను. అంత వైశ్యబాలురు యుక్తిగా నొక విప్రోత్తముని రావించిరి. అభూసురునితో రాజిట్లనెను. అయ్యా! ముహూర్తము దీర్ఘకాలముకారాదు యెంత త్వరలోనున్న అంత మేలగును యేర్పఱచుడనెను. బ్రాహ్మణోత్తముడు పంచాంగ మును తిరుగవైచి వేళ్ళు లెక్కించి కొంతతడవు నక్షత్రములను రాసులను లెక్కించి కొంతతడవునకు యిట్లనెను. మహారాజా! నేటికి యేడవనాడు దివ్యముహూర్తము కుదిరినది. మీపేరున కాలగ్నము బహుమేలుగానున్నది అనిచెల్పెను. రాజు బ్రహ్మ నందమొంది వారలతో యిట్లనెను. బాలులారా! మీమాటల ప్రకారము నేను మానగరమున కేగెదను. విందుభోజనము

మానుకొందును. మీరు త్వరలో లగ్నపత్రిక నంపుదురా? లేకున్న నన్ను మోసము చేయుదురా? అట్లు మోసమొనర్తురేని మీప్రాణములుదక్కపు మీ పట్టణమును నిలువనీయుదునా! అనెను.

రాజు మాటలు విని వైశ్యయువకు లిట్లనిరి, రాజేంద్రా! తామింత యధైర్యమొందెదరేల మేము మోసము చేసి మీబారినుండి తప్పించుకొని యెందు పోగలము. మా మాటలు విశ్వసింపుడు మీపంట మహాపురుషులు మాకల్లుడగుదు రన్నారని మేమెంతయో సంతసింపు చున్నాముగాని పోలుగాదు. పరమేశ్వరుని సాక్షిగా ముహూర్తము జరిపెదము. మా వాసవి యిపలన అఖండ దివ్యసుఖము లనుభవింపుము. ఆమెను మాకులకు వివాహ మొనర్పుము. మాపల్కులు సత్యము అని యుక్తియుక్తముగా నుడివిరి.

రాజు కామాంధుడైయుండి యా పల్కులలోని గూఢార్థమును గ్రహింపక సంతసించి ఆ వైశ్యయుపకుల నెంతయో మెచ్చుకొని వారలకు సగౌరవ మర్యాదలొసర్చి తన పరివారముతో నిజనగరమునకు ప్రయాణమొనర్చెను. రాజును కొంతదూరము సాగనంపి వైశ్యయువకులు నగరములోనికేగి, భాస్కరాచార్యుల కవ్వార్త నెఱిగించి తమవారి కివృత్తాంతము చెల్పి విందు ప్రయత్నము మాన్పించిరి.

విష్ణువర్ధనుడు తన పరివారముతో కతిపయ దినములకు రాజధాని చేరెను. కాని రాజ్యవ్యవహారములు మానుకొని యే కాంత మందిరమున బరుండి వాసవినిదలంచుకొని సుందరాంగీ! నిన్నే ముహూర్తమున గాంచితినోగాని నా హృదయంబున నీదివ్య మంగళ విగ్రహము హత్తుకొని పోయినది. నిన్నుచేపట్టి నేనెన్నడు

దివ్యసుఖంబు అనుభవింపగలను. అపాడు భూపుడు లగ్న మెంతదూరమున నిర్ణయించినాడు. అబ్బా! వారము దినములే. యేడుదినములు నాపాలిటికి యేడు యుగములుగా గడచు చున్నదిగదా! జగన్మోహనీ! నితోనోరార ఒక్కమాటనైనా మాటా డరాపోతినే తుదకు కనులార చూడనైనా నోచకుంటినే అయ్యో! నేనెట్లు యీ దారుణము భరింతును. ఏల యీ ముహూర్తమునకు సమ్మతించితిని అప్పుడే గాంధర్వ వివాహమున్న కన్యనిచ్చియుం దునుగదా! నేనెంత మందమతినైతిని? మంత్రి యిప్పుడేపోయి గాంధర్వవిధి కన్యనిమ్మందునా? ఛీఛీ మంత్రి నేనేగి యీమాట నడిగిన వారు నన్నెంత అగౌరవముగా చూతురు? పోరాదు. పోకున్న యీ మనోవేదన భరింపరాదు అక్కటా! ఇంకేదిదారి అని అహోరాత్రములు విష్ణువర్ధనుడు వానది నామము స్మరిం పుచూ, ఆమెరూపమునే కన్నులలో చూచుచూ నిద్రాహారములు మాని పగలకంట పడక కృశింపుచుండెను. విష్ణువర్ధనుని యిల్లా లును కొమారుడైన రాజవర్ధనుడును ఆతని విచారకారణము యెఱుగజాలక తహ తహ పొందుచుండిరి.

దినములు గడచుచున్నకొలది ఆప్పటి కునుమాఖ్యునకు గుండెబరపగుచుండెను. రాలుడుచెల్పిన ముహూర్త ప్రకారము రాజు పచ్చితీరును. అప్పటికైనా బలవంతముగా వానిని పరిగ్ర హించితీరును. అయ్యో! యేమిచేయుదును. గురుసమక్షమున కులమువారందఱు రావించి కర్తవ్యము నిర్ణయించెదనని స్థిర మొనర్చుకొని పదునెనిమిది నగరములలోనున్న చిన్నపెద్దలందఱు రావలయునని పత్రహస్తమంపెను.

నియమిత కాలమునకు యేడువండల పదునాల్గు గోత్ర ములవారును పెనుగొండకు చేరి శ్రీనగరేశ్వరుని దేవాలయమున సభజేసిరి. అంత కుసుమాఖ్యుడు వారందఱిగాంచి యిట్లనెను. ఆర్యులారా! యిప్పుడు మనకుగల్గినబాధ మీకెల్లరకు విదితమే. మన బాలనాగరులు రాజునకు వారము రోజులు ముహూర్త నిర్ణయ మొనర్చిరి. అందు కొన్నిరోజులు కూడా గతించినవి. ఎప్పుడేవేళ అనరరూప రాక్షసుడైన విష్ణువర్ధనుడు వచ్చి మనపై బడునో తెలియజాలకున్నాము. ఈలోపున మనమొక నిర్ణయము సల్పుకొనవలయును కదా! కావున వాసవిని రాజునకిచ్చి పరిణయ మొనర్చుటయా? లేక రాజు నెదిరించుటయా? ఏది కర్తవ్యమో తామెల్లరు నిర్ణయించి దెల్పుడు. నేను మీయందరి యానతి మేఱక నడచుకొనువాడను అని సభవారి నుద్దేశించి పల్కెను.

కుసుమాఖ్యుని వాక్యములువిని సభలో గుసగుసలు బయలుదేరెను. అసభలో అరునూట పండ్రెండు గోత్రజులు తమలో తామిట్లనుకొనిరి. కుసుమాఖ్యుడు మనకు గొప్పచిక్కు తెచ్చి పెట్టినాడు. వీని కొమా ర్తెమూలమున మన కందఱకు సంకటము ప్రాప్తించునట్లున్నది. విష్ణువర్ధనుడు మహాబలవంతుడు ప్రభువు "తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళను" పట్టుదలగల మూర్ఖుడు. వాసవిపై ప్రేమచే యెంత సాహస కార్యమైనను చేయ సాహసించును. వాసవిని వానికొసంగకున్న ఈవైశ్యవంశమెల్ల వాని బాణ పరంపరలకు ఆహుతి కావలసినదే! చూచి చూచి మన ప్రాణములేల వృథాగా బలి నొసంగవలయును. ఈ వాసవి కొఱకు మన ప్రాణములన్నియు బలి చేయుటయా? వలదు

వలదు. ఈ విషమ సమయమున మనము తప్పించుకొనకున్న ప్రాణములు నిల్వవు. అని యోచించి అంద ఱెకకంఠమున నిట్లనిరి. ఆర్యులారా! ఈ విషయంబున మా యభిప్రాయము వినుడు. విష్ణువర్ధనుడు సామాన్యుడుగాడు గొప్ప వీరాధివీరుడు చక్రవర్తి. వంశమా! పవిత్రమైన సుక్షత్రియ వంశము. క్షత్రియులు వైశ్య సంబంధము చేసిరనుటకు ధృతరాష్ట్రుడు తార్క్ష్యుడు కదా! అయినను క్షత్రియులు వైశ్య, శూద్ర స్త్రీలను వివాహ మాడవచ్చునని వేద ధర్మమేకదా! కావున విష్ణువర్ధనునకు కన్యనొసంగిన మనకు గౌరవహానిలేదు అనిబల్కిరి.

అమాటలువిని తక్కుంగల నూట రెండు గోత్రజులు కటకటంబడి యిట్లనిరి. ఆర్యులారా! ఇదేమిన్యాయము. పరమ పవిత్రమైన వంశ మర్యాదలు పాడొనరించి ప్రభువుల బాంధవ్యమని పనికిమాలిన కార్యమొనర్చుట ధర్మమా! ఈ మాటలు ధర్మస్వరూపులైన మీరనదగునా! వియ్యమునకు కయ్యమునకు సమానత్వము కావలయునుకదా! మదాంధుడైన మహారాజెక్కడ? విష్ణువర్ధనునితో బాంధవ్యము మనకు హానికరముగాని వేఱుగాదు. ధర్మహానియైనచో మన గౌరవము నిలచునా? కావున వాసవిని రాజున కిచ్చుటకు వీలులేదు.

ఆ వాక్యములు విని మఱల ఆరు నూట పండ్రెండు గోత్రజులు యిట్లనిరి. మీరు కులము గౌరవము అని యొకేవిధముగా వాపోవుచున్నారు. గాని యెప్పటి కెయ్యది ప్రస్తుతమో యోచింపరైతిరి. కలియుగంబున కృతయుగ ధర్మములు మూటలాడుచున్నారు గాని కాలమును గమనింపరైతిరి. విష్ణుపర్ధనుడు మనకంటె గొప్పవంశము వాడుగాని అధమ కులస్థుడు కాడు

గదా! అట్టిచో పిల్లనిచ్చుటకు విచారమేల. మహారాజునకు కన్యనిచ్చిన మనకును గొప్ప ఆశ్రయమేర్పడును. అఖిల దేశముల యందును అగ్రస్థానము లభించును. ఊరక లేనిపోని విమర్శలొనర్చి బాధలొందక బాలకు లేర్పఱచిన ముహూర్తము సిద్ధాంతమొనర్చి పెండ్లి ప్రయత్నమొనరింపుడు అనిరి.

అపల్కులాలకించి కర్ణకఠోరముగాదేచి వీరుటెండు గోత్రజులు యిట్లనిరి. మీరు చెల్పినమాటలు నీచులకు పనికిపచ్చును గాని ధర్మమార్గ ప్రపర్తనులకు చాలాదూరము. ఆపాపాత్ముని రాజ్యమెంత? అతని బాంధవ్యమెంత? వాని యాగ్రహము బల మెంత? అవిఅన్నియు ధర్మబలము ముందు పనికిపచ్చునా? అనిత్యమైన సుఖసంపద అధికారములాసించి శాశ్వతమైన సద్య శమును నాశనమొనర్చుకొనుట అవివేకుల లక్షణముకదా! ఆని చునకు కన్యనిచ్చిన పవిత్రమైన వైశ్యవంశగౌరవము బడబాగ్నిలో దగ్ధమొనరించి నట్లగును. ధర్మభంగమైనచో సహింపము అత నికి కన్నెనిచ్చి కన్యాదానమొనర్చిననూ పితృదేవతలు ఆఫల మును పొందరు. ఉభయకుల పవిత్రమైన కన్యాదానమును వృథాచేయుట పాపకారణము. మీయన్యాయాలోచనము మాకు సమ్మతము కాదనిరి.

ఆమాటలకు అరు నూట పండ్రెండు గోత్రజులు ముఱల యిట్లనిరి. మామాటలు ధర్మవిరుద్ధములని బల్కితిరి. కాని ధర్మాధర్మములు మున్ముందు మీరేయనుభవింతురు. కన్యనీయ మని తెల్పినచో ఆయుత్తర క్షణమునందే సమస్త వైశ్యకులము సంగ్రామరంగమున సార్వభౌమునిశస్త్రాగ్నికి దగ్ధముకాకతప్పదు. అపై వాసవిని రాజు స్వీకరింపకయు తప్పదు. కావున వృథా

యాసము పాలుగాక మంచిగా కన్యనొసంగిన మేలు. కులనాశన మొనర్చుట పాపహేతువుకదా! వెట్టివెట్టి వేదాంతములలో మున్ని చేతులార ప్రాణహాని యొనర్చుకొనబోకుడు అనిరి.

ఆవాక్యములు విని నూటరెండు గోత్రజులు యేకగ్రీవముగా నిట్లనిరి. దురాత్ముడైన విష్ణువర్ధనునకు కన్యనిచ్చుట కలలోనివార్త. ఒకవేళ ఆతడు మమ్ముల వధించి కన్నెను చెఱబట్టునని తోచిన కన్నుతో నగ్నిలోబడి దగ్ధమగుదుముగాని అధర్మముగా ఆతనికి కన్యనీయము అని గట్టిగా బల్కిరి.

అరునూటపండ్రెండు గోత్రజులు ఆమాటలువిని యిట్లనిరి. "ఎలుకకై యింటికి చిచ్చుపెట్టినట్టు" ఒక్క కన్యకై వంశములన్నియు దగ్ధమొనర్తురా? ఇదియేనా మీధర్మము. యిందఱి ప్రాణములు చేతులారా తీసికొందురా ఆత్మహత్య మహాపాతక కారణముకాదా? మీధర్మము అప్పుడేమగును. చచ్చి సాధించునదేమి? మంచియో చెడ్డయో బ్రతికియుండిన సుఖములు బడయపచ్చు అను నార్యోక్తిసలంపుడు. ఈ ఘోర కార్యమునకు మీతో యేకీభవింపము. మేము మీనుండి విడిపోవుచున్నామనిరి.

ఆమాటలు విన్నంతనే నూటరెండు గోత్రజులు అగ్నిహోత్రులై యిట్లనిరి. ఓ హీనులారా! అస్థిరములైన ప్రాణములపై ఆసవహించి కాశ్వతకీర్తిని తొలగద్రోసి కుల మర్యాదల నశింపజేయ బూనితిరికదా! నేటినుండి మీకును మాకును యిట్టి సంబంధములు లేవు. మీరు పవిత్రమైన యార్యవైశ్య కులంబులనుండి విడిపోవుచున్నారు గాన మా కన్యలను మీకిచ్చుట గానీ

మీకన్యలను మేము స్వీకరించుటగాని పుండదు. ఇది దైవ సాక్షిగా చేయుచున్న శపథము అని చెల్పిరి.

ఆమాటలు విని అరునూట పంద్రెండు గోత్రజులు సభ నుండి లేచిపోయిరి. తక్కుంగల నూటరెండుగోత్రజులు ముందు కర్తవ్య నిర్ణయమునుగూర్చి యిట్లు మాట్లాడిరి. మహాత్ముడగు విష్ణువర్ధనుడు మనవీటికి రేపుగాక యుదయసంబున రాకమానడు. మనము కన్యనొసంగకున్న నందఱను వధించును. కన్యను చెఱగొనును. ఆపాపాత్ముని చేతిలో మనమేల చావవలయును. మనమే వీరకంకణములు ధరించి యగ్నిలో దుముకుదము. అని నిర్ణయించుకొని వారి వారి సదనంబుల కేగిరి.

కుసుమాఖ్యుడు గృహంబునకేగి విచారమానసుడైయుండ వాసవి తండ్రిచెంతజేరి యిట్లనె జనకా! ఏల అట్లున్నారు? కారణము దెల్పుడు అనిన కుసుమాఖ్యు డిట్లనె. అమ్మా! మహాత్ముడైన విష్ణువర్ధన మహారాజు నీచక్కదనము గాంచి భ్రమించి నిన్నిచ్చి పెండ్లిగావింపుమని కోరెను. అందులకు మేమొల్లమన మిమ్ముల వధించియైన ఆకన్యను వశమొనర్చుకొందునని పట్టు బట్టినాడు. అతని కొక గడువు నిర్ణయించి పంపితిమి ఆగడువు రేపుతో తీరిపోవును. యీనాడు కుల పెద్దలందఱు చేరిరి. అందు అరునూట పండ్రెండు గోత్రజులు కన్యను రాజుకిమ్మనిరి. నూటరెండు గోత్రజులు యీయవలదనియు బల్కిరి. అరునూట పండ్రెండు గోత్రజులు కులము నుండి వేరయిపోయిరి. మిగిలిన నూటరెండు గోత్రజులు రాజుచేతిలో మరణించుటకు వీరకంకణములు ధరించి అగ్నిలో దుముకుట మేలని నిశ్చయించిరితల్లీ!

ఎట్టి విపరీతము గల్గెనో చూచితివా? అని విచారమొందుచుండ వాసవి యిట్లనెను.

తండ్రీ! సర్వధర్మస్వరూపులైన తామిట్లు విచారమొంద తగునా? యేనాటికైనా చావు తప్పదుకదా? ధర్మము కొఱకు యిట్లు మరణించుటయే శ్రేయము. పూర్వము వేదవతి హరిని తప్పపెండ్లాడనని తపంబుచేయుచుండ రావణుండు దిగ్విజయము కేగుచు ఆమెనుగాంచి మోహించి బలాత్కరింపబోవ ఆమె యా ద్రోహిని పుత్రమిత్రులతో నశింపశపించి తానగ్నిదగ్ధయైపోయెను. అట్లే యీనాటికి యీనాచరిత్రముకూడా అట్లే అయినది. దిగు లొందకుడు కానున్నది కాకమానదు. ఇదియంతయు యీశ్వ రాజ్ఞ. సర్వరక్షకుండైన శివుని యాదేశ మిట్లుండెగాబోలు జంక వలదు. ధర్మరక్షణకన్న మించినదిలేదు అని ప్రబోధించెను. కుమా రై వాక్యములువిని కుసుమాఖ్యుడు మఱింత బెంగగొనెను.

పరిజనులు గుండములన్నియు సిద్ధము గావించిరి. ఆరు నూటపండ్రెండు గోత్రజులు యిట్లు దలంచిరి. వీరు గుండ ప్రవేశ మొనర్చుట తథ్యము. రేపు విష్ణువర్ధనుడు చనుదెంచి మనలను మాత్రము బాధింపకమానడు. కాన మనమందఱము ప్రాణములతో యేదేశమున కేగియైన జీవించుటమేలని యారేయి తమతమ భార్యాబిడ్డలతో పురంబులు బాసి యరణ్య మార్గంబు లంబట్టి పోవుచూ కన్యక మూలమున మనకిట్టి కష్టములు ప్రా ప్తించెనని ఆమెను దూషించుచు యెందెనిపోయిరి.

అంత తెల్లవారినంతనే నూటరెండు గోత్రజులు తమతమ భార్యలతోగూడా స్నానము లొనరించి పవిత్ర వస్త్రధారణులై వీరకంకణముల ధరించి తమ బిడ్డలకు చెప్పఁబడిన ధర్మం

బులనెల్ల బోధించి గుండముల కడకు చేరెరి. కుసుమాంబుడు కుసుమాంబ వాసవీకన్యలతో వచ్చెను. వారందఱు ఒక్కమారు శ్రీనగరేశ్వర జనార్దనాది దేవతాలయములకెగి, యా దైవములన నత్యంత భక్తితో పూజించి ప్రదక్షిణ నమస్కారము లొనర్చి అటనుండి శ్రీ భాస్కరాచార్యుల కడకేగి యందఱు పొగిలి మ్రొక్కిన అగురుదేవుండు వారలగాంచి కన్నీరుబుంపుచు ఆశీర్వదించెను. అంత వారందఱు గుండములకడ బెరిరి. అంత నావైశ్యశిఖామణులెల్లరు బాలనాగరులకు చెప్పవలసిన ధర్మము లన్నియు నుడివి ధైర్యము చెల్పిరి. అసమయమున వాసవి తల్లిదండ్రులకు నమస్కరించి పయ్యెదకొంగు సడలకుండ బిగించి వీరమూర్తియై యగ్నికి ముమ్మాటు ప్రదక్షిణ నమస్కారము లాచరించి "జైమహాదేవ! అని అగ్నిలోదుమికెను. దయామయుడైన యజ్ఞేశ్వరుడామెను దగ్ధమొనర్ప భయపడి చల్లనివాడయ్యెను. అంతనాకన్య అగ్నిహోత్రునకు తనపూర్వచరిత్రము నంతయుదెల్పి విశ్వరూపము ధరించెను. వెంటనే అండజును ఆలోకమాతకు నమస్కరించి అగ్నికి ప్రదక్షిణ నమస్కారము లొనర్చి జైమహాదేవ" యని అగ్నిగుండములదూకి, యజ్ఞేశ్వరున కాహుతియైపోయిరి.

విశ్వరూపము ధరించిన యాజగదంబ ఆ బాలనాగరుల నుద్దేశించి యిట్లుబల్కెను. నాయనలారా! మీరుకడుధన్యులు. పవిత్రమైన కులధర్మముల నిలువబెట్టితిరి చాలాసంతసించితిని. నేనీనాడు మొదలు "వాసవికన్య" నామంబున మీకులదేవతనై అనవరతము మిమ్ము రక్షించుచుందును. మీరు నిరంతరము నాసేవలు అర్చనలు భక్తిశ్రద్ధతో జరిపించినయెడల సర్వార్థసిద్ధి

బొందుదురు. మఱియు నాసేవలనొల్లక నన్నుత్యజించి ద్వేషించిన వారును, నన్నువీడి యన్యదైవముల సేవించి భజించిన వారును, మాతృద్రోహమొనర్చిన పాపము నొందుదురు. దౌర్భాగ్యులయ్యెదరు. వెండియు ఏక్రూరాత్ముడు మదీయ లావణ్యంబు గాంచి పూరుశరాగ్నిలో మగ్గిగృశించుచున్నాడో వీపాపిరాజ్యగర్వాధికారమున నావంశీయులనెల్ల సంహరింపబెదరించి యిందఱి ప్రాణములు హత్యగావింపబడుటకుమూలమైయుండెనో అట్టిదుర్మార్గుడైన విష్ణువర్ధనుడు నామరణవార్తవిన్నంతనే తలపగిలిచచ్చుగాక!

నాదివ్యరూపమే రాజుపేక్షమింపజేసి యిన్ని ప్రాణములు బలిపెట్టనదిగాక యిక యీకులమున సర్వలక్షణ శృంగారవతులు జన్మింప కుందురుగాక! పతివారును తమ తమ కన్యలను భాగ్యవంతుడైనను కాకున్నను సురూపుడైనను కురూపుడైనను విద్యావంతుడైనను కాకున్నను మేనల్లునకే తప్పకయిచ్చి సాలంకృత కన్యాదాన మొనర్తురుగాక! ఈకులమున గుణవతులు, సౌభాగ్యవతులు, పుత్రవతులునైన సతీమతల్లులు జన్మించి ఆర్యవైశ్య కులమును నుద్ధరింతురుగాక! మీ మీ కృషివాణిజ్య గోరక్షణంబులు విజయవంతమై విలసిల్లుగాక! అని దెల్పెను.

బాలనాగరులెల్లరు పిరూపాక్షసమేతముగా ఆ జగదంబను యిట్లు కీర్తించిరి.

దండకము.

శ్రీ మన్మహాదేవదేవీ! అంబా! మదంబా! ముదంబారగా నిన్ను సేవింతుమోయమ్మా! నీపాద పద్మమ్ములక సర్వదా మాదు చిత్తమ్ములంనిల్పి భక్తిక ప్రపూజింతుమోతల్లి నీవిశ్వరూపంబును జూపి మాజన్మక సార్థకం బొప్పగావించినావమ్మ

నీశక్తివర్ణింప వాణీశ! లక్ష్మీశ యిందాద్యులైన మునీంద్రాదులైన కనంజాలగా లేరటంచన్న మేమెంతవారమో చెపి! దయాకల్పవల్లీ! భవత్పాద రాజీవములే మాదు యుల్లంబులన నిల్పి నిత్యంబు సేవించి పూజించి ధ్యానింతుమోయమ్మ! మా నేరములే సైచి మా సేవలన్గాంచు మమ్ముగ రక్షించి రక్షించుమో శాంభవీ! రాజరాజేశ్వరీ! నీవు మాయింటిలో మూలదైవంబువై కంటికిన్ రెప్పవై, దాతవై, త్రాతవై మమ్ముంరక్షించుమోమాత! సద్భక్తితో నిన్ను సేవించు భక్తాళికిన్ అందరాని కామ్యార్థములే లేవు గౌరీ! భవానీ! జగత్సృష్టి కార్యంబు సంరక్షణంబున్ వినాశంబునున్ జేయ శక్తిస్వరూపంబు నీవేగదా సర్వలోకేశ్వరీ! దాసులన్ మమ్ము ప్రేమంబునన్ బ్రోచి మా చిత్త పద్మంబులన్ నిల్వవే లోకమాతా! పృపూతా! గుణాతీత శ్రీ వాసవీ కన్యకాంబా! నమస్తే నమస్తే నమస్తే నమః.

అని యాబాల నాగరులెల్లరు శ్రీవాసవి కన్యకాంబను స్తుతించినంత నాభగవతి యంతర్ధానమొందెను.

విష్ణువర్ధనుడు వైశ్యులకడనుండి లగ్నపత్రిక రాలేదని తహ తహలాడుచూ ముహూర్తదినముసకు సర్వాలంకార భూషితుడై రథారూఢుడై మంత్రి సామంత విద్వజ్జన పురోహితులను వందిమాగధ బృందంబులును వివిధ వాద్యంబులతోడను సమస్త పరివారంబులతోడను పెనుగొండకు పయనంబై వాసవికన్యా పాణిగ్రహణ కుతూహలంబున హృదయంబున పట్టరాని యానందంబుతో మహా వైభవంబున వచ్చుచూ తనలో నిట్లు తలంచెను. ఈనాడే లగ్నదినముకదా వైశ్యులు లగ్నపత్రిక పంపకుండుటకు హేతువేమి? ఒకవేళ ఈ పెండ్లి మానియున్నారేమో? వాసవిని

యీలోపున వేఱొకనికిచ్చి పరిణయమొనర్పలేదుగదా! అట్లొన ర్చిన తమచేతులారా సర్వనాశనము సల్పుకొందురా? నా పతి పంబు వారెఱుంగరా? అబ్బా! పెనుగొండ యింకా దూరముగ యున్నదే? ఇదియేమి విపరీతము నిర్నిమిత్తముగా నాయెడమ కన్ను యెడమ భుజము అదురుచున్నవి. నాకేమికీడురానున్నదొ కదా! అని హృదయంబు సంశయించుకొనుచూ త్వరితగమ నమున రథంబు పెనుగొండకు కొంత సమీపమునకు చేరెను. అంత పెనుగొండ వాసులు కొందఱు అతని కెదురుగానేగి వాసవీ సహితముగా నూటరెండు గోత్రజులు అగ్నిగుండమున ప్రవేశించి రని వార్త యెఱిగించిరి.

వాసవీ మరణవార్త విన్నంతనే విష్ణువర్ధనుడు హాయని రథంబుపై మూర్ఛిల్లెను. కొంతతడవునకు మూర్ఛనుండి లేచి యిట్లు విలపించెను. అయ్యో వాసవీ! నన్ను వదలి పోయితివా? నీదివ్య కోమల శరీరమును ఘోరాగ్ని పాలొనర్చితివా? అయ్యో యింక నేనెట్లు బ్రతుకగలను. నీకొఱకై యిన్నిదినములనుండి యెంతగా పరితపించుచు నుంటినో నీకెఱుకరాదుగదా! యిక నాగతియేమి? ఈరాజ్యమేల? ఈజీవితమేల? నీవులేకున్న నేను జీవించుట వృథాయగును. అని యనేకవిధంబుల విల పించుచున్నంతలో అతని కన్నులముందొక భయంకరమైన భద్రకాళిరూపము ప్రత్యక్షమై రక్తాక్షులతో కోపవిస్ఫులింగములు రాల ప్రచండమైన తన బాహువెత్తి యా విష్ణువర్ధనుని శిరంబుపై

పిడుగుమోదినట్లు గొట్టెను. అప్పేటున నతని శరంబుప్పుక్కలై హాయనిపడి మరణించెను. ఆఘోర విప్లవముగాంచి సమస్త పరిజనులు చెల్లాచెదరుగా తలకొకదారి పరుపులెత్తిరి.

మఱలివచ్చిన దూతలవలన రాజనరేంద్రుడు తనతండ్రి మరణవార్తవిని దుఃఖించి పురోహితునివలన వాసవీ విష్ణుపర్ధనుల పూర్వచరిత్రంబువిని తన తండ్రిచేసిన ఘోర కార్యంబునకు అనగర వాసులకుగల్గిన విపత్తునకు మిక్కిలి దుఃఖించి వెంటనే గథారూఢుడై కొలది పరివారముతో పెనుగొండచేరెను.

రాజనరేంద్రుని రాకవిని మఱల యేమి ప్రళయము రానున్నదోయని విరూపాక్షులు జంకి చేయునదిలేక యెదురేగిరి. అంత నరేంద్రుడు విరూపాక్షుని చేరబిలచి ప్రేమచే కౌగలించుకొని యుట్లనెను.

అయ్యా! నాతండ్రి దుర్మార్గవర్తనమున మీ మి వంశముల పెద్దలందఱికి ప్రాణహానిగల్గినది. అందులకు నేనెంతయో విచారమొందుచున్నాను. ఆపాపఫలమున నాతండును మరణించెను. యిక జరిగినదానికై విచారింపకుడు. నేడు మొదలు నీవును నేనును సోదరభావంబున. మెలంగుదము నీకుగాని నీవారలకుగాని యేలోపంబురానీక కాపాడు చుండెదను. అని యనేక విధంబుల దెల్పెను.

విరూపాక్షుండును శాంతవాక్యంబుల నిట్లనె. మహారాజా! నీయుదారత్వమునకు మేమెంతయో సంతసించితిమి. మీయిచ్చ

కొలంది మెలంగువారము గతించినదానికై వగచిన ఫలంబులేదు. మేము మీమైత్రికెంతయో కృతజ్ఞులము. యీనాటినుండి మేమును మీయాజ్ఞప్రకారము మెలంగెదము అని పల్కెను.

రాజనరేంద్రుడు వారలకడ సెలవంది నిజనగరముచేరెను. విరూపాక్షాది బాలనాగరులు తమ పితరులకు యుత్తరక్రియలు గావించిరి. అనంతరము భాస్కరాచార్యులు పట్టణము దివ్యాలంకార శోభితము గావింపజేసి, దివ్యముహూర్తంబు నిశ్చయించి ఆ ముహూర్తమున అఖండ వైభవముగా విరూపాక్షునకు పట్టాభిషేక మొనర్చిరి. అంత నావైశ్యరత్నంబులందఱు అనేక వేడుకలచే భూసురులకు గోభూహిరణ్యాది సమస్తదానంబు లొనరించి బీదలకు అన్న వస్త్రదానంబులు అత్యంత విశేషంబున సలిపి భాస్కరాచార్యుల యనుమతంబున శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరికి దివ్యాలయంబు నిర్మించి ఆలోకమాత విగ్రహమునందు వేదమంత్ర యుతముగా బ్రతిష్ఠించి సర్వోపచారములతో అజగదంబను పూజించి సకల సంపదలతో తులదూగుచుండిరి.

అని వైశ్యములకు సాలంకాయనమహర్షిదెల్పి మఱల యిట్లనియె. ఓ వైశ్యమహర్షులారా ! నాకు తెలిసినంత యీ జగదంబ చరిత్రమును మీకు దెల్పితిని. ఈ పవిత్ర చరిత్రము యెవ్వరైనను వినినను పఠించినను శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కరుణచే సకల సంపదలుగల్గి పుత్ర పౌత్రాది వంశవృద్ధిచే సమస్త సుఖంబులు గాంచెదరు. అని దెల్పిన వైశ్యమహర్షులు సంతసించి సాలంకాయనమునికి వందనంబాచరించి తమదారి నేగిరి.

పాఠకమహాశయులైన భక్తాగ్రేసరులారా! ఈచరిత్రము శ్రీ స్కాంద పురాణాంతర్గతమైనది. నాచే సంస్కరింప బడియనుగ్రహమున రచించితిని. ఈచరిత్రము సద్భక్తితో పఠించి శ్రీ వాసవీ కృపాకటాక్ష విలసిత భోగభాగ్య సంపన్నులై యుండుమొందుదురుగాక!

మంగళమ్.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

ఆర్య వైశ్య ౧౦౨ గోత్ర నామములు

1 పెండ్లకుల 2 ఉద్వాహకుల
3 గసుశిష్టకుల జంటగోత్రము
శ్రీకన్యకాపరమేశ్వరీ పుట్టింటి గోత్రము
3-1 మిగ్గునకుల 2 మైత్రికుల 3 ముద్గికుల
శ్రీకన్యకాపరమేశ్వరీ మేనమామల గోత్రము
3-1 మునికుల 2మూలకుల 3నాభిళ్ల
4-1 ఎలిశిష్ట 2అరసకుల 3హరిశిష్ట
5 కవటకుల
6 యించుపకుల
7 ఉపమన్యకుల
8 పాళీపకుల
9 చింత్యకుల
10 చంద్రకుల
11 పుడిశిల 2పాపాల 3పాంబాళ
12 శ్రీలకుల
13 పర్ణంగకుల
14 దేశిష్టకుల
15 పునగశిల సూర్యకుల మొదలగు పది గోత్రజులు
16 తులసికుల
17 ఊతకాల
18 కమునకుల
19 సనకుల
20 మున్యకుల
21 ఆనపకుల
22 దంతకుల
23 చెన్నకుల
24 ఘంటశూలకుల
25 పలకసుల
26 అనంతకుల
27 అయనకుల
28 అమలకుల
29 అభిమంచకుల
30 ఉనుమర్షణుల
31 క్రౌనుకుల
32 వినుకుల
33 ఋషుపకుల
34 ఇక్ష్వాకుకుల
35 వుసిరికుల
36 కరక పాలకుల
37 కామశిష్టకుల
38 క్రమశిష్టకుల
39 కన్యకుల
40 కొరటకుల
41 కుమారశిష్టకుల
42 గణముఖకుల
43 గంధిశిల
44 ఘనశ్రీలకుల
45 చందకుల

46 శనశిష్ట, శినిశిష్ట
47 నృపరకులు
48 చక్రమూలకులు
49 చిద్రూపకులు
50 చందోగుకులు
51 టంకారకులు
52 త్రిమూలకులు
53 త్రివిక్రమశిష్ట
54 తుప్పాలకులు
55 తృకశిష్టకులు
56 దోంతకులు
57 దీక్షు కులు
58 దూనశిష్టకులు
59 ధన కండకులు
60 ధనకులు
61 పద్మశిష్ట
62 పైడికులు
63 పాలకులు
64 పిప్పలకులు
65 పుష్పకులు
66 పృథ్వీశిష్ట
67 శిరిపుంజెక
68 ప్రోధయాజకులు
69 పేరుశిష్ట
70 బలిశిష్ట
71 పెన్నెశిష్ట
72 బుదురుకులు
73 బుధనకులు
74 భర్తిమరకులు
75 భీమశిష్ట
76 భృగ్వీకులు
77 మండకులు
78 మంపాలు
79 మూ
80 మూ
81 యా
82 రా
83 వ
84 వ
85 వ
86 విన్న - వెన్న
87 విపరిశిష్ట
88 విక్రమశిష్ట
89 వేనశిష్ట, వెనిశిష్ట
90 శ్రీశిష్ట
91 శ్రీవత్సకులు
92 శిరశ్చెష్ట
93 సమశిష్ట
94 సాంఖ్యాలకులు
95 సూనశిష్ట
96 స్నిగ్ధకులు
97 హీరాకులు
98 యలమంచికులు
99 గుండకులు
100 వెంగోలుకులు
101 హస్తికులు
102 లాభాలగోత్రము

ఓమ్ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వర్యైనమః॥
ఆర్యవైశ్య, గోత్ర, ఋషి, ప్రవర, దాన, వర్జితాదులు

నూటరెండు గోత్ర విమర్శనము.

సూచన:—ఈదిగువయందు గోత్రములను 1వ, అంకె గోత్రమునియు, 2వ, అంకె ఋషియనియు, 3 వ, అంకె ప్రవరయనియు, 4 వ, అంకె దానమునియు, 5 వ, అంకె వర్జనీయ వస్తువులనియు గ్రహింప వలయును.

1. పెళ్ళికుల గోత్రము

1 పెద్దింటిపల, నుద్యానాకుల, రవిశిష్ట గోత్రములు 2 పరిభాతనఋషి, 3 ఆం గీరస, రావిశిష్ట, ప్రాభాతస, పరివర, 4 ముత్యములు దానము 5బొద్ది కూర, కుసుమధాన్యము, వర్జనీయ వస్తువులని ఈవిధముగా ప్రతిగోత్ర మును గమనించవలయును. ఈపెళ్లికులగోత్రము శ్రీకన్యకాపరమేశ్వరీ దేవి పుట్టింటివారి పరిథము గోత్రము.

2. మిథునకుల గోత్రము

1 మిగ్గినపల, మైత్రిపల, మద్దికుల 2 మైత్రేయస 3 భార్గవ, మైత్రోపాస ఆష్టషేణ, అనూశేత, నాద్రశ్వ 4 స్వర్ణగ్గుటము 5 మొగలి, బెత్తము, జిల్లేడు, శ్వేష్టము నాగులచవితికి చిమ్మిలి ఈమిగ్గినపల గోత్రి ము శ్రీకన్యకాపరమేశ్వరీ మేనమామల గోత్రికుని గ్రహించవలయును.

3. నాభిళ్ళ గోత్రము

1 మునిగల, మూలగల, నాభిళ్ల 2 మాద్గల్యస 3 ఆంగీరస, భార్గవస్వల్వ్య, మాద్గల్య 4 మహిషము, భూమి 5 మునగకాయ, కస్తూరి.

4. ఎలిశిష్ట గోత్రము

1 ఎలిశిష్ట, అరసపల, హరిశిష్ట 2 ఆత్రేయస 3 ఆత్రేయ, అర్చనాస, శ్యావాశ్వ 4 రథము 5 గానుగ, ఎఱ్ఱఆగసి, బెత్తము.

5. క వ ట కు ల గో త్ర ము

1 కవటకుల 2 కణ్వాయన 3 ఆంగీరస, [illegible], కణ్వ [illegible] ఓంకార ఏ శెల్లకంచులు, ముల్లపుప్పులు.

6. [illegible] యి ం చు ప కు ల గో త్ర ము

1 [illegible]యించుపకుల 2 గోపకాస 3 ఆంగీరస, [illegible], [illegible] 4 [illegible]పు 5 ఎంతుపోక, తెల్లకింపు.

7. ఉ ప మ న్య కు ల గో త్ర ము

1 ఉపమన్యకుల, ఉపమనికుల, ఉ [illegible]మోజస 2 వామదేవ 3 ఆంగీ [illegible] [illegible]హ మన్యు, వామదేవ 4 అన్నము ఏ పిప్పలి, మూపుపూలు.

8. ప్రా లే ప కు ల గో త్ర ము

1 ప్రాలికుల 2 పాండ్యాక 3 ఆంగీరస, ప్రాలేఖ, పాండుక 4 సాంబ 5 నల్లజీడి, కుంకుమ, పొన్నపువ్వులు.

9. చి ం త్య కు ల గో త్ర ము

1 చింతాకుల 2 నత్యవ్రత 3 ఆంగీరస, సాత్యవ్రత, సాత్య, [illegible] ములు ఏ చింత, అల్లము, చిలకమూలం.

10. చ ం ద్ర కు ల గో త్ర ము

1 చంద్రిమాలకుల 2 జాతుకర్ణస 3 ఆంగీరస, [illegible], [illegible] 4 [illegible] తాశ్వము 6 శంఖపూసలు, లత్తుక, చదువరం.

11. ప డ గ శి ల గో త్ర ము

1 పాశిఫశిల, పాపాల, పాంబాళ 2 వరాశరస 3 ఆం [illegible], ప్రాగ్బాల, పారాశర్య 4 సలములు ఏ [illegible], [illegible] గలి, నిమ్మ.

12. శ్రీ ల కు ల గో త్ర ము

1. శ్రీరంగకుల చిలకల 2 శిల్పవత్స స 3 భార్గవ, చ్యవన, ఔర్వజామద గ్నేతి 4 సింధుదేశపుగుఱ్ఱములు 5 పొన్నపువ్వు, చిత్రికూర.

13. వ్యం గ కు ల గో త్ర ము

1. వ్రంగకుల 2 వాయవ్యస 3 ఆంగీరస, హయగ్రీవ 4 షోడశధానములు 5 ఆవాలు, వావిండ్రాలు.

14. దే శి ష్ట కు ల గో త్ర ము

1. దేశిష్టకుల, దేశిశిష్ట 2 దేవలుడు 3 ఆంగీరస, దేవలవ్యవిప్రపాణి 4 కపిలగోవు 5 దేవదారు, దాడిమస్థలం.

15. పు న గ శి ల గో త్ర ము

1. గోశీల, ఉత్తమగోశీల, పటుగోశీల, పల్లవగోశీల, శిల్పగోశీల, భీమ గోశీల, సత్యగోశీల, నంగిగోశీల, సూర్యకుల, పునగశీల 2 పాలస్త్య 3 ఆంగీరస, పాలస్త్య 4 మత్తగజము 5 తెల్లపట్టు, పులిగోరు, దేవ కాంచనము, పునుగు.

16. తు ల సి కు ల గో త్ర ము

1. తోటకుల 2 పూతికర్ణుడు 3 ఆంగీరస, గౌరవత సాంక్యత్రేతి 4 గజ ము 5 రొయ్యితోటకూర, ఆరటికాయ.

17. ఉ త కా ల గో త్ర ము

1. ఉత్తమకుల 2 ఉత్తమోజస 3 ఆంగీరస, నారద, ఔత్తమోజస 4 ఉదకము 5 ఉత్తరేణి.

18. శ మ న కు ల గో త్ర ము

1. చేగొడ్లకుల 2 కందర్పస 3 ఆంగీరస, కాంచన, కందర్ప, 4 కన్య 5 శిగంధము, కుంకుమపుష్ప, మాచీఫలము.

19. స న కు ల గో త్ర ము

1. శ్వానకుల 2 సనకసనందన 3 ఆంగీరస, శాకల్య, సనందన 4 భూమి 5 జాజికాయ.

20. మన్యకుల గోత్రము

1. మానసకుల 2 మాంధాత్య 3 [illegible] 4 [illegible] పులు 5 ఎట్టనిమ్రుమ్ము, మార్గనిర్ణ్ణ, [illegible].

21. ఆపకుల గోత్రము

1. అనపాలకుల 2 అగస్త్యుడు 3 మహేంద్రుడు, [illegible], [illegible] 4 ఎనుము 5 అనుములు, తెల్లకంబలు.

22. దంతకుల గోత్రము

1. దంతకుల 2 సుతీక్ష్ణస్య 3 [illegible], [illegible], [illegible] 5 అనుములు, జమ్మి.

23. చెన్నకుల గోత్రము

1. జనకుల 2 బరద్వాజస, 3 ఆంగీరస, జామదగ్న్య, [illegible] 4 మస్య గజము 5 కర్పూరము, ఐరావతం.

24. ఘంటస్థూలకుల గోత్రము

1. ఘంటకుల 2 పల్లవస 3 ఆంగీరస, [illegible] 4 [illegible] 5 అరటిపండ్లు, చంగల్వ.

25. పలకకుల గోత్రము

1. పలకలకుల 2 జాల్యవ 3 ఆంగీరస, పాలక, జాల్యవ 4 [illegible] 5 పాలపండ్లు.

26. అనంతకుల గోత్రము

1. అన తకుల 2 ఋష్యశృంగస 3 ఆంగీరస, ఋష్యశృంగ 4 [illegible] రము 5 అలచందలు.

27. అయనకుల గోత్రము

1. అనయకుల 2 కింగళస 3 ఆంగీరస, ఆబట్టీ, [illegible] 4 [illegible] మహోదనములు 5 అవిశకుర్.

28. అమలకుల గోత్రము

1. ఆర్ష్యమూలసుల 2 వాత్సరాయనస 3 ఆంగీరస, ఆచ్చాయన అశ్వలా యనస 4 నిబము 5 అస్తిసుమ, గరక.

29. అభిమంచకుల గోత్రము

1. అగ్నిమన్యుసుల 2 యాజ్ఞవల్క్యస 3 ఆంగీరస యాజ్ఞవల్క్య 4 పోడశ మహాగ్నిమునులు 5 కశ్యప శ్రీవత్సు, అగ్నికాయులు.

30. అసుమర్షణుల గోత్రము

1. అనుమర్షణుల 2 సంకుసస 3 ఆంగీరస, వాటుకేతి 4 పగడములు 5 స్వయంకేతులు, బాబ్బలి.

31. క్రానుకుల గోత్రము

1. అనుశ్రేష్ఠులు 2 పాంచకేసస 3 ఆంగీరస, పుంజకేక 4 గజము 5 ఎట్టి మున్నలంగి. [illegible]

32. వినుకుల గోత్రము

1. యిక్షాల 2 సుంకసస 3 ఆంగీరస, పాంచజన్య 4 అశ్వములు 5 ఎట్టి కలుసు, చెంగల్వ.

33. ఇపుపకుల గోత్రము

1. ఇనుల 2 విష్ణుదుర్గసుల 3 భార్గవ, శాకహోత్రి, గార్గ్య పద 4 పోడశ మహా దానములు 5 ఇంద్ర, కొబ్బరి.

34. ఇక్ష్వాకుకుల గోత్రము

1. ఇక్ష్వాకులు 2 [illegible] 3 ఆంగీరస, మాంధాత, మహా తేజస్వ్ర 4 ఏనుగ, గుర్రము గానుగ [illegible] 5 ఇనుస, తామర, చంగుప.

35. పుసిలికుల గోత్రము

1. ఇష్ట 2 ఫాలాక్షస 3 భార్గవ, [illegible] హరిచక్రి 4 స్వర్ణము 5 ఉసిరి [illegible], దేనుపంకు.

36. కరకపాలకుల గోత్రము

1. కరకపాలకుల 2 కాశ్యపస 3 భార్గవ, [illegible] 4 [illegible] 5 జిల్లేడు

37. కామశిష్టకుల గోత్రము

1. కామశిష్ట 2 కాండీయ 3 భార్గవ, [illegible] 4 [illegible] 5 కంద మూలము.

38. క్రమశిష్టకుల గోత్రము

1. క్రమశిష్ట 2 శరభరంగస 3 భార్గవ, సారంగస 4 స్వర్ణము 5 కంద మూలము.

39. కన్యకుల గోత్రము

1. కాశ్యపుల 2 కౌశ్యపస 3 భార్గవ, [illegible] 4 [illegible] 5 యన్న ముల్లంగి.

40. కొరటకుల గోత్రము

1. గోరంటకుల 2 హరివల్కస 3 భార్గవ, హరివల్కస 4 నిజము 5 గుమ్మడి గురిజెంద.

41. కుమారశిష్ట గోత్రము

1. కామశిష్ట 2 ఉగ్రసేనస 3 భార్గవ, కౌగ్రసేనస 4 అన్నము 5 గోరం టాకు, తెల్లకలువ.

42 గణముఖకుల గోత్రము

1. గణముఖ 2 కాశ్యపస 3 కాశ్యప, అసితాస్థ, అసిత 4 స్వర్ణము 5 వాడగన్నేరు.

43. గ్రంధిశిల గోత్రము

1. గంధశిల 2 గౌతమస 3 ఆంగీరస, ఆయాస్య, గౌతమ 4 [illegible] 5 దేవకాంచనపువ్వు.

44. ఘనశ్రీలకుల గోత్రము

1. ఘనశ్రీల 2 కౌండిన్యస 3 భార్గవ, కౌండిన్య 4 తులాభారము 5 గరుడ కాయలు.

45. చందకుల గోత్రము

1. చంద్రాలకుల 2 జాంబసూదన 3 భార్గవ, జాంబుసూదన, ధౌమ్య 4 నాగ్నులు, కృష్ణాజినము 5 తెల్లనెఱుకు, నెమలిపురి.

46 శనిశిష్ట, శనిశిష్ట గోత్రము

1. చనశిష్ట 2 కౌండిల్య, చంద్రసూళి 3 భార్గవ, కౌండిల్య 4 ఏనుగు ఛత్రచామరం 5 చామజాజికాయ.

47 ఉపరకుల గోత్రము

1. ఉపరిసుల 2 శ్రైజుల 3 శ్రైజచేత్రి 4 నవరత్న భూషణములు 5 భుజిపత్రి.

48 చక్రమూలకుల గోత్రము

1. చక్రమూల 2 చక్రపాణి 3 ఆంగీరస, చక్రపాణి 4 ఛత్రము 5 చక్ర వర్తికూర, మట్టియాడ.

49 చింద్రూపకుల గోత్రము

1. చిమయపేళ్లకుల 2 పవిత్రపాణి 3 ఆంగీరస, పవిత్రపాణి 4 ఛత్ర చామరములు 5 చామంతి, చిటీకూర.

50 చండోగుకుల గోత్రము

1. చంగోను 2 శ్రైత్రిపాదస 3 భార్గవ, శ్రైత్రపాదేతి 4 పీతాంబరము 5 నంబెంగపుష్పము.

51 తంకారకుల గోత్రము

1. మున్నుసుల 2 సనాతుక్మార 3 భార్గవ, సానతుక్మార 4 ముదగజము 5 గోధుమలు.

52 త్రిమూలకుల గోత్రము

1. త్రిమూల 2 మాధవసు 3 భార్గవ, [illegible] 4 [illegible] ము అనపకాయ కర్పూరము.

53 త్రివిక్రమశిష్ట గోత్రము

1. త్రివిక్రమశిష్ట 2 పెరుమాళ్ 3 భార్గవ, [illegible] 4 [illegible] గుమ్మడి, తెల్లగుమ్మడిపండు.

54 తుప్పాలకుల గోత్రము

1. తుప్పాల 2 తులంబరసు 3 భార్గవ, కాండిల్య 4 [illegible] ము 5 పిప్పలి, దానిపువ్వు.

55 తృకశిష్టకుల గోత్రము

1. తృకశిష్ట 2 శానకస 3 భార్గవ, శానకస 4 నృహరు 5 [illegible] ఎర్రకోమలు.

56 దెంతకుల గోత్రము

1. దినదకుల 2 దూర్వాసన 3 భార్గవ, దూర్వాస 4 మాణిక్యము 5 దెం కాయ.

57 దీక్షమకుల గోత్రము

1. దీక్షమశిష్ట 2 మరీచస 3 భార్గవ, మరీచ 4 స్వర్ణము 5 దాక్షిణ[illegible]

58 దూరశిష్టకుల గోత్రము

1. దూరశిష్ట 2 జడభరత 3 భార్గవ, జడభరత 4 దానిమ్మ[illegible] గుమ్మడికాయలు 5 నిమ్మపండ్లు, గోమేధికం.

59 ధనగుండకుల గోత్రము

1. ధనదకుల 2 వ్యానస 3 భార్గవ, సంవర్తక 4 ధాన్యం, దానిమ్మపువ్వులు

60 ధనకుల గోత్రము

1. ధనకుల 2 కార్ష్ణస 3 భార్గవ, కార్ష్ణేశి, మూనిరాజు 4 స్వర్ణపుష్ప ములు 5 ఉత్తరేణి, అనపకాయ.

61 పద్మశిష్ట గోత్రము

1. పద్మశిష్ట 2 మూనిరాజస 3 భార్గవ, మూనిరాజ 4 అన్నము, తారమ ము.

62 పైడికుల గోత్రము

1. ప్రపహిశికుల 2 గార్గ్యస 3 ఆంగీరస (సైన్యేతి) గార్గ్య 4 పనసపండ్లు 5 కాకర, కరకాయ.

63 పాలకుల గోత్రము

1. పాలకకుల 2 నారదస 3 భార్గవ, నారద 4 నలపుష్పములు 5 మాదీ ఫలము, చిలుక.

64 పిప్పలకుల గోత్రము

1. పిప్పలాలకుల 2 రేణుకాడు 3 ఆంగీరస, పారకుత్స, త్యాసదస్య 4 గోవు 5 తెలుగుదండి, గబ్బిపిస్తలి, కడిమిచెట్లు.

65 పుచ్చకుల పునీతకుల గోత్రము

1. పుచ్చకుల 2 నుకాందస 3 భార్గవ, భాకాంచస 4 నవరత్నములు 5 తెల్లఅనుములు, పుచ్చకాయ.

66 పృథ్విశిష్ట గోత్రము

1. పృథ్వీశిష్టకుల 2 భార్గవ 3 భృగువర పార్థివ, శిష్ట 4 భూమి 5 సారడుసగడ్లు, ఖర్జూరము.

67 శ్రీపుంసిక గోత్రము

1. యజ్ఞశిష్టకుల 2 పుణ్యుడు 3 గాలవ, గౌరవేతి, పారస్పరాయణేతి 4 నవ్వుట్లు 5 తోటకూర, పాలపండ్లు.

68 ప్రాధయాజకుల గోత్రము

1. ప్రాధయాజకుల 2 మూసలుడు 3 సావర్ణేతి, పార్థివ 4 గోవత్సము 5 బొట్లకాయ.

69 పేరుశిష్ట గోత్రము

1. పేరుశిష్టకులగోత్రము 2 ఆంగీరస 3 బృహదశ్వ వైశ్రేయస 4 ముత్యాల హారము 5 గొబ్బిపెరుగు.

70 బలిశిష్ట గోత్రము

1. బలిశిష్ట 2 భారద్వాజస 3 ఆంగీరస, బార్హస్పత్య, భారద్వా 4 కాటి 5 బలుసుకుర.

71 పెద్దిశిష్ట గోత్రము

1. పెద్దిశిష్ట 2 చాపర్ణస 3 భార్గవ, చా[illegible] 4 మంచుపు 5 [illegible] పచ్చపెసలు.

72 బుదురుకుల గోత్రము

1. బదురుప్పకుల 2 భార్గవ 3 బోద్దాయన, సౌవర్ణి 4 భూమి 5 సిన మల్లె, బొద్దికూర.

73 బుధనకుల గోత్రము

1. బుద్దికుల 2 బోద్దాయనస 3 భార్గవ, బోద్ధాయన 4 గోవ్యుత్ప[illegible]నము 5 నిమ్మ, అలచందలు.

74 భ్రమరకుల గోత్రము

1. భ్రమరకుల 2 చార్ష్యుడు 3 ఆంగీరస, సవిభూతి 4 పీతాంబరము పాలపండ్లు.

75 భీమశిష్ట గోత్రము

1. భీమశిష్టకుల గోత్రము 2 వాసుదేవ 3 భార్గవ, వాసుదేవస 4 నవ రత్నములు 5 పులిగోరు, తెల్లపట్టు.

76 ప్వధ్వీకుల గోత్రము

1. భ్రూతిలాశిష్ట 1 జీవంతిన 3 భార్గవ జైవంతి 4 కన్య 5 బట్టచెరుగు గజనిమ్మ.

77 మండకుల గోత్రము

1. మండకుల 2 కపిలస 3 ఆంగీరస, కాపిల 4 ధేనువు 5 మామిడికాయ.

78 మాసాంతకుల గోత్రము

1. మాసాంతకుల 2 వరతంతుస కపిలాచార్య 3 ఆంగీరస, వారతంతుస 4 కపిలధేనువు 5 మినుములు.

79 మూరకుల గోత్రము

1. మోర్కాంకుల 2 మార్కండేయస 3 భార్గవ, మార్కండేయ 4 హాయము 5 ఇంగువ, మేడికాయ.

80 మౌంజీ గోత్రము

1. మూంజమిల 2 మూకజాయనస 3 భార్గవ, మోజాంయనస 4 కంద మూలసలమలు 5 మిరియాలు.

81 యానసభికుల గోత్రము

1. యానసభికుల 2 [illegible]చిష్యస 3 ఆంగీరస , పిఠాబర్భ 4 ధనకనకము 5 గోధుమలు, గుమ్మడి.

82 రెంటకుల గోత్రము

1. రెంటకుల 2 సంవర్తకస 3 భార్గవ, సాంవర్తక 4 కన్య 5 కుమారేరు.

83 వస్త్రకుల గోత్రము

1. వస్త్రకుల 2 వశిష్టస 3 వాశిష్ట, ఐంద్రప్రమద, భరద్వాజ 4 వజ్రి ములు 5 వట్టివేరు.

84 వసంతకుల గోత్రము

1. వసంత 2 సైరోహిత్యస 3 భార్గవ, సైరోహిత్య 4 హిరణ్యము 5 వం కాయ, పొగడ, కలిగొట్లుచెట్లు.

85 వ్యాళకూళకుల గోత్రము

1. వెలినార్య 2 ధ్రువమిగ (యాస్కస) 3 వైవస్వత, సావేతన 4 వెండి పాదిర్యం 4 ప్రసిరిక, వెల్లపుట్లు.

86 విన్నకుల గోత్రము

1. మన్నకుల 2 మండపాలస 3 భార్గవ, మండపాల 4 సుపర్ణము 5 వెదురు నియ్యం, వెలగకాయ.

87 విపరిశిష్ట గోత్రము

1. విపరిశిష్ట 2 విష్వక్సేనస 3 భార్గవ, విష్వక్సేన 4 కన్య 5 వాంగిట మంర, జొజిపున్వు.

88 విక్రమశిష్ట గోత్రము

1. విక్రమశిష్టుల 2 విశ్వామిత్రస 3 [illegible], [illegible] 4 [illegible] 5 [illegible].

89 వేనశిష్ట గోత్రము

1. వెలిశిష్టుల 2 ప్రాచీనస 3 భార్గవ, [illegible] 4 [illegible] 5 వెలగపండు.

90 శ్రీశిష్ట గోత్రము

1. శిరిశిష్ట 2 వామన 3 భార్గవ 4 మేరుపాతు 5 [illegible].

91 శ్రీసోళ్ళకుల గోత్రము

1. శ్రీశాలకుల 2 శుక్లస 3 భార్గవ, [illegible] 4 కుటిచూటిగుంటలు 5 కొండగోసు.

92 శిరిశిష్టకుల గోత్రము

1. శిరిశిష్ట 2 శ్రీధర 3 భార్గవ, శ్రీధర 4 గరుడ 5 [illegible].

93 సమశిష్ట గోత్రము

1. సమశ్రేష్ట 2 ననందన 3 భార్గవ, సానంద 4 తానినఆకు 5 వెలగబియ్యం.

94 సాంతాలకుల గోత్రము

1. సాంతకుల 2 వాల్మీకస 3 భార్గవ, వాల్మీక 4 సప్తసంతానములు 5 జమ్మిపత్రి.

95 సూరశిష్ట గోత్రము

1. సురిశిష్ట 2 సనత్కుమారస 3 భార్గవ, జాబాలేతి 4 స్వర్ణము 5 గుంపుపండు, రావియాకులు.

96 స్నిగ్ధకుల గోత్రము

1. చందనకుల 2 సుబ్రహ్మణ్యస 3 భార్గవ, సౌబ్రహ్మజ్యోతి 4 కనకాంబరము 5 సెనులిపురి.

97 హీరాకుల గోత్రము

1. హీరాకులు 2 చేవరాయు 3 ఆంగీరస, వైవరాపస 4 కాశహస్త్యోరుడు 5 [illegible]

98 యిలమంచికుల గోత్రము

1. ఇలమంచికులు 2 సాచేయ్యు 3 భార్గవ, కృష్ణత్రయాశంపాయనుని 4 కపిల గోవు 5 ప్రబ్బాలు, యాలయము.

99 గుండకుల గోత్రము

1. గుండకులు 2 కార్ష్ణినవసు 3 భార్గవ, కార్ష్ణిరవ 4 గజము మంచి మిత్యాగులు, మంచాగపుష్పములు.

100 వెంకోలుకుల గోత్రము

1. వెంకాలకులు 2 కాశీశస 3 ఆంగీరస, దమబాహ్య, ఉరుక్రయేతి 4 రిత్నమణి 5 వెంకాయి, పగడము.

101 హస్తికుల గోత్రము

1. హస్తికులు 2 శౌమ్యస 3 భార్గవ, సౌమ్యేతి 4 ఊభయముఖి, గోదానము 5 గజదంతము.

102 లాభాల గోత్రము

1. లాభాలు 2 వసినారాయుణస్య 3 భార్గవ, నారాయణేతి 4 షోడశ మహాదానములు 5 హామిరపిండు, పనసపండు.

ఆర్యవైశ్య ౧౦౨ గోత్రములు సమాప్తము.